Vol. I
No. 4

15th February, 1984
(Wednesday)
26 Magh, 1905 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | | | Pages |
|---|---|---|---|
| 1. | Oral Answers to Questions | ... | 205 |
| 2. | Condolence Motion<br>re : Demise of Sri Yuri Androprov, President of USSR | ... | 232 |
| 3. | Business of the House | ... | 233 |
| 4. | Point of Submission<br>Re : Cyclone in Nellore District. | ... | 235 |
| 5. | Papers Laid on the Table | ... | 237 |
| 6. | Motion on Address By the Governor (Discussion) | ... | 237 |

Printed at Keerthi Art Printers, Himayath Nagar, Hyderabad-500 029
by the Director of Printing, Government of Andhra Pradesh

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

Speaker : Sri T. Satyanarayana

Deputy Speaker : Sri A. Bheem Reddy

Panel of Chairmen :
1. Sri D. Narayana Swamy
2. Sri E. Vasudeva Rao
3. Sri M. M. J. Thomas Chowdary
4. Kum. K. Prasuna
5. Sri Mandali Venkata Krishna Rao
6. Sri P. Ramachandra Reddy

Secretary : Sri E. Sadasiva Reddy

Deputy Secretaries :
1. Sri M. Viswanadham
2. Sri C. Venkatesan

Assistant Secretaries :
1. Sri N. Pattabhirama Rao
2. Sri P. Satyanarayana Sastry
3. Sri P.V.K.L.N.V. Raghava Sarma
4. Sri K.V.N. Appa Rao
5. Sri V.V. Subrahmanyam
6. Sri V.V. Bhaskara Rao

Chief Reporter : Smt. M.V.S. Jayalakshmi.

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## DEBATES OFFICIAL REPORT

---

Fourth Day of the Fourth Session of the Andhra Pradesh Legislative Assembly.

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday the 15th February, 1984.

The House met at Half-Past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### Loss Sustained by A P.S.R.T.C. Due to Enforcement of Speed Control on the Buses

21—

*2607-(T)- Q.—Sarvasri M. Kasi Reddy. (Kanigiri) P. Chandra Sekhar, (Mahabubnagar) D. Satyanarayana (Nizamabad) :- Will the Minister for Transport be pleased to state :

a) whether it is a fact that speed control is enforced in the case of Buses run by the A.P.S.R.T.C., on the ground of oil saving;
b) if so, whether it is a fact that the public are inconvenienced due to this ;
c) whether the A.P.S.R.T.C., also is sustaining loss indirectly ; and
d) if so, whether there is any proposal to give up this method ?

రవాణాశాఖ మంత్రి (శ్రీ ఎస్. సత్యనారాయణ)

ఎ) అవునండీ.
బి) లేదండీ.
సి) లేదండీ.
డి) ఈ ప్రశ్నకు తావులేదు.

---

* An asterisk before the name indicates Confirmation by the member.

శ్రీ ఎమ్. బాగారెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు ఈ స్పీడు కంట్రోల్ పెట్టినందువల్ల లాంగ్ రూట్లలో, ఈ ఎక్స్‌ప్రెస్ [illegible] ప్రయాణీకులకు చాలా ఎక్కువ వ్యయ ప్రయాసలకు గురి కావలసి వస్తున్నది. అంతే కాకుండా 75 వాస్తులు చెడిపోయి [illegible] వేడు కావలెనని పెట్టారు. ఈ విషయం వాస్తవమేనా?

శ్రీ ఎస్. సత్యనారాయణ : 70 పాయింట్లు ఏమీ తగ్గించలేదు; ప్రమాదం లేదు. ప్రజానీకము ఈ స్పీడును కంట్రోల్ చేయమని కోరినందునే అభిప్రాయంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

శ్రీ ఎమ్. బాగారెడ్డి : ఇప్పుడు ఇది స్పీడు యుగం. 75 శాతం ఇప్పుడు ఆర్.టి.సి. బస్సులు చెడిపోయినవి, డొక్కు బస్సులే. స్పీడు కంట్రోల్ చేసినందు వల్ల దూర ప్రయాణీకులకు చాలా కష్టంగా వుంది. వనిగిరి నుండి హైద్రాబాద్ రావాలంటే ఇంతకు పూర్వము ఆరు గంటలు పట్టేది. ఇప్పుడు 12 గంటలు పడు తున్నది. ఈ స్పీడు కంట్రోల్ ఎక్స్‌ప్రెస్ బస్సులకు, డీలక్స్ బస్సులకు చేసినందు వల్ల ప్రయాణీకులకు అసౌకర్యం కలగడం వాస్తవమేనా?

శ్రీ ఎస్. సత్యనారాయణ : డొక్కు బస్సులు అని అనుకుంటూనే ఇంకా స్పీడు కంట్రోల్ వద్దని, వేగంగా బస్సులు వెళ్లాలని అనుకుంటున్నారు. ఎం.వి. యాక్ట్ ప్రకారం చూసినా కూడా 60 కిలోమీటర్లకంటే ఎక్కువ స్పీడు వుండవద్దని వుంది. ఇప్పటికే ఎక్స్‌ప్రెస్ బస్సులకు 70 కిలో మీటర్ల వరకు స్పీడు పెట్టాము. దీనివల్ల చాలా లాభాలు వున్నాయి. తొందరగా టైర్లు పాడు అవవు. ఈ విధంగా సంవత్సరానికి 8 కోట్ల రూపాయలు మిగులు వుంది.

శ్రీ పి. చంద్రశేఖర్ : అధ్యక్షా, ఇప్పుడు మొదటి ప్రశ్నకు అధ్యక్షా జవాబు చెప్పారు. 60 మైళ్ల దూరమున్నప్పుడు మహబూబ్‌నగర్‌కు ప్రయాణించాలంటే మూడు గంటల సమయం పడుతున్నది. దీనివల్ల ప్రయాణీకులకు ఎంత ఇబ్బంది కలుగు తుందనే ఆలోచన ఆర్.టి.సి. వాళ్ళు చేయలేదు. ప్రైవేటు బస్సులో ప్రయాణం నాలుగు గంటలు పడితే, అదే ఆర్.టి.సి. బస్సులో అయితే ఆరు గంటలు పడుతున్నది. ఈ బస్సులలో ప్రయాణించే బదులు ఎగిరి మెల్లిగా నడిచి వెళ్లడం మంచిది. ప్రయాణీ కులు ఎంత ఇబ్బందులకు గురి అవుతున్నారనే ఆలోచనే లేదు. స్పీడు కంట్రోల్ చేయడంవల్ల ఆక్సిడెంట్స్ తగ్గుతాయన్నారు. ప్రైవేటు బస్సులకు ఆక్సిడెంట్స్ కావు కాని, ఆర్.టి.సి. బస్సులకు ఎందుకు జరుగుతాయి. ఆక్సిడెంట్స్ జరుగుతాయంటే డ్రైవర్లు ఎక్స్‌పర్టుగా లేరని అర్థము. ఆర్.టి.సి. బస్సులకు ఎందుకు ఆ విధంగా జరుగుతాయో సెలవిస్తారా?

శ్రీ ఎస్. సత్యనారాయణ : మెకానికల్‌గా ఇప్పుడు అన్నీ ఎగ్జామిన్ చేశారు. ఎక్కువ స్పీడుతో వెళ్లితే టైర్లు అరుగును, కంజంక్షన్ ఎక్కువగును. ప్రైవేటు

వాళ్ల వేరు, మనం వేరు. రోడ్లు కూడా బాగుగాలేవు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకునే స్పీడు కంట్రోల్ చేయడం జరిగింది.

శ్రీ ఎస్. వెంకటరత్నం (గుంటూరు-2): అధ్యక్షా, ఈ స్పీడు తగ్గించినందు వల్ల మనకు ఏతో ఆదాయం వస్తున్నది; అందువల్ల మనకు వచ్చే నష్టం తగ్గించు కుంటున్నామని మంత్రిగారు అన్నారు. ఇప్పుడు మనం స్పీడు యుగంలో వున్నాము. ప్రతి వారు స్పీడు కొరకు చూస్తున్నారు. బస్సులు ఎద్దు బండిలా వుంటే ఎవరూ ఎక్కరు, అప్పుడు నష్టం ఇంకా పెరుగుతుంది. పైగా టోటల్ లాస్ వచ్చే ప్రమాదం వుంది.

శ్రీ ఎస్. సత్యనారాయణ : డ్రైయివర్ మధ్యలో టైమ్ వృధా చేసుకుని, ఇన్ టైమ్‌లో వెళ్లాలని బస్సులను స్పీడుగా తీసుక వెళ్ళడంవల్ల ప్రయాణీకులకు ఇబ్బందిగా వుంటుంది. అందువల్ల పీడ 60 కిలో మీటర్ల వేగంతో రాగలిగితేనే మంచిది.

శ్రీ ఎమ్. జగన్నాధమ్ (నర్సరావుపేట) : అధ్యక్షా, ఈ నిబంధన ప్రవేటు బస్సులకు వర్తిస్తుందా, ఆర్.టి.సి. బస్సులకు వర్తిస్తుందా? ఈ డీలక్స్, ఎక్స్‌ప్రెస్ బస్సులలో పాత ఇంజన్లు, పాత సామాన్లు అమర్చుచున్నందు వల్లనే స్లోగాపోవడం జరుగుతున్నదని ప్రభుత్వ దృష్టికి వచ్చినదా?

శ్రీ ఎస్. సత్యనారాయణ : ఇది అన్నిటికి వర్తిస్తుంది. ఏ ఇంజన్లు ఎప్పుడు ఓవర్‌ఆల్ అయిందీ అన్నీ వివరాలతో సహా వుంటాయి.

శ్రీ కె. నాగార్జునరెడ్డి (కంబం) : అధ్యక్షా, ఈ వేగ నియంత్రణ అమలు చేసే దానిలో, బస్సులలో ఏమైనా యంత్రాలు బిగించారా? అవి ఎక్కడినుండి కొనుగోలు చేస్తారు? దాని ఖరీదు ఎంత? యంత్రాలు ఏదయినా ఎలక్ట్రానిక్స్‌వా, కంట్రీమేడ్‌వా, లేక ఆర్.టి.సి.లో తయారు చేసినవి బిగించారా?

శ్రీ ఎస్. సత్యనారాయణ : ఎక్స్‌పెరిమెంటల్‌గా 50 బస్సులకు కంపెనీ వాళ్లు పెట్టినారు. కాకపోతే అది వేరే డివిజన్ పెట్టినారు. అయిదు పైసల కంటే ఎక్కువ ఖరీదు కాదండీ,

### Committing of Irregularities in Z.P. Engineering Sub-Divisions at Kothagudem & Bhadrachalam

22-

*414—(S) Q. -Sarvasri J. Prasada Rao, (Sathupalli) K. Venkateswara Rao, (Kollapur) K. Nagarjuna Reddy, P. Rajam. (Narella) and A. G. Krishna (Ibrahimpatnam) :—Will the Minister for Panchayat Raj be pleased to state :

a) whether it is a fact that irregularities have been committed in the Z.P. Engineering Sub-Divisions at Kothagudem and Bhadrachalam in Khammam district ;

b) if so, the particulars thereof : and

c) the action taken thereon ?

పంచాయతి రాజ్ శాఖ మంత్రి

ఎ) అవునండి. ఖమ్మం జిల్లా, కొత్తగూడెం భద్రాచలం ఇంజనీరింగు సబ్ డివిజన్లలో కొన్ని అవకతవకలు జరిగినట్లు ఆరోపించబడింది.

బి,సి) (I) కొత్తగూడెం సబ్ డివిజను :

సిమెంటు గోనుసంచులకు సంబంధించి అవకతవకలు జరిగినట్లు ఆరోపించారు. ఈ కేసులో దర్యాప్తు జరగవలసి వున్నందున, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ ఎం. శ్రీరామమూర్తిని సస్పెండు చేశారు. ఆ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, శ్రీ వారాలు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, శ్రీ సి. హెచ్. రామమోహన్‌రావు అసిస్టెంటు ఇంజనీరు, చేసినట్లు ఆరోపించబడిన అవకతవకలపై దర్యాప్తు చేసేందుకు వరంగల్లు పంచాయతీరాజ్ సూపరింటెండింగ్ ఇంజనీరును విచారణ అధికారిగా నియమించడం జరిగింది. దర్యాప్తు నివేదిక ప్రభుత్వానికి ఇటీవలే అందింది. అది పరిశీలనలో ఉంది.

(II) భద్రాచలం సబ్-డివిజను :

లక్ష్మీనగరం నుండి లక్ష్మీపురం వరకు ఉన్న రహదారిలో వరద మూలంగా దెబ్బతిన్న రోడ్డు నిర్మాణానికి, రోడ్డుకు కంకర వేయడానికి సంబంధించి అవకతవకలు జరిగినట్లు ఆరోపించబడింది. విచారణ అధికారిగా నియమితులైన వరంగల్లులోని మాజీ గ్రామీణ నీటిసరఫరా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు తన విచారణ నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు. అది పరిశీలనలో ఉన్నది. క్రమశిక్షణాచర్య పెండింగ్‌లో ఉన్నందున సస్పెన్షనులో ఉన్న డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ బి. మునీహార్‌ను, అసిస్టెంటు ఇంజనీరు శ్రీ ఆడివిరెడ్డిని డ్యూటీలో తిరిగి నియమించడం జరిగింది.

శ్రీ జె. ప్రసాదరావు : పెద్దపాడు కేసులను ఖమ్మంలో ఒక కేసును ఎ.సి.బి.కి రెఫర్ చేసి మిగిలిన కేసులను తిరిగి డిపార్ట్‌మెంటుకు ఎందుకు పంపించారు? ఎవరయితే వరంగల్‌లో ఎస్.ఇ గా వున్నారో వారు, ఈ శ్రీరామమూర్తి గారు ఒకే

చోట కోలిగ్స్‌గా పనిచేసిన మాట వాస్తవమేనా? అదే నిజమయితే, అదే ఎస్.ఇ.సి ఇతనిపై విచారణా అధికారిగా పెట్టి ఇతనిని ట్రాన్స్‌ఫర్ చేసి ఎన్‌క్వయరీ పెట్టడంలో అంతర్యం ఏమిటి? అదే విధంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను సస్పెండ్ చేసినప్పుడు, రామమోహన్ సూపర్‌వైజర్‌ను ఎందుకు చేయలేదు?

శ్రీ కె. రామచంద్రరావు : లోకల్ ఫండ్ ఆడిట్‌లో వాళ్ల సస్పెండ్ విషయం దృష్టికు వచ్చింది. దాని మీద డి.పి.ఓ.గారు రిపోర్టు చేసినారు. విచారణాధికారిగా ఎస్.ఇ.ని వేయడం జరిగింది. అతని సమక్షంలో విచారణ చేసి ప్రభుత్వానికి పంపించినారు. ప్రభుత్వానికి అందిన వెంటనే చర్య తీసుకోవాలి. టెండర్స్ పిలిచి కొనుగోలు చేసింది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కాబట్టి సస్పెన్షన్‌లో వుంచినారు.

శ్రీ జె. ప్రసాదరావు : మిగిలిన కేసులు ఏ.సి.బి.కి రిఫర్ చేసి ఈ ఒక్క కేసును మాత్రం ఎందుకు రిఫర్ చేయలేదు? ఈ స్టీల్ మొత్తం ఖరీదు ఎంత?

శ్రీ కె. రామచంద్రరావు : 10.7. లక్షలు. ఏ.పి. స్టీల్స్ నుండి కొనడం జరిగింది. 60 పర్సెంటు యుటిలైజేషన్ జరిగింది. 40 పర్సెంటు స్టాక్స్ వున్నాయి. ఎంక్వయిరీ రిపోర్టు వచ్చిన తరువాత పరిశీలించిన తరువాత అవసరమనుకుంటే చర్య తీసుకుంటాము.

శ్రీ జె. ప్రసాదరావు : ఏ.పి. స్టీల్స్ ఎక్కడ వున్నది? ఎక్కడ కొన్నారు.

శ్రీ కె. రామచంద్రరావు : గవర్నమెంట్ అండర్‌టేకింగ్స్ వద్ద కొన్నదే.

శ్రీ జె. ప్రసాదరావు : ఏ.పి. స్టీల్స్ వున్నది పాల్వంచలో, దీనిని కొన్నది విజయవాడలో, ట్రాన్స్‌పోర్ట్ చేసింది విజయవాడ నుండి.

శ్రీ కె. రామచంద్రరావు : విజయవాడలో కొన్న మాట వాస్తవం కాదు. విజయవాడ కంపెని నుండి టెండర్ పిలిచారు. గవర్నమెంట్ అండర్‌టేకింగ్ నుండి మొత్తం స్టీల్ కొన్నారు. విజయవాడలో కొనలేదు.

శ్రీ కె. వెంకటేశ్వరరావు : ఇన్ని లక్షల స్టీల్ కొనుగోలు వ్యవహారంలో సూపరింటెండింగ్ ఇంజనీరు ప్రమేయం లేకుండా వుందనేది నమ్మడం కష్టం, కనుక సూపరింటెండింగ్ ఇంజనీరును ఎంక్వయిరీ ఆఫీసరుగా వేయడంలో ఔచిత్యం ఏమిటి?

శ్రీ కె. రామచంద్రరావు : జి.వో.కు అనుకూలంగానే పబ్లిక్ అండర్‌టేకింగ్ వద్ద కొనడం జరిగింది కాని ప్రైవేటు పరమ్‌లో కొన్నది కాదు. ఎక్కువ స్టాక్స్ కొన్నారని ఆడిట్ అబ్జెక్షన్ వచ్చింది. డి.డి.వో.కు రిఫర్ చేశారు ప్రైమఫేసి కేస్ వుందని విజిలెన్స్ వారిని పంపి విచారణ చేయించడం జరిగింది. పై అధికారి సూపరింటెండ్ ఇంజనీరు కనుక ఆయనచేత విచారణ చేయించడం జరిగింది.

శ్రీ కె. వెంకటేశ్వరరావు : పై అధికారినే ఎంక్వయిరీ ఆఫీసరుగా వేయడం హాస్యాస్పదం, పరోక్షంగా ఆయనకు సంబంధం వుంటుంది. అందుకని ఏ.సి.బి. చేత ఎందుకు ఎంక్వయిరీ చేయించకూడదు?

కె. రామచంద్రరావు : కొనుగోలు చేయవలసింది ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆయన సెంట్రల్ ఓపెన్ గవర్నమెంటు అండర్‌టేకింగ్‌లో కొన్నారు. రిపోర్టు అందింది. దానిని పరిశీలించి అవసరమనుకుంటే చర్య తీసుకోటానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి మలకపేట : మొత్తం ఇంజనీరులలో ఎంతమంది ఇన్‌వాల్వ్ అయ్యారు? అందరినీ సస్పెండు చేయకుండా కొందరినే ఎందుకు చేశారు? కొలిగ్‌గా పని చేసి తరువాత ప్రమోట్ అయిన ఎస్.ఇ. గారినే ఎంక్వయిరీ ఆఫీసరుగా వేశారు. స్టీలు అక్కడ అవసరం లేకపోయినా, అవసరం లేని సైజ్‌కు పది పర్సెంట్ ఎక్సెస్ ఇచ్చి ఇంకా పదిహేను సంవత్సరాలకు కూడా ఖర్చు కానంత స్టీలు కొని దుర్వినియోగం చేసిన వారి అందరి మీద ఏ.సి.బి. చేత ఎంక్వయిరీ చేయించి చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె. రామచంద్రరావు : కొన్ని స్టాక్స్‌లో 60 పర్సెంట్ యుటిలైజేషన్ అయినది. 40 పర్సెంటు స్టాకు మాత్రమే వున్నది. ఈ మధ్యనే రిపోర్టు అందింది. సమగ్రంగా పరిశీలన చేసిన తరువాత అవసరమనుకుంటే చర్యలు తీసుకోటానికి అభ్యంతరం లేదు.

శ్రీ యమ్. నారాయణరావు (సోంపేట) : ఎంక్వయిరీ చేసిన ఎస్.ఇ.గారు ఇ.ఇ.కి బంధువులా?

శ్రీ కె. రామచంద్రరావు : ఆ వివరాలు నా వద్ద లేవు.

గౌ. సభ్యుడు : కావలసిన స్టీల్ క్వాంటిటీని ఎప్రూవ్ చేయవలసింది ఎస్.ఇ. ఆయన ఎప్రూవ్ చేసినదానిని పర్చేజ్ చేసిన ఆఫీసరు తప్పేమిటి? టెండరులో ఎంత స్టీలు కావాలని ఎస్టిమేట్ చేసి పంపించారు? ఇంత క్వాంటిటీ కావాలని కోరిన ఇ.ఇ. కంటే ఉత్తర్వులు ఇచ్చిన ఎస్.ఇ. దాని పరిధిలోకి రారా?

శ్రీ కె. రామచంద్రరావు : దీనికి ఎస్.ఇ. ఎప్రూవల్ అవసరం లేదు. ఇ.ఇ. ఎస్టిమేట్స్ వేశారు, వారే కొన్నారు.

**Cancellation of Tenders Called for Drilling Bore Wells For Drinking Water in Villages**

23—

*2606 Q.—Kum. Tripurana Venkata Ratnam, (Chepurupalli) Sri K. Yerrannaidu. (Harischandrapuram) Will the Minister for Panchayat Raj be pleased to state;

a) whether the tenders and agreements approved by the C.E. Panchayat Raj in March/April 1982 for drilling 4000 bore wells for drinking water in villages were later cancelled by the Government :

b) if so, the reason thereof ;

c) whether the above cancellation resulted in the delay of execution of these works ;

d) if so, the present stage of these work and the agencies employed for execution ; and

e) the total amount involved in the above works ?

శ్రీ కె. రామచంద్రరావు :

ఏ) లేదండి.

బి,సి,డి,ఇ) ఈ ప్రశ్నలకు తావు లేదు.

కుమారి జి. వెంకటరత్నం : దీనికి సంబంధించిన కుంభకోణం పత్రికలలో వచ్చింది. మంత్రిగారు లేదంటున్నారు. టెండర్స్ పిలిచారు. తరువాత వాటిని రద్దు చేశారా? టెండర్స్ మార్చి పిలిచారా?

శ్రీ కె. రామచంద్రరావు : 4 వేల గొట్టబావులకు సంబంధించి ఎగ్రిమెంటు జరిగిందా అని అడిగారు. మార్చి ఏప్రెల్ నెలల్లో ఎగ్రిమెంటు జరిగినట్లు ఇన్ఫర్మేషన్ లేదు.

శ్రీ వసంత నాగేశ్వరరావు (నందిగామ) : 1982లో 4 వేల గొట్టపుబావులు త్రవ్వాలని రాష్ట్రప్రభుత్వం ఆలోచించిందా? దానికి టెండర్స్ పిలిచారా? పిలిస్తే తరువాత వాటిని కాన్సిల్ చేశారా? నెగోషియేషన్స్‌కు పిలిచి టెండర్స్ రద్దు అయ్యాయని వారికి చెప్పారా? మొత్తం వివరాలు చెప్పండి.

శ్రీ కె. రామచంద్రరావు : 80-81, 81-82 సంవత్సరాల్లో బోర్స్ వేయటానికి మామూలు పద్ధతిని టెండర్స్‌ను పిలవడం జరిగింది. 2-5-82 పిలచిన టెండర్స్‌ను కాన్సిల్ చేసినట్లు ఇన్ఫర్మేషన్ వుంది. ఎగ్రిమెంటు ప్రభుత్వ పరంగా రద్దు కాలేదు.

శ్రీ వసంత నాగేశ్వరరావు : 4 వేల గొట్టపు బావులకు సంబంధించి టెండర్స్ పిలచి రద్దు చేయవలసిన అవసరం ఎందుకు వచ్చింది? ఏ పద్ధతి ప్రకారం టెండర్స్ పిలిచారు? ఎవరు ఫయిల్ చేశారు? ఎవరు ఓపెన్ చేశారు? రద్దు చేసే అధికారం ఎవరికి వుంది? గొట్టపు బావులు త్రవ్వటానికి అవలంబించే పద్ధతి ఏమిటి? రద్దు చేసిన తరువాత అవలంబించిన పద్ధతి ఏమిటి? ఆ వివరాలు చెప్పండి.

శ్రీ కె. రామచంద్రరావు : 28-1-82న టెండర్స్ పిలిచారు. మొత్తం 254 మంది పార్టిసిపేట్ చేశారు. 12-5-82 నాడు టెండర్స్ ఓపెన్ చేయవలసివుంది కాని కారణం తెలియదు కాని టెండర్స్ కాన్సిల్ చేసిన మాట వాస్తవమే.

శ్రీమతి టి. వెంకటరత్నం : ఎన్ని బోర్లకు టెండర్స్ పిలిచారు? ఏ పద్ధతిని పిలిచారు?

శ్రీ కె. రామచంద్రరావు : బోర్ వెల్స్‌కు టెండర్స్ పిలిచే పద్ధతి అంటూ లేదు. రిగ్స్‌ను జిల్లాలలో ఏలాట్ చేయటానికి లాటరీ సిస్టమ్‌లో కలెక్టర్స్ పంపి వర్క్ చేయించడం జరుగుతుంది. రేట్ కంట్రాక్ట్ బేసిస్ మీద పని చేయించడం జరుగుతుంది. పని అయిన తరువాత ఇంజనీర్స్ బిల్స్ ఇచ్చి పేమెంట్ కలెక్ట్ చేయడం జరుగుతుంది.

శ్రీమతి కె. [illegible] : మొదట వున్న లాటరీ సిస్టమ్‌ను రద్దు చేసి కొత్త సిస్టమ్ పెట్టవలసిన అవసరం ఏమి వచ్చింది? మహారాష్ట్ర సిస్టమ్ అని అప్పుడున్న మంత్రి కొత్త పద్ధతి పెట్టి చేయవలసిన అవసరం ఏమి వచ్చింది? ఆ సిస్టమ్ క్రింద ఏలాట్ చేసిన వ్యక్తులతో మంత్రిగారికి సంబంధాలు వున్నాయా? ఎంతమందికి [illegible].

శ్రీ కె. రామచంద్రరావు : 80-81లో రేట్ కాంట్రాక్టు ఎగ్రిమెంటు చేసుకున్న తరువాత ఆయా జిల్లాలకు రిగ్స్ పంపించడం జరిగింది. 30-11-81 తరువాత రిఎలాట్ చేయవలసిన అవసరం వున్నా పని ఎక్కువగా వుండటం వల్ల రిఎలాట్‌మెంట్ చేయలేదు. 1982 నుంచి వివరాలు ప్రస్తుతం నా వద్ద లేవు. కావాలంటే లిస్టు టేబుల్ మీద పెడతాను.

శ్రీమతి ఎన్. రాజకుమారి (సత్తెనపల్లి) : ఇంతకుముందు వున్న పద్ధతిని రద్దు చేసి మహారాష్ట్ర సిస్టమ్‌ను ఎందుకు తీసుకువచ్చారు? ఇప్పుడున్న భార్య, తమ్ముడు, కుటుంబ సభ్యులు పైన రిగ్గులు వున్నట్లు తెలుస్తున్నది. అది యదార్థమా?

శ్రీ కె. రామచంద్రరావు : ఓపెన్ చేయవలసిన టెండర్స్‌ను కాన్సిల్ చేసిన మాట యథార్థమే కాని ఏ కారణం వల్ల అలా చేశారో దర్యాప్తు చేయాలి. 8-5-82 నాడు రిగ్ ఓనర్స్ ఎసోసియేషన్ వారు అప్పుడున్న ముఖ్యమంత్రిగారికి విజ్ఞాపన పత్రం ఇచ్చిన మాట వాస్తవమే.

శ్రీమతి బి. మాధవి (విశాఖపట్టణం) : వెంకటరమణ బోర్‌వెల్స్ పార్టనర్స్ ఎవరు? ఎవరు టెండర్స్ పిలిచి కాన్సిల్ చేశారు? దీనిలో అవకతవకలు వున్నాయేమో ఎ.సి.బి. చేత ఎంక్వయిరీ చేయిస్తామని మంత్రిగారు హామీ ఇస్తారా?

శ్రీ కె. రామచంద్రరావు : కాన్సిల్ చేసిన తరువాత 8-5-82 నాడు అప్పటి మంత్రిని కలిశారు. రేట్ కంట్రాక్ట్ సిస్టమ్‌ను 3-10-82 వరకూ కంటిన్యూ చేసి ఎక్స్‌పైర్డ్ రేట్‌కే ఇచ్చారు.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) : మంత్రిగారి సమాధానం అసంతృప్తిగా వుంది. టెండర్స్ ఎందుకు కాన్సిల్ చేశారు అని అడిగితే తెలియదు అని అంటున్నారు. తెలియకపోతే తెలుసుకురావాలి. ఏ కారణాలవల్ల రద్దు చేశారు?

What are the reasons for cancelling the tenders at that time, even for allotment of rigs to various districts. What are the contents of the representation and what is the action taken by the then Government or the present Government ? What are the contents made by the Rig Owners Association ? He has no information. What is the action taken by the Government ? He has no information.

శ్రీ కె. రామచంద్రరావు : 8-5-82 నాడు ముఖ్యమంత్రిగారికి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఆ వివరాలు వున్నాయి. దానిపై సమగ్రమైన దర్యాప్తు కోసం అప్పుడున్న అధికారిని ఆదేశించడం జరిగింది. ఆ రిపోర్టు ప్రస్తుతం నా వద్ద లేదు. సభ్యులు కోరితే సమగ్రంగా విచారణ చేయించటానికి అభ్యంతరంలేదు.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు : మంత్రిగారు సభకు వచ్చేముందే సమగ్రమైన వివరాలతో రావాలి. ఇప్పుడు పూర్తి సమాచారంలేదు కనుక దీనిని పోస్ట్‌పోన్ చేయండి.

శ్రీ వసంత నాగేశ్వరరావు : ఆనాడు టెండర్స్ పిలిచినప్పుడు వున్న మంత్రిగారు గోవర్ధనరెడ్డిగారేనా? టెండర్స్ పిలచిన వారికి నోటీసు ఇవ్వకుండా రద్దు చేసిన మాట వాస్తవమా? 78లో వున్న లాట్ సిస్టమ్‌ను రద్దుచేసి కేవలం మూడు మాసాలకు మహారాష్ట్ర పాట్రన్‌పెట్టి తన భార్య పేర వున్న రిగ్ తన స్వంత చేతులతో ఎలాట్‌చేసిన మాట వాస్తవమా? పాల్యాయి బోర్‌వెల్స్ అని తన తమ్ముడి పేర వున్న రిగ్స్‌ను కూడా ఎలాట్‌చేసిన మాట వాస్తవమా? తన భార్య వెంకటరమణ బోర్‌వెల్స్‌లో పార్టనర్ వున్న సుజన అని తన భార్య పేర వున్న రిగ్స్‌ను కూడా ఎలాట్‌చేసిన మాట నిజమా? అందుకోసం 78 నుండి వున్న లాట్ సిస్టమ్‌ను రద్దు చేసి మూడు మాసాల కోసం మహారాష్ట్ర ప్యాట్రన్ పెట్టిన మాట వాస్తవమా? విజయభాస్కరరెడ్డిగారి ప్రభుత్వం వచ్చిన పిదప మళ్లీ లాట్ సిస్టమ్ పెట్టిన మాట వాస్తవమా?

శ్రీ కె, రామచంద్రరావు : సభ్యులు వేసిన ప్రశ్నలు వాస్తవమే. మొత్తం 252 మంది పేర్లలో ఎవరెవరు వున్నారో ఆ వివరాలు ఇప్పుడు చెప్పలేను

శ్రీ ఎం. కిషన్‌రావు (సికింద్రాబాదు) : ఇందులో చాలా ఎలిగేషన్స్ వున్నాయి కనుక, మంత్రిగారివద్ద సమాచారం పూర్తిగా ప్రస్తుతం లేదు కనుక ఈ ప్రశ్నను పోస్టుపోన్ చేయండి.

శ్రీ కె. రామచంద్రరావు : పోస్టుపోన్ చేయుటకు నాకు అభ్యంతరం లేదు.

మిస్టర్ స్పీకర్ ; పోస్టుపోను చేస్తున్నాను. The question No. 24 is postponed at the request of the Minister under intimation to the Members,

Mr. Speaker : The question No. 25 is also postponed at the request of the Minister under intimation to the Members.

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి : ముఖ్యమంత్రిగారు కడప వెళ్ళారు. వారి ప్రశ్నలు వాయిదా వేయమన్నారు debate ను నేను సమాధానం చెప్తాను.

మిస్టర్ స్పీకర్ : Qn No. 26 కూడ పోస్టుపోన్ చేస్తున్నాను.

9-00 A.M. శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : అధ్యక్షా, పాయింట్ ఆఫ్ సబ్‌మిషన్. ముఖ్యమంత్రిగారికి సంబంధించినంత వరకూ ఎవరు ఏ శాఖకు సమాధానం చెబుతారు? అసలు ఏ శాఖలకు ఏ మంత్రి సమాధానం చెబుతారో, ఏ శాఖ ఎవరికి అలాట్ చేశారో చెబుతారా?

మిస్టర్ స్పీకర్ : దీని విషయంలో బులిటెన్ ఇష్యూ చేశారు కదా?

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : సరే. మీరు ఒక కామెంట్ చేశారు. తమరు ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలి అన్నారు. లా అండ్ ఆర్డర్ సమస్యలకు ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలని అన్నారు. వారులేరు అటువంటప్పుడు ఆటోమాటిక్‌గా క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేసినట్లు మీరు చెప్పాలి కదా? శ్రీనివాసులురెడ్డి గారు చెప్పడం ఏమిటి?

లా అండ్ ఆర్డర్ ప్రశ్నలకు ముఖ్యమంత్రిగారే జవాబు చెపుతారని అంటున్నారు కదా? నేను భాస్కరరావుగారు అనుకున్నాను. సారీ. ముఖ్యమంత్రిగారు లేరనేది మీద్వారానే తెలియాలి కానీ శ్రీనివాసులురెడ్డిగారు చెప్పడం ఏమిటి?

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి : ముఖ్యమంత్రిగారు ముందుగానే లేఖను స్పీకర్ గారికి ఇవ్వడం జరిగింది.

**Sri M. Venkaiah Naidu** : Let us understand why we are raising this issue. I am not trying to find fault with you or with him. If the Chief Minister or any Minister takes permission of

the Speaker, the Speaker has to announce in the House that he has given permission and so this business is postponed or so and so is going to answer. That is the convention of the House. So, let us follow that convention in future.

### Reservation of Barytes Mines At Vinjamoor for Government

27—

*2592-(B)-Q.—Sri M. Venkaiah Naidu :—Will the Chief Minister be pleased to state ;

a) whether it is a fact that Government have reserved Barytes Mines at Vinjamoor for Government during 1980-81 ;

b) if so, whether A.P. Mining Corporation has applied for the lease of the same ;

c) whether it is also a fact that Geological Survey of India after survey suggested that the reservation may be withdrawn ; and

d) if so, the action taken ?

సమాచార శాఖ మంత్రి (శ్రీ సి.హెచ్.వి. రామజోగయ్య)

ఎ) అవునండి.

బి) అవునండి.

సి) కాదండి.

డి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : అధ్యక్షా, 1980-81 లో వింజమూరు దగ్గర ఉన్న బ్రైట్స్ రిజర్వ్ చేసిన మాట వాస్తవమా అంటే అవునన్నారు. లీజుకు ఎవరికి ఇచ్చారు? పని జరుగుతోందా?

శ్రీ సి.హెచ్.వి. రామజోగయ్య : అధ్యక్షా, ఆ విషయం వాస్తవమే. రిజర్వ్ చేసినప్పుడు ఏ ప్రయివేటు వ్యక్తులకు ఇవ్వడం సాధ్యంకాదు. 79 ఎకరాలకు పైగా మైనింగ్ కార్పొరేషన్‌కు లీజుకు ఇవ్వడం జరిగింది. దానిని మళ్లీ కాన్సిల్ చేసి అంతకు పూర్వం లీజుకు ఇచ్చిన ప్రయివేటు వ్యక్తికి లీజుకి ఇవ్వడం జరిగింది.

Sri M. Venkaiah Naidu : If the Mining Corporation is not able to do it it must be leased out to some people on behalf of

the Mining Corporation. I want the Mining Corporation should start its own work. My information is that even without the permission of the Mining Corporotion some private mine owners are taking away Barytes. Will the Minister takes this information and order for an enquiry into that.

శ్రీ సి.హెచ్.వి. రామజోగయ్య : నా దగ్గర సమాచారం అంతా ఉంది. 400 ఎకరాల వరకూ మైన్స్ ఉన్నాయని సర్వే వల్ల తేలింది. రిజర్వ్ చేయడం జరిగింది. 79 ఎకరాలను 20 సం.లకు సత్తార్ అనే ప్రయివేటు వ్యక్తికి లీజుకు ఇవ్వడం జరిగింది. లీజు పిరియడ్ అయిపోయిన తరువాత మైనింగ్ కార్పొరేషన్‌కు ఇవ్వడం జరిగింది. తరువాత సత్తార్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు అప్పీలు చేసుకున్నారు. దానిమీద గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 79 ఎకరాలను తిరిగి వారికే లీజు చేయమని వ్రాసింది. అందువల్ల మైనింగ్ కార్పొరేషన్‌కు ఇచ్చిన ఈ 79 ఎకరాలను క్యాన్సిల్ చేసి మళ్ళీ సత్తార్‌కు ఇవ్వడం జరిగింది. మిగిలిన 300 ఎకరాలు చిల్లరా రిజర్వ్‌లో ఉంచబడింది. ఇంకా మైనింగ్ కార్పొరేషన్‌కు కాని ప్రయివేటు వారికి కాని లీజుకు ఇవ్వలేదు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి నక్రేకల్ : 300 ఎకరాలు రిజర్వ్ చేసామని, ఎవరికి ఇవ్వలేదని అన్నారు. వృథాగా ఉంచే బదులు మైనింగ్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వమే ఎందుకు పని చేయించకూడదు?

శ్రీ సి.హెచ్.వి. రామజోగయ్య : ఇవి ఎంతో కాస్ట్‌లియస్ట్ మైన్స్. ఇవి వింజమూరు వద్ద ఉన్నాయని తెలిసికొన్న తరువాత, రిజర్వ్ చేయడం జరిగింది. ఈ మైన్స్‌లో డిపాజిట్స్ ఎంత వరకూ ఉన్నాయో అనేది సర్వే చేయించి. ......

శ్రీ ఎస్. రాఘవరెడ్డి : నేను అడిగిందేమంటే ఈ మూడు సంవత్సరాల నుంచి ప్రభుత్వం మైనింగ్ కార్పొరేషన్ ద్వారా ఉపయోగించలేదు. ఎందుకు? ఉపయోగించి ఉంటే కొంత ఆదాయం ప్రభుత్వానికి వచ్చేది కదా?

శ్రీ సి. హెచ్. వి. రామజోగయ్య : అధ్యక్షా, ఇవి చాలా విలువైనవనే ఉద్దేశంతోనే రిజర్వ్ చేయడం జరిగింది. ఎంత విలువ ఉందో సర్వే చేయించడం జరిగింది. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సర్వే చేసి, ఇన్వెస్టిగేట్ చేసి, పరిస్థితిని తెలియచేయమని కోరడం జరిగింది. వారు ఇంకా అఫీషియల్ రిపోర్టును ఇవ్వలేదు. అది వచ్చిన తరువాత విలువ ఎంత ఉందో చూసి, మైనింగ్ కార్పొరేషన్‌కు ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి (కల్వకుర్తి) : 79 ఎకరాలు తిరిగి సత్తార్ అనే ప్రయివేటు వ్యక్తికి లీజుకు ఇచ్చామన్నారు. ఇతడు తిరిగి ఎం.పి అయిన శ్రీ కందుల ఓబుల రెడ్డి గారికి ఇచ్చిన మాట, వాస్తవమా? ఈ విషయం ప్రభుత్వానికి తెలుసా?

రాష్ట్ర ప్రభుత్వం మీద కేంద్ర ప్రభుత్వానికి ఈ రకంగా అప్పీలు చేస్తే, కేంద్ర ప్రభుత్వానికి కొట్టివేసే అధికారం ఉందా? కేంద్రం అన్యాయం చేసినప్పుడు మన మైనింగ్ కార్పొరేషన్ సుప్రీం కోర్టుకు వెళ్ళే ప్రయత్నం చేయలేదా? కారణాలు ఏమిటి?

శ్రీ సి. హెచ్. వి. రామజోగయ్య : అక్టు ప్రకారం అప్పీలు చేసుకునే అధికారం ప్రయివేటు వ్యక్తికి ఉంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు మాత్రమే అప్పీలు చేసుకునే అధికారం ఉంది కనుకనే అతడు ఆ రకంగా చేసాడు. అక్టులో గల ప్రొవిషన్స్ ప్రకారంగానే కేంద్రం రాష్ట్రానికి ఆదేశించింది. కందుల ఓబుల రెడ్డి గారు సబ్ లీజుకు తీసుకున్నారనే విషయంలో మా వద్ద సమాచారం లేదు. సబ్ లీజుకు ఇచ్చినా, సత్తార్ వద్ద నుంచి కాని ఎవరి వద్ద నుంచి కాని పని జరగడం లేదు. 1 సంవత్సరం నుండి ఖాళీగానే ఉంది.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి : ప్రయివేటు వ్యక్తి కేంద్రానికి అప్పీలు చేసుకోవచ్చును. కాని కేంద్ర ప్రభుత్వం అలవ్ చేసినప్పుడు, అది న్యాయంగా పరిశీలించబడిందా అనే దానిపై కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఒక అభిప్రాయం ఉండాలి కదా? అదేమిటి? సత్తార్‌కు తిరిగి ఇవ్వడంలో అన్యాయం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందా? లేదా? న్యాయం జరగలేదని భావిస్తే, కేంద్ర ప్రభుత్వం మీద సుప్రీం కోర్టుకు ఎందుకు అప్పీలు చేసుకోలేదు? సత్తార్‌గారు కందుల ఓబుల రెడ్డి గారికి లీజుకి ఇచ్చారు. వారు ఇప్పుడు వర్క్ చేస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం వద్ద సమాచారం ఎందుకు లేదు? చర్య ఎందుకు తీసుకోలేదు?

శ్రీ సి. హెచ్. వెంకటరామ జోగయ్య : అధ్యక్షా, 20 సంవత్సరములు అయిన తర్వాత సత్తార్‌గారికి మామూలుగా రూల్స్ ప్రకారం సెకెండ్ టైము రెన్యూ చేసి తీరాలని ఉంది. అయినా అది ప్రభుత్వం రిజర్వ్ చేయబోతోందనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వారికి రెన్యూ చేయడం మానివేసింది. అప్పుడు వారు గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు అపీలు చేసినారు. గవర్నమెంటు ఆఫ్ ఇండియా యేమన్నారంటే దీనిలో పర్టిక్యులర్‌గా స్టేట్ గవర్నమెంటు రిజర్వ్ చేసినప్పటికీ కూడా యీ 79 ఎకరములు మినహాయించి రిజర్వ్ చేసినారు. ఈ 79 ఎకరములు మాత్రం రిజర్వ్ చేయలేదు. దీనికి గవర్నమెంటు ఆఫ్ ఇండియా యేమన్నారంటే యిది మీరు రిజర్వ్ చేయని యేరియా కాబట్టి వారికి ఖచ్చితంగా రూల్స్ ప్రకారం యిది రెన్యూ చేసి తీరాలి అని నిర్ణయం చేశారు. ఇది ప్రభుత్వం చేసిన లోపం : అని గవర్నమెంటు ఆఫ్ ఇండియా క్లియర్‌గా కలగచేసుకుని తీసుకున్న నిర్ణయం నిజమనే ఉద్దేశ్యంతో మేము పర్‌దర్‌గా యాక్షన్ తీసుకోవడం లేదు.

Sri S. Jaipal Reddy : Sir, I have missed a point.

Mr. Speaker :–No, he has mentioned the point.

Sri S. Jaipal Reddy : Sir, originally we were given to understand that this plot of 79 acres also was a part of the overall plot which meant for reservation. Now that the Minister has come out with a new piece of information to the effect that this plot of 79 acres of land, out of the larger plot of 400 acres had never been reserved at all, why did the State Government make this mistake of not reserving this plot also ? Will the Government take atleast steps now to rectify that mistake and reserve that plot also ?

శ్రీ సి. హెచ్. వెంకటరామజోగయ్య : అది అనాటి గవర్నమెంటు 79 యకరములను రిజర్వు చేయని మాట వాస్తవమే. యెందుకు చేయలేదనేది యిప్పుడు చెప్పే విషయం కాదు. క్లియర్‌గా 79 యకరములు మినహాయించి మిగిలినది మాత్రమే రిజర్వు చేయడం జరిగింది. ఇది రిజర్వు చేసింది సెంట్రల్ గవర్నమెంటు కాదు. స్టేట్ గవర్నమెంటు చేసింది. స్టేట్ గవర్నమెంటు రిజర్వు చేసినప్పుడు యీ 79 యకరములు మినహాయించి మిగిలినవి ఆ తాలూకాలోనిదే రిజర్వు చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం రిజర్వు చేయని యేరియాకు రూల్సు ప్రకారం వారికి రెన్యూ చేయడానికి వీలులేదని అనడానికి లేదు, కనుక వారికి రెన్యూ చేయాలని గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఆర్డర్సు యివ్వడం జరిగింది. కాబట్టి వారికి ఆల్‌రడీ రెన్యూ చేస్తూ ఆర్డర్స్ యిచ్చారు. వారు అగ్రిమెంటు కూడా ఎంటర్ అయినారు. ఆ అగ్రిమెంటల్ కండిషన్స్‌లో యేమైనా ఫుల్‌ఫిల్ కాకపోతే రద్దు చేయడానికి అవకాశం ఉంది అయితే మరల రెన్యువల్ చేసి మరొకసారి రిజర్వు చేసే అధికారం ప్రభుత్వానికి లేదు.

Sri S. Jaipal Reddy - What exactly were the reasons that prompted this Government ?

Mr. Speaker : How can this Government tell about this ?

Sri S. Jaipal Reddy : Sir, then this Government must face an order of enquiry.

మిష్టర్ స్పీకర్ : మినిష్టరుగారూ దీనికేమైనా చెబుతారా?

శ్రీ సి. హెచ్. వెంకటరామజోగయ్య : ఆ 79 ఎకరములు ప్రభుత్వం యెందుకు మినహాయించి రిజర్వు చేసింది అవసరం వస్తే ఆర్డర్స్ వేసి ఎంక్వయిరీ చేయిస్తాము.

Sri S. Jaipal Reddy : Sir, he must be able to satisfy the House that this Government justified in not reserving this plot. If the Government does not satisfy this, it must be ready to order an enquiry into that.

శ్రీ సి. హెచ్. వెంకటరామజోగయ్య : ఆ 79 ప్రకరణములు యెందుకు రిజర్వు చేయలేదో, ఆ పరిస్థితులు యెందుకు వచ్చినాయో అది వెంటనే ఎంక్వైరీ చేసి తమకు తెలియపరుస్తాను.

Sri A. Madan Mohan : Mr. Speaker Sir, the Minister seems to be totally ignorant of the rules and procedure. In fact there is no appeal lies to the Government of India and it is only revision that lies under M.C. Rules of 1950 ond Mineral Development Act of 1957. I wish the Minister would have studied the matter perfectly, before he comes to the House. The second aspect is that the "sub-lease" has come as an allegation. But he is silent. The question is whether the State Government has given permission to sub-lease this area to Mr. Obul Reddy. Unless, he is very specific about it, I do not think, putting any number of questions, will really serve the purpose.

శ్రీ సి. హెచ్. వెంకట రామజోగయ్య : అధ్యక్షా, రూల్సు తెలియవు యేమీ తెలిసికొని రాలేదు అనేది సత్యం కాదు.

Sri A. Madan Mohan : Sir, I was only trying to guide the Minister. If he has to say "that is not correct". let him say. What is correct ?

శ్రీ సి. హెచ్. వెంకట రామజోగయ్య : ఈ యాక్టు ప్రకారం యెవరయినా సరే గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు అపీలు చేసుకొనే అధికారం ఉంది.

Sri A. Madan Mohan : Sir, I am sorry to make the observation that probably he does not know as to what is 'Appeal' and what is 'Revision'.

Sri S. Jaipal Reddy : Sir, I think the House need not go in such technicalities. Let him come to the point of Mr. Kandula Obul Reddy, which is the main point.

శ్రీ సి. హెచ్. వెంకట రామజోగయ్య : సబ్ లీజ్‌కు యివ్వడం అనేది జరగలేదు. ఇక్కడ అటువంటి యిన్ఫర్మేషను నా దగ్గరలేదు.

శ్రీ ఎస్. వెంకటరత్నం : ప్రస్తుతం మనము మాట్లాడుకునేటటువంటి గనులలో జరిగే కార్యక్రమం యేమిటి? దీనిమీద ఎక్స్‌కెవేషన్ యేమైనా జరిగిందా? దీనిమీద యేమైనా ముడి పదార్థం వస్తుందా? దీనివల్ల విదేశీమారకం కాని, పన్నులు రూపంలోకాని ఆదాయం వస్తున్నదా? వస్తే యెంత వస్తోంది?

శ్రీ సి. హెచ్. వెంకట రామజోగయ్య : ఈ గనులలో యీ డెడ్‌రెంట్ పెర్ హెక్టార్ రూ. 12-50 చొప్పున వస్తున్నది. ఇది కాకుండా సెస్ రూపాయికి 37

[illegible] వస్తాయి. ఇది [illegible] రాయల్టీ రూ. [illegible] దాకా వస్తాయి. ఇది [illegible] మినరల్ [illegible] అని అది కూడా 1000 [illegible] వేశారు. అది కూడా [illegible] రూ. [illegible] వస్తాయి. ఇది [illegible] సంవత్సరం [illegible] యిచ్చినప్పటి నుండి [illegible] తప్పితే మరేమీ వారు [illegible] యేమీ చేయ లేదు. [illegible] నుండి మరేమీ [illegible] రాలేదు.

Mr. Speaker . I am pcstponing the next question.

Sri A. Madan Mohan : Sir. the whole pertinent question in this. is whether a sub-lease was granted . First of all he said "No Sub-lease was granted". Now he says he is not getting anything after the area has been sub-leased, if I have understood as to what he said. First of all my feeling is-either he is confused or he has no information. I have put a very specific question to him.

Whether this area has been sub-leased to one, Mr. Kandula Obul Reddy or to his proxy or to any of his agents by name Mr. Sattar and our information is that Mr. Kandula Obul Reddy or one of his be-namy agencies is operating upon this mine and thousands of tonnes are being carried away from that area. Without prior permission of the State Government, no sub-lease can exist or subsist. If there is any private understanding between Mr. Sattar and Sri Kandula Obul Reddy, it has no sanctity whatsoever. Now, is the Government prepared to order an enquiry about this illegal mining by appointing a Senicr I.A.S. Officer or by a High Court Judge ?

శ్రీ సి. హెచ్. వెంకట రామజోగయ్య : అధ్యక్షా, యిది సబ్ లీజుకు యివ్వ లేదని యింతకు ముందే చెప్పినాను. రెండవది, యీ సంవత్సరం నుంచి యెవరూ ఆపరేట్ చేయడంలేదు. సబ్ లీజ్ హోల్డర్స్ సంగతి అటు ఉంచండి. అసలు యీ సంవత్సరం నుంచి లీజ్ హోల్డర్స్ ఆపరేట్ చేయడంలేదు. అందువల్ల సబ్ లీజుకు యిచ్చినారని వారు ఆపరేట్ చేసినారని అనడానికి వీలులేదు.

*approach for the Minister. Sir, you will have to reprimand the Minister, either you ask him as to whether the Government is interested in ordering for an enquiry and saving the national wealth or whether the Government would like to deliberately allow this to go about.

Sri A. Madan Mohan : Sir, please bear with us. This is our information that every week thousands of tonnes are being carried out from there and this area is being exploited. This is our allegation. After all the Government should not shirk from the responsibility or ordering an enquiry because it is a national wealth. It is a wealth

which cannot be carried away by an individual. When we are making a specific allegation that this area is being operated upon, wherein there is no sanction of sub-lease by the State Government and that this is an illegal mining by a third person who can be called a Tresspasser and enchroacher and - well, if the Government would like to deliberately, wilfully shut its eyes and ears inspite of the fact when we bring it to its notice, well. it is not the correct.

శ్రీ కె. వెంకటేశ్వరరావు : మైన్స్‌కు రిజర్వేషన్ చేసిన ఏరియా 300 ఎకరాలు ఎక్కడుంది? దానితోబాటు సత్తారుకు యిచ్చిన 79 ఎకరాలు కందుల ఓబుల్‌రెడ్డిగారికి సబ్‌లీజుకు యిచ్చినట్లు నేను చార్జ్ చేస్తున్నాను. ఓబుల్‌రెడ్డిగారు 79 ఎకరాలు-ఆపరేట్ చేయడంకాదు, కార్పొరేషన్ రిజర్వేషన్ చేసిన 300 ఎకరాలలో వారు మైరైట్స్‌ని ఎత్తుకొని పోతున్న మాట వాస్తవమా?

శ్రీ సి.హెచ్.వి. రామజోగయ్య : సత్తారుగారికి యిచ్చిన 79 ఎకరాలు ఓబుల్‌రెడ్డిగారికి సబ్‌లీజుకు యిచ్చారు, వారు 300 ఎకరాలలో కూడా రాళ్ళను దొంగతనంగా ఎత్తుకొని పోతున్నారని అంటూ, అదే సభ్యులు 79 ఎకరాలు సత్తారుకు యిచ్చిన దానిలోకాదు, ప్రక్కన వున్న 300 ఎకరాలలో ఎత్తుకొని పోతున్నారని అంటున్నారు. అది వాస్తవముకాదు. సత్తారుకు 79 ఎకరాలు లీజుకు యిచ్చాము. రిజర్వుచేసిన 300 ఎకరాలు ప్రభుత్వము కాపాడుతున్నది.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి : సంవత్సరము నుండి మైన్స్‌ని ఆపరేట్ చేయడం లేదనేది వాస్తవముకాదు. Either the Minister is misleading the House or he has been misled by the Department.

మేము స్పష్టంగా ఆరోపిస్తున్నది ఏమిటంటే, ఓబుల్‌రెడ్డి గారు, సత్తారుకు యిచ్చిన 79 ఎకరాలను ఆపరేట్ చేయడమే కాకుండా, మిగతా 300 ఎకరాలలో కూడా రాయిని తస్కరిస్తున్నట్లు మేము ఆరోపించినపుడు, దానికి సూటిగా సమాధానము యివ్వకుండా ఎగవేస్తున్నారు. వారిని పిక్చరులోకి రానివ్వకుండా తప్పించవలెనని మంత్రిగారు ప్రయత్నిస్తున్నారా? యింకొకటి, సంవత్సరము నుండి ఆపరేట్ చేయడం లేదని అన్నారు. దీన్ని ఎట్లా ప్రూవ్ చేస్తారు మంత్రిగారు?

How establish the facts ? Our specific allegation is. this mine is being continuously operated upon and it is being to-day operated upon and the information supplied to the Minister is totally wrong. How this problem should be settled ?

శ్రీ సి. హెచ్. వి. రామజోగయ్య : నేను ఇంతవరకు చెప్పిన సమాధానము చాలా కరెక్ట్ : నాకు వచ్చిన ఇన్‌ఫర్మేషన్ ప్రకారము.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : వింజమూరు నా కాన్‌స్టిట్యూఎన్సీ క్రిందకు వస్తుంది. ఓబుల్‌రెడ్డి గారు అక్కడ మైన్స్‌ని ఆపరేట్ చేసి, దొంగతనంగా ముగ్గురాయిని ఎత్తుకొని పోతున్నారని ఆరోపిస్తూ వుంటే అక్కడ ఏమీ వారు ఆపరేట్ చేయడం లేదని మంత్రిగారు అంటున్నారు.

Suppose if it is proved to-morrow : that material was being carried for the last one month from that place, is the Minister ready to resign ?

శ్రీ సి. హెచ్. వి. రామజోగయ్య : ఈ 79 ఎకరాలలో ఎటువంటి వారు కూడా ఆపరేట్ చేయడం లేదు. ఇది నాకు వచ్చిన ఖచ్చితమైన సమాచారము.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎస్. రాఘవరెడ్డి : విచారణ జరగాలి కదా?

Sri S. Jaipal Reddy : Sir, we are throwing a specific challenge and let him get ready for enquiry.

మిస్టర్ స్పీకర్ : 79 ఎకరాలలో ఆపరేషన్స్ జరగలేదని స్పష్టంగా చెబుతున్నారు కదా?

శ్రీ ఎస్. రాఘవరెడ్డి : 79 ఎకరాలలో ఏమీ జరగలేదని అంటే, మిగతా రిజర్వు చేసిన 300 ఎకరాలలో దొంగతనంగా ఎత్తుకొని పోతున్నట్లే కదా. అందువల్ల దానిమీద ఎంక్వయిరీ చేయిస్తారా?

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి : మంత్రిగారు అస్పష్టంగా చెబుతున్నారు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి : మంత్రిగారు 79 ఎకరాలలో ఏమీ పోవడం లేదని అంటున్నారు. అయితే 300 ఎకరాలలో పోతున్నట్లే కదా? అందువల్ల విచారణ చాలా అవసరము. విచారణలో మంత్రిగారు ప్రూవ్ చేయలేకపోతే రాజీనామా ఇస్తారా అని స్పష్టంగా అడిగారు. అందువల్ల విచారణ జరిపిస్తారా?

శ్రీ సి. హెచ్. వి. రామజోగయ్య : సత్తారుకు యిచ్చిన 79 ఎకరాలు ఓబుల్‌రెడ్డి గారికి సబ్ లీజుకు యిచ్చారని సభ్యులు అంటున్నారు. సబ్‌లీజుకు యిచ్చినట్లు కాగితాలు ఎక్కడా లేవు. 79 ఎకరాలు వారు ఆపరేట్ చేస్తూ, రాళ్లను తీసుకొని పోతున్నారని అంటే వారు ప్రభుత్వానికి డబ్బు కట్టడం వంటి సాక్ష్యాలు కూడా లేవని క్లియర్‌గా చెప్పగలిగాము. మరి, 300 ఎకరాలలో దొంగతనంగా పట్టుకొని పోతున్నారంటే, అది కూడా ఎంక్వయిరీ చేయిస్తాము. రుజువయితే, చర్య తీసుకొంటాను.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి : అంతయూ, ఓబులరెడ్డి ఎం.పి. గారికి, ఈ ప్రభుత్వానికి చాలా అవినాభావ సంబంధముంది కాబట్టి ఏమి జరగదు. కాబట్టి...........

Mr. Speaker : Next question is postponed as the Chief Minister is out of station.

Sri A. Madan Mohan : Sir, kindly bear with me. It is not such an easy question to be set aside in such a lighter way. My submission is either the Minister is not properly informed or the Minister is deliberately trying to mislead. But the extraneous conditions as have been stated by my friend Mr. Jaipal Reddy, because of the close proximity and the relationship that is existing between Mr. Kandula Obul Reddy and the present Telugu Desam Government. either they are deliberately trying to shield Mr. Kandula Obul Reddy or the Minister is so innocent that he is not correctly informed or is he ignorant about the very functioning of the Ministry. That is unfortunate. What ever it is ...I would not like to make any further observation on that. But one thing is : When he has agreed to order an enquiry, now that this situation has to be taken into consideration because I have said, because of the proximity of the relationship between Mr. Kandula Obul Reddy and the Telugu Desam Government, we have a feeling - our feeling is a justified feeling - that any departmental personnel will not be able to do justice. As such either a senior I.A.S. Officer or a High Court Judge should be appointed to enquire into the matter. Will the Government accept this ?

శ్రీ సి. హెచ్.వి. రామజోగయ్య : స్పెసిఫిక్ కంప్లయింట్ ఇస్తే, వారు కాదిస్వయి అయ్యేటట్లు ఎంక్వయిరీ చేయిస్తాను.

Sri A. Madan Mohan ; Sir, This is our specific complaint and allegation that this area has been given to sub-lease, but the State Government did not have any permission. There is no expression of permission by the State Government. In the absence of the permission by the State Government, it amounts to illegal mining. This area has been encroached upon over 79 acres or 300 acres - whatever may be, which is reserved for by the Government for mining purpose. Now thousands of tonnes are being transported from there to Hosspet and from Hosspet it is being sent to Mangalore. We have made these specific allegations. The Minister should take it as a Complaint and now he should be ready to order an enquiry either by a High Court Judge or by a senior I.A.S. Officer.

శ్రీ సి. హెచ్. వెంకటరామజోగయ్య : దీనిలో మేము ఒకరిని సైడ్ చేసి 9-30 A.M.
మాట్లాడవలసిన పనిలేదు. ఇక్కడ గౌరవసభ్యులు చెప్పినట్లు ఓబుల్ రెడ్డిగారిని కావి

మరొకరిని కాన్ సైడ్ చేయడం జరగలేదు. అయినా యిక్కడ గౌరవసభ్యులు చెప్పిన సమాచారం ప్రకారం దానిమీద ఎంక్వయిరీ చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది కాబట్టి లీడర్ ఆఫ్ ది అపోజిషన్ చెప్పిన ప్రకారం తప్పనిసరిగా దీని మీద ఎంక్వయిరీ చేయిస్తాను. ఈ ఎంక్వయిరీ వారు చెప్పిన ప్రకారం హైకోర్టు జడ్జి ద్వారా అక్కరలేదు. ఎందుకంటే ప్రభుత్వానికి కూడా సిన్సియారిటీ ఉంది కాబట్టి దీనిమీద ఒక సీనియర్ ఆఫీసరును పంపించి ఎంక్వయిరీ చేయిస్తాను.

Sri S. Jaipal Reddy : I would request the Minister to direct the Dharma Mahamatra to enquire into it.

Sri A. Madan Mohan : We agree for that. Now, the last thing that remains is, the facts are in dispute. In as much as we are saying that there is illegal mining going on and the information is there is no such illegal mining. I would like to request the Minister through you that if such misleading and worng information is supplied to the Minister, the departmental officers that are responsible for giving such information have to be punished. Is the Minister prepared to take action against them ?

మిస్టర్ స్పీకర్ : ఒకరు ధర్మ మహా మాత్రచేత ఎంక్వయిరీ చేయించమంటు న్నారు, ఒకరు జడ్జి ద్వారా ఎంక్వయిరీ చేయించమంటున్నారు. ఎవరో ఒకరిచేతనే ఎంక్వయిరీ చేయించమని చెబితే బాగుంటుంది.

Sri Ch. Venkata Rama Jogaiah : Definitely. We will take action if any wrong information is supplied to us.

Sri S. Jaipal Reddy : We suggested an enquiry by the Dharma mahamatra. What happened to my proposal ?

Mr. Speaker ; He has already said the enquiry will be by a Senior officer.

Sri A, Madan mohan : What for is the Dharma mahamatra meant ?

శ్రీ వసంత నాగేశ్వరరావు : గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ కందుల ఓబులరెడ్డిగారిమీద ఆరోపణ చేసారు. కాబట్టి యీ లీజ్ గవర్నమెంటు ఆఫ్ ఇండియా సర్కార్ గారికి మంజూరు చేసినదా, లేక ఓబుల్‌రెడ్డిగారికి మంజూరు చేసారా అనేది కావాలి.

Sri S Jaipal Reddy : Sir. we suggested an enqiry by Dharm mahamatra. What hpppened to the propcsal.

Mr. Speaker : He has already said that.

Sri S. Jaipal Reddy : Let him say 'no' at least.

శ్రీ సి. హెచ్. వెంకటరామజోగయ్య : ఒక సీనియర్ ఆఫీసరును పంపించి ఎంక్వయిరీ చేయిస్తాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు : నా ప్రశ్నకు సమాధానం మంత్రిగారు యివ్వలేదు.

శ్రీ సి. హెచ్. వెంకటరామజోగయ్య : అసలు కందుల ఓబుల్‌రెడ్డిగారు సీనులో లేరు. సత్తార్ గారికి మాత్రమే లీజు యివ్వడం జరిగింది. కందుల ఓబుల్ రెడ్డిగారు దొంగతనంగా మైన్స్‌నుంచి మెటీరియల్ పట్టుకువెడుతున్నారు అని యిక్కడ గౌరవసభ్యులు అంటున్నారు కాబట్టి దానిమీద అది అవునో కాదో ఎంక్వయిరీ చేయిస్తాము.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ అవర్ యింతటితో ముగిసింది.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల) : క్వశ్చన్ అవర్ అయిపోయినప్పుడు యింకా క్వశ్చన్స్ మిగిలితే వాటికి మినిష్టరు ఆన్సర్ చేయడం మొందు ఒక్కొక్క సప్లమెంటరీ వేయడం ఆనవాయితీగా వస్తున్నది. సరిగా మంత్రులు సమాధానములు యివ్వకపోవడంవల్ల యీ యిబ్బంది వస్తున్నది.

మిస్టర్ స్పీకర్ : గంటలకొలది ఒకే క్వశ్చన్ మీద సప్లమెంటరీలు వేస్తూ ఉంటే ఏమీ చేయాలి? I cannot help it. I cannot extend the Question-hour beyond one hour. I am sorry.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి : దానిని స్పీకరుగారు రెగ్యులేట్ చేయవలసిన అవసరం ఉంది.

మిస్టర్ స్పీకర్ : దానికి ఏమి చేయాలో సభ్యులే సూచన చేయండి ఏమయినా క్వశ్చన్ అవర్‌కు కన్‌ఫైన్ కావాలి. Either confine to the Question-Hour or forego some Questions that is all.

డా. వై ఎస్. రాజశేఖరరెడ్డి : ఒక్కొక్క సప్లమెంటరీ ఎలా చేస్తే రెండు నిముషాలలో మిగతా క్వశ్చన్స్ పూర్తి అవుతాయి. ఇక్కడకు వచ్చేముందు మంత్రులు కూడా పూర్తి సమాచారంతో వస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : మిగతా క్వశ్చన్స్‌కు ఒక్కొక్క సప్లమెంటరీ ఎలౌ చేస్తున్నాను. Q. No. 28 postpone చేస్తున్నాను.

## Loan From World Bank for Development of Irrigation in the State

29—

*1369-Q.—Sarvasri Y. S. Rajasekhara Reddy, A. G. Krishna, K. Nagarjuna Reddy and M, Narayana Rao : Will the Minister for Works be pleased to state :

a) whether it is a fact that the World Bank sanctioned a loan to the State Government to the extent of 10 crores 80 lakhs dollars towards Pochampadu Irrigation Project, Godavari Barriage and A.P. Agricultural Credit Projects in Andhra Pradesh ;

b) whether it is also a fact that the World Bank sanctioned to the State Government 14 crores 50 lakhs dollars for the development of irrigation and development of cultivated area in our State ; and

c) if so, the proposals before the Government for its utilisation ?

(నిర్మాణాల శాఖమంత్రి) నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :

ఎ,బి) మన రాష్ట్రంలోని సేద్యపు నీటి ప్రాజెక్టులకు, సాగు చేసిన ప్రాంతాల అభివృద్ధికి గాను ప్రపంచ బ్యాంకు ఈ క్రింది మొత్తాలు మంజూరు చేసింది.

(1) శ్రీరాం సాగరు ప్రాజెక్టు (పోచంపాడు (చ.దశ) కు 30-6-1972 నుండి 31-3-1977 వరకు 39 మిలియన్ల అమెరికా డాలర్లు అంటే దాదాపు 29.25 కోట్ల రూపాయలు)

(2) నర్ ఆర్థర్ కాటన్ బ్యారేజి ప్రాజెక్టుకు : 7-3-1975 నుండి 45 మిలియన్ల అమెరికా డాలర్లు అంటే 36 కోట్ల రూపాయలు.

(3) నాగార్జున సాగరు ప్రాజెక్టుకు : 1976 నుండి 1984 జూన్ వరకు 145 మిలియన్లు అమెరికా డాలర్లు అంటే 130.50 కోట్ల రూపాయలు.

సి) పోచంపాడు ప్రాజెక్టు, నర్ ఆర్థర్ కాటన్ బ్యారేజి ప్రాజెక్టు విషయంలో ఆ ఋణాన్ని పూర్తిగా వినియోగించడం జరిగింది. నాగార్జున సాగరు ప్రాజెక్టు విషయంలో, ప్రధాన కాలువ, పంపిణీ కాలువల అభివృద్ధికి, పొలదల ప్రాంత అభివృద్ధికి గాను 1983 డిసెంబరు వరకు రూ.97.21 కోట్ల మొత్తాన్ని వినియోగించడం జరిగింది.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా వరల్డ్ బ్యాంకు నుంచి రాబోయే నిధులు ఎప్పటి లోగా అందుతాయి?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి : శ్రీశైలం రైట్ బాంక్ కెనాల్ కోసం, తరువాత శ్రీరామపాదసాగర్ స్టేజ్ 2 కోసం వరల్డ్ బ్యాంకుకు పంపడం జరిగింది. వారు వచ్చి పరిశీలించడం జరిగింది. వీలయినంత త్వరలో అంగీకరిస్తారని అనుకుంటున్నాము. ఈ రెండిటి గూర్చి అంగీకరించిన తరువాత, క్లియరెన్స్ వచ్చిన తరువాత, ఇంకా కొన్ని ప్రాజెక్టుల కొరకు పంపాలని అనుకుంటున్నాము. మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి 205 చెరువులు పధకాలను కూడా యూరోపియన్ ఎకనామిక్ కమ్యూనిటీకి పంపడం జరిగింది. అవి కూడ త్వరలోనే రావచ్చునని అనుకుంటున్నాము.

### Development of "Surya Lanka" Near Bapatla, Guntur District Into Rocket Launching Centre

30—

*597-Q.— Sri Nissankara Rao Venkata Ratnam : Will the Minister for Works be pleased to state :

a) whether "Surya Lanka" near Bapatla in Guntur district is being developed into Rocket Launching Centre ;

b) If so, the present stage at which it stands ; and

c) the number of local people employed therein ?

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి :

(అ) నుంచి (ఇ) ఇది భారత ప్రభుత్వం రక్షణ మంత్రిత్వ శాఖకు సంబంధించిన విషయం. రాష్ట్ర ప్రభుత్వం వద్ద దీని విషయంలో ఏట్టి సమాచారం లేదు.

శ్రీ ఎన్. వెంకటరత్నం : అధ్యక్షా, ఇది కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన విషయమన్న మాట నిజమే. కానీ మన రాష్ట్రానికి సంబంధించినది కదా? ఇక్కడ స్థానికులకు ఎవరికైనా ఉద్యోగాలు ఇస్తున్నారా? అందరిని ఉత్తర భారత దేశం నుంచే తెస్తున్నారా? శ్రీహరికోటలో లాగా లాంచింగ్‌గా చేస్తున్నారా? మన సహకారంతో జరిగే కార్యక్రమం కనుక మనం కూడా దీనిని గుర్తించవలసిన అవసరం ఉంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి : ఈ ప్రశ్న వచ్చిన తరువాత ఈ విషయంలో డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్‌కు వ్రాయడం జరిగింది. వారు మెటీరియల్ లేదన్నారు. డిఫెన్స్ మినిస్టర్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు వ్రాయడం, టెలెక్స్ మెసేజ్

విషయం కూడా జరిగినా వారు జవాబు చెప్పలేదు. కారణాలు తెలియదు. బహుశా సిక్రెసీ, సెక్యూరిటీ గురించి ఆలోచిస్తుండవచ్చును. వారి వద్ద నుండి సమాచారమేదయినా వస్తే, తప్పకుండా గౌరవ సభ్యునికి అందచేస్తాను.

A.Q. Postponed from 13-2-1984

### Comprehensive Schemes for the Welfare of Toddy Tappers

8—

*3292 Q.-Sri Koneru Nageshwara Rao : (Kothagudem) : Will the Minister for Excise be pleased to state :

a) whether It is a fact that the Government are drawing up a comprehensive scheme to better the welfare of the Toddy tappers in the State ; and

b) if so; the details of the same ?

అబ్కారీ శాఖమంత్రి (శ్రీ టి. జీవన్‌రెడ్డి) :

ఎ) అవునండి

బి) గీతపనివారి సంక్షేమ పథకానికి సంబంధించిన వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది.

### Statement to Clause (b)

The salient features of the proposal for Toddy Tappers Welfare Scheme to promote the welfare of the todday tappers and workers in the State are as follows :

1) MEMBERSHIP :

Every employee in the toddy business and the members of Tappers Cooperative Societies and individual tappers under Tree For Tapper Scheme are eligible to become members.

2) Constitution of Welfare Fund :

The proposal envisages for constitution of Tappers Welfare Fund to take up the following welfare measures :

1) Group Insurance Scheme.
2) Loans for running the leases of toddy contracts.
3) Medical facilities.

4) Educational concessions.
5) Supply of implements required for tapping.
6) Loans for promoting the tapping industry.
7) Construction of small houses on loan basis.

Every member shall contribute 10% of his wages to the Fund and the employees shall also contribute equal amount to the Fund.

i) In the case of members of Tapper Co-operative Societies who do business, the Society shall contribute to the Fund, which shall be 10% of its income.

ii) In the case of tappers under Tree For Tapper Scheme, individual tapper will contribute 10% of his income to the Fund.

Government may set apart 1% of Excise revenue derived each year from toddy shops towards the Fund.

3) Constitution of Board :

In order to operate the Welfare Fund, a Board will be constituted with the following members nominated by the Government :

| | |
|---|---|
| 1) Chairman | Headed by the Secretary, S.W. Deptt. |
| 2) Member | Nominated by the Commissioner of Excise. |
| 3) One member from each organisation | 1. A.P. Geeta Parisramika Sangham.<br>2. A.P. Tappers' Co-operative Federation.<br>3. A.P. Tapping Industries Employees' Union. |
| 4) Representative from Finance Department. | |

4) Advisory Functions of The Board :

The Board shall advise the Government on :-

i) Such matters as the Government may refer to it from time to time.

ii) Generally on all matters connected with administration of the Scheme and in particular

a) progress of recovery of contribution to the Fund and other charges.

b) expeditious disposal of prosecutions

c) speedy settelments of claims

d) annual rendering of accounts to the members of the fund

e) Speedy sanction of advances.

iii) Any other matter dealing with the general administration of the Fund not covered by the items mentioned above.

5) Appointment of Chief Welfare Fund Inspector and Welfare Fund Inspectors :

The Government may appoint a Chief Welfare Fund Inspector not below the rankof Deputy Commissioner of Excise who shall be the Chief Executive Officer of the Board and shall be subject to the general control and superintendence of the Board.

The Government may also appoint as many Welfare Fund Inspectors as it may consider necessary to assist the Chief Welfare Fund Inspector.

6) Powers and Functions of the Chief Welfare Fund Inspector :

The accounts of the Tappers' Welfare Fund shall be maintained by the Chief Welfare Fund Inspector in such form and manner as may be prescribed by the Board with the approval of the Government. He wll sanction expenditure on contingencies, supplies and services on purchases of articles required for administering the Fund, subject to the limits which he may be authorised by the Board. He may also exercise administrative and financial powers as may be delegated to him from time to time by the Board after the approval of the Government.

7) Audit of The Fund :

1) The Accounts of the Tappers' Welfare Fund including the Administration and Account shall be audited in accordance with the instructions issued by the Government in consultation with the Accountant General.

2) The charges on account of audit shall be paid out of the Administration Account.

8) Advances During Un-Employment :

In case a toddy shop or premises has been locked up or closed down for more than thirty days and its employees are rendered unemployed without any compensation, the Chief Welfare Fund Inspector. on being satisfied that no compensation to the employee is likely to be paid by the employer within a reasonable time, may authorise payment to a member who was employed by such toddy

shop or premises one or more non-recoverable advances. subject to maximum of three, from his account in the Fund not exceeding such employee's own total contributions including interest thereon upto the date of payment.

9) Advances for Illness :

A member may be allowed non-refundable advance from his account in the fund in case of :

a) hospitalisation lasting continuously for one month or more or for major surgical operation in a hospital or

b) suffering from T.B., leprosy, paralysis, cancer or asthama and having been granted leave by his employer or on an affidavit in case of a member of a Society or T.F,T. for treatment to the said illness

10) Payment of Accumulated Amount From the Fund of Deceased Member :

On death of a member before the amount Standing to his credit, has become payable

i) In case if a nomination made by the member, the amount standing to his credit in the Fund or that part thereof to which the nomination relates shall become payable to his nominee or nominees in accordance with such nomination or

ii) if no nomination subsists or if the nomination relates to a part of the amount standing to his credit in the Fund, the whole amount or the part thereof to which the nomination does not relate, as the case may be, shall become payable to the members of his family in equal shares.

11) The Drawal of Full Amount From the Tappers' Welfare Fund :

A member may withdraw the full amount standing to his credit in the Fund :

a) on attaining the age of 58 years :

b) on account of permanent and total incapacity for working due to bodily or mental infirmity duly certified by a registered medical practitioner designated by the Board.

శ్రీ ఎన్. రామవరెడ్డి : సభాసమక్షంలో ఉంచిన వివరణలో మంత్రిగారు కొన్ని అప్పులు ఇస్తున్నామన్నారు. అటువంటివి ఇవ్వడంలేదు. 1 శాతం మాత్రమే టాపర్స్ వెల్ ఫేర్ కు ఫండ్ కు గవర్నమెంటు నుండి ఇస్తున్నట్లు చెప్పారు. కనీసం

10 శాతం అయినా కేటాయించాలి. ప్రయత్నం చేస్తారా? లీజుకి అవసరమైన మొత్తాన్ని బ్యాంకుల నుండి అప్పు ఇప్పించే పద్ధతినేమైనా ఆలోచిస్తారా?

శ్రీ టి. జీవన్‌రెడ్డి : పథకం ఇంకా డ్రాఫ్ట్‌స్థాయిలోనే ఉంది. పూర్తి అయిన తరువాత గౌరవ సభ్యుల సూచనలను దృష్టిలో పెట్టుకుంటాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : వివరణలో మూడు సంఘాలను మాత్రమే పేర్కొన్నారు. ఇంకొక సంఘం కూడా ఉంది.

శ్రీ టి. జీవన్‌రెడ్డి : వివరాలను ఇవ్వండి.

శ్రీ బి.హెచ్. భూపతిరావు (పాలేరు) : చెట్టు పైన నుండి పడి చనిపోయిన వారికి రు. 5,000 ఇచ్చే విధానం ఉంది. దానిని 10,000 లకు పెంచాలని డిమాండ్ చేయడం జరిగింది. గత అసెంబ్లీలోకూడా రు. 10,000 చేయడానికి ప్రయత్నిస్తామన్నారు. ఇంత వరకూ ఏమీ కాలేదు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి : చెట్టు పై నుండి పడి చనిపోయిన వారికి గత ప్రభుత్వంలో రు. 2,000 ఉండేది. దానిని రు. 5,000 చేసాము. ప్రస్తుతం ఇదే సక్రమంగా పేమెంట్ అయేటట్లు చూడడం జరుగుతోంది.

Mr. Speaker : The Short Notice Question is being postponed since the Chief Minister is out of station. The matter under rule 329 is also postponed due to the above reason.

## CONDOLENCE MOTION

re : Demise of Sri Yuri Andropov, President of USSR.

Mr. Speaker : I am now moving the condolence motion.

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Yuri Andropov, President of the Union of Soviet Socialist Republic and conveys its deep sense of sympathy to the People of the Union of Soviet Socialist Republic."

ఈవార్త మనందరికీ తెలిసినదే. అంద్రోపోవ్‌గారు శాంతి కాముకులు. భారత దేశానికి సంబంధించి ఎంతో ఆప్యాయతా, అభిమానము ఉన్న వ్యక్తి. వారు మరణించడం దురదృష్టం. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ, రెండు నిముషాలు మౌనం పాటిద్దాము.

The House then adopted the motion nem con.

## BUSINESS OF THE HOUSE

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : అధ్యక్షా, సి.ఎం.గారు కడప వెళ్లారని చెప్పారు. 329 క్రింద యిచ్చినది రేపు తీసుకుందామని అనుకున్నాము. కానీ కడపలో జరిగిన ఫైరింగ్ గురించి ఏమి జరిగిందో ఎవరైనా మంత్రి ద్వారా సభకు తెలియచేస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : ముఖ్యమంత్రిగారు రేపు వస్తారు. స్టేట్‌మెంట్ ఇస్తారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి : ముఖ్యమంత్రిగారు వచ్చి రేపు చెబుతారు. ఆన్ ది స్పాట్ స్టడీ చేసి, అన్నీ విచారించి, ప్రకటన చేస్తారు.

Sri M. Venkaiah Naidu : I am not questioning about the circumstances or asking for details of the incident. If the Chief Minister is not here, the Government is there and they must inform the House when it is in Session about the information ,they have so that the House might be seized of the matter.

మిస్టర్ స్పీకర్ : ఈరోజు ఒకసారి, రేపొకసారి సాధ్యంకాదు. రేపే పెట్టుకుందాము.

Sri S. Jaipal Reddy : It is good that the Chief Minister himself has gone personally to enquire into the matter, the circumstances under which firing took place and talk to the people themselves. But It is also equally necessary for this House to be informed of those circumstances to reflect the feeling that have been aroused by the people in the wake of this firing.

Mr. Speaker : By whom ?

Sri S. Jaipal Reddy : The Government knows. If the Chief Minister is not there, do you mean to say, the Government is not functioning ? Somebody must be able to give us the information.

Sri S. Jaipal Reddy : The Government must make a statement on the actual conditions that obtained at the time of firing.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ (సుజాత్‌నగర్) : ఈ విషయంమీద సి.ఎమ్ గారు సమాధానం ఇస్తారు మంచిదే కానీ, అక్కడ సీరియస్ అయిన కండిషన్ ప్రివైల్ అయింది. పోలీసుల కాల్పులు జరుగుతున్నాయి. దాంట్లో ఒకళ్లు చనిపోవడం, 2, 3 గాయపడడం, ఈ సమస్యపై 329 నోటీను ఇవ్వడం ప్రొద్దున జరిగింది. సమగ్రమైన రిపోర్టు పెట్టించినాకూడా, పూర్తి విషయాన్ని కాస్త వెలుగులోకి రావడానికైనా, అక్కడ ప్రజలు భయభ్రాంతులయి వున్నారు. ప్రశాంతంగా జరుగు

తున్న బందు అది. పోలీసులు తలకాయ లేకుండా కాల్చిన కాల్పులకు హింసాకాండ జరిగింది. బందు అంటే ప్రజాస్వామ్యమైనది, పెద్దవెపన్ కాదు. స్వాతంత్ర్య సమరంలో లా సాగించినటువంటి బందే. పెద్ద వెపన్ కాదు. ఇలాంటి దానినే సహించలేని ప్రభుత్వం కాల్పులదాకా పోయి అలంఖాన్‌పల్లె అంతా రక్తసిక్తమైన సంఘటనను, సీరియస్ విషయాన్ని వదలి రేపటికి వాయిదా వేయడం, వారి స్టేటు మెంటు కోసం ఎదురు చూడడం మంచిదికాదు అని నేను మనవి చేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : మీకు తెలుసు అక్కడ ఉన్నటువంటి సిట్యుయేషను. మొన్న ప్రొద్దున మీతో మాట్లాడుతున్నప్పుడు అక్కడ సెక్రటరీ గారు కూడా ఉన్నారు. అయ్యా; కడపలో పీస్‌ఫుల్‌గా ఈ ఐక్య కార్యాచరణ సమితి తరపున రిలేఫాస్ట్ జరుపుతున్నటువంటి వారిమీద అనవసరంగా ఎస్.పి. గారు పర్సనల్ సూపర్‌విజన్‌కు అక్కడికి వెళ్ళి టెంటులు పెరికివేసి అక్కడ రిలే హంగర్ స్ట్రైయికు చేస్తున్నవారిని తీసుకుపోయి అరెస్టు చేసి పోలీసు స్టేషనులో లాకప్‌లో వేశారని తెలిసి అప్పటికప్పుడు నేను వెళ్ళి. మళ్లీ నా జ్యూరిస్‌డిక్షన్‌లో ఇలాంటి అల్లర్లు, స్ట్రైయికులు అంటే మీ తాట వలుస్తాను అని, ఎన్.టి. రామారావుగారు ఎన్.జి.ఓల మీద అన్నట్లు, ఉద్దేశ్యం ఏమిటి. పీస్‌ఫుల్‌గా జరుగుతున్నటువంటి దానిని అనవసరంగా పోలీసులు టెంటులు పీకేసారు. మొన్న దీనిమీద 329 నోటీసు ఇచ్చిన తరువాత అది అడ్మిట్ అయింది. దాని తరువాత నాకు వచ్చిన ఇన్ఫర్మేషను ఏమిటంటే ఉదయం 11, 12 గంటల మధ్యన ఏమాత్రం గలాటా లేకుండా ట్రాఫిక్ అంతా అలంఖాన్‌పల్లె అనే చోట ఆపారు. ఆ ట్రాఫిక్ 2, 3 గంటలు ఆపించిన తరువాత, టూరిస్టు బస్సులు కానీ, బస్సులు కానీ ఆపితే పాసింజర్సు ఇబ్బంది పడతారని అది కూడా పంపించి వేయడం జరిగింది. ఆ విధంగా పంపించిన తరువాత కూడా అడిషనల్ సూపరింటెండెంటు ఆఫ్ పోలీస్ అక్కడికి పోయి మీరు లారీలు ఆపుతారా మీకు ఎంత ధైర్యము? నా జ్యూరిస్‌డిక్షన్‌లో అని చెప్పి అన్‌వారెంటెడ్‌గా లాఠీ ఛార్జ్ జరిపించి, మరి వెనక్కి పరుగెత్తిపోయే మనుష్యుల మీద కాల్పులు జరిపించారని నాకు ఖచ్చితమైన ఇన్ఫర్మేషన్ ఉంది. హై హాండెడ్‌గా మరి అంతకు ముందు జరిగిన పోలీసు హరాస్‌మెంటు మామూలు ప్రజల పైన ట్రైట్స్ జరిపిన విషయంచూస్తే, ఇప్పుడు వీళ్లు ఏమాత్రం ఆలోచనా కూడా లేకుండా తప్పకుండా పోలీసువాళ్లు కాల్పులు జరిపారనడంలో వేరే ఆలోచించాల్సిన పనిలేదు. మరి ఇంత సీరియస్‌గా ఉంటే పరిస్థితి అక్కడ భయాందోళనలు ఎక్కువగా ఉంటే కూడా కనీసం ప్రభుత్వం అనేది ఉంటే, కనీసం బాధ్యత అనేది ఉంటే ఈ హౌసుకు ఏమి జరిగిందనేది తెలియచెప్పవలసిన అవసరం ఉందా లేదా అని నేను అడుగుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : పరిస్థితేమో చాలా సున్నితము. ఎందుకంటే ఒక వైపున మాకు అన్యాయం జరిగింది అనేటటువంటి అభిప్రాయం అక్కడ ఉన్నది.

దానిని మనం తొలగించి, రాజకీయంగా ఉపయోగించుకునే శక్తులకు తడిమివేసే దానికి బదులుగా ఇట్లాంటి పర్వులు ప్రైవేట్ చేయడానికి తోడ్పడుతాయి. కనుక ప్రభుత్వం చాలా జాగ్రత్తగా వ్యవహరించి, ఆ కాల్పులు ఎందుకు జరిగాయో, పరిస్థితులు ఎందుకిలా వచ్చాయో తెలుపవలసి వుంటుంది. అందు కొరకు కనీసం సభలో తెలియచేయవలసిన అవసరంవుంది. ఇప్పటికైనా ప్రభుత్వంలో ఎవరైనా ఈ విషయానికి బదులు ఇచ్చి, తరువాత పూర్తి వాస్తవాలతో స్టేటుమెంటు ఉంచే, ఆ విధంగా ఉంచే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్: శ్రీనివాసులురెడ్డిగారు, మీరు ఏమైనా దీనికి సమాధానం ఇవ్వ గలరా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి : రేపు తప్పకుండా వారు వచ్చిన తరువాత స్పష్టంగా ప్రకటన చేస్తారు ఏమి జరిగిందో? ఎటువంటి పరిస్థితుల్లో, ఏ సందర్భంలో అనేటటువంటిది కూడా వారు చెబుతారు. వారు స్వంతంగా చెప్పడానికే అక్కడికి పోయినారు. మీరు ఆగ్రహించవద్దు. వారు వచ్చిన తరువాత ఏమి చర్య తీసుకోవాలన్నది కూడా నిర్ణయించి చెపుతారు. రేపే ప్రకటన చేస్తారు. దయచేసి అన్యథా తలచవద్దని చెబుతున్నాను.

## POINT OF SUBMISSION

re : Cyclone in Nellore District.

Sri A. Madan Mohan : Today's news papers have carried the news that there has been cyclone in Nellore District and taluks of Sulurpet, Naidupet, and Wakadu were in danger. Road links were cut off from Madras and Nellore.

Last night when the Chief Secretary was enquired about this, he said there was no information so far. It is normally in such a situation, the Government should be vigilent. For the last 3 days, there were rains and some parts were cut off and people marooned. The Government does not have any information about this. My colleague could talk to the District Collector, Nellore. It was informed that she could not go and the Dy. Collector was asked to go to assess the situation. The situation seems to be very bad. I want to know whether the Government is aware of this? If it is not aware, atleast now the Government should wake up from its slumber and try to reach the people and help them in a situation like this.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు : నోటీసు ఇవ్వడం జరిగింది. దాని మీద ఇప్పటికిప్పుడు పరిశీలించి సమాధానం చెప్పలేరు కనుక మంత్రిగారు వస్తుంటే కూడా

అడిగాను. ఇప్పుడు మీరు ఏమి చేస్తున్నారు. నిద్ర లేదా అని నేను వారిని అడగటం లేదు. పూర్తి వివరాలు మనకు తెలియదు.

We came to know that so much crop was damaged.

మొత్తం నెల్లూరులో మొలకెలకు వచ్చే పరిస్థితి. మొత్తం పొలం నీళ్లతో నిండి ఉంది. 4, 5 రోజులలోగా పంటకోసే పరిస్థితి ఉంది. హాబుల్ చెరువు తెగి పోయిందని, రెండు మూడు చోట్ల కట్ ఆఫ్ అయిపోయిందని, ట్రాఫిక్ కూడా ఆగి పోయిందని తెలిసి కలెక్టరుగారిని కాంటాక్ట్ చేద్దామంటే. పరిస్థితి ఇంతకు ముందు రెండు సార్లు నెల్లూరులో దెబ్బ తిని ఉంది. ఈ సారి కాస్త పరిస్థితి మెరుగ్గా వుంది అనుకున్న తరుణంలో ఇది జరగడం, మంత్రిగారు నెల్లూరు వాస్తవ్యులు (శ్రీనివాసులు రెడ్డి) కనుక, మరి వారో లేక వ్యవసాయశాఖామాత్యులో ఎవరైనా సరే కానీ దాని మీద సమగ్రమైన వాస్తవం ఏమి జరిగిందనేది చెప్పమని నేను మనవి చేస్తున్నాను. తక్షణ సహాయం కోసం జిల్లా కలెక్టరుకు మెసేజ్ పంపించి వారి ఇబ్బందులను తొలగించడం కోసం కాస్త సహాయక చర్యలు తీసుకోవలసినదని చెపుతున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి : ఇప్పుడే అందినది. కలెక్టరు, నెల్లూరు నుండి.

This is the message received from Mr. Giri, Relief Commissioner :—

"Spoke to the District Collector, Nellore District late in night. Informed that the Southern parts of Nellore District have received very heavy rain fall 200 mm of rain in less than 48 hours and there have been some Tank Breaches in Sullurpet. 4 villages have said to be in waters and people from affected areas have been evacuated· People have been taken to the places of safety. The Town of Sullurpet was inaccessable as the flood waters had surrounded the area. Water was over flowing on the National highway.

The Collector is sending the Jt. Collector and the Superintending Engineer by tomorrow 5.00 a.m. to see the affected areas and make an on the spot assessment and we will send a report by 10.00 a.m. on 15-2-1984. No loss of life reported so far. Further report will follow on receipt of Collector's report by about 11.00 a.m."

**Mr. Speaker :** This Calling attention matter re : Harrassment and killing of a Harijan youth by high caste land lords in Thanjalpur Village, Nizamabad District, is postponed since the Chief Minister is not here today.

## PAPERS LAID ON THE TABLE

re : 21st Annual Report of the Andhra Pradesh Industrial Development Corporation Limited for the year 1981-82.

Sri Ch. Venkatarama Jogaiah : Sir, on behalf of the Chief Minister, I beg to lay on the Table a copy of the 21st Annual report of the Andhra Pradesh Industrial Development Corporation Limited for the year 1981-82 together with Audit Paras and the comments of the Comptroller and Auditor General of India. in compliance with Section 619-A (3) of the Companies Act, 1956.

re : Appropriation Accounts 1981-82, Finance Accounts 1981-82, the Report of the C.A.G. of India for the year 1981-82 (civil) and (Revenue Receipts).

Sri N. Sreenivasul Reddy : Sir, on behalf of the Minister for Finance, I beg to lay on the Table a copy each of the Appropriation Accounts 1981-82, Finance Accounts 1981-82, the Report of the Comptroller and Auditor Generel of India for the year 1981-82 (Civil) and the Report of the Comptroller and Auditor General of India for the year 1981–82 (Revenue Receipts) of the Government of Andhra Pradesh under Clause (2) of Article 151 of the Constitution of India.

Mr. Speaker : The papers laid on the Table.

## MOTION ON ADDRESS BY THE GOVERNOR

(Discussion Contd.)

Mr. Speaker : Mr. A. Madan Mohan will continue his speech.

Sri A. Madan Mohan (Siddipet) : Mr. Speaker, Sir, Mr. N. Venkataratnam and Mr. M. Kishen Rao were trying to throw blame on the Central Government during their speeches made. They never talked about the incompetency or inefficiency of the present Government. They were only trying to take refuge under the lame excuse that the Central Government has not been helping them and assisting them. I would like to give certain statistical figures in respect of Central Government coming the rescue of the State Government. It is only because of inefficiency and incompetency, the Government has not been able to complete the targets. For example, in I.R.D.P. out of 11.32 lakh beneficiaries, it is only that the State Government could reach 1.98 lakh people. This is a very disappointing figures. Inspite of the Government of India providing

the funds to the State Government. It is by way of lack of imagination, sincerity, the Government has not been able to cover all the 11.32 lakhs of people and reach the target. On the contrary, they could read only 1.98 lakh people. This Government talks of efforts made towards the welfare of S.Cs and S.Ts. Whenever you go through the figures, this Government does not have the sense of commitment towards the weaker sections. As a matter of fact they should have covered about 1 lakh population of S.Cs. by the end of this year. But the State Government could cover only 48,000 S.Cs. I can quote 100 and odd figures where the Government of India inspite of giving money to the State Government, they could not spend it. You know whether it is I.R.D.P., N.R.D.P., Gramodaya and other various schemes under minimum needs programme, it is the Government of India which gives money. For P.H.Cs. also, funds are given by the Government of India. 70 per cent of the Schemes are covered by the Government of India, whether it is leprosy scheme, T.B. Control programme or running of P.H.Cs. or any thing. I would like to know from the Government as to what is the contribution of this State Government in all these matters and how they would justify in blaming the Central Government over their failure. I would like to put a question to the State Government on this-

(MR. DY. SPEAKER IN CHAIR)

It is very unfortunate to say that before you came to power you made sevaral promises and after coming to power, you could not fulfil your promises. Why don't you accept your failures ? You did not have the moral ccurage to accept your failures.

In respect of I.R.D.P., I have given statistics. In regard to N.R.E.P., Gramodaya and others, they are all Government of India schemes, P,H-Cs. are running with Government of India funds. The major irrigation schemes are funded by Government of India. Government of India gave Rs. 125 crores, How much money has been spent ? How you can blame the Central Government and say that the funds are not being provided by Government of India ? You spent huge funds on One Year Annual Celebrations of your Government. You said that this is the First Annual Celebrations of the Andhra Pradesh Government. It is wrong. It is not the Annual Conference or Celebrations of the Andhra Pradesh Government. The Government of Andhra Pradesh has came in the year 1956. It is only the Telugu Desam's annual Conference and not the annual Conference of the A.P. Government. It is really wrong to say that it is the first annual conference or annual celebrations of Government of Andhra Pradesh.

They spent huge amounts with the life size photoes of the Chief Minister. What is that they can boast for.

You said about the construction of houses for weaker sections. I would like to ask as to how many houses you have been able to construct in favour of harijans, girijans, backward classes and other economically weaker sections. You have no figures. You are boasting about annual conference. You said you have built so many houses. You quote one district in which you were able to complete it. Yov have promised to do by June last. You spoke high about your drinking water facility being provided. Last year people have suffered but they have put up with it. They also wanted to give an opportunity to the State Government since it has come recently. Even in the twin cities the people have suffered. Now the newspapers are reporting that there is acute drinking water scarcity. What have you done in that direction ? Did you really plan for that ? There were calamities like cyclone etc. This Government has miserably failed to go to the succour of the people and provide the necessary relief measures to the people. We thought it is only cyclone and a natural calamity, but unfortunately it was a political calamity. The Chief Minister went to Kashmir forgetting the sufferings of the people here. He has left the people of the State in such a helpless situation and was indulging in luxury of Kashmir conclave. So, it was not only a natural calamity but it was a political calamity to the State.

Now you are speaking about Rs. 2 per K.G. rice. What is happening now ? Before elections you promised that you will provide rice to every person living in Andhra Pradesh. When you came to power you said all the people are not eligible and fixed certain income limit. I don't know what are the green cards, yellow cards. The reports that we get from the villages is that the entire programme is very tardy and slow. In some cases it is not being supplied. On an average a person who do manual labour require 15 K.Gs of rice in a month. What the State Government is giving is too small. The rest of the rice required he has to purchase from the open market. Do you know the price prevailing in the open market ? They have to purchase at Rs. 4.30 per k.g. During our Government's time the difference in the open market price was 20 paise to 30 paise. In your Government there is almost hundred per cent increase. Why it is so ? It is only because of the fact that this Government wanted to benefit the millers and the middlemen. If anybody is benefitted, it is only the millers and middlemen. They are benefitted by the policies of the State Goverment and not the others. The record is before us. Never in the annals of Andhra Pradesh history the millers and middlemen were benefitted so much as during the one year. It is

because of the wrong and inefficient policies of the State Government. I would like to offer constructive suggestion to the Government provided it has the will to accept. Why not the Government take the entire distribution system of foodgrains so that it could avoid millers and middlemen. That is a good suggestion. This year the achievement in foodgrains is 150 lakh tonnes. If that is the case the Government should be in a position to really take the entire administration of price control and try to see that the public distribution system is completely taken over by the Government. By that way you will be able to avoid the middlemen. That is good suggestion. I don't know whether the Government is sincere enough to accept my suggesion.

Regarding Rayalaseema aspect, I have said even before the Assembly had commenced. I said that the Government would be failing in its duty if it does not take the alarming situation into notice and try to solve the problem. This was said by me even day before yesterday, but unfortunately it has already gone to the extent of firing. I don't know how the situation is going to erupt.

Regarding untouchability and the cases I want to say this Government is not sincere. It is not sincere in respect of the scheduled castes. When you look into the figures. it is all time low. Whether all cases are prosecuted and convicted. I would not like to go further into details.

About the irrigation potential, I want to know to what extent you are able to create the potential. You have promised to complete Nagarjunasagar in 83-84. Were you able to do that ? What about your Telugu Ganga project. Whether it really made any advancement ? You are trying to blame the Government of India that it has not given clearance. I would like to ask the State Government whether you have convened the conference of the forest officers, because it has to clear 10,000 to 15,000 hectares of land of the forest department. Did you send recommendation of the central Water and Power Commission. . Your primary job is to blame the Government of India. It speaks of your inefficiency. If you think that you can live under this for a peetty long time you are sadly mistaken.

About the law and order I would like to say one thing. They are boasting about law and order situation. Mr. Deputy Speaker Sir during the past six months not a single day went off without more than one dacoity and rape cases. I am only quoting the figures of police and officials. The Government should be ashamed. They have been able to catch Rs, 20 lakhs of bank cash. My information

is, one private individual who went and told the police that a particular person was sitting in the bar and spending thousands of rupees and his activities were suspected. The police then took two days to catch the culprits and for that the Chief Minister patted at the back of the police and the police is trying to grow in its wings. In fact I have nothing against the police officers or D.G.P. or the Special I.G.P. I know them. They are good officers. What I am trying to see is, because of the wrong policies of the State Government the entire morale of the police has gone down. This Government has really killed their morale. That is why it has proved to be the most inefficient in the State. There are frequent transfers of the D.G.Ps and high police officers. Officers with integrity, efficiency are not taken into consideration. Some juniors have been given importance. The Chief Minister being the head of the State, being the Home Minister should take the responsibility rather than pass it on to the collective responsibility of the Cabinet.

Lastly I would like to say about the non-implementation of the Twenty Point Programme. Recently Rs. 76 crores were sanctioned by the Government of India, under Rural Employment Scheme. This is given for the construction of school buildings and for laying black top on the roads and for laying new roads. Unfortunately the State Government has not been able to spend that amount also. This is the situation that is prevailing here. I don't think this Government has really been able to succeed in achieving anything for the people of this State.

I would like to say one word about your rejoice of your annual celebrations. What right do you have to spend from the public exchequer huge amounts on your self-aggrandizement or self-aggrandizement of your party. Did the common man give you the right or did you go to the six crores of Andhra people for permission to spend this amount on your personal aggrandizement or aggrandizement of your party. This is really unfortunate. I would like to warn this Government that people are watching every action of yours and they will certainly tell you what you should do.

I would like to tell one word about the revenue Mandals. Do you know how many crores you have got to spend on the reorganisation of the whole system? You are taking up without a perspective planning. Whatever the Chief Minister thinks he want to experiment it on the people. That is very costly. Removing the panchayat raj system, and panchyats which are elected directly by the people is not good. What gross roots do you require than the Sarpanch of a gram panchayat which are directly elected. Your Mandals are not touching

the gross roots. You would like to do away with them only for your political aims. You want to perpetuate your rule by trying to create an artificial cadre at the gross roots level, but it shall not be tolerated by our party. We oppose it tooth and nail.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు : నాకు ఒక ధర్మ సందేహం కలుగుతున్నది అధ్యక్షా. గవర్నరుగారి ప్రసంగంపై చర్చ ఈ రోజు సమాప్తం కాబడుతుంది, ఇంతకు ముందు ఇద్దరు అధికార పక్ష సభ్యులు మాట్లాడారు. ప్రతిపక్ష నాయకుని ఉపన్యాసం ఇప్పుడే ముగిసింది. మంత్రిగారు సమాధానం ఇవ్వాలి. సభలో వున్న ఇతర పార్టీల వారు గవర్నరుగారి ప్రసంగంపై మాట్లాడటానికి సమయం ఎప్పుడు ఇస్తారు? లేక వారు మాట్లాడకూడదని అనుకుంటున్నారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : అందరూ మాట్లాడతారు.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు : ఇక్కడ అయిదు పొలిటికల్ పార్టీలు వున్నాయి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఒక్కొక్క పార్టీ తరపున పది నిమిషాలు అయితే వారికి 50 నిమిషాలు సరిపోతుంది.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు : పది నిమిషాలలో ఎట్లా మాట్లాడతారు? సమయం ఎలా సరిపోతుంది?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : సమయం నేను ఎడ్జస్ట్ చేస్తాను.

శ్రీ ఎ. మదన్‌మోహన్ : సాయంకాలం సమావేశం అవుదాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి : సాయంత్రం కౌన్సిల్‌లో రిప్లయి ఇవ్వాలి.

**Sri A. Madan Mohan :** The reply may be postponed till tomorrow. Let the question hour of to-morrow be postponed to some other day.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి) : ఇక్కడ నాలుగు నేషనల్ పార్టీలు వున్నాయి. ఇంకా కొంతమంది వున్నారు. తమరు పది నిమిషాలు ఇస్తామంటే చాలదు. కనీసం గవర్నరుగారి ప్రసంగం మీద నైనా తగిన రీతుండా చూడండి. రూలింగ్ సైడ్ వారు కూడా సహకరించి తక్కువ సమయం తీసుకుంటే బాగుంటుంది.

**Sri P. Goverdhan Reddy (Munugode) :** The decision will be given at 1.30 p.m.

కుమారి కె. ప్రసూన : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం పూర్తిగా ఆంధ్ర ప్రదేశ్ ప్రజల ఆశలను, తెలుగుదేశ ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేవిధంగా వున్నందుకు ఆయనకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఇంతకుముందు ప్రభుత్వం కాని, భారతదేశంలో కాని ఎవరూ స్త్రీలకు ఇవ్వని ప్రత్యేక సదుపాయాలు ఈనాడు తెలుగుదేశ ప్రభుత్వం సమకూరుస్తున్నదని మనవిచేస్తున్నాను. అన్నిరంగాలలో స్త్రీలకు నూతన ఉత్తేజాన్ని, నూతన ఉత్సాహాన్ని ఇస్తూ ఎవరూ కల్పించని సదుపాయం స్త్రీలకు ఆస్తిలో హక్కు కల్పించటానికి మా తెలుగుదేశ ప్రభుత్వం పూనుకుని, దానికి సంబంధించిన బిల్లు శాసన సభలో ప్రవేశిస్తే దానికి మద్దతు ఇవ్వవలసింది పోయి దానిని సెలక్ట్ కమిటీకి పంపడం జరిగింది. స్త్రీలకు ఆస్తిలో హక్కు ఇవ్వడం అనేది వాదాలలో కూడా వుంది. కాని తరువాత కొన్ని స్వార్థ శక్తులు అది లేకుండా చేశాయి. తెలుగుదేశ ప్రభుత్వం స్త్రీకి ఆస్తి హక్కు వుంటే స్త్రీకి స్వాతంత్ర్యం వుంటుంది అనే అభిప్రాయంతో దాని ప్రవేశపెట్టింది. అలాగే స్త్రీలకు ఉద్యోగాలలో 30 పర్సెంటు రిజర్వేషన్ ఏర్పాటు చేయాలనే నిర్ణయం కూడా తెలుగుదేశ ప్రభుత్వం తీసుకున్నది. భారతదేశంలో వున్న జనాభాలో సగం మంది స్త్రీలు వున్నారు. వారిలో కేవలం 8 పర్సెంటు మాత్రమే ఉద్యోగాలలో వున్నారు. మొత్తం జనాభాలో సగం మంది వున్న స్త్రీలు ఆర్థికంగా, సాంఘికంగా, రాజకీయంగా ముందుకు రావటానికి వారికి విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. స్త్రీల అభివృద్ధికి తెలుగుదేశ ప్రభుత్వం ఇలాటి నిర్ణయం చేసినప్పటికీ మన దేశానికి ప్రధానిగా స్త్రీ వుండి ఆమెయే దీనిని విమర్శించి అవహేళన చేయడం జరిగింది.

స్త్రీలకు పురుషులతోపాటు సమానంగా హక్కులు వున్నవి గదా ఎందుకు రిజర్వేషను యివ్వాలి అని అనడం జరిగింది. ఒక ఉదాహరణ తమ దృష్టికి తెస్తున్నాను. మహిళా ప్రధానిగా వున్నటువంటి శ్రీమతి ఇందిరాగాంధీగారి స్వంత రాష్ట్రములో శ్రీమతి మిట్టల్ అనే వ్యక్తి అందరు ఐ. ఏ. ఎస్. అధికారులలో సీనియర్‌గా వుండి, తెలివితేటలు కలిగి ప్రతిభావంతురాలుగా వున్నప్పటికీ ఒక స్త్రీ చీఫ్ సెక్రటరీగా వుండడానికి పనికి రాదనే వుద్దేశముతో ఆమె సీనియారిటీని లెక్క చేయకుండా వేరే ఒకవ్యక్తిని చీఫ్ సెక్రటరీగా తీసుకోవడం జరిగింది. అంతేగాకుండా యు.పి.లో యీ రోజు 27 మంది ఐ.ఏ.ఎస్. లేడీ ఆఫీసర్సు వుంటే వారిలో ఒక్కరిని కూడా డిస్ట్రిక్ట్ హెడ్‌గా చేయడం జరుగలేదు. స్త్రీలు ప్రతిభలో గాని తెలివితేటల్లో గాని యింతవరకు మగవారికి తీసిపోని స్థితిలో వున్నారు. కాని వారిని సాంఘికంగా ముందుకు తీసుకురావడానికి తప్పనిసరిగా యిలాంటి రిజర్వేషను ప్రతిపాదించడం జరుగాలి. కేవలం 30 పర్సెంటు వుద్యోగాల రిజర్వేషనే గాకుండా మా ముఖ్యమంత్రిగారిని స్త్రీ శాసనసభ్యురాలిగా ఒకటి అడుగాలి అనుకుంటున్నాను. 10-30 A.M.

[illegible] రిజర్వ్ [illegible] వాలంటే తప్పనిసరిగా [illegible] అవుతుంది. ఆ [illegible] ఏర్పాటు చేసుకోడానికి [illegible] మొట్టమొదటి [illegible] కేంద్ర ప్రభుత్వం [illegible] ప్రాతినిధ్యం [illegible] ఏర్పాటు చేయడం [illegible] ప్రతిపాదించాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

[illegible] ప్రభుత్వాలు [illegible]. ఈ రోజు కేంద్రానికి రాష్ట్ర [illegible] చెయుచున్నారు. ఇంత [illegible] రాష్ట్రాన్ని గురించి [illegible]. [illegible] 675 కోట్లు రాష్ట్రానికి కావాలని అడిగితే కేవలం 63 కోట్లు కేంద్రము [illegible] చూస్తున్నాము. [illegible] యని మా రాష్ట్రము మాకు యింత కావాలి, మా రాష్ట్ర [illegible], మాకు యింత యివ్వండి అని ఒక్కరూ కూడ అడిగిన పాపాన పోలేదు. అంతేగాకుండా గోదావరి బేసిన్‌లో ఓ ఎన్ జి సి కి అవసరమైన కార్యాలయం ఏర్పాటు చేయడములో ఆ శాఖ తాము వుంచుకొని కూడ కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తీసుకురాకుండా మద్రాసుకు తరలించబడ్డ అసమర్థతను చూస్తే స్పష్టమవుతుంది, ఈనాడు తెలుగు దేశము ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను విప్లవాత్మకమైనటువంటి పంథాలో ప్రవేశపెట్టడం జరిగింది. పంచాయతీ రాజ్ వ్యవస్థలో మార్పు తీసుకువచ్చి మండలాలు చేయడమనేది విప్లవాత్మకమైన చర్యగా తీసుకోవచ్చు, ప్రతివారు అభినందిస్తున్నారు. ఫ్యూడల్ వ్యవస్థ నుండి మార్చివేసి వికేంద్రీకరణ ద్వారా ప్రజల వద్దకు తీసుకువెళ్లదలచుకుంటే ప్రజలను దానిలో మరింత భాగస్వాములుగా చేయడానికి వీలైన నూతన వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ముందుకు వస్తుంటే ఎవరైతే అధికారాన్ని పోగొట్టుకున్నారో, పదవులను కోల్పోయారో తమ గ్రూపు తగాదాలవల్ల ఒకరినొకరు తిట్టుకొని అనైక్యతకు గురై యీ రోజు ఏ ఫలితాన్ని అయితే అనుభవిస్తున్నారో వారందరు జారి పోయిన చెప్పుల్లో కాళ్లు పెట్టి ఎలా తొడుక్కోవాలని అనే వుద్దేశముతో మోసపు మాటలను ప్రజల ముందుకు తీసుకువచ్చి పోగొట్టుకున్న అధికారాన్ని తిరిగి పొందాలని అందరు ఆ రకంగా పార్టీలో చేరాలనే వుద్దేశముతో పంచాయతీ రాజ్ సదస్సు అనే పేరుతో ఒక సదస్సును నిర్వహించడం జరిగింది. కాని ప్రజలు

పోసపోయే పరిస్థితిలో లేదు. మండలాల వ్యవస్థ వికేంద్రీకరణ వ్యవస్థ, యువకులకు అత్యంత ప్రాధాన్యత యివ్వడానికి ప్రోత్సహించే వ్యవస్థ. మిస్టర్ ఎం. చంద్రమోహన్ గారు మాట్లాడుతూ, రామారావుగారిని డిఫెన్స్ చేసే వ్యక్తులలో లేకపోతే అభిమాన సంఘాలలో నిరాశ, నిస్పృహ వస్తున్నది గనుక ఆ యువకులలో ఆసక్తి కల్పించ డానికి కొంత కాలము పదవులు కల్పించడానికి వారిని నామినేట్ చేసే వుద్దేశముతో యిలాంటి పథకము చేపట్టడం జరిగింది అన్నారు. ఇది భ్రమ అని చెప్పారు. ఆ రకంగా గాకుండా యిది కేవలము ఎన్నికల ద్వారా మండలాల వ్యవస్థ ఏర్పాటు చేయడం జరుగుతుంది అని సమాచార శాఖ ఒక కరపత్రములో వివరించడం జరిగింది. అందుకని అలాంటి అసత్యపు మాటలు చెప్పి వున్న వాస్తవాలను మరుగు పరచ వద్దని కోరుతున్నాను. ఈనాడు ప్రజలకు వారి శక్తి ఏమిటో తెలుసు, ప్రజల ఆశలకు వారు ప్రక్కనే వున్నారని ప్రజలకు తెలుసు, అలాంటి శక్తి వున్న నాయ కుడిని విమర్శించడం, నిందలు మోపడం అంత మంచిది కాదని మనవిచేస్తున్నాను. గవర్నరు ప్రసంగములో కాంగ్రెస్ మిత్రులు వాకౌటు చేశారు. దానిని విమర్శించడం లేదు. కాని ఆ వాకౌటు చేసిన పార్టీ చరిత్ర ఏమిటి, గతములో వారి పరిస్థితి ఏమిటి? ఈ రోజు ఏ కారణాలు అడ్డం పెట్టుకొని సమస్యలను సృష్టిస్తున్నారనేది ఆలోచిస్తే వారికి వున్న క్రమశిక్షణ ఏమిటో, సాంప్రదాయాలమీద వారికి వున్న సమ్మకం ఏమిటో వ్యవస్థ మీద వున్న ఆలోచన ఏమిటో తేటతెల్లం అవుతుంది గనుక విశదీ కరించి యిది తప్పు అని చెప్పవలసిన అవసరం లేదనుకుంటాను. వారికి వున్న హక్కులు వారికి వుంటాయి. వాటి ప్రకారం నడుస్తూ వుండాలి. ఈ రాష్ట్రము మీద కేంద్ర ప్రభుత్వము చూపుతున్న సవతి తల్లి ప్రేమ వల్ల అలక్ష్యానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం గురి అవుతున్నదో తమకు తెలును. మనందరం కలసికట్టుగా కౌన్సిల్‌ను రద్దు చేయాలని ఒక నిర్ణయం తీసుకుంటే, మన గౌరవానికి విలువ లేదని పార్లమెంటులో ప్రవేశపెట్టకుండానే న్యాయ శాఖ ద్వారా త్రిప్పి కొట్టడం జరిగింది. పశ్చిమ బెంగాల్‌లో ఎందుకు ఆమోదించడం జరిగింది, మిగతా రాష్ట్రాల గురించి ఎందుకు ఆమోదించడం జరిగింది, తెలుగు దేశం ప్రభుత్వాన్ని ఎందుకు నిరాకరించడం జరిగింది. ఇలాంటి పక్షపాత వైఖరి ఏ మాత్రము కూడదని: అందులోను స్పీకరుగారు కూడా పక్షపాత వైఖరి ప్రదర్శించకూడదని మనవి చేస్తున్నాను.

మిస్టరు డిప్యూటి స్పీకరు : అందరు మాట్లాడాలికద, మీరు ఒక్కరే అంతా మాట్లాడుతాను అంటే ఎట్లా. కూర్చోండి.

برا بھلا کہا گیا۔ اب لا اینڈ آرڈر کی نوبت یہاں تک پہنچی ہے کہ خود چیف منسٹر پر چاقو سے حملہ کیا گیا یہ غور کرنے کی بات ہے کہ چیف منسٹر پر حملہ ہوا ہے تو تلگو دیشم کے ایک سکریٹری لاتے اس حملہ آور کو اس کے بال پکڑ کر گھسیٹتے ہوئے لے جاتے ہیں۔ اور تلگو دیشم کی ایک ممبر نے اپنی ساڑی پھاڑ کر اس کے جسم کو باندھتی ہیں۔ اس دوران جو وقفہ ملا اس وقت تک پولیس کہیں نظر نہیں آتی۔ اس میں شبہ نظر آتا ہے آخر یہ کیا قصہ ہے۔ اس دوران پولیس کا کیا رول رہا ہے خود چیف منسٹر کے ساتھ ان کا سیکوریٹی آفیسر رہتا ہے لیکن اس وقت دوسرے انکی حفاظت کر رہے ہیں۔ آپ خود محسوس کر سکتے ہیں کہ جب چیف منسٹر صاحب محفوظ نہیں رہ سکتے تو آندھرا پردیش کے عوام کی کیا حفاظت ہو سکتی ہے۔

شہر حیدرآباد کی بڑی بھیانک حالت ہو رہی ہے آپ یہ کہتے ہیں کہ ہم نے چاول کی قیمت دو روپیہ کر دیئے ہیں بہت سا چاول ہے لیکن خریدنے والے نہیں ہیں۔ آپ نے شہر حیدرآباد کے اندر جو کارڈ دیئے ہیں دو روپیہ کیلو چاول لینے کے لئے۔ آپ کا فلائینگ اسکواڈ ان لوگوں کے گھروں پر جا کر ان لوگوں کے کارڈ لے کر چلے جا رہے ہیں۔ آخر یہ کیا قصہ کیا ہے ایک ہاتھ سے دیتے ہیں دوسرے ہاتھ سے لے لیتے ہیں۔ چیف منسٹر صاحب سے کہیں کہ اس کے اوپر خاص طور پر توجہ دیں۔ شری سری نیواس ریڈی صاحب جب ادھر تھے اس وقت بڑی جوش و خروش ہوتی تھی اسی طرح آپ اسی جوش و خروش کے ساتھ عمل پیرا ہو جائیں تو یہ سب مسائل حل ہو جائیں گے۔ شکریہ آپ نے جو مجھے وقت دیا۔

کے لئے کیا کیا۔ آپ نے آج تک قلی قطب شاہ ڈیولپمنٹ اتھارٹی کا ایک اجلاس بھی نہیں بلایا۔ ودر بجٹ اسپیچ کے نند فینانس منسٹر صاحب نے یہ کہا تھا او لڈ سٹی کے لئے ڈیڑھ کروڑ روپیہ رکھا گیا ہے۔ لیکن آج تک وہ روپیہ نہیں دیا گیا۔ آج آپ کا دوسرا بجٹ بھی گیا ہے۔ آخر یہ آپ کا بجٹ ہے یہ بلیٹنے کا کھاتہ۔ جو چاہے لکھیں اور جو چاہے نکال دیں۔ کیوں کہ پہلے بجٹ میں جو ڈیڑھ کروڑ روپیہ اولڈ سٹی کی ڈیولپمنٹ کے لئے رکھا گیا تھا وہ آج تک نہیں دیا گیا۔ آخر یہ کس طریقہ سے حکومت چل رہی ہے۔ یہ میری سمجھ میں نہیں آتا آج شہر کا یہ حال ہے آپ خود دیکھ رہے ہیں۔ ہر جگہ یک ہیک بالشت کے گڑھے پڑے ہوئے ہیں۔ نا کوئی لائیٹ ہے نا روڈس اور نہ کوئی سہولتیں ہیں۔ جب ہم بلدیہ کو اس جانب توجہ دلاتے ہیں تو بلدیہ والے کہتے ہیں کہ ہمارے پاس کوئی فنڈ نہیں ہے آپ ہمارا نام لے کر اخباروں میں دے سکتے ہیں۔ ہمارے پاس صرف تنخواہ دینے کے لئے پیسہ ہیں۔

ہمارے تلگو دیشم کے ایک ممبر شری ایم کشن راؤ صاحب موجود ہیں۔ انہوں نے خود کہا تھا کہ اگر صفائی نہیں ہوگی تو میں خود جھاڑو لے کر اپنا حلقہ کی جھاڑو دے لوں گا۔ آپ اندازہ کیجئے کہ خود تلگو دیشم کے ایم ایل اے لوگوں کی یہ حال ہے کہ وہ خود اپنے اپنے حلقوں کی جھاڑو دینے کی نوبت آ گئی ہے۔ لڑکیوں کے لئے ایک یونیورسٹی کھولی جا رہی ہے اس تعلق سے میں مخالفت نہیں کر رہا ہوں آپ ضرور کھولئے لیکن ایک یونیورسٹی شہر حیدرآباد کے اندر بھی کھولئے۔ کیونکہ یہاں پر بھی زیادہ تعداد میں لڑکیاں رہتی ہیں۔ حیدرآباد کا پاپولیشن بڑا کس کی وجہ سے۔ آندھرا کے لوگ تلنگانہ کو آئے۔ یعنی ہمارے لئے یونیورسٹی نہیں مل سکتی۔ اور پھر یہاں کا پیسہ وہاں پر خرچ ہو رہا ہے۔ جب آندھرا پردیش بنا اس وقت ایک اقبال نے یہ شعر لکھا تھا۔

زحمت استقبال اٹھا کر سو گئے میرے اہل وطن
آنکھ کھلی تو سارے گھر پر قبضہ تھا مہمانوں کا

یہ جو مہمانوں کا قبضہ ہوتا جا رہا ہے ذرا اس کا خیال رکھیں آئندہ نتائج بڑے خراب نکلنے والے ہیں آپ خود جانتے ہیں۔ جب تلنگانہ تحریک چلی تھی میں اس وقت تحریک کی مخالفت کیا تھا اس کے یہ معنی نہیں کہ میں تلنگانہ کا رہنے والا نہیں ہوں۔ یہ جو تلنگانہ کے ساتھ ناانصافی ہو رہی ہے وہ ہرگز برداشت نہیں کر سکتے۔ اس کے ساتھ ساتھ دو چار چیزیں میں آپ کے سامنے رکھوں گا۔ ایک یہ کہ لا اینڈ آرڈر کے صورتِ حال کے تعلق سے کہا گیا تو آپ نے ہیں

شری سلطان صلاح الدین اویسی۔ جناب سپیکر صاحب گورنر نے جو خطبہ دیا ہے، اس میں کچھ ایسی چیزیں ہیں جس کے لئے ہم کو مطالبہ کرنا پڑ رہا ہے یہ خطبہ مکمل نہیں ہو سکتا کیوں کہ اسمیں تمام چیزوں کا جائزہ نہیں لیا گیا۔ اس لئے آپ خود دیکھ رہے ہیں اس میں چند ایسے پروگرام لائے گئے ہیں جس کا میں خود صحیح طریقہ سے تنقظ ادا نہیں کر سکتا۔ خیر اس میں اس بات کا بھی ذکر کیا گیا کہ میٹرک کامیاب کرنے والوں کے لئے 25 ہزار روپیہ دیئے جائیں گے تاکہ وہ کاروبار کر سکے۔ لیکن اس پروگرام کو شہر حیدرآباد سے نکال دیا گیا۔ حالانکہ شہر حیدرآباد کے اندر سب سے زیادہ بیروزگاروں کی تعداد ہے۔ شہر حیدرآباد کو کیوں نظر انداز کیا گیا۔ جبکہ سارے آندھرا پردیش کے بجٹ کے اندر حیدرآباد سے وصول کیا ہوا پیسہ ہے اگر اس کو نکال دیا جائے تو میں سمجھتا ہوں کہ بجٹ نہیں بن سکتا۔ جن لوگوں سے ٹیکس وصول کرتے ہیں ان لوگوں کے لئے کوئی سہولت نہیں۔ اسی طریقہ سے یہ بات کہی گئی کہ جونیر کالجس 18 قائم کئے جائیں گے اور 28 ڈگری کالجس کھولے جائیں گے۔ میں پوچھنا چاہتا ہوں کہ اردو میڈیم کے لئے کتنے جونیر کالجس قائم کر رہے ہیں۔

اسی طریقہ سے اور چند چیزیں ہماری سامنے آتی ہیں کہ اردو کے تعلق سے حکومت کا کیا رویہ ہے۔ شہر حیدرآباد کے اندر جب ہنگامہ ہو رہا تھا اس وقت روزنامہ اخبار "منصف" کے دفتر کو بند کر دیا گیا۔ یہ انتہائی غلط قسم کا اقدام تھا۔ اس تعلق سے جب ہائیکورٹ میں رٹ پٹیشن کی گئی اور ہائی کورٹ کے جج نے کہا کہ یہ آتی مقامات پر لاگو ہو سکتا ہے جہاں غیر سماجی عناصر جمع ہوتے ہیں۔ ایک اخبار کو بند کر دینا میں سمجھتا ہوں کہ آزادی کے بعد ہندوستان کی تاریخ میں یہ پہلا واقعہ ہے۔ اور اردو اخبارات کو اشتہارات دینا بند کر دیا گیا۔ جیسے اخبار "رہنمائے دکن" اور "منصف" وغیرہ۔ یہ حکومت کی عجیب و غریب پالیسی چل رہی ہے۔ میں یہ اس تعلق سے حکومت کو توجہ دلانا چاہتا ہوں کہ وہ ان لوگوں کو ہدایت دیں کہ وہ آئندہ سے ایسی حرکت نہ ہو جائے۔ اسی طریقہ سے پسماندہ منڈل کمیشن کی رپورٹ کو قبول کیا گیا لیکن خود ریاستی حکومت نے ایک اقلیتی کمیشن قائم کی۔ اس کمیشن نے دو اور تین رپورٹیں پیش کر دی لیکن اس اقلیتی کمیشن کی رپورٹ کو قبول نہیں کیا گیا۔ اس کمیشن کی رپورٹ کو قبول نہ کرنے کی کیا وجہ ہے۔ اس تعلق سے آپ کی حقیقت واضح ہو جاتی ہے کہ آپ کا رویہ مینارٹیز کے تعلق سے ٹھیک نہیں ہے کیوں کہ آپ خود دیکھ رہے ہیں کہ ایک سال گذر جانے کے باوجود آپ نے مینارٹیز

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : అధ్యక్షా, గవర్నరు ప్రసంగం పైన ధన్యవాదాలు తెలిపేటటువంటి తీర్మానం పైన మనము చర్చ జరుపుతున్నాము. ఇంతకు ముందు ఇది ఫార్మాలిటీగా తయారయిపోతోందని, యీసారి జరుగుతున్నటువంటి చర్చ చూస్తే ఒక ఫార్స్‌గా తయారయిందని చెప్పినారు. ఎందుచేతనంటే చెప్పే దానికి పూర్తిగా అవకాశంలేదు. చెప్పేది వినేదానికి సరియైన మనిషి కూడా లేడు. ఆ తర్వాత గవర్నరుగారికి ఆయన చదువుతున్నదాని మీద నమ్మకంలేదు. ఆయన మనస్సులో ఉండేది వేరు. ఇక్కడ చదువుతున్నది వేరు. ఆయన కేంద్రానికి చెప్పేదివేరు. ఇక్కడ చదివేదివేరు, ఇక్కడ మాట్లాడేదివేరు. ఈ విధమైన పరిస్థితి

I am not trying to accuse this Government or that Government but the system is like that.

అందువల్ల మా మిత్రులు ఎన్. వెంకటరత్నంగారు యిక్కడ ఉన్నారో లేరో కాని మొన్న వారొక మాట చెప్పినారు. అదేమిటంటే మిత్రపక్షాలవారు మీరు ప్రభుత్వాన్ని విమర్శిస్తే కాంగ్రెసు వారు రడీగా కూర్చుని ఉన్నారు. వారు అవకాశాన్ని తీసుకుంటారు జాగ్రత్త అని. కాంగ్రెసు వారు యే విధంగా ఢిల్లీలో అవకాశం తీసుకుంటారో మాకు బాగా అనుభవం ఉంది. కాని యిక్కడ కాంగ్రెసు అవకాశం తీసుకుంటుందని, ప్రజా సంక్షేమాన్ని, ప్రజల శ్రేయస్సును వదిలిపెట్టి, సామాన్య ప్రజానీకానికి జరుగుతున్నటువంటి అన్యాయాలు, అక్రమాలు లేదా మీ ప్రభుత్వం చేస్తున్నటువంటి తప్పు ఒప్పులను చూపించకపోతే మా బాధ్యతను విస్మరించిన వారము అవుతాము. రాష్ట్ర ప్రజలకు కూడా అన్యాయం చేసినవారము అవుతాము. మీరు మేమే కాదు, కాంగ్రెసు యీ పరిస్థితిని అడ్వాంటేజ్‌గా తీసుకోవడానికి అవకాశం లేకుండా తీసుకోవలసిన ప్రధానమైన బాధ్యత తెలుగుదేశం పార్టీ మీద ఉంది. వారిచ్చే సలహాలు, వారు చేసే సూచనలు వారి లెజిస్లేచర్ పార్టీలో చర్చించుకొని వారి ముఖ్యమంత్రిగారికి చెప్పి ప్రభుత్వం యొక్క పని విధానంలో మార్పు వస్తే కాని పరిస్థితి మారుతుంది కాని ఉన్న వాస్తవాన్ని గురించి మాట్లాడవద్దు అని మిగతావారికి చెప్పుకుంటే మాత్రం యే మాత్రం కూడా ఉపయోగం ఉండదు. కాంగ్రెసు యేమి చెస్తారనేది మాకు తెలుసు. మన కాంగ్రెసు మిత్రులు గోవర్ధనరెడ్డి గారు చెప్పినారు, గవర్నరుగారికి యేదో అపకారం జరిగిందని, గవర్నరుగారికి క్షమార్పణ చెప్పాలని అన్నారు. కేశవరావుగారు యింకొక అడుగు ముందుకు వెళ్లినారు. ఈ గవర్నరుగారు యీ తెలుగుదేశం పార్టీ యీ ముఖ్యమంత్రిగారిని తీసివేసి యింకొక ముఖ్యమంత్రిగారిని యెన్నుకోమని తీర్మానంచేసి ఆ విధంగా మీరు గవర్నరుగారికి నోటీసు పంపించండని చెప్పినారు. అదేమిటంటే గవర్నరు చేత నియమించబడిన ముఖ్యమంత్రి గవర్నరును విమర్శిస్తారా అని. ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ నుంచి అత్యున్నత స్థానం, సామాన్య స్థానం వరకు ఉన్న ప్రతి ఒక ప్రజా

ప్రతినిధి ప్రతి ఒక వ్యవస్థలో ఉన్నటువంటి ప్రతి రంగాన్ని విమర్శించే హక్కు, దానిని తరచి చూసి మాట్లాడే హక్కు మనకు ప్రజాస్వామ్యం యిచ్చింది. దాని కోసం పెద్ద వారు ఎంతో త్యాగం చేసినారు.

"The King can do no wrong"

అని పాత సామెత ఉండేది. రాజు తప్పు చేయడు, లేకపోతే ఆర్యవ్యవహార మందు దుష్టంబు గ్రాహ్యంబు, పెద్ద వారు తప్పు చెప్పినా దానిని కరక్ట్ అని చెప్పి నట్లు మన ఫ్యూడల్ విధానంలో ఉన్నాముకాని ప్రజాస్వామ్య విధానంలోలేము.

Expunged as ordered by the Chair.

ఆ విషయంలో రెండవ అభిప్రాయం ఉంచుకోవడానికి వీలు లేదు.

Sri K. Venkateswara Rao : Sir, on a point of order. Governor is a titular head according to the Constitution. He represents the institution whose sanctity is beyond question. To accuse him as an individual of so many charges which are not proved and the person who is absent from the House, is totally irregular, indecent and atrocious. I appeal to the Chair not to allow these remarks to go on record.

Mr. Deputy Speaker : This is not against the individual, Governor.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు: అధ్యక్షా, నేను గవర్నరు గారిని వ్యక్తిగతంగా విమర్శించడంలేదు. గవర్నరుగారిని వ్యక్తిగతంగా విమర్శించడం ఒకవేళ అవ సరమే అయితే, ఆ పరిస్థితే వస్తే, వారైనా, ఎవరయినా నా దృష్టిలో తప్పిదం చేశారని తోస్తే

I will not go back. Here also I am talking in a different context.

ఇలాంటి వ్యక్తులను తీసుకొనివచ్చి గవర్నరుగా పెడితే కాంగ్రెసు పార్టీ పెట్ట నివ్వండి, జనతా పార్టీ పెట్టనివ్వండి, పార్టీ సమస్య కాదిక్కడ.

Sri K. Venkateswara Rao : Here there is a supreme post, he is adoring.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : ఇలాంటి వ్యక్తులేకాదు, ప్రజాస్వామ్యములో అత్యున్నతమైన మంచి పద్ధతిని పాటించే వ్యక్తి గవర్నరుగా వచ్చినప్పటికీ ఆ వ్యక్తి తప్పు చేస్తే, ఆ పదవి గౌరవించతగ్గది అయినప్పటికి, ప్రశ్నించే హక్కు ప్రతి

వ్యక్తిమీద ఉంది. ఆ పదవిని గౌరవించవలసిందే కాదని అనను. గవర్నరు కాబట్టి ఆ వ్యవస్థకు పెద్ద గౌరవము వుంది, విమర్శించకూడదనే ఈ పండిక్షల్ ఆర్గ్యు మెంటు నాకు అర్థము కావడంలేదు.

Sri K. Venkateswara Rao : The very allegation is absurd.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : వాస్తవాన్ని కళ్ళారా గమనించాలి. వాస్తవాన్ని ప్రజలముందు పెట్టాలి. కళ్ళు తెరచుకొని చూడాలి. గవర్నరుగారు వస్తారు, వారిని తగిన విధంగా గౌరవించవలసిన బాధ్యత ప్రతిఒక్కరిమీద వుంది. అందరి కన్నా ముఖ్యమంత్రిగారి మీద ఎక్కువ బాధ్యత వుంది. ఎందుకూ? స్టేట్సు రిప్రజెంట్ చేస్తాడు కాబట్టి. వారు వస్తే తప్పనిసరిగా పిలుచుకొంటాము. వారి హోదాకు తగినట్లుగా గౌరవించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి మీదుంది. కాని విషయం అది కాదు ఇక్కడ, ఇలాంటి విషయాలపై స్వేచ్ఛగా చర్చించే అవకాశముందా లేదా అనేది ఈరోజు చర్చిస్తున్నాము. ఆత్మ గౌరవముందే గవర్నరు వచ్చి శాసన సభను అడ్రస్ చేయకూడదని మిత్రులు అంటున్నారు. అయ్యా; ఎయిర్‌పోర్ట్‌లో ఆరు కోట్ల ప్రజలచేత ఎన్నుకోబడిన ముఖ్యమంత్రిని పట్టుకొని, ఏ అధికారములేని చోటా నాయకుడొకడు యిష్టము వచ్చినట్లు మాట్లాడితే, ఆంధ్రుల ఆత్మగౌరవము ఆ రోజు గుర్తుకు రాలేదా? ముఖ్యమంత్రి పదవిని గౌరవించవలసిన అవసరముంది. అది అంజయ్య కావచ్చు, విజయభాస్కరరెడ్డి కావచ్చు, లేదా మిత్రుడు మదన్‌మోహన్ కావచ్చు. ముఖ్యమంత్రి తప్పుచేస్తే ఆయన్ను పెద్దవాడు కాబట్టి విమర్శించడంలేదా? విమర్శించే హక్కు రాజ్యాంగ పరంగా వచ్చిన హక్కు. మనము పోరాడి సంపాదించుకొన్న హక్కు అది. ప్రజలచేత ఎన్నుకోబడిన వారికన్నా, రాజ్యాంగ చట్ట ప్రకారం నామినేట్ చేయబడిన వ్యక్తులకు ఎక్కువ గౌరవమివ్వాలనే వాదము సరియైనదికాదు.

తెలుగుదేశం ప్రభుత్వము అధికారములోకి వచ్చి సంవత్సరమయింది. కొన్ని మంచి పనులు చేసింది. కొన్ని చెడు పనులు చేసింది. చెడు ఏది, మంచి ఏది అనేది నిర్ధారించేది ఎవరు? అన్నీ మంచి పనులే చేశామని అంటున్నారు. అది వారను కుంటే సరిపోదు. ప్రతిపక్షమంటూ వుందని ప్రభుత్వము భావిస్తున్నదాయని ప్రశ్నిస్తున్నాను. ముఖ్యమైన ఇస్యూస్‌పైన ప్రభుత్వము ప్రతిపక్ష సభ్యులను పిలవటం లేదని, అంటున్నాను.

Not only congress parties, I am talking of general opposition parties. Have you taken them into confidence ?

Where you need people's cooperation with regard to Mandals, Vos, hotel prices,

మీరు ప్రతిపక్ష పార్టీలను సంప్రతించలేదు; ముఖ్య కాంట్రావర్షియల్ ఇష్యూస్ పైన ప్రతిపక్ష పక్షాలను సంప్రతించడం, వారి సలహాలు తీసుకోవడం చాలా అవసరమని చెబుతున్నాను. ఈ ప్రభుత్వాన్ని దించి మేము రావాలని అనుకోవడం లేదు. మీరు తిరిగి తప్పు చేస్తే, ప్రజలు మీకు, కాంగ్రెసుకు యిచ్చిన సమయం కూడా యివ్వరు. కాంగ్రెసును చూచి, సంతోషపడితే మీకు అంతకన్నా మోసం మరొకటి వుండదు. కాంగ్రెసు గ్రుడ్డిది అయితే మేము మెల్లగా వుంటాము, కాంగ్రెసు హయాములో కాంగ్రెసు 20 ఆర్డినెన్సులు తయారు చేస్తే మేమిప్పుడు 23 ఆర్డినెన్సులు తయారు చేశాము అని అనుకుంటే అది గొప్పతనం కాదు. ఆర్డినెన్సుల విషయంలో ఇప్పుడే బైపాస్ అయ్యారు. ప్రజలు మిమ్ములను ఎన్నుకొన్నది ఎందుకు? రాజకీయంలో వున్న కుళ్లును కడిగి, రాజకీయంలో వచ్చిన వారసత్వాన్ని కాంగ్రెసు కల్చరును తీసివేసి, ప్రజాస్వామ్యము యొక్క డీసెన్సీని, మంచి సాంప్రదాయాన్ని, ప్రవేశపెడతారని ప్రజలు మిమ్ములను ఎన్నుకొన్నారు.

ఫ్లడ్ రిలీఫ్ విషయంలో ప్రతిపక్షాలను సంప్రతించవలసిన సాంప్రదాయం వుంది. ముఖ్యమంత్రిగారు ఫ్లడ్ పోయిన నెల రోజుల తరువాత ఒక సమావేశానికి పిలిచారు. ఆ సమావేశములో మేము కొన్ని సలహాలు యిచ్చాము. ఏమి చర్యలు తీసుకొన్నారు? తీసుకోకపోతే ఎందుకు తీసుకోలేదు? వచ్చిన డబ్బు ఎంత? ఖర్చు చేసింది ఎంత? ఎంత రావలసి వుంది? ఏవిధంగా ఖర్చు చేశారు? జిల్లాలలో మన ఎక్స్‌పీరియన్స్ ఎంత? దీనిపై రెండవసారి కమిటి మీటింగ్ ఏర్పాటు చేయవలసిన బాధ్యత వుంది. ఆ ప్రయత్నము చేయలేదు.

గ్రామోదయ స్కీములను పెట్టారు. ఏ నియోజక వర్గ శాసనసభ్యునిగాని, సమితి అధ్యక్షుణ్ణి గాని, పెట్టకుండా, మీ పార్టీ వాళ్లనే ఇద్దరిని వేసుకొని, వాళ్లతో సెలెక్షన్ అంతా చేయించి, మేము ఏదయినా అంటే, అన్ని విషయాల్లో సంప్రదిస్తున్నాము కదా యని అంటున్నారు. ముఖ్యమంత్రిగారు బడ్జెటు సమావేశము మొదటి రోజున మదన్‌మోహన్ గారిని పిలిచి, వారు లేకపోతే రాజశేఖరరెడ్డి గారిని పిలిచి, జయపాల్‌రెడ్డి గారిని పిలిచి, వెంకయ్యనాయుడిని కౌగలించుకొన్నారు. ఇదేనటండీ సంప్రతించడం అంటే? జనం ఏమని అనుకొంటున్నారు? "ఓహో డిప్యూటీ ప్రతిపక్ష నాయకున్నే ముఖ్యమంత్రిగారు కౌగలించుకొన్నారు ఇంకేముంది, మరి ప్రతిపక్ష మేమో మాతో సంప్రతించలేదని అంటారేమిటి, ఇంత గాఢంగా కౌగలించుకుంటేనూ" అని ప్రజలు అనుకొంటున్నారు.

I am not bothered of heckling the Chief Minister I am seriously trying to make a point, that the Chief Minister is doing only when he needs their cooperation and he is caring for the opposition and for other things, we are not taken into confidence.

మంచిగా వచ్చి, మంచిగా పరిపాలన చేయాలని మనవి చేస్తున్నాను. ఏ ప్రభుత్వానికైనా కొంత వ్యవధి ఇవ్వాలనే సిద్ధాంతము మీద పోతున్నాము. ఏ మెహర్బానికోసము మా పాత్ర వుండని అనుకుంటే మాత్రం పొరపాటని మనవి చేస్తున్నాను.

గవర్నరు గారి ప్రసంగములో అనేక విషయాలు చెప్పారు. గవర్నరు గారికి ఈ విషయాలన్నిటిపైన ఏకాభిప్రాయం వుందని నేను అనుకోను. ఎందుకంటే వారి ఆలోచన ఒకటి, ఇక్కడి పరిస్థితి మరొకటి. వారి ప్రసంగములోని విషయాలు చాలావరకు సత్యానికి దూరంగా వున్నాయి.

The basic point which I want to try to impress upon the people of the State and the House also is

జనాకర్షణ నినాదాలు పెట్టి, ఉత్పత్తిలేని కార్యక్రమాలపైన ఎక్కువ ఖర్చు చేసి, ఉత్పత్తి పెంచే కార్యక్రమాలపైన పద్దులు తగ్గించి, తద్వారా రాష్ట్రాన్ని ముందుకు తీసుకొని పోతారని అంటే పొరపాటు. ఇందిరా గాంధీ కాంగ్రెసు పార్టీ కూడా ఈవిధంగానే నినాదాలు, వాగ్దానాలుచేసి, దేశాన్ని ఆర్థికంగా అధోగతిపాలు చేసి, ఇంటర్నల్‌గా రు. 60 కోట్లు, ఎక్స్‌టర్నల్‌గా రు. 90 కోట్లు మనము ఫారిన్ డెట్ క్రియేట్ చేయవలసిన పరిస్థితికి ఈ దేశాన్ని నెట్టివేసింది. దీన్ని మరచిపోవద్దు. ఒక ప్రక్క ఏసియాడ్, ఒక ప్రక్క 'నామ్' ఒక ప్రక్క 'చోగామ్' వీటిపైన, విపరీతమైన ఖర్చులు.... గ్రామ ప్రాంతాలలో ప్రజానీకం త్రాగునీరు దొరక్క, మండుటెండలో కాళ్లు కాల్చుకుంటూ, అరమైలు దూరం వెళ్లి, ఇసుకలో కుండ నెత్తిపై పెట్టుకొని స్వాతంత్ర్యము వచ్చి 35 సంవత్సరాలు అయినాకూడా, నీరు తెచ్చుకొనే దౌర్భాగ్యపు పరిస్థితిలో వుంటే....

If you celebrate ASIAD with such a fan-fare and spend Rs. 1400 crores, if you construct fivestar hotels and say, will be living in a fools "paradise" This history which we will not forget. Something is happening in the State also.

ఈవాళ కే.జి. రెండు రూపాయల బియ్యం పథకం, లేకపోతే మధ్యాహ్న భోజన పథకం, ఆర్.టి.సి.లో 12 ఏండ్ల లోపు పిల్లలకు ఫ్రీ బస్‌చార్జ్, విడో పెన్షన్ ఇలాంటి స్కీములను పెట్టి, ప్రజలకు సేవ చేస్తున్నాము కదాయని అనుకుంటే ఆ మంచిపేరు తాత్కాలికంగానే వుంటుంది. కిలో రెండు రూపాయల బియ్యం ఈనాడు ఎవరికి దొరుకుతున్నాయి? ఆలోచించండి. అన్నపూర్ణయన్న పేరు తెచ్చుకొన్న ఆంధ్రరాష్ట్రములో 100 లక్షల టన్నులు ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నాయి. అటువంటి రాష్ట్రములో బియ్యంధర ఓపెన్ మార్కెటులో నాలుగు రూపాయలకు వెళ్లిందంటే

Is it not because of your unwise policies ?

Is it not because of your forceful procurement ?

రెండు రూపాయల బియ్యానికి అర్హులైనవారినందరిని తొలగించారు. 80 పర్సెంటు ప్రజలకు రెండు రూపాయల బియ్యము ఇస్తున్నామని ప్రకటిస్తున్నారు. గుండెపై చేయి వేసుకొని చెప్పమనండి. భార్యా భర్తలు చెరి పది రూపాయలు రోజుకు సంపాదించుకొంటే, వారికి ఈనాడు రెండు రూపాయల బియ్యం ఇస్తున్నారా చెప్పమనండి.

11-00 A.M. ఫిక్స్‌డ్ ఇన్‌కం ఉన్నవారికి, స్వంత యిల్లు లేకుండా ఉన్నవారికి యీ గ్రీన్ కార్డులు తీసేసే పద్ధతి పెట్టారు. సీతాపతి అనే అతను నాకు ఒక లెటరు వ్రాసాడు. అతను గుంటూరులో పనిచేస్తూ ఉండి తరువాత తెనాలికి ట్రాన్స్‌ఫర్ అయి తిరిగి గుంటూరుకు ట్రాన్స్‌ఫర్ అయినప్పుడు ఆయన రేషను కార్డును వెరిఫికేషన్‌వారు వచ్చి చూసి అతను 250 రూపాయలు పెట్టి బాడుగకు ఇల్లు తీసుకోగల స్థోమతు ఉన్న వాడని బాడుగకే అంత ఖర్చు పెడితే మిగతా ఆదాయం ఖర్చు ఎంత ఉంటుందో నని అందువల్ల అతనికి ఆదాయం 6,000 కంటే ఎక్కువ ఉందని అతని కార్డు తీసేసారు. అతను యిల్లు దొరకనప్పుడు ఎంత అద్దె అయినా యిచ్చి ఉండక రోడ్డుమీద ఉంటాడా అని అడుగుతున్నాను. ఇది ప్రభుత్వం బియ్యం సప్లయి చేయలేక యీ విధంగా కార్డులు తగ్గించె విధానం అవలంబిస్తున్నది. చిత్తూరు జిల్లా కలెక్టరు ఒక నోటు జిల్లా పరిషత్తుకు అందజేస్తూ తన జిల్లాలో 11,968, టన్నుల బియ్యం కావలసి ఉంటే 7,000 టన్నులు మాత్రమే గవర్నమెంటు యిచ్చారని అన్నారు. ఈ 7,000 టన్నులు ఎంత మందికి కె.జి. రెండు రూపాయల బియ్యం లభ్యం అవుతాయి? అందువల్ల దాదాపు 40 శాతం కూడా కవర్ కావడంలేదు.

45% of the people whom you thought for taking Rs 2 per kilogram of rice, they are not getting adequate supplies in a month.

ఈ విషయం కావాలంటే అధికార పూర్వకంగా చిత్తూరు కలక్టరు యిచ్చిన కాగితాన్ని ప్రభుత్వానికి అందిస్తాను. నవంబరు 1983 వరకూ 7000 టన్నుల బియ్యం వస్తే అందులో మిడ్ డే మీల్స్‌కు, రెసిడెన్షియల్ హాస్టల్స్‌కు మొదలైన వాటికి ప్రయారిటీ డిస్ట్రిబ్యూషన్ చేసిన తరువాత యిక బియ్యం సప్లయి జిల్లాలో అందరికీ యివ్వలేకపోయామని అన్నారు. సివిల్ సప్లయిస్ కమిషనర్ ఒక టార్గెట్ ఫిక్స్ చేసారు కొత్తగా రాష్ట్రంలో మొత్తం 20 లక్షల బోగస్ రేషన్ కార్డులంటూ వీడవుట్ చేయాలని అనుకున్నారు.

ఆదే విధంగా చిత్తూరు జిల్లాలో 64,119 రేషన్ కార్డులు ఏరివేశారు. తప్పు చేసిన ప్రజలను, అధికారులను శిక్షించవలసినదే. కాని ఇంత పెద్ద మొత్తం మీద కార్డులు తగ్గించేస్తున్నారంటే ఎందుకో బోధ పడదు. ఈ రెండు రూపాయలు కె.జి. చొప్పున బియ్యం సప్లయి చేస్తూ ఉంటే పేద ప్రజల శ్రేయస్సుకోసము వెంకయ్య నాయుడుగారు ఒప్పుకోవచ్చునుకదా అని అనవచ్చును. కాని ఆహారధాన్యాల, రైస్ సప్లయిని ఫ్రీగా మార్కెట్టులో వదిలితే

I am assuring you that rice can be sold at Rs. 2.50 Ps. per kilogram for the entire State to all the people.

అంటే సర్‌ప్లస్ ఆఫ్ రైస్ లేకుండా పోయిందా? రైస్ పోకుండా బోర్డర్సును సీల్ చేసారు. స్టాక్సు లేవు. నెల్లూరు జిల్లా మొలకొలుకులకు ప్రసిద్ధి అయింది కాని ఆ బియ్యం ధర పాతవి 4.25 పైసలు, కొత్తవి 3.80 పైసలు గా కె. జి. అమ్ముతున్నారు. నేను పుట్టిన తరువాత యింత ధర ఎప్పుడూ చూడలేదు. ఎందుకు యీ పరిస్థితి వచ్చింది అని అడుగుతున్నాను. అందువల్ల కొంతమంది జనం సంతోషంచారకు మిగతా జనాన్ని బాధపెట్టే విధానం మంచిదా అని అడుగుతున్నాను?

Comming the case of mid-day meals Simalar is the case in case of mid-day meals. You are spending Rs. 50 crores. Where is the money going? It is going to the middle-men, politicians, the people who are trying to misuse and unpopularise the seheme.

ఏదో పొలిట్స్ ప్రెస్టేజ్ కోసము నిలబడి 50 కోట్లు మిడ్ డే మీల్స్, 120 కోట్ల రూపాయలు 2 రూపాయలు కె.జి. బియ్యం స్కీముమీద ఖర్చు చేస్తున్నారు. అన్న గారు యీవిధంగా చేస్తే నా కర్తవ్యం నేను చేస్తానని చెప్పి అన్నగారికి తోడుగా మన ప్రధాన మంత్రిగారు 20 పైసలకు తగ్గించిన యిస్యూ ప్రైయిస్‌ను పెంచివేసినది. దానివల్ల రాష్ట్రానికి అడిషనల్ బర్డను 20 కోట్ల రూపాయలు పడింది. ఈ డబ్బు ఎక్కడనుంచి వస్తుంది?

You will have to levy a tax of Rs. 100 crores by way of sales tax or by increasing the R.T.C. charges.

నా జేబులోంచి డబ్బు యివ్వాలంటే అంత డబ్బు నాదగ్గరలేదు. లేకపోతే రామారావుగారు గాని, భాస్కరరావుగారి జేబులోంచి యిస్తారా? లేకపోతే మరల ప్రజలనుంచి పన్నులుద్వారా స్వీకరిస్తారా? మొన్ననే 100 కోట్ల రూపాయలు సేల్సుటాక్సుమీద, ఆర్.టి.సి.బస్ ఫేర్స్ పెంచి తీసుకున్నారు. ఇప్పుడు మరల 12 సంవత్సరాల పిల్లలకు బస్సులో ఫ్రీగా ప్రయాణం అంటున్నారు. మన ఎన్.టి.ఆర్. గారు ఉపన్యాసములు వింటుంటే అందరూ క్లాప్స్ కొడుతున్నారు. 12 ఏళ్ల వయస్సు

పిల్లలకు ఫ్రీ ఎక్ అంటే క్లాప్, పిన్నో పెంక్షన్ అంటే క్లాప్, ముసలాళ్ళకు చేతి కర్రలు, కళ్ళ అద్దాలు ఫ్రీగా యిస్తామంటే క్లాప్స్, మద్రాసులో మాదిరిగా పేద ప్రజలకు పక్షిపొడి ఫ్రీ అంటే క్లాప్, పెళ్ళి చేసుకునే దంపతులకు మంగళసూత్రం ఫ్రీ అంటే క్లాప్ కొడుతున్నారు. ఈ విధంగా జనాల్ని ఆకర్షించడంకోసము రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో డబ్బు ఖర్చు పెట్టి డబ్బు ఓట్లు సంపాదించవచ్చును కాని తరువాత ప్రభుత్వ బడ్జటులో వచ్చే లోటు తరువాత సంవత్సరంలో తెలుస్తుంది. జీతాలకు మాత్రమే ప్రభుత్వ డబ్బు సరిపోయినపుడు తెలుస్తుంది. ఎలక్ట్రిసిటీ బడ్జటు విషయంలో నాదెండ్ల భాస్కరరావుగారు తప్పును స్వయంగా అంగీకరించారు. మా జిల్లాకు సంబంధించిన శ్రీనివాసుల్‌రెడ్డిగారేమో మాకేమో పెట్టేస్తున్నారంటున్నారు. కాని మైనర్ ఇరిగేషన్ మీ నెల్లూరు జిల్లాలో కొత్తగా యీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక చెరువుకు కూడా రిపైర్సుకు డబ్బు యివ్వలేదు. ఇచ్చిన గ్రాంట్లన్ని జీతాలకు సరిపోయాయి. అందువల్ల ఉత్పత్తి పెంచే స్కీములుకు డబ్బు కేటాయించకుండా ఉత్పత్తి పెంచలేని స్కీములకు డబ్బు పెంచుకుంటూ పోతే తరువాత తప్పు ప్రభుత్వానికి బోధపడుతుంది. ఇక ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రిఫికేషన్ తీసుకుంటే కష్టపడి టోటల్‌గా చేసిన హామ్‌లెట్స్‌తో కలిపి 46 పెర్సెంటేజ్ గ్రామాలకు డిస్ట్రిబ్యూషన్ ఉంది. మనము ఎలక్ట్రిసిటీ విషయంలో సర్‌ప్లెస్‌లో ఉన్నాము అనుకున్నాము. ఇది ఎట్లాగుందంటే డబ్బు వందరూపాయలు పెట్టుకొని తినకుండా ఉన్నపుడు దానిని ఎవరో కొట్టేస్తారు. అదే విధంగా యీ ఎలక్ట్రిసిటీ షార్టేజ్ చూస్తే తెలుస్తుంది. అందువల్ల ఆచరణ సాధ్యంకాని నినాదాలు ఎందుకు యివ్వాలి? ఇపుడు ముఖ్యమంత్రిగారు ఒక ఫౌండేషన్ స్టోన్ వేసారు. ఆ ఫౌండేషన్ స్టోన్ వేసిన తరువాత కమిట్‌మెంట్ స్టేటు ఫుల్‌ఫిల్ చేస్తుందా లేదా చూడాలి. ఒక మిత్రులు అన్నది ఏమిటంటే అట్లా ప్రాజెక్టులు కట్టాలనే ఆశతో ప్రకటనలు, ప్రారంభోత్సవాలు చేస్తే తప్పా అన్నారు. ఇపుడు మన ముఖ్యమంత్రిగారు చేసిన విధంగానే పోలవరంకు అంజయ్యగారు ఫౌండేషన్ స్టోన్ వేసినపుడు ఆయనను తప్పు పట్టకూడదుకదా? ఒకాయన శ్రీరామపాదసాగర్‌కు, ఒకాయన శ్రీశైలం ఎడమ కాల్వకు ఫౌండేషన్ స్టోన్స్ ఇదివరకు ముఖ్యమంత్రులు వేసారు. మన రాష్ట్రంలో మొత్తం ఆరు గురు మాజీ ముఖ్యమంత్రులు అన్ ఎంప్లాయిడ్‌గా ఉండి, ఎప్పుడు అవకాశం వస్తుందా, ఎక్కడ యాజిటేషన్ తీసుకువద్దామా అనే విధంగా ఉన్నారు. అట్లాగే వంశధారకోసము మొన్న భవనం వెంకట్రాంగారు ఉద్యమం నడుపుతున్నారు.

శ్రీ డి. రవీంద్రనాయక్ (దేవరకొండ) : వెంకయ్యనాయుడుగారు కూడా కాంగ్రెసులో చేరితే బాగుంటుంది కదా?

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : పొరపాటున కూడా నేను కాంగ్రెసులో చేరను.

శ్రీ డి. వీరేంద్రనాయక్ : తెలుగుదేశం పార్టీలో చేరుతారనుకుంటాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : పచ్చకామెర్లవారికి లోకమంతా పచ్చగానే కనపడుతుంది. వెంకయ్యనాయుడు తెలుగుదేశం పార్టీలో చేరాడు అంటే సూర్యుడు పడమట ఉదయించినట్లే.

శ్రీ పి. మదన్‌మోహన్ : పొరపాటున మాదా ప్రజలు వారిని అధికారంలోకి తీసుకురారని అది వారికి తెలుసు, మాకు తెలుసు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : అద్దెదారులు త్రాక్టేవారికి, పార్టీ ఫిరాయింపులు ప్రోత్సహించేవారికి, ఆకర్షణీయమైన నినాదాలు చేసేవారికి అధికారం తొందరగా వస్తుంది అనే విషయం మాకు తొందరగానే అనుభవంలోకి వచ్చింది. అది మదన్‌మోహన్‌గారికి తెలుసు. సరే యిప్పుడు కాపిటేషన్ ఫీజు రద్దు చేసారు. మంచిదే

But your single act of exemption to the Siddhartha Medical College has taken away the entire spirt, To-day, your Chief Minister said :

నేను ప్రజా జీవితం నీతి నీతినియమాల పద్ధతిన ప్రకటింపచేస్తానని ముఖ్యమంత్రిగారు చెప్పారు.

Everybody believed it, and I believed it because he is a new man coming to the politics. But his first promise was broken. He assured that within a month the assets of the Ministers and the Chief Minister would be declared. What happened to it ?

శ్రీనివాసులురెడ్డి గారైనా ముఖ్యమంత్రి గారితో విషయం చెప్పి, ఒక సంవత్సరం అయింది కనుక ప్రజల ముందు పెట్టించే ప్రయత్నం చేస్తారా? పార్టీ ఫిరాయింపులను నిషేధిస్తామని ముఖ్యమంత్రిగారు అన్నారు. వారు ఎన్నికల ప్రణాళికలో కూడా ఎన్నో సార్లు ఈ విషయం చెప్పారు. ఇది కుష్టు రోగం కన్నా హీనమైనదన్నారు. కానీ ఆరుగురు ఎం. ఎల్. సి.లను తెలుగుదేశం పార్టీలో చేర్చుకోవడమే కాకుండా, సంజయ్ విచార్ మంచ్ నుంచి ఎన్నికయిన సభ్యుడిని కూడా తమ పార్టీలో చేర్చుకున్నారు. టెక్నికల్‌గా సంజయ విచార్ మంచ్ గుర్తూ, తెలుగుదేశం గుర్తూ ఒకటే కదా అనవచ్చును. కారణాలు ఎన్ని అయినా చెప్పవచ్చును. ఇటువంటి కారణాలు మిత్రులు మదన్‌మోహన్ గారు ఎన్నో చెబుతారు. ఎన్నో తప్పులు వారి పార్టీ చేసినా, ఎంతో సమర్థవంతంగా, ఓర్పుగా, మంచి పిక్చర్‌ను ప్రసెంట్ చేశాడు. ఏమంటే 20 పాయింట్ ప్రోగ్రాం మన రాష్ట్రంలో అమలు చేయడం లేదని, దీనిమీద శ్రద్ధ చూపడం లేదని అంటున్నారు. కారణాలు అడుగుతున్నారు. నేను ఒక విషయం చెప్పదలచుకున్నాను. 20 పాయింట్ ప్రోగ్రాం

కాంగ్రెస్ వారిది, 15 పాయింట్ ప్రోగ్రాం తెలుగుదేశానిది. ఎవరికి వారు వారి పాయింట్ల గురించి మాట్లాడుతుంటే, అసలు ప్రజల పాయింట్ వెనక్కి పోతోంది. నేను ఒక విషయం ప్రతిపక్ష నాయకులకు మనవి చేయదలచుకున్నాను.

In the entire country, out of the total targets fixed, the targets achieved is only 27.5 per cent. This is the Planning Commission's information, I am quoting. This is with regard to I.R.D.P., N.R.E.P., Family Planning Programme, etc. In regard to Family Planning out of 5.81 millions target achieved is only 1.95 millions and the target achieved is only 33.6 per cent. In regard to Weaker Sections House out of 55 lakhs 60 thousand houses target reached is only 29.1 percent.

ఈ రకంగా చూస్తే, 20 పాయింట్ ప్రోగ్రాం దేశం అంతా ఏ రకంగా అమలు జరుగుతోందో తెలుస్తోంది. ఇది క్షమించరానిది. కాంగ్రెస్ వారు ప్రవేశ పెట్టిన 20 సూత్రాల పథకం సరిగ్గా అమలు కాలేదు కనుక, తెలుగుదేశం 15 సూత్రాల పథకం కూడా సరిగ్గా అమలు చేయడం లేదంటారా? హౌసింగ్ స్కీము మాట ఏమిటి?

In regard to Housing Schemes. the target is 2,22,000 houses and as on today, the achievement is not even 50 per cent.

ఫైనాన్షియల్ ఇయర్ మార్చితో అయిపోతోంది. అప్పటికి చూసినా 50 శాతమైనా టార్గెట్ రీచ్ కాలేకపోయారు. మాటలలో మాత్రం సామాన్య ప్రజానీకం మీద ప్రేమ ఉందంటారు. పరిస్థితి చూస్తే అటు కాంగ్రెస్ వారు కానీ, ఇటు తెలుగు దేశం వారు కానీ పెద్ద పెద్ద టార్గెట్స్ పెట్టుకుని ఆచరణలో మాత్రం వెనక్కి పోతున్నట్లుగా ఉంది. రాజకీయాలలో అవినీతిని దూరం చేస్తామని ముఖ్యమంత్రి గారు ఎన్నో సార్లు అన్నారు. దానికి గాను ధర్మమహామాత్రను క్రియేట్ చేశారు. అది మొదట ఉత్సాహంగానే పని చేసింది. కాని తరువాత నిద్ర మాత్ర వేసినట్లుగా [illegible] ఉంటోంది. దీనికి కారణమేమిటో తెలియదు. మొదటిలో మనమెన్నో వార్తలు విన్నాము.

"That this case may be referred to Dharma Mahamatra and that case may be referred to Dharma Mahamatra"

These were the slogans.

[illegible]

కాంగ్రెస్ రికార్డును మన రాష్ట్రం వరకూ అధిగమించి రెండవ స్థానాన్ని పొందుతోంది. మొదటి స్థానం బీహార్ ముఖ్యమంత్రి జగన్నాథ్ మిశ్రాకు దక్కుతుంది. మన సమాచార మంత్రి రామ జోగయ్య గారు ఆర్డినెన్స్ అంటే భూతమా, దయ్యమా అన్నారు. భూతమో, దయ్యమో అయితే ప్రజలకు తెలుస్తుంది. దయ్యమని చెప్పకుండానే ప్రజలకు దయ్యాన్ని ఆవహింపచేస్తున్నారు. నష్టపడుతున్నారు. ప్రజాస్వామ్యంలో లెజిస్లేచర్‌కు ఆర్డినెన్స్‌ల పవర్ తప్పని సరి పరిస్థితిలో చేయవచ్చును అని ఉంది. అత్యవసర సమయంలో మాత్రమే ఆ పవర్‌ను ఉపయోగించుకోవాలి కానీ లేకపోతే ఉపయోగించరాదని రాజ్యాంగ నిపుణులు చెప్పారు. దానిని మన పెద్దలు కొందరు కొంతవరకూ ఆచరించారు. కాంగ్రెస్ వారి కాలంలో ఈ పవర్‌ను దుర్వినియోగం చేయబడింది. ఈ విషయాన్ని మనమెంతో విమర్శించాము. కానీ జేసిందేమిటి? 35 పైన ఆర్డినెన్సులు తెచ్చారు. వీటిలో నేను అంగీకరించేవి కేవలం రెండో, మూడో ఉన్నాయి. ఆర్డినెన్సులు ఆయా రోజులలో ప్రవేశపెట్టకపోతే, ప్రజలకు కలిగే నష్టం ఏమిటని నేను ప్రశ్నిస్తున్నాను. ఈ ప్రభుత్వానిది సూపర్ జెట్ స్పీడ్ అన్నారు. బాగుంది. ఆ రకంగా కోరుకోవడం మంచిదే. అందరికీ పొనుండాలనీ, కారుండాలనీ ఎన్నో కోరికలు ఉంటాయి. కానీ మనకున్న పరిమితులు కూడా చూసుకోవాలి కదా? పరిమితి చూసుకోకపోతే ముందుకు వెళ్లలేము.

Why all these Ordinances ? Hasty may be tasty in the beginning ; but after some time you have to feel sorry for this. You will act in haste and repent later.

ఎన్. జి. వో.ల విషయంలో కానీ, గ్రామాధికారుల విషయంలో కానీ చూసినట్లయితే ప్రభుత్వానిది తొందరపాటు చర్యగానే కనబడుతుంది. గ్రామాధికారుల వ్యవస్థను రద్దు చేయడంలో, ఇది మంచిదా, కాదా అనేదే తరువాతి విషయం. దీనికి మా పార్టీ వ్యతిరేకిస్తుంది. కానీ ఇది మంచి స్టెప్ కాదూ, ఉపయోగం లేదు అని ప్రజలు ఆరు నెలల కాలంలో తెలుసుకుంటారు. ఈ వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేయకుండా, సక్రమమైన రికార్డు ఉన్న గ్రామాధికారుల జాబితా తీయకుండా చేశారు. ఇవన్నీ సక్రమంగా చేసి, ప్రస్తుత వ్యవస్థను రద్దు చేసినట్లయితే బాగుండేది. టైము ఇచ్చి, అందరికీ తెలియపోతే, రికార్డంతా మార్చి పేయరా అని అడుగ వచ్చును. ఇంతకు ముందు మాత్రం మార్చలేదా? రికార్డు అంతా ఒక్క రోజులో మారుస్తారా? ఈ వ్యవస్థ పనికి రాదని భావించినట్లయితే,

You must say that this is the alternative and you must have discussions. You must discuss with the other political parties. You must invite them and if they do not come, it is left to them and that is a different matter.

రాకపోతే పిలవడం ప్రభుత్వ బాధ్యత. పిలిచి చెప్పించి ఆల్టర్నేటివ్ అరేంజి మెంట్ చేస్తే బాగుండేది. ఈ గ్రామాధికారుల వ్యవస్థ రద్దయిన తరువాత గ్రామాలలో ఉప్పు పెట్లు కానీ లేదా ఏ ఇతర పెట్లు కాని లేకుండా పోయిన పరిస్థితి ఉంది. ప్రభుత్వానికి ఇది లాస్ కాదా? విలేజ్ అసిస్టెంట్లను నియమించడానికి సుప్రీం కోర్టు ఉత్తర్వు అవరోధంగా ఉంది. సుప్రీం కోర్టును గౌరవించవలసిందే. ఈ విషయాలన్నీ ఆలోచించలేదా? ప్రాక్టీసులో జరిగేదేమిటో ఆలోచించనక్కరలేదా? ఎన్.జి.వో.లను తొలగించారు. ఆ స్థానాలను భర్తీ చేయలేదు. అదే రకంగా ఈ గ్రామాధికార్లను తొలగించారు. ఈ పోస్టులను భర్తీ చేయాలన్నా కనీసం 1 సంవత్సరం పడుతుంది. అంత వరకూ రైతులు, ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడతారు. అప్పుడను కానీ, అమ్మకానికి బాధలు పడి పడి, చివరకు పాత వ్యవస్థే బాగుందనే స్థితికి వెళుతున్నారు. రైతుల శ్రేయస్సు అన్నారు. బాగుంది. వేరుశెనగ పైన రవాణా పన్ను నిషేధించారు. రేట్లు పడిపోయాయి. నిషేధం లేకముందు నూనె కిలో రు 14.50 ఉండేది, పెట్టిన తరువాత రు. 19 అయింది. ఆ తరువాత మళ్లీ రు.16 అయింది. రైతులకు మాత్రం చిప్ప చేతికి వచ్చింది. వ్యాపారస్థులను చేతులకు సిగ్గు వచ్చింది. ప్రభుత్వానికి చేతులు కాలాయి. అప్పుడు ప్రభుత్వం పాలసీ మార్చి, నిషేధం తొలగించింది.

By the time the restrictions were relaxes. most of the stocks have gone to the Millers and Middlemen.

దీని వల్ల ప్రభుత్వం అనుకున్న మంచి లక్ష్యం నెరవేరలేదు. రైతులు కోరిక తీర లేదు. అనుకున్న మంచి పనిని మన చేతులతో మనమే పాడుచేసుకున్నట్లయింది.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి : నిషేధం తొలగించింది ఒక కార్డు లోపుకి మాత్రమే కానీ మొత్తానికి కాదు. వెంకయ్యనాయుడు గారు గ్రహించాలి.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : ఇక లా అండ్ ఆర్డర్ పరిస్థితి చూసినట్లయితే కాంగ్రెసుతో పోల్చి బాగుంది అనడానికి కొందరు ప్రయత్నిస్తున్నారు. ఆ రకంగా కంపేర్ చేసుకోవడం మంచిది కాదు. ఐ.జి.గారు బీహార్, రాజస్థాన్, హర్యానాలతో పోల్చి, పరిస్థితి మెరుగ్గా ఉందని అన్నారు. ఈ రకంగా అనడం బాగా లేదు. లెక్కలు చూసినట్లయితే. హత్యలు - 1982లో జరిగినవి 1,434 : 1983లో 1,530 : రేప్సు - 1982లో 229 : 1983లో 374 : కిడ్నాపింగ్సు - 1982లో 245 : 1983లో 335 : దొంగతనాలు - 20,106 : రాబరీలు 1982లో 484, 1983లో 562 : డెకాయిటీస్ - 1982లో 307 : 1983లో : 397 : చీటింగ్సు 1982లో 377 : 1983లో 985 : రెయిడింగ్సు 1982లో 3,582 : 1983లో 3,420. ఇదే కాస్త తక్కువ. పోలీస్ ఫైరింగ్ 1982లో 43 : 83లో 53 : డారి డెత్సు 1982లో [illegible] : 83లో 121.

ఇంకా మనము ఏవిధంగా అనుకోవాలో వారయితే అర్థం కావటంలేదు. ఎలా అని ఇవ్వాళ కాంగ్రెసు హయాములో పరిస్థితి బాగుందా అని కాదు లేక ఇప్పుడు బాగా చెడిపోయిందనికాదు.

If you take one year into consideration, that is not the problem.

పరిస్థితి మన చేతిలో లేకుండా పోతోంది, ప్రజలకు సెక్యూరిటీ లేకుండా పోతోంది అనే విషయం మీ పరిస్థితులో కూడా ఏమీ కాలేదని అనుకోవాలా? ఏమీ ఇంప్రూవ్ కాలేదనే విషయం మీ దృష్టికి తేవడానికే చెప్తున్నాను. ఈ ఇన్సిడెంట్సు చూడండి. చెప్తున్నాను. అన్నగారు ఎంతో అభిప్రాయంగా ఆడపడుచుల గురించి మాట్లాడినా ఇవ్వాళ ఆత్మరక్షణ మాన రక్షణ లేదు. ఈ ఇన్సిడెంట్సు చూడండి.

ఉస్మానియా ఆసుపత్రిలో బాలిక మానభంగం. ఆగష్టు 9 హైదరాబాదులో కంట్రాక్టరు దగ్గరకు వెళితే పోయింది మానమనిషి. బాధించి స్త్రీ మృత దేహం. ఆ తరువాత, అధ్యక్షా, విశాఖలో ఒక కానిస్టేబిల్ ఓట్సు మెప్పిస్తున్న ఒక స్త్రీని మానభంగంచేస్తే, ఆయన్ని తరువాత పోలీసులేనని దానిని పట్టుకోవడం జరిగింది. పోలీసులే మానభంగంచేస్తే ఇక రక్షణ ఎక్కడ వుంటుందో అర్థం కావడం లేదు. హైదరాబాదుకు చెందిన రాధ అనే బాలిక 11 సంవత్సరాలు చేతికి కట్టు కట్టించుకోవాలని బి.హెచ్.ఇ.ఎల్. వెళితే కట్టుకట్టమంటే రేప్ చేయబడింది. టి.టి.డి. ధర్మ సత్రంలో దేవుని దర్శనం కోసమని వచ్చివుంటే 25 సంవత్సరముల యువతి, నూజివీడు, కృష్ణాజిల్లా, రేప్ చేయబడింది. అక్కడ సెక్యూరిటీ గార్డు మానభంగం చేసాడు. అదే విధంగా అధ్యక్షా, పాండవుల హయాములో కనుక దుర్యోధనుడు ఆమెను అనుభవించినట్లు ఈ హయాములో కూడా అనంతపురంలో బోడుపల్లె గ్రామంలో పట్టపగలు నలుగురు వ్యక్తులు కె.హెచ్. లక్ష్మీనరసింహం అనే వ్యక్తి యొక్క భార్యను హనుమంతగౌడు, జయరాముడు అనే ఇద్దరు బలవంతంగా వివస్త్రను చేసి నడివీధులలో నడిపిస్తుంటే మనం సంతోష పడదామా? గర్వపడదామా ఈ సంఘటనలు తలచుకుంటూ. ఈ విధంగా జరగడం మానవాళికే మచ్చ. ఈవిధంగా జరగకుండా చూసే ప్రైమరీ రెస్పాన్సిబిలిటీ ఈ ప్రభుత్వానికి లేదా అని అడుగుతున్నాను. పరిస్థితి ఈ విధంగా దారుణంగా మన చేతిలో నుంచి జారిపోతుంటే, ప్రక్క రాష్ట్రం స్టాటిక్స్, ఫిగర్సుచూసి కంపేర్‌చేసుకునే దానికంటే ఈ పరిస్థితినుంచి అధిగమించడానికి మనము మంచిగా ప్రయత్నం చేయమని మనవి చేస్తున్నాను. చివరగా ఒక మాట చెప్పి ముగిస్తాను అధ్యక్షా, ఇవ్వాళ చెప్పుకుంటున్నాము అంతాకూడా. ప్రతిపక్షంవారు కూడా అడిగారు నన్ను. ఏమండీ తెలుగుదేశం యొక్క వన్ ఇయర్ ప్రభుత్వం బాగుందా? కాంగ్రెసు ప్రభుత్వమా. కాంగ్రెసు ప్రభుత్వం మేలు అయిందని చెప్పి అంటున్నారు. మీ అభిప్రాయం ఏమిటని

Nobody on this earth upto now can beat and compete with Congress-men. They have broken all the records. Nobody can pass them and beat them.

ఈవిధంగా వసం వాళ్ళతో కంపేర్ చేసుకుంటే. ఇవ్వాళ మనము అనుకుంటున్నాము. ముఖ్యమంత్రిగారు పెద్ద యాక్టర్ అని. ఆయన పెద్ద యాక్టరు అయితే అంతకంటే పెద్ద యాక్షన్ యాక్టరొకరు ఢిల్లీలో వున్నారు. అందువల్ల వీళ్ల కంపేర్ చేసుకుంటే కాంగ్రెసుతో ఆత్మ విమర్శ చేసుకుని మీరు

(ఇంటరప్షన్)

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) : యాక్టర్స్ అని, యాక్టర్ అని మాట్లాడవద్దు. ఇది కాంగ్రెసు ప్రభుత్వం........

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : అధ్యక్షా, మహాత్మాగాంధి త్యాగాలను చేసి వేలాదిమందిని బలి దానం చేసి సంపాదించుకున్నది ఏమంటే ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు మాట్లాడుకోవడమే. బాపిరాజుకీ, నాకు ఉన్న ఫ్రెండ్‌షిప్‌నుంచి లిబర్టీ తీసుకున్నాడు.

(Interruptions)

Sri D. Ravindra Naik : I protest. He cannot talk like that. There is no actor or actress in Delhi. He should withdraw. It should be expunged from the records,

(Interruptions)

Sri M. Venkaiah Naidu : Sir. it is only a political criticism. It is not a personal criticism. I am only trying to bring a political contrast.

పరిస్థితులగురించి ప్రజలలో ఈవిధంగా అనుకునేటటువంటి అవకాశం ఉన్నది అని చెప్పి. అసలు రాజకీయమే ఒక నాటకం. మరి రాజకీయాలలో కూడా నాటకం ఉందన్నది మర్చిపోలేము.

అందరికీ అనేక విమర్శలు చేసారు అనేకమంది. అవన్నీ చెప్పదలచుకోలేదు. ఎవరెవరిని గురించి ఏమి అన్నారు అవి చెప్పడంవల్ల కొంతమందికి ఎంబరాసింగుగా ఉంటుంది ఈ సభలో. కనుక అలా అని నేను పర్సనల్‌గాపోయి విమర్శ చేస్తానని చెప్పడంలేదు. వారు తలకు డై చేసారా? చీరలు కట్టారా? ప్రచారాలకు, వాస్తవాలు తెలవకుండా ఆకర్షణకోసం ప్రయత్నం చేసేది ఏదయితే ఉందో కేవలం యాక్టర్లు, యాక్టరస్‌లు మాత్రమే చేయగలరని చెప్పి నేను చెప్పింది. దీనిలో తప్పుకూడాలేదు. అని నా ఉద్దేశం.

నేను మనవి చేసేది ఏమంటే ఈ ప్రభుత్వం తనకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉపయోగించుకోవడంకోసం, ఉత్పత్తిని పెంచుకోవడం కోసం, రైతులకు గిట్టుబాటు ధర రావడంకోసం, ఈ ఒక సంవత్సరం యొక్క పరిపాలన ఆత్మవిమర్శ చేసుకోవడానికి అది అందుకు ఉపయోగపడుతుంది కానీ లేదా మనము ఎవరిని తాత్కాలికంగా పొగిడితే వీడుమాత్రమే నిజమైనవాడు అని అనుకోవడంకాదు. నా మిత్రులు బాపిరాజుగారు కూడా ఒక మాట అన్నారు. గోడ మీది పిల్లివాటంగా అక్కడివి ఇక్కడ ఇక్కడివి అక్కడ చెప్పడం సరిపోతుందని. అది అమాయకంగా అన్నట్లు అనిపించినప్పటికీ దానిలో ఒక మీనింగ్ ఉంది. నీవు కేవలం తెలుగుదేశాన్ని మాత్రమే తిట్టు. మా సంగతి మీకు ఎందుకని? అధ్యక్షా, మరి వారి అభిప్రాయం అట్లా ఉంది. మరి వెంకటరత్నంగారు కొన్ని చెప్పారు. అయ్యా, మరీ గట్టిగా మాట్లాడితే కాంగ్రెసు వారు బాధ పడతారు. మీరు మా మిత్ర పక్షాలే కనుక కాంగ్రెసువాళ్ళను దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తగా మాట్లాడమని.

I still hold that there is nothing wrong. I do not want to go into controversy. It is not useful also.

వారి లైను, మా లైను, ఎవరి లైను కరెక్టు అన్నది ఈ ప్రభుత్వమే తెలియ జేయాలి. తెలుగుదేశం ఆత్మ పరిశీలన చేసుకుని జరిగిన అనుభవాన్ని గుర్తు పెట్టుకుని, చేసిన పొరపాట్లను సరిదిద్దుకుంటూ, సక్రమమైన మార్గాన పోయిందా మా సహకారం ఉంటుంది. లేదా మా సహకారం ఏమాత్రం ఉండదు. అందువల్ల ఇకముందు వాటన్నిటిని విమర్శనాత్మకమైన దృష్టితో చూడాలనిచెప్పి నేను మనవి చేస్తున్నాను.

There is a criticism that the non-congress-I parties are going according to their own lines. The people are the better judges and in the coming 5 years, the people will tell as to who are taking the correct sides. We have given sufficiently one year.

**Sri A. Madan Mohan:** I would like to bring to your notice that normally there has been Parliament precedents stating that such of those who are not members of this House, they need not be discussed. The other day while speaking on the debate on the motion of thanks to the Governor's Address. I made it clear. Since Sri Upendra is not a member of this House, I would not like to proceed further for a discussion about him. The second precedent is, the President and the Prime Minister should not be made the subject matters of controversies in the State Legislature. Since he was talking I never wanted to interrupt him. Since the emotions ran high, I would rather request all the members to refrain to the extent possible making such references. 11-30 A.M.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు : మదన్ మోహన్‌గారు హౌస్‌లో సభ్యుడిగా వున్నారు. గత పర్యాయం కూడా వారు మంత్రులుగా వున్నారు. అప్పుడు కేంద్రంలో మా ప్రభుత్వం అధికారంలో వుంది. మొరార్జీ దేశాయ్ ప్రధానమంత్రిగా వున్నారు. మొరార్జీ దేశాయ్ గురించి, ఆయన కుమారుని గురించి సభలో ఎంత సేపు చర్చ జరిగింది వారు ఒక సారి దృష్టికి తెచ్చుకుంటే నేను అడగవలసి వుండదు.

Mr. Speaker : Our Rules prohibit making references to President and the Governor.

Sri M. Venkaiah Naidu : I did not say anything derogatory.

Sri A. Madan Mohan : After great deliberations this precedent was adopted, not to refer to high dignitaries and it has been accepted by the House. I would expect a seasoned, mature legislator like Mr, Venkaiah Naidu to refrain from making such allegations. He is aware that I am no where on record making such references and allegations any dignitary.

Mr. Speaker : I appeal to all the members to refrain from making allegations against high dignitary.

Sri D. K. Samarasimha Reddy (Gadwal) : I am on a point of order. Kindly see Rule 304. It is relevant that every member should know. A member while speaking shall not (i) refer to any matter of fact on which a judicial decision is pending ; (ii) make a personal charge against a member ; (iii) use offensive expression about the conduct of proceedings of the other House or of the Parliament or any State Legislature ; (iv) reflect on any determination of the House except on a motion for rescinding it.

I would like to know whether the Prime minister does fall within the ambit of the word "persons in high authority". I want the Chair to decide. I would like the chair to give the ruling.

Mr. Speaker : I agree with you.

Sri M. Venkaiah Naidu ; If the rule 304 is strictly applied you should not make any charge against any Member in this House.

Mr. Speaker : You must follow the rules, I agree with you.

శ్రీ కె. బాపిరాజు : ఇప్పుడు వెంకయ్యనాయుడుగారు, నేను లిబర్టీ తీసుకుని అన్నాను, అన్న మాట వాస్తవమే. మేము ఇద్దరము స్నేహితులము. ఇలాగే కంటిన్యూ అయితే అభ్యంతరం ఏమి వుండదు. మా పి. సి. సి. ప్రెసిడెంట్ అనేక

పోట్లీ మీటింగ్‌లో పొరపాట్లు చేశామని ఒప్పుకున్నాము. కాబట్టి పనిష్‌మెంట్ జరిగింది. స్వీకరించాము ఎంతో హుందాగా. ఇది పత్రికలలో కూడా వచ్చింది. ప్రజలందరు చదువుతున్నారు. సంవత్సరమున్నర అయిపోయింది. పదవులు పోయాయన్న పదే పదే అనడం బాగాలేదు. తెలుగు దేశం ప్రభుత్వం గురించి కాని, ప్రసంగం గురించి కాని మాట్లాడినప్పుడు అనండి. పాయింట్ ఆఫ్ ఆర్డర్ లాస్ట్ ఆయనకు ఇచ్చానండి, రక్షణలు చెప్పాను. పాయింట్ ఆఫ్ ఆర్డర్ సమరసింహా రెడ్డిగారు అడిగారు, దానిని మీరు ఒప్పుకున్నారు. ఈ లోపల వెంకయ్యనాయుడు గారు మస్ట్రింగ్ చేస్తున్నారు. ఏది అయినా హుందాగా అప్పటి ప్రధానమంత్రి పోస్టులో వున్న వారిని ఈ రకంగా డిస్కస్ చేయటం బాగుండదు. దీనిని డిలీట్ చేస్తారా లేదా అనేది మీ నోటితో వినాలని వుంది.

మిస్టర్ స్పీకర్ : నేను ఎగ్జామిన్ చేస్తాను. ఏదైనా దోషారోపణ వుంటే నేను డిలీట్ చేస్తాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు : నేను కూడా ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేస్తాను.

**While giving an expression to his views, an irrelevant imputation bordering an obsurdity has been brought against a high person who holds the position of Governor in the State, I have appealed to the chair not to allow those remarks to go on record.**

Mr. Speaker : I will examine.

శ్రీ పి. గోవర్ధన్‌రెడ్డి : వెంకయ్యనాయుడుగారు, సమరసింహారెడ్డిగారి పాయింట్ ఆఫ్ ఆర్డర్ మీద వారు క్లారిఫికేషన్ ఇష్యూ చేసారు. హౌస్‌లో ఒప్పు వుంటే ఏ మెంబర్ కూడా ఎవరి మీద చార్జీ చేయడానికి వీలు లేదని వారు చెప్పారు.

But it is not a fact, because we are discussing here about the pereformance of this Government. Therefore every member is having a right to criticise the Ministers.

Mr. Speaker ; I am extending the time by one more hour. We will sit upto 2.30 p.m.

శ్రీ కె. వివేకానంద (గోపాలపురమ్) : అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రము ప్రగతి పథములో పయనించే విధంగా గవర్నరుగారు చేసిన ప్రసంగానికి ధన్యవాదాలను తెలియచేస్తూ శ్రీ ఎస్. వెంకటరత్నంగారు చేసిన ప్రసంగాన్ని సమర్థిస్తూ వారు ప్రతిపాదించిన తీర్మానమును బలపరుస్తూన్నాను. బలహీనవర్గాల సంక్షేమంకోసము ఈ తెలుగుదేశం ప్రభుత్వం ఏమి చేయలేదు అని గౌరవ ప్రతిపక్షనాయకుడు శ్రీ మదన్

మోహన్‌గారిని అడుగుతున్నాను. తెలుగు దేశం పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో బలహీనవర్గాల సంక్షేమానికి ఏమి చేస్తామని వాగ్దానము చేసినదో వాటిని ఈ ఒక సంవత్సర కాలములో చేపట్టడం జరిగింది, 108 లక్షల అట్టడుగు ప్రజల సంక్షేమం కోసము కిలో రు. 2 ల బియ్యము పథకాన్ని రూపొందించడం జరిగింది. దీనిని ఎంతవరకు సక్రమముగా పంపిణీ చేస్తున్నారని శ్రీ వెంకయ్యనాయుడుగారు ప్రశ్న వేశారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కరువు పరిస్థితిని నివారించటానికి ఎక్కువ భారమును భరించడం జరిగింది. తరువాత ప్రకృతి వైపరీత్యానికి గురి కావలసివచ్చింది. ప్రకృతి వైపరీత్యానికి గురి అయినపుడు ఎక్కువ సహాయాన్ని కోరుతూ కాంగ్రెస్‌వాదులు కేంద్రప్రభుత్వాన్ని కోరితే బాగుండేది. ప్రకృతి వైపరీత్యాల వల్ల ఎక్కువగా నష్టపోయింది ఎక్కువగా బలహీనవర్గాల ప్రజలే. ఇళ్లు పోగొట్టుకొన్నారు. 660 కోట్ల రూపాయల నష్టము సంభవించి 400 కోట్ల రూపాయల సహాయాన్ని కేంద్రమునుంచి కోరితే ఆ సహాయము కేంద్రమునుంచి యిప్పించడానికి ఏమి కృషి చేశారు అని అడుగుతున్నాను. 60 కోట్ల రూపాయల సహాయము మాత్రం అందినది. బలహీనవర్గాల సంక్షేమానికి శాశ్వతమైన కార్యక్రమాలను చేపడుతూ వుంటే కేంద్రము యిచ్చే నిధులు ఆపుదల చేయబడుతున్నాయి. ఈ ప్రభుత్వం 2.20 లక్షల యిళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టింది. జిల్లాకు 10 వేల యిళ్లు నిర్మించాలనే కృత నిశ్చయముతో ఈ ప్రభుత్వం వుంది. విశాఖ జిల్లా చినగంజాడ, పెంచలపాలెంలలో హరిజనులకోసము ఎన్ని యిళ్లు కట్టించడం జరిగింది గత ప్రభుత్వ కాలములో వాటిని ఎవరి కోసము కట్టించారు? స్లమ్ ఏరియాస్‌లో వున్నవారికి ఏమి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు? ఆనాడి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ఈ ప్రభుత్వం తీసుకొనడమే కాకుండా ఆ ప్రభుత్వం చేయని కార్యక్రమాలను ఈ ప్రభుత్వం తీసుకొంటున్నది. నర్సాపురం దగ్గర వేములదేవిలో గృహ నిర్మాణ కార్యక్రమాన్ని తీసుకొన్నారు. కాని ఆ ఇళ్లలో పందులు కూడ వుండడానికి వీలులేని పరిస్థితి వుంది. అక్కడి పేదప్రజలకు ప్రత్యేకముగా ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టవలసిన అవసరం ఈ ప్రభుత్వమునకు ఏర్పడింది. రు. 400/లు, రు. 1000/లు, రు. 4000/లు యిళ్లు గత ప్రభుత్వకాలములో కట్టించారు. అవి యిప్పుడు ఏ పరిస్థితిలో వున్నాయి? ప్రకృతి వైపరీత్యాలు వచ్చినపుడు వారి కాలములో కట్టించిన యిళ్లు ఏమి అయినాయి? కాబట్టి పక్కా యిళ్ల నిర్మాణమును ఈ ప్రభుత్వం చేపట్టింది. హరిజన, గిరిజన బడుగువర్గాల సంక్షేమంకోసము ఈ ప్రభుత్వం వుంది. బలహీనవర్గాల సంక్షేమంకోసము గత ప్రభుత్వం చేసిన ఖర్చు ఎంత? ఈ ప్రభుత్వం చేస్తున్నది ఎంత అనేది పరిశీలిస్తే విషయమంతా అవగాహన అవుతుంది. పశ్చిమ గోదావరి జిల్లాలో గ్రామీణాభివృద్ధి పథకం క్రింద 1982-83లో 34 లక్షలు కేటాయిస్తే 8 లక్షలు మాత్రమే ఖర్చు చేశారు. అంటే హరిజనుల అభివృద్ధి పైన వారికి ఏవిధమైన భావన వుందో తెలుస్తుంది. కాని ఈ ప్రభుత్వం కేటా-

యుంచిన డబ్బు అంతా ఖర్చు చేయడానికి సక్రమ చర్యలు తీసుకొంటున్నది. ఉద్యోగాలలో రిజర్వేషన్ పాటించడం జరుగుతున్నది. అంతకుముందునుంచి వున్న బ్యాక్‌లాగ్ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తిచేయడం జరుగుతున్నది. రిజర్వేషన్‌కు సంబంధించిన పీరియాడికల్ రిపోర్టు ప్రతి డిపార్టుమెంటు నుంచి అంపవలసిన అవసరం వుంది. ఈ పీరియాడికల్ రిపోర్టు గత ప్రభుత్వ కాలములో ఎన్ని డిపార్టుమెంట్స్ నుంచి వచ్చింది? రిజర్వేషన్స్ అమలుకు ఈ ప్రభుత్వం దృఢ నిశ్చయముతో వుంది. దీనిని సక్రమముగా కొనసాగించాలనే ఉద్దేశ్యముతో ఆ రిపోర్టును పరిశీలన చేస్తున్నది. ఎక్కువ అవకాశాలను కల్పించాలనే ఉద్దేశ్యముతో వుంది. తిరుమల-తిరుపతి వంటి స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థ ప్రభుత్వసంస్థ కాకపోయినా-లలో రిజర్వేషన్ ప్రిన్సిపల్‌ని అమలుచేయడం జరిగింది. దానికి ప్రత్యేకమైన విధానమును చేపట్టడం జరిగింది. ఎన్ ఆర్ ఇ పి, గ్రామోదయ పథకాలకు కేంద్రము నిధులు సమకూరుస్తున్నది. ఎన్ ఆర్ ఇ పి గ్రాంట్స్ హరిజనులకోసము 30 శాతం ఖర్చు పెట్టవలసివుండగా గత ప్రభుత్వ కాలములో ఖర్చు పెట్టడం జరిగిందా అని అడుగుతున్నాను. ఒక సంవత్సరం డబ్బు యింకొక సంవత్సరంలో ఖర్చు పెట్టారు. 1981-82 సంవత్సరానికి కేటాయించిన డబ్బును ఖర్చుపెట్టడానికి కలెక్టర్ 1982 మార్చిలో ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ ఒక్క నెలలో బలహీనవర్గాల ఉపాధి కార్యక్రమాలకు ఏ విధంగా ఖర్చు పెట్టగలుగుతారు?

ఆటువంటి అవకతవకలు వెనుకటి ప్రభుత్వంలో జరిగాయి. అనాడే కోట్ల రూపాయలు హరిజన, గిరిజన సంక్షేమం కోసం ఖర్చు పెట్టి వుంటే వారు ఈనాడు ఇంత అట్టడుగున వుండేవారుకాదు. ఈనాడు తెలుగుదేశ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వృత్తిశిక్షణా కోర్సులలో యువకులకు తగిన శిక్షణ ఇచ్చి వారికి అవసరమైన పనిముట్లు సప్లయి చేయించి వారు పైకి రావడానికి, వారి కాళ్ళమీదవారు స్వయంగా నిలబడటానికి ఈ ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహం ఇస్తున్నదని మనవి చేస్తున్నాను. ఈనాడు బలహీనవర్గాలకు ఈ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గమనిస్తే ఇదివరలో పొగాకు రైతులు కొత్తగూడెం నుండే బొగ్గును తీసుకువెళ్లవలసి వచ్చేది. బలవంతులు, శక్తిగల రైతులు, డబ్బు వున్నవారు మాత్రమే కొత్తగూడెం వెళ్లి పర్మిట్ తెచ్చుకొని బొగ్గును తీసుకువెళ్లేవారు. ఈనాడు ఈ ప్రభుత్వం ప్రజల వద్దకు ప్రభుత్వమే వెళ్లాలనే అభిప్రాయంతో రైతులకు అతి దగ్గరలోనే బొగ్గు దొరికే విధంగా డిపోలను ఏర్పాటు చేసింది. ఇప్పుడు వెస్ట్‌గోదావరి జిల్లావారు కొత్తగూడెం వెళ్లవలసిన అవసరం లేకుండా జంగారెడ్డిగూడెంలోనే బొగ్గు డిపో ఏర్పాటు చేసింది.

ప్రజలలో సంస్కారం రావాలంటే ముఖ్యమైనది విద్య, విద్య వుంటేనే మానవుడు సంస్కారవంతుడు అవుతాడు, సమాజంలో గౌరవస్థానం పొందగలుగుతాడు. ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇచ్చి ఈనాడు ప్రతి జిల్లాలో రెండు రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ప్రారంభించడం జరిగింది. తెలుగుదేశ ప్రభుత్వం బలహీన వర్గాల సంక్షేమంకోసం పని చేయటానికే అధికారంలోకి వచ్చిందనీ, అందుకే పాటు పడుతున్నదనీ మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమద్ రజాబ్ అలి : అధ్యక్షా, ఇక్కడ జరుగుతున్న చర్చల సరళి చూస్తే రెండు విషయాలు అర్థమవుతున్నాయి. మన రాష్ట్రంలో మనం ఒక పిక్యూలియర్ కండిషన్‌లో వున్నాము. ఈ సంవత్సర కాలంలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన కార్యక్రమాలు, పొందిన విజయాలు, వైఫల్యాలు గురించి గవర్నరుగారి ప్రసంగ సందర్భంలో సమీక్షించడం జరుగుతున్నది. ఆరు కోట్ల ప్రజల యొక్క ప్రగతి గురించి మాట్లాడేటప్పుడు 34 సంవత్సరాల నుండి కాంగ్రెసువారు పరిపాలించిన తీరుతెన్నుల గురించి వారు పొందిన అపజయాల గురించి మాట్లాడేటప్పుడు, వాటిగురించి విమర్శించేటప్పుడూ, తెలుగుదేశం పార్టీ పదమూడు నెలల్లో చేసిన కార్యక్రమాల గురించి మాట్లాడేటప్పుడూ కూడా అటూఇటూ కాకుండా మీరు ఒంటరిగా ఏమి చేస్తున్నారని కాంగ్రెస్‌వైపు నుండి ఒకమాట వచ్చింది. వెంకయ్యనాయుడుగారు రెండోవైపు కూడా మాట్లాడారు. మీరు కూడా డ్రామా ఆడుతున్నారు అని వారు అన్నారు. ఈ విషయంలో కమ్యూనిస్టుపార్టీ సభ్యునిగా నేను ఒక విషయం చెప్పదలచాను. కేంద్రంలో వున్న కాంగ్రెసు వారు ఇంకా గట్టిగా అధికారాన్ని వదిల వరచుకుందామని ఆలోచనలో వారికి వారి పార్టీ యొక్క మార్గదర్శక సూత్రాలూ, సిద్ధాంతాలూ అనేక పద్ధతులలో, అనేక వేదికల నుండి కోట్లాది ప్రజలకు చెబుతున్నారు. మన రాష్ట్రంలో పదమూడు నెలల్లో తెలుగుదేశ ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమాలను చెబుతూ అన్నగారు అన్ని సమస్యలను పరిష్కరిస్తారని ఇక్కడ తెలుగుదేశం పార్టీ చెబుతున్నది. మన రాష్ట్రంలో మూడవ శక్తి వున్నదా లేదా అనే విషయం చెప్పవలసిన గురుతర బాధ్యత మా మీద వుంది. వారి నిర్ణయాలు, వారి పాలసీలు ప్రజలకు నచ్చచెప్పటానికి అనేక వేదికల నుండి వంత పాడినట్లుగా, చెక్కభజన చేసినట్లుగా వాడుకోవడం తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను. ఇప్పుడు ఒకరిపై ఒకరు విమర్శ చేసుకోకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకొందే బాగుంటుందని మనవిచేస్తున్నాను. సంవత్సరం క్రితం ఎన్.టి. రామారావుగారు తెలుగుదేశం పార్టీపెట్టి అధికారంలోకి వచ్చారు. వెంకయ్యనాయుడు గారు చాలా విషయాల గురించి ప్రస్తావించారు. అవినీతి గురించి చెప్పాలంటే కాంగ్రెసు పరిపాలకులకూ, తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చాక వీరికి తేడా లేదని కమ్యూనిస్టుపార్టీ భావిస్తున్నది. మహామాత్ర పెట్టారు. కరప్టెడ్ ఆఫీసర్లపై

[illegible] కాంగ్రెసువారు ఏది చెప్పారో మీరు అదే [illegible] కాని [illegible] మాత్రం అది [illegible] ముఖ్యమంత్రిని చెప్పాలని అన్నారు. ముఖ్యమంత్రిని [illegible] మరొ విషయం చెప్పారు [illegible] అధికారంలోకి [illegible] మూడు మాసాల లోగా తమ మంత్రుల ఆస్తుల వివరాలు ప్రకటిస్తామని చెప్పారు. ఇప్పటికి పది మూడు మాసాలు అయింది. అయినా ఇప్పటివరకూ ఎందుకు ప్రకటించలేదు? నేను నావారం మొదటైన విషయాల జోలికి ప్రస్తుతం వెళ్ళను, ద్యా?లో జరిగిన అక్రమాల విషయం ఇప్పుడు చెప్పను ఇప్పుడు వివరంగా మాట్లాడటానికి సమయంలేదు.

నేను అసెంబ్లీల జోలికి పోవడం లేదు. కాని అ?సెంబ్లీల విషయములో 12-00 Noon ఎందుకు అటువంటివి జరుగుతున్నది? అవినీతిని నిర్మూలిస్తామన్నారు, నిర్మూలించారా? కనీసం అవినీతి నిర్మూలన విషయములో వారు తీసుకున్న చర్యలను సహితం మీరు యీనాటికి తీసుకోలేదంటే మంచి గుర్రములాగా యీ విధానాలను, పదకొండు నమ్మి చెప్పారనే విషయము తేటగా చెప్తున్నది. ఎవాళ ఆరు కోట్ల ప్రజలు అర్థం చేసుకొని వున్నారు. ఇకపోతే నిజంగా పార్లమెంటుకి వెళారు వెంకయ్యనాయుడుగారు. ఎందుకంటె యిక్కడ కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పడింది, అందుకు మేమందరం సంతోషించాము కానీ ఆర్డినెన్సుల రాజ్యం దేశానికి అర్జన్సీ వచ్చింది, రాష్ట్రానికి అర్జన్సీ వచ్చిందంటే అది వేరు, కాని అది మాత్రము పెద్ద కార్యక్రమంగా నిర్వహించారు. ఎందుకు చేశారు యీ ఆర్డినెన్సులు? అధికార దాహముతో చేశారు. జిల్లాపరిషత్తులను, పంచాయతీ సమితులను, యితర ప్రజా సంస్థలను అక్కర్లేకుండా చేసేదానికి చేశారు. అనాడు వున్నవారు ఏ రకంగా ఏర్పాటు చేశారో అంతకన్నా దొడ్డు తీసి వారిని ఓవర్‌త్రో చేసి అధికార దాహం తీర్చుకోవా?కి పరిషత్తులు మొదలైన యినిస్టిట్యూషన్సులో పెత్తనం కొరకు చేశారు తప్ప మరొకటి కాదు. మంచి కార్యక్రమం కొరకు ఏదైనా ఆర్డినెన్సు చెప్తే చేయవచ్చు.

మంచివి ఏమంటే విలేజ్ ఆఫీసర్లను రద్దు చేయడం. మీరు అది ఒకటి మంచిది చేశారు. దానికి కూడ మా పార్టీ అభిప్రాయం ఏమంటే, అది మంచిదే గాని దానికి ఆల్టర్నేటివ్ ఆలోచన చేయకపోవడం దోషం. రెవిన్యూ మండలాలు ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. మీ మంత్రులు, కార్యకర్తలు జిల్లాలవారీగా కూర్చొని అందరిని సంప్రదించి రేపు ఇందిరా గాంధీగారు పార్లమెంటు ఎన్నికలు పెడితే మీ బలాన్ని రుజువు చేసుకోవడానికి ప్రతి రెవిన్యూ మండలములో 15, 20 గ్రామాల్లో తమ చెప్పుచేతల్లో వుండే మనుష్యులను పెట్టుకొని ఓట్లు సాధించి 42 స్థానాలు మీరు గెలవడానికి ప్రయత్నముగా వున్నది. ఇంత గిల్టీ మైండ్‌తో చేయవలసిన అవసరం లేదు. పంచాయతీ సంస్థలను చేయాలంటే వారికి యింకా మూడు ఏండ్ల వ్యవధి వుంది, చట్టబద్ధంగా ఎన్నుకోబడినవారు వున్నారు. వారి మీద చేయి పెట్టకండి. పెట్టడానికి ప్రయత్నం చేశారు. అనేక పార్టీలు రియాక్షను వ్యక్తం చేసిన తరువాత ముడుచుకున్నారు. రెవిన్యూ మండలాలు ఏర్పాటు చేసేప్పుడు యీ హడావిడిగా చేస్తున్నటువంటి కార్యక్రమములో అంతర్భాగం పార్లమెంటు ఎన్నికల దౌడు. ఈ రకమైనటువంటి కార్యక్రమాలు చేయడం గురించి ప్రజలు ఏమీ గమనించరు అనుకోకండి. ఎవరు గమనించడం లేదని పిల్లి పాలు త్రాగినట్లుగా పోతాము, ఆంధ్ర దేశములో వున్న ప్రజలు గమనించడం లేదనుకుంటే పొరపాటు అవుతుంది. రెండు రూపాయలకు కిలో బియ్యం అనేది మీ అభిమాన పథకము. దానికి 108 కోట్లు కూడ ఖర్చు పెడుతున్నట్లు గవర్నరుగారి ప్రసంగములో చెప్పారు. దానివల్ల ఎవరు బాగుపడుతున్నారు. బాగు పడేది పేద ప్రజలు కాదు. ఎందుకు? ఒక జిల్లాలో వున్నటువంటి జనాభా ప్రపోర్షన్‌నుబట్టి వారికి కావలసినటువంటి బియ్యం కోటాను మీరు యివ్వడం లేదు. దాన్నివల్ల ప్రజల్లో అపోహలు కలుగుతున్నాయి. డీలర్లు అధికార్లు సర్దుబాటు చేసుకొని డబ్బులు కాజేస్తున్నట్లు కన్పిస్తున్నది. రిక్వైయిర్‌మెంటు ప్రకారం యివ్వడానికి మీ వద్ద లేదు. బ్లాకుమార్కెటులోకి సరుకు వెళ్ళిపోతున్నది. నెల్లూరులో వదంతాలు చూస్తున్నాము. బియ్యం ధర 4 రూపాయలకు కే.జి. పెరిగిపోయింది. ధరలు హనుమంతుడి తోకలాగా పెరిగిపోతూ వుంటే మీరు కుంభకర్ణుడి నిద్రలో వున్నారు. భూస్వామ్య అనుకూల వైఖరి దీనిలో గర్భితమై వుంది. ఇది భూస్వామ్య బూర్జువా ప్రభుత్వాలు అనుసరిస్తున్న దివాళాకోరు విధానము. దీనివల్ల మధ్యతరగతి వారిని బ్రతికించే ప్రభుత్వముగా వుందని ప్రజలమైనటువంటి కార్యాచరణం ద్యోతకం అవుతున్నది. ఈ విషయాన్ని గమనించి పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేయకపోతే లాభం లేదు. స్వల్పమైనటువంటిది ఏదైనా లాభం జరుగవచ్చు. రూపాయకు రెండు కిలోల బియ్యం స్కీము పైన 108 కోట్లు ఖర్చు పెడుతుంటే ప్రజలకు లాభం పొందలేదు సరిగదా, లాభం పొందేది ప్రభుత్వ వుద్యోగుల్లా, పిల్లలు ఆ పైన డీలర్లు. దీనివల్ల ప్రజలకు నామమాత్రంగా కూడ లాభం జరుగలేదనేది ప్రారంభం నుండి యీనాటి వరకు వున్నటువంటి విమర్శ.

రెండవ కార్యక్రమం మధ్యాహ్న భోజన పథకము. అది మీరు పెట్టింది కాదు, కాంగ్రెస్‌వారు పెట్టారు ఎన్నికల ముందు. దానిని పట్టుకొని సాగదీయడానికి మీరు ప్రయత్నం చేశారు. వద్దు అని మేము చెప్పాము, గత సమావేశాల్లో కూడ చెప్పాము. ఫైనాన్షియల్ కమిట్‌మెంటు వుంది గాబట్టి వద్దు అన్నాము. దాని కొరకు 40 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. అంత ఖర్చు పెడితే జరిగింది ఏమిటి? ఎవరికి పుట్టిన బిడ్డ అని బజార్లో గాలికి వదిలివేయడం జరిగింది. అనాథ బిడ్డగా తయారు అయిపోయింది యీ పథకము. పంచాయతీ ప్రెసిడెంట్లకు అప్పజెప్పారు. ఇది చేత గానితనం అని ప్రజలకు రుజువు అయింది. ఎవరికి యిస్తే వారు కాజేస్తున్నారు. మొదట బడి పంతుళ్లకు యిచ్చారు, అక్కడ ఫ్రాడ్. ఆ తరువాత గ్రామ పంచాయతీలకు అప్పజెప్పారు. మీ వద్ద కోటా వుంది యిష్టం కాదు, ఇది ఏమైనా వలస బోసే ప్రేమ. ఈ ప్రేమతో మధ్యాహ్న భోజన పథకం అట్టర్ ఫెల్యూర్ అయిందనే విషయం మీ దృష్టికి తెస్తున్నాను. ఎన్.టి.రామారావు గారు ఎన్నికల సందర్భములో యిండ్లు లేని అభాగ్యులు, అట్టడుగున వున్న పేదరు సెక్షన్స్‌కు చెందిన వారు యిండ్లకొరకు అప్లికేషన్లు పెట్టుకుంటే అర గంటలో మంజూరు చేసి యిస్తానన్నారు. ఈనాడు మీరు లక్షా 40 వేల యిండ్లకు పథకం వేశారు. ఎంతవరకు అమలు జరిగింది? ఫైనాన్షియల్ యియర్ అయిపోతున్నది, ఇంత జాప్యానికి కారణం ఎవరు? మీరు వెచ్చించిన ధనముతో సున్నం దొరకలేదా, యిటుక దొరకలేదా రా మెటీరియల్ దొరకలేదా, మరి లక్షా 40 వేల యిండ్లు కట్టారా? ఇది చీప్ పాపులారిటీ కొరకు చేసే ప్రయత్నము కాదా? వాటిల్లో మనుష్యులు నివాసం చేస్తున్నారా? వాటిల్లో పశువులు, పందులు, గాడిదలు వుంటున్నాయనే విషయం గమనించడం లేదు. ఇక యిండ్ల స్థలాలకు కేటాయించిన నిధులు మూలుగుతున్నాయి. మళ్లీ వచ్చే సంవత్సరానికి సరండర్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. బెనిఫిషరీస్ వాటి కొరకు పరుగులెత్తుతున్నారు తప్ప వారికి ఆలనా పాలనా లేదు. ఈ డబ్బు ఎందుకు ఖర్చు పెట్టారు? అంటే అధికారుల పైన మీకు గ్రిప్ లేదు. నాన్‌కోపరేషనుతో యీ ప్రభుత్వము నడుస్తున్నదనేది ప్రబలంగా కానవస్తున్న సమస్య. ఇండ్ల స్థలాల విషయములో యీ రకంగా వుంది. రెండవది, తెలుగు దేశము ప్రభుత్వానికి నదీ జలాల విషయములో ఒక సమగ్రమైనటువంటి అవగాహన లేదు. ఉన్నట్లయితే తెలుగు గంగ విషయములో శ్రీశైలం ఎడమ కాలువ విషయములో యీ రాష్ట్రములో గగ్గోలు పుట్టించే నిర్ణయాలు చేయరు. ఆ రకంగా ఎందుకు అపోహలు కలిగిస్తున్నారు? ఇట్లా గగ్గోలు పుట్టించే పని చేస్తున్నారంటే దీనికి మూలం చీప్ పాపులారిటీ కొరకు మీరు పడుతున్న పాట్లు తప్ప రెండవది లేదు. సమగ్రమైనటువంటి అవగాహన లేక యిట్లా అవకతవకలు జరుగుతున్నాయని తెలుపుతున్నాను. రాష్ట్రములో శాంతి భద్రతల విషయములో చెప్పాలంటే ఒక దండకములాగా వుంటుంది, అప్పటికి యిప్పటికి పోల్చుకుంటే, కాంగ్రెస్ ప్రభుత్వములో జరిగిన అన్యాయాల

కంటే మనుష్యుల తీరు ఏమైనా స్వామీ అంటే ఇంకా పెరిగిపోతున్నవి. ఎందుకు పెరిగిపోతున్నవి? పోలీసులు లేరా? చిన్న కర్రలు పోయి పెద్ద కర్రలు వచ్చినవి. స్టేషన్ పెరిగింది, ఇన్స్పెక్టర్ పెరుగుతున్నారు సెన్సస్ ప్రకారము ప్రజలు పెరిగారు. అయినా అపరాధాలు ఎందుకు పెరుగుతున్నాయి? దానికి మూలం, మీరు ఎక్కువైన ప్రయాణం చేస్తున్నారు, పోలీసులు ఒక వైపు ప్రయాణం చేస్తున్నారు. అందువల్ల ప్రజల ధన మాన ప్రాణాలకు రక్షణ లేదనే విషయం వ్యక్తం అవుతున్నది.

రెండవ విషయం యేమిటంటే ఆంధ్ర దేశంలో ప్రజలు భూసంస్కరణల విషయంలో యీ ప్రభుత్వం యొక్క వర్గస్వభావాన్ని అంచనా వేస్తున్నారు. భూసంస్కరణ గురించి మేము గొప్పగా చెప్పడంకాదు. దీని వెనుక ఒక చరిత్రాత్మకమైనటువంటి అనుభవం ఉన్నటువంటి కమ్యూనిస్టు పార్టీలు ఉన్నాయి. ఎందు చేతనంటే భూమికోసం, భుక్తికోసం జరిగిన పోరాటాలు కేవలం అక్కడ ఉన్న ఫ్యూడల్ సెటప్ అవశేషాలకు వ్యతిరేకంగా పోరాడి ఆ భూములు దున్నేవారికే కావాలని పోరాడిన రోజులలో అనేకమంది వ్యవసాయ కార్మిక వర్గానికి చెందినవారు, తమ బిడ్డలు, యీ భూమికోసం, భుక్తికోసం, ప్రాణాలు అర్పించినారు. అందుకని యింత పెద్ద హిస్టారికల్ బేగ్‌రౌండ్ ఉంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి ఎన్.టి.ఆర్. గారు రైతన్నల మీద పెద్దపెద్ద ఉపన్యాసాలు చెబుతారు. వారిమీద ప్రేమ ఒలక పోస్తూ అనర్గళంగా చెప్పగలిగినవారు. కాని చల్లపల్లి జమీందారుగారికి చెందిన 8,500 ఎకరములు భూములు కోర్టుద్వారా మిగులు భూములని తేలిన తర్వాత భూస్వామి యింకా తన దాహం తీరక బినామీ కబ్జాదారులను దానిమీద ప్రేరేపిస్తున్న సందర్భంలో రైతులు ప్రతిఘటించి మూడు మాసాలు అన్ని పార్టీలు కలిసి ఆ ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాపిత ఉద్యమంగా మార్చి తర్వాత విజయవాడలో పెద్ద సమావేశం జరిపి, ఆ సమావేశాన్ని యేర్పాటు చేసిన తర్వాత అఖిలపక్షాలు ముఖ్యమంత్రిగారిని కలిసినప్పుడు వారిచ్చిన హామీకి అలనాపాలనాలేదు. అక్కడున్నటువంటి 8,500 ఎకరములను యింతవరకు పంచడానికి పూనుకోలేదు. పైగా దొంగ డిక్లరేషను యిస్తారు. ఒకవేళ యీ లేండ్ రిఫారమ్స్ అమలు చేయడానికి మీకు చిత్తశుద్ధిఉంటే సుప్రీం కోర్టు యిచ్చిన తీర్పును అనుసరించి సవరిస్తూ సభ ముందు పెట్టి ఆ సీలింగ్ యాక్టును ఆమోదింపచేసి యిక్కడ ఉన్నటువంటి మిగులు భూములను నిరుపేదలకు పంచవలసిన అవసరం ఈనాడు ఉంది. అదేవిధంగా లక్షలాది ఎకరములు దేవాదాయ ధర్మాదాయ భూములు ఉన్నాయి. ఈ భూములు గురించి కూడా మీరు చేసిన నిర్ణయం యే నిద్రావస్థలో ఉండి చేసినారోకాని యీ భూములను కౌలుదారీ చట్టం నుంచి మినహాయించడం అన్నది యేమాత్రం సబబు కాదు. ఎందుచేతనంటే యిక్కడ చాలామంది సీనియర్ మంత్రులు ఉన్నారు. వారు

గతం నుంచి రాజకీయాలలో ఉన్నవారే. కౌలుదారీ భూములను, పట్టా భూములను కౌలుదారీ చట్టం నుంచి మినహాయించడానికి చేసుకుంటే నిర్ణయం మీదైతే ఉంటే వాటికి ప్రభుత్వం దాగస్తులే, ఆ ఫార్మ్ మొహ్హదారీసి నిర్ణయం అదికే చేయమంటున్నారు. ఉమ్మడిగా కౌలుదారీ భూములను కౌలుదారీ చట్టం నుంచి మినహాయించినట్లయితే భూసంస్కరణలు అమలు చేయడానికి హాని చేసినటువంటి వారు అవుతారు. అనేకమంది పేద ప్రజలకు ద్రోహం చేసినవారు అవుతారు. అందుచేత నాగా చెప్పేదేమిటంటే తెలుగుదేశం ప్రభుత్వం సంవత్సరాలలో చేయగలిగిన పని మని 15 పాయింట్స్, 20 పాయింట్స్ అనేది కాదు. ఈ ప్రభుత్వం సంవత్సరీకం చేసుకున్నది. ఇందులో వైఫల్యాలను గమనించి చెప్పడం జరిగింది. ఇప్పుడు ఏదా నంలో అది లోపభూయిష్టమైన ఆలోచన చెరిగి దేశం యొక్క శాస్త్రీయ డెవలప్ మెంటల్ యాక్టివిటీస్ కుంటుపడుతూ ఉంది. సెంట్రల్ నుంచి రాబట్టవలసిన వాటను రాబట్టలేకపోతోంది. అటువంటి పక్షాలను వాసిఫికేషన్లోకి తీసికొని మన రాష్ట్రాన్ని పాలిస్తున్నటువంటి మహానేత యీ కార్యక్రమంపైన మనము వెళదాము అనే చొరవ చేయడంలేదు. ఇది దురదృష్టకరమైన విషయం. కేవలం నేనే చేస్తాను అనే అహం కాని అహంభావం కాని ఉండవలసిన అవసరంలేదు. అందరి సహకారాన్ని తీసికొని యీ కార్యక్రమాన్ని నిర్వహించడానికి 5 సంవత్సరములలో తాను యేదో సృష్టించడానికి ప్రయత్నం చేయవలసిన అవసరంఉంది. కాని అది చేయడంలేదు. పైగా ఆయనకు ఒక పిచ్చిఉంది. అదేమిటంటే "సమ్మోహనా శక్తి నాకు బాగా ఉంది. నన్ను ఆకర్షించకలిగినటువంటి గ్లామర్ బాగా ఉందని" — రెండవది తన పథకాలను గురించి ప్రజలు యెంతో సంతోషంగా ముందుకు వస్తారని, యీ రెండు భావాలు వారు పోగొట్టుకోవాలి. మరియు యిటు పెద్దపల్లి బై ఎలక్షను, అటు మార్టూరు బై ఎలక్షను పటాపంచలం చేసింది యింకా నిద్ర కళ్లను వదులుకోలేదని నేను కమ్యూనిస్టు పార్టీగా చెప్పవలసిన అవసరం ఉంది. ఎందుచేతనంటే యీ సమ్మోహన శక్తి ఎన్.టి.ఆర్.కు యింక మిగలలేదు. ఒకవేళ అది ఉంటే యింక నల్లమందు తిన్న దానిలోపడి ఉంటారు. రెండవది యీ ప్రభుత్వానికి అదనపు క్వాలిఫికేషను వచ్చింది. ముఠా తగవులు బజారులో పడినాయి. మంత్రులు గురించి శాసన సభ్యులలో తమ కీర్తి అంతా గబ్బు కొడుతోంది. బంధుప్రీతి, ఆశ్రితపక్ష పాతం మొదలైన విషయాలన్నీ కుతకుతలాడి పోతున్నాయి. ఈ విషయాన్ని మీరు అర్థం చేసుకోవాలి. మా విమర్శలను మీరు అవగతంచేసుకొని యిక్కడున్నటువంటి కాంగ్రెసేతర రాజకీయ పార్టీలు యేవైతే అపోజిషను పార్టీలు ఉన్నాయో వామ పక్ష ప్రజా శక్తులను ఆహ్వానించి వారి ద్వారా యిక్కడ జరుగుతున్నటువంటి అవకతవకలను రెక్టిఫై చేయడానికి పనులు చేయడం మీ ధర్మం; అని మీరు ముఠా తగవులతో పెనుగులాడి యింకొకరికి అవకాశం యిస్తే అంతకన్నా పాపం యింకొ

వచ్చి ఉంటుంది. ఎందుకంటే వారికి మీరు ఆహ్వానించి మీ తెలివిని ఉపయోగించి ఎక్కువంగా కార్యక్రమాలు మీకు మంచివి తయారు చేసుకోవాలి అని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. వెంకట రామకృష్ణారెడ్డి: అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండు రూపాయల బియ్యమివ్వడం మాత్రమేకాదు తెలుగుజాతి గౌరవం అని యేదో మాటలు చెప్పడమే కాని నిజంగా చేస్తున్న కార్యక్రమాలు యేమీ లేవని చెప్పక తప్పదు. ఇటీవల మన రాష్ట్రంలో పెద్ద తుఫాను వచ్చి రూ. 669 కోట్ల రూపాయలు నష్టం సంభవించింది. అయితే దానిని గురించి కేంద్రం రూ. 67 కోట్లు యిస్తే రాష్ట్రం యెంతవరకు ఖర్చు పెడుతున్నదో తెలియదు. ఎందుచేతనంటే మా నెల్లూరు జిల్లాలో రూ. 6 కోట్లు నష్టం సంభవిస్తే యిప్పటివరకు రూ. 60 లక్షలు మాత్రమే యిచ్చినారు. కేంద్రం [illegible] కల్పవృక్షం దీనిని రూ. 100 కోట్లు ఖర్చు పెట్టి ఉంటే కనీసం రు. 5 కోట్లు ఒక్కొక్క జిల్లాకు యివ్వవలసిఉంటే అనంతపురం జిల్లాకు రు. 1 కోటి కూడా యివ్వలేదు. కాబట్టి మీరు కేంద్రం మీద నిందమోపడం కేవలం రాజకీయ ఎత్తుగడ అని చెప్పక తప్పదు. అదే విధంగా ఈ తుఫానులో దాదాపు 10,000 గొర్రెలు చనిపోయినాయి. దీనికి కేంద్ర ప్రభుత్వం రు. 126 లక్షలు సబ్సిడీ మీద తిరిగి గొర్రెలు కొని యివ్వడానికి యిస్తే, యీ ప్రభుత్వం రు. 30 లక్షలు గొర్రెలు కొని యివ్వడానికి సబ్సిడీ విడుదల చేసినారు. ఇంకా రు. 30 లక్షలు మందులు కొనడానికి యిచ్చి డిపార్టుమెంటు ద్వారా కొంటున్నారు. ఈ మందులు కొనడానికి యీ ప్రభుత్వం డబ్బు యివ్వదా? మందులు కొనడానికి కూడా కేంద్రం యిచ్చే డబ్బు నుంచియే వాడుకోవాలా? 125 లక్షల రూపాయలు కేంద్రమువారు ఇస్తే, 30 లక్షలు సబ్సిడీ మీద రిలీజ్ చేస్తే ఎట్లా సమర్థించుకుందాం అనుకొన్నారు?

అదేవిధంగా ఇప్పుడు గొర్రెలకు 'వసూరియా' వ్యాధి వచ్చింది. చాలా చని పోతున్నాయి. వెటర్నరీ ఆసుపత్రిలో మందులు లేవు అని అంటున్నారు. రైతుల సంక్షేమగురించి ఈ ప్రభుత్వము ఏమి పాటుపడుతున్నదో నాకు అర్థము కావడం లేదు. దోమ కాటు సోకి వరి పంట దెబ్బతిన్నది. దానికి సబ్సిడీ మీద క్రిమిసంహారక మందులను సప్లయి చేయమని మేము వ్రాశాము. కాని డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ వాటిని విడుదల చేయలేదని అంటున్నారు. ఈ సంవత్సరము వర్షాలు బాగా వచ్చి, ప్రాజెక్టు నిండా నీరు వుండికూడా ఏదో కారణాలు చెబుతూ, శ్రీశైలం పవర్ ప్రాజెక్టును మూసివేయడంవల్ల విద్యుచ్ఛక్తి తగ్గిపోయి, లో ఓల్టేజి సంభవించింది. మా ప్రాంతము 120 కె.వి. లైను సబ్ స్టేషన్ ఓల్టేజి వందకు తక్కువగా తగ్గిపోయింది. మోటార్లు కాలిపోయాయి. అనేక ఆర్థిక యిబ్బందులు రైతాంగము ఎదుర్కొంటున్నది. గ్రామీణులవద్ద చేసినా మోటారు రిపేర్లు చేయలేకపోతున్నారు. అటు

వంటి పరిస్థితులుంటే ప్రభుత్వము ఏమి చేస్తున్నది? పంటలు ఎండిపోయాయి. మా రైతుల సంక్షేమం గురించి ఎంతో గొప్పగా గవర్నరుగారి ప్రసంగములో చేసినా, దానిపై వాకౌట్ చేస్తే అది సరియైనది కాదని అన్నారు. [illegible] లో 70 వేల గొర్రెలు జబ్బుపడితే 30 వేల జబ్బు నుండి రికవరు అయినాయి, 40 వేలు చచ్చి పోయాయి. కాని ఎటువంటి రిపోర్టు డిస్ట్రిక్టు కలెక్టరు, [illegible] ప్రభుత్వానికి పంపలేదు. [illegible] మాంసము ఉత్పత్తి విషయంలో, ఉన్ని విషయంలో [illegible] ప్రభుత్వానికి ఏమీ పట్టినట్లులేదు.

ప్రతి తాలూకాలో అడ్వయిజరీ కమిటీలో ఎ.సి. ఎస్.సి. ఎస్.టిలకు రిజర్వేషన్ వుండేది. ఇప్పుడు యువజనుల పేర దాన్ని తీసివేస్తున్నారు. గిరిజన, బలహీన వర్గాలకు కలిగించిన ఈ సౌకర్యము తీసివేస్తే ప్రజల దృష్టిలో ప్రభుత్వము తప్పక బదనాం అవుతుంది. 350 సమితులలో కార్యక్రమాలు నడుస్తున్నాయా అంటే లేదు. సెంట్రల్ స్కీములు మాత్రమే నడుస్తున్నాయి. మొత్తము సమితిలకు ఏమీ చేయడం లేదు. 1200 మండలాలను చేస్తామని అంటున్నారు. కోటుక్కొనెస్ జిల్లా సరిహద్దు పెట్టుకొని మండలాలు చేస్తే, రేపు శాసన సభ్యులు ఆ గ్రామాల అభివృద్ధి విషయమై వెళ్లితే, యింకో నియోజక వర్గములోని మండలానికి వెళ్లవలసి వస్తుంది. చెన్నారెడ్డి గారి కాలంలో తాలూకాలను ఏర్పాటు చేస్తే అన్ని పార్టీల నాయకులను సంప్రదించి ఏర్పాటు చేశారు. కాని ఇపుడు తహశీల్దారులు ప్రపోజ్ చేసి, కలెక్టర్లకు పంపుతున్నారట. ప్రజా ప్రతినిధులకు అడక్కుండా తీర్మానముచేసే అధికారము ఈ ప్రభుత్వానికి ఎవరిచ్చారు? ప్రతిపక్ష నాయకులను పిలిచి అడ్జెస్ట్‌మెన్ట్‌లను ఇష్యూ చేయవచ్చుకదా? ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటే అది ప్రజాస్వామ్యము ఎట్లా అవుతుంది? సమితుల్లో నిధులు స్తంభించి పోయాయి. ఇలా స్తంభిస్తే అభివృద్ధి కార్యక్రమాలు ఎలా జరుగుతాయి? నిధులు లేవని అధికారులే చెబుతున్నారు. ఈ అవకతవకలను సవరించుకోవలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

భూమి శిస్తు రద్దు చేశారు. సన్నకారు రైతులకు పేదలకు కాంగ్రెసు ప్రభుత్వము ఇదివరకే చేసింది. ఇపుడు దీన్ని ఏ ప్రజలు దీన్ని కోరారు? ఏ శాసన సభ్యుడు కోరారు? పెద్దపెద్ద భూస్వాములకు భూమి శిస్తు రద్దు చేసింది. చూస్తే ప్రభుత్వము భూస్వాముల కొమ్ము కాసేట్లుంది. ఇటువంటి కొమ్ముకాసే ప్రభుత్వాలు చాలా కాలము నిలువవు.

గ్రామోదయ పథకాలను కేంద్ర సహాయంతో ప్రవేశపెట్టారు. దీనిలో రాష్ట్రము యొక్క పాత్ర ఏమీ లేదు. వాళ్లు కొంత సబ్సిడీ యిస్తే మీరు ఏమీ యివ్వలేదు. బెనిఫిషియరీస్‌ని ఐడెంటిఫయి చేయడంలో లోకల్ శాసన సభ్యుల్ని

[illegible] పెడితె వారికి ఏమి ముఖము [illegible] అధికారులు [illegible] అడిగితే మేము [illegible] విషయంలో. ఈ విధంగా [illegible] ప్రజలలో పోగొట్టుకొన్న విశ్వాసాన్ని తిరిగి పొందడం కష్టము.

గ్రామపంచాయతీలను రద్దుచేసారు. [illegible] ముందు ప్రత్యామ్నాయ మార్గము [illegible]. గ్రామాలలో [illegible] వచ్చి అప్పుడే వాగా వుండేది, ఎన్.టి.ఆర్ వచ్చి [illegible] చూడటం లేదని అంటు న్నారు. ఇటువంటి [illegible] ఇటీవల విజయవాడలో కాంగ్రెసు సదస్సు జరిగినప్పుడు [illegible] తెలియజేసుకొంటున్నాను.

శ్రీ [illegible] : అధ్యక్షా, గవర్నరుగారు ముఖ్యంగా [illegible] మాట్లాడిన ప్రసంగములో ప్రకాశము జిల్లాను గురించి చెప్పలేదు. ప్రకాశం జిల్లాలో వరదలు సంభవించగా శ్రీనివాసులు రెడ్డిగారు ఎక్కడ నుండి [illegible] హెలికాప్టరు [illegible] లేక, కారులో వెళ్లారు. ముఖ్య మంత్రిగారు [illegible] ఫోటోలద్వారా చూసాము. [illegible] మహేంద్రగారు ఇచ్చిన [illegible] అక్కడ ఏలాటి సమాధానము రాదులే.
12-30 P M వారికి నష్టాలను అందచేయలేకపోయామని సమాధానమిచ్చారు. ప్రభుత్వం ప్రగతి పథంలో ఎన్నో కార్యక్రమాలను చేపట్టామని ప్రకటించింది. ప్రజలు కూడా ఎంతో ఉత్సాహంతో అవి అమలు జరుగుతాయని ఆశిస్తున్నారు. కాని యీ విషయంలో ప్రతిపక్షాలవారు మాత్రం సహకరించడం లేదు అంటున్నపుడు శాసన సభ్యులకు ఎక్కడ తమ హక్కులను స్వేచ్ఛగా నిర్వహించేందుకు తమరు రక్షణ కల్పించాలి. ఇక రెండు మాటలు చెప్పి. విద్యుత్ పథకం క్రింద 1983 ఆగస్టు నుండి 1984 జనవరి వరకు 40 శాతం [illegible] సప్లయి అయింది. ఆ పథకం వల్ల కొన్ని గ్రామాలలో లాభం పొందారు. కొన్ని గ్రామాలకు అసలు సప్లయి అందలేదు. అందువల్ల ఆ [illegible] రెజిష్ట్రేషన్లను ప్రజలు నిలదీసి అడుగుతున్నారు. ఇక గృహాల విషయంలో జిల్లాకు 10,000 యిళ్లు కడతామన్నారు. జిల్లా కలెక్టర్లు అధ్యక్షులుగా నాన్ అఫిషియల్ మెంబర్సును పిలిచి ఏఏ సమితులలో ఏ విధంగా ఎన్ని ఇళ్లు కట్టాలి అనే ప్లాను వర్కౌటు చేసారు. మేము కూడా మా నియోజకవర్గాలలోని హరిజనవాడలలో వీకర్ సెక్షన్సు కొరకు ఇళ్లు కట్టడానికి ప్రపోజల్సు యిచ్చాము. తరువాత ఆ పది వేలు యిళ్లు కాస్తా 4,000 ఇళ్లు అయింది. మిగతావి రెండో ఫేజ్ క్రింద యిస్తామన్నారు. అందువల్ల రెండో ఫేజ్ ఉందో లేదో తెలియజేయాలని కోరుతున్నాను. దీనివల్ల గ్రామాలకు వెడితే సమితి ప్రెసిడెంట్లమీద

అక్కడ ప్రజలు ఆగ్రహము చెందుతున్నారు. తరువాత పంచాయతీలకు యిష్టానికి సిని గ్రాంట్లు కట్టు చేస్తున్నారు. ఇప్పుడు మూడు కొత్త పన్నులను ఆ ప్రభుత్వం రద్దు చేసినందువల్ల పంచాయతీలకు వాటి వాటా రావడంలేదు. ఆ విధంగా కొత్త పన్నుల్లో గ్రామాధికారులకు వాటాలు రావడం లేదు. గ్రామాలలో విద్యుచ్ఛక్తి కూడా కట్ట-కట్టలేని స్థితిలో యీ పంచాయతీలు ఉన్నాయి.

ఏమిటి పరిస్థితి అని ప్రజలు అడుగుతున్నప్పుడు మేము సమాధానం చెప్ప లేక పోతున్నాము, కాబట్టి గ్రామాల, పంచాయతీల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడే చర్యలు సత్వరం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తరువాత రైతులకు సహకారముచేసే అయిటంక్రింద రెండుకోట్ల రూపాయలు రైతులకు రుణాలుగా యిస్తామన్నారు. కాని యీ రుణాలు ప్రకాశం జిల్లాలో కొందరు రైతులకు ముట్టాయి. కొందరికి ముట్టలేదు. కాబట్టి ఎవరెవరికి రుణాలు యిచ్చారో, ఎవరికి యివ్వలేదో ఆ లిస్టును ప్రభుత్వం జిల్లానుంచి తెప్పించుకొని ఎవరికైతే పంటలు నాశనమయ్యాయో వారికి సత్వర రుణాలు అందజేయాలని కోరుతున్నాను. ప్రకాశం జిల్లాలో రైతులు చాలా నష్టాలుపొంది బాధలు అనుభవిస్తున్నారని మనవిచేస్తున్నాను. తరువాత మధ్యాహ్న భోజన పథకం విషయంలో రెండు యిబ్బందులు ఉన్నాయి. దాని నిర్వహణ బాధ్యత పంచాయతీబోర్డు ప్రెసిడెంట్లకు యిచ్చారు. అందువల్ల గ్రామాలలో విద్యాభ్యాసముచేసేవారి పని కుంటుపడుతున్నది. ఉపాధ్యాయులమీద సక్రమమైన అజమాయిషీ చేయడానికి అక్కడ పంచాయతీబోర్డు ప్రసిడెంటులకు వీలు కలగడంలేదు. ఈ ప్రెసిడెంట్లంటే ఉపాధ్యాయులకు ఏమాత్రము భయము ఉండడం లేదు. తరువాత పంటలు వండేవారికి ప్రొవిజన్ ఉండడంలేదు. వంటవారు దొరకడంలేదు. తరువాత మధ్యాహ్న భోజనం గ్రాంటులు విడుదలకాక, కట్టెలు కొనడానికి కూడా వారిదగ్గర డబ్బులు లేక ప్రెసిడెంట్లు జిల్లాపరిషత్తు ఆఫీసులచుట్టూ తిరుగుతున్నారు. ఈ మధ్యాహ్న భోజన పథకంక్రింద సమితి ప్రెసిడెంట్లు బాధలు పడుతున్నారని తెలియజేస్తూ శలవుతీసుకుంటున్నారు.

శ్రీ కొత్త రాజారెడ్డి : (హుజూరాబాదు) గవర్నరు గారు చేసిన ప్రసంగాన్ని బలపరుస్తూ కొన్ని విషయాలు సభముందు ఉంచదలచుకొన్నాను. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించినప్పటినించి కొంతమంది పదవి వ్యామోహం కలవారు మంచిని చెడుగా చిత్రిస్తూ ఉపన్యాసాలు చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీని ప్రభుత్వం చేవపట్టే అవకాశం ప్రజలు కల్పించారు. 35 సంవత్సరాలుగా కాంగ్రెసు ప్రభుత్వాలు చేసిన కార్యక్రమాలకు విసుగెత్తి ప్రజలు అలా చేసారు. ప్రభుత్వోద్యోగులు స్ట్రయిక్ చేసినపుడు కూడా వారు పాత ప్రభుత్వమువారితో చేతులు కలిపి ఆ స్ట్రయిక్ ప్రారంభించారు, వారు యీ తెలుగుదేశం ప్రభుత్వంమీద దుమ్మెత్తిపోసారు. ఈ రాష్ట్రంలో

అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి ఏ చట్టము తీసుకువచ్చినా దానిని ప్రతిపక్షాల వారు విమర్శలు చేస్తున్నారు. కాని ఇదివరకటి ప్రభుత్వంలో రైతులు గ్రామాలు వదలివెళ్లే పరిస్థితి వచ్చినప్పుడు వారు ఏమీ అనలేదు. రైతుల సంక్షేమము కోసము గ్రామాలలో చేసినది ఏమీలేదు. ఇప్పుడు హరిజనులకు, వెనుకబడిన తరగతులవారికి రిజర్వేషన్లు అంటున్నాము. కాని ఏ హరిజనుడు, వెనుకబడినవాడు రిజర్వేషన్స్‌తో లాభం పొందలేదు. వారిపేరు చెప్పి ఆ ప్రాంతాలలో ఉన్న పెద్ద నాయకులు తనకు కావలసిన వారికి లాభం చేస్తున్నారు కాని గ్రామాలలో బీద ప్రజలకు ఏమీ మేలు జరగలేదు. ఈరోజు గ్రామంలో సన్నకారు, చిన్నకారు రైతుల పరిస్థితిచూస్తే చాలా బాధగా ఉంది. వారికి అందించాలనుకున్న సహాయం అంతా అధికారులకు, పైరవీదారులకు లాభం అయింది కాని రైతులకు ఏమాత్రం లాభం చేకూరలేదు. ఇక భూసంస్కరణ చట్టాలు తెచ్చామన్నారు. కాని భూములు లేవు. భూస్వాములు లేరు. ఆ భూస్వాముల భూములు ఎవరిపేర్లతో వ్రాసుకున్నారు. ఇక్కడ గౌరవ సభ్యులు చిల్లపల్లిరాజాగారు భూముల విషయం చెప్పారు. దానికోసము యీ ప్రభుత్వం చట్టం తీసుకువచ్చింది. అసలు యీ ప్రభుత్వం ఏ ప్రయోజనకరమైన కార్యము చేయలేదు? ప్రజలకు ఏమి ద్రోహము చేస్తున్నది? ఎన్నో అవస్థలు పడి మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించుకుంటే కేంద్రం దానికి పర్మిషన్ యివ్వడంలేదు.

కౌన్సిల్ రద్దు తీర్మానాన్ని మెజారిటీ సభ్యులు ఆమోదించి, కేంద్రానికి పంపితే దానిని పార్లమెంటుకు కూడా పోకుండానే, లా కమిషన్‌నుంచి తిరస్కరించబడింది. రాష్ట్రప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని తిరస్కరించడమే. తెలుగుగంగకు నిధులు లేవంటారు. ఏ మంచి కార్యక్రమమైనా తెలుగుదేశం అమలుచేస్తే, దీనికి ప్రజలలో మంచి పేరు వస్తుందనే కుసంస్కారం తప్ప మరొకటి కాదు. ఏ ప్రభుత్వమైనా మంచి కార్యం తలపెడితే దానిని మెచ్చుకుని, సమర్థించవచ్చును కదా? సమితులకు వచ్చే డబ్బు ఎవరికి ఉపయోగించాలి? ప్రజల మేలుకేకదా? కానీ సమితులు సహాయం చేయకుండా ఉన్నాయి, ప్రజలకు వీటివల్ల ఏ లాభంలేదు. గత ప్రభుత్వం కూడా ఈ విషయంలో ఏ రకంగా మార్పు తేవాలనే దానికి ఆలోచించారు. 10 గ్రామాలకు మండలం ఏర్పాటుచేసి, మండలాల పద్ధతిద్వారా ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుబాటులో కలిగించేలా చూడడమే, ఈ వ్యవస్థ లక్ష్యం. సక్రమంగా పని చేయని సిబ్బంది మీద ఏ చర్య తీసుకున్నారా అంటే లేదనే ప్రశ్న వస్తుంది. ప్రస్తుతం జమీందార్లనే వారెవరూలేరు. కొడుకుల పేరుతో, బంధువుల పేరుతో భూమిని పంచిపెట్టడం జరిగింది. భూమిశిస్తు రద్దువల్ల పెద్దపెద్ద భూస్వాములు లాభం పొందుతారనే వాదంలో ఏ మాత్రంలో నిజంలేదు. ఎక్కువగా పన్ను కట్టేది సామాన్య రైతులే. కనీసం ఏ భూమి ఎవరి పేరు మీద ఉందో కూడా సరిగ్గా తెలియని పరిస్థితిఉంది. రికార్డులన్నీ తప్పుగా ఉండేవి. కాంగ్రెసు ప్రభుత్వంలో

కార్యాలయాల్లో 10 కాలమ్స్ ఉండేవి. [illegible] ఆ కాలమ్స్ [illegible] రాసు [illegible]. ప్రభుత్వం [illegible] తెచ్చినా, [illegible]. [illegible] [illegible] 35 సంవత్సరాల [illegible] పోయిన ప్రజలు [illegible] అధికారంలోకి [illegible]. [illegible] 15 మంది [illegible] తెలుగుదేశం పార్టీ [illegible] పాత కాలపు [illegible] మాత్రం సాధ్యమయే పనేనా [illegible] ప్రభుత్వం వచ్చిన తరువాతనే ఉందా ఈ పరిస్థితి, గతంలో లేదా అని నేను ప్రశ్నిస్తున్నాను. అప్పటి నుంచి ఆ ప్రభుత్వం చేసిందేమిటి? గ్రామాలలో పతందార్లు [illegible] చేస్తున్నారు. పటేల్ పట్వారీలకు విభేదాలు [illegible]. ఇటువంటి అధ్వాన్న పరిస్థితిని చక్కదిద్దాలనే ఈ పాత గ్రామాధికారుల వ్యవస్థను రద్దు చేయడం జరిగింది. ప్రజలు మార్పునుకోరే కాంగ్రెసును ఓడించారు. తెలుగుదేశం అధికారంలోకి ఎందుకు వచ్చిందో అనే కాంగ్రెసు నాయకుల బాధ. అందువలనే ఏపని చేపట్టినా విమర్శించడమే. అంతేకాని మంచిపనికి మద్దతు మాత్రం ఇవ్వరు. కొందరు ప్రతిపక్షాల వారు నిర్మాణాత్మకమైన సలహాలు ఇస్తుంటారు. ఆరకంగా ఉంటే బాగుంటుంది కాని ప్రతి పనీ విమర్శించడమే ధ్యేయంగా పెట్టుకోవడం మంచిదికాదు. ఇక దేవదాయ భూముల విషయం ఇదివరకె సభాముఖంగా వచ్చింది. 75 శాతం భూములు భూస్వాముల చేతులలో ఉన్నాయి. ఎప్పుడో నిజాం కాలంలో నిర్ణయించిన శిస్తు ప్రకారమే కట్టడం జరుగుతోంది. దేవాలయాలకు ఈ భూములవల్ల ఏమీ లాభం కలగడంలేదు. దీనిలో మార్పు తేవడానికే నిర్ణయం జరిగింది. తరువాత మంచినీటి పథకం గురించి చెప్పాలంటే గ్రామస్థాయిలో ఈ సంవత్సరం ఎన్నో బోర్స్ వేయడం జరిగింది. మా కరీంనగర్‌లోనే కాంగ్రెస్ హయాంలో వేసిన దానికన్నా రెట్టింపు బోర్స్ వేశారు. ఆదేరకంగా ఇండ్ల నిర్మాణం విషయంలో కూడా ఎన్నో సదుపాయాలు కల్పించారు. స్కీములు తయారుచేశారు. రెండు రూపాయలకు కిలోబియ్యం సరఫరాచేసే కార్యక్రమాన్ని కూడా మా ప్రభుత్వం చేపట్టింది. ముఖ్యంగా నేను మనవి చేసేదేమంటే ప్రతిపక్షాలంటే అసలు అర్థమేమిటో తెలుసుకోవాలి. మంచి కార్యక్రమాలకు తమ మద్దతునివ్వాలి. కేవలం విమర్శించడమే ధ్యేయంగా పెట్టుకోరాదు. అవసరమైన సలహాలు ఇస్తే, ప్రభుత్వం కూడా అవకాశం ఉన్నంతవరకూ ఆచరించడానికి సిద్ధంగానే ఉంటుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంపై చర్చించుకుంటున్నాము. ఈ ప్రసంగంలో తెలుగుదేశం తాను చేసిన కొన్ని పనులను పేర్కొంది. కొన్ని కార్యక్రమాలు అమలు జరపకుండానే జరిపినట్లుగా చెప్పుకున్నారు. కేవలం ఒక సంవత్సరకాలంలో ప్రభుత్వం విఫలమైందని చెప్పడానికి

లేదు. సిద్ధంగాలేను. కాని నేను చెప్పదేమంటే గత 35 సంవత్సరాలుగా కాంగ్రెసు ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి విషయంలో వైఫల్యం చెందింది కనుకనే ప్రజలు తెలుగుదేశానికి అధికారం అప్పజెప్పారు. తెలుగుదేశం కూడా కాంగ్రెస్ పంథాలోనే నడవరాదని మా కోరిక. తెలుగుదేశం ప్రభుత్వం చేసే పొరపాట్లను కాంగ్రెసు వారు ఉపయోగించుకోవాలని చూస్తున్నారు. సాధ్యమైనంత త్వరగా తనమీద వచ్చిన అపవాదును తొలగించుకోవాలని కాంగ్రెసు పార్టీ చూస్తోంది. ఢిల్లీ నుంచి వచ్చే ఆదేశాలను ఆచరణలో పెట్టడం, అక్కడి నుంచే ముఖ్యమంత్రుల నామినేషన్, డెమాక్రసీకి అర్థం లేకుండా ఒకే వ్యక్తి చేతిలో అధికారాన్ని అప్పజెప్పడం, ఆ వ్యక్తి ఇష్టాయిష్టాలమీదే నడుచుకోవడంవలన ఈ రాష్ట్రాభివృద్ధిని దిగజార్చింది. దీనిని దేశంలో కొన్నిచోట్ల ప్రజలు గ్రహించి కాంగ్రెసేతర ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకుంటే, ఏ రూపంగా కాంగ్రెసేతర ప్రభుత్వాలను పడగొట్టాలోనని కాంగ్రెస్ ఆలోచిస్తున్నది అందుకు వచ్చిన అవకాశాలను ఉపయోగించుకుంటున్నది. ఏ రకంగా, కర్ణాటక, బెంగాల్, ఆంధ్రప్రదేశ్ కాశ్మీర్‌లలో కాంగ్రెసేతర ప్రభుత్వాలను పడగొట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదో చూస్తునే ఉన్నాము.

ఇటువంటి స్థితిలో మరి వారు చేసేటటువంటి చర్యలు డెమాక్రసీని బలపరచే విధంగా ఉండాలి కాని హాని కలిగించే విధంగా ఉండ కూడదని మేము కోరుతున్నాము. ఈ ఒక సంవత్సర కాల పరిపాలనలో అనుభవంలోకి తీసుకుంటే మరి ఆర్డినెన్సులు, కాంగ్రెసు ప్రభుత్వం ఉన్న నాటికంటే ఎక్కువయ్యాయి. ఆర్డినెన్సులు అనేదానిని ప్రధానంగా ఎందుకు చెబుతున్నారో అర్థం కావడం లేదు. అట్లాగే అసెంబ్లీ యొక్క కాలం కూడా తగ్గించివేయబడింది. ఆర్డినెన్సులు పెంచారు. అసెంబ్లీ కాలం తగ్గించారు, ఇది డెమొక్రసీకి హాని కలిగించే వైపు పోతుంది. ఇలాంటి పద్ధతి అవలంబిస్తే మనము తిరిగి ప్రజలలో ఒక సత్ సాంప్రదాయాన్ని ప్రవేశ పెట్టిలేని వాళ్లం అవుతాము, సంవత్సరంగా చేసిన పరిపాలన, కాంగ్రెసు పరిపాలన లాగా ఉండకుండా అది ఆదాయాన్ని పెంచేలాగా ఉండాలి, దీనిలో లెక్కలు వచ్చాయి. జాతీయ ఆదాయం చూస్తే 1981-82లో తలసరి ఆదాయం 715.3, 1982-83లో 712కి వచ్చింది. మన ఆంధ్ర రాష్ట్రంలో 1981-82-713, 1982-83లో 706కు తగ్గిపోయింది. ఇప్పటి ధరల ప్రకారం ఇది ఉంది. జాతీయ ఆదాయం కన్నా రాష్ట్రాల తలసరి ఆదాయం చాలా ఎక్కువగా పడిపోయింది. ఇది కాంగ్రెసు ప్రభుత్వం వారి యొక్క పరిపాలనలోది. ఈ ప్రణాళికలో తలసరి ఆదాయం పెంచడానికి తీసుకున్న చర్యలు ఏమిటి అన్నది పరిశీలించుకోవలసిన అవసరం ఉంది. ఆదాయం పెంచడానికి మన రాష్ట్రంలో వ్యవసాయం ప్రధానంగా చేసు కొని దాని పైన ఆధారపడ్డ రాష్ట్రం. వ్యవసాయాన్ని ఆధారంగా చేసుకుని ఉండే కూలీలు, రైతులు, చేతి వృత్తులు వారు వాళ్ల ఆదాయం పెరగడానికి తీసుకున్న

చర్యలు ఏమిటి? వ్యవసాయ కూలీలకు ఇవ్వటికే మన రాష్ట్రంలో సంవత్సరానికి 6 నెలలు పని లేకుండా ఉంది. కొన్ని చోట్ల నాలుగు నెలలు, కొన్ని చోట్ల 8 మాసాలు కూడా పని లేని రోజులు ఉంటున్నాయి. ఆ స్థితితో వాళ్ళు ఊరికే ఉన్న కాలంలో అప్పులు తీసుకుని తీర్చుకోలేక, మిగతా కాలంలో జరుగు బాటు లేక, జబ్బులు చేసినా ఆసుపత్రులకు వెళ్ళి చూపించుకోలేక చనిపోయిన కుటుంబాలు కూడా ఎన్నో ఉన్నాయి. వారికి పని కల్పించడానికి సంవత్సరంలో పని రోజులు పెంచి తేనే వారి ఆదాయం పెరుగుతుంది తప్ప వేరే విధంగా పెంచలేరు. దానికి చర్యలు తీసుకున్నది కొరవ. రైతులకు మీరు గిట్టుబాటు ధరలు బాగా ఇచ్చామని సంతృప్తి పడ్డారు. వడ్లకు రు. 185 ఇచ్చామని చెబుతున్నారు. నెల్లూరులో మొలకొలుకులకు ఇచ్చారేమొ కానీ మా దగ్గర రైతులందరికీ రు. 165 లకు మించి రాలేదు. మీరు దానిని రు, 185 చేసినా ఫలితం లేదు. వెంకయ్యనాయుడుగారు చెప్పారు. వేరుశనగ సందర్భములో నిర్ణయం తీసుకున్నప్పుడు రైతులను దెబ్బకొట్టింది. అదే విధంగా పొగాకు గురించి కూడా ఇక్కడ చర్చించారు. కోటాను కోట్లు నష్టపడ్డారు. ఇది కేంద్ర ప్రభుత్వం చేసిన పని. పత్తి వివరాలకు కమిషన్ వేయడంతో ధరలు పడిపోయాయి. ఇదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు కుంగ తీసే విధంగా ఉన్నాయి. ఆదే విధంగా లోక్‌సభ స్పీకర్ చెప్పారు. అసలు రాష్ట్ర ధరలు కమిషన్ నిర్ణయించుకుంటే బాగుండేది. అదే విధంగా రైతాంగానికి గిట్టుబాటు ధరలను నిర్ణయించడానికి కూడా కమిషన్ ఎందుకు వేయకూడదు. మన పొగాకు, ప్రత్తి పీటికి గిట్టుబాటు ధరలు రావాలంటే రాష్ట్ర వ్యాప్తంగా నిర్ణయించండి. ఆవధి కారులతో కూడిన, అధికారులతో కూడిన కమిటీ వేసి ఆ ధర నిర్ణయిస్తే ఎక్కువ గిట్టుబాటు అవుతుందని తద్వారా ఆదాయం పెంచుకోవడానికి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి, విదేశాలతో సంప్రదించి ఆ విధంగా విదేశీ మారక ద్రవ్యాన్ని కూడా సంపాదించుకోవడానికి ప్రయత్నం చేయాలి. ఈ విధంగా రైతాంగం యొక్క ఆదాయాన్ని పెంచాలి. రైతాంగానికి మూలాధారం నీరు. నీటి సమస్య పెద్ద సమస్య తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో ఉన్నటువంటి గొడవైనా, ఏ ప్రాంతంలో నైనా, పోలవరం, శ్రీకాకుళం, చింతలపూడికి ప్రధానంగా నీళ్లు కావాలి. నీటి వసతి కావాలి. ఏరులకు ఇల్లు అలుక్కు పోయింది అని మా జిల్లాలో ఒక సామెత. ఆ విధంగా ఉంది పోలవరం, ఇచ్ఛంపల్లి. కుడి ఎడమ కాలువలు కలపాలి. అందరికీ కూడా ఎంతో కొంత నీటిని బాగా పారకం కలిగించి అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంది. ఉండి కూడా చేయలేకపోవడానికి ప్రధాన కారణం డబ్బు. కేంద్ర ప్రభుత్వ ప్రణాళికలలో చేర్చివవ్వరు, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని ప్రజల ముందుకు తీసుకువచ్చి తెలియచేయవచ్చుకదా అని శాసన సభ్యులు సూచించారు. నీటి సమస్య తీర్చడానికి రు. 5 కోట్లు కనీసం కావలసి ఉంటుంది. ప్రతి సంవత్స

రం. సంవత్సరానికి రు. 5 కోట్లు చొప్పున 10 సంవత్సరములు ఇవ్వమనండి. రాష్ట్రం శక్తికి మించి ఉన్నది. ఈ ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరడం మేము రాస్తున్నాము కదా లేటర్లు అనవచ్చు. అది సరిపోదు. ఆంధ్ర ప్రదేశ్ ప్రజలను ఎడ్యుకేట్ చేసి వాళ్ళందరినీ తీసుకుపోయి కేంద్రప్రభుత్వం దగ్గర అడుగవలసిన అవసరం ఉంది.

రెండు రూపాయలకు కిలో బియ్యం. దానిలో ఇబ్బంది ఉంది. దాన్ని నానా టికి తీసి కట్టు నాగంబొట్లు చేస్తున్నారు. మొదలు రు. 3 వేలు ఆదాయం వచ్చిన వారికి అన్నారు. ఆ తరువాత రు. 6 వేల ఆదాయం వచ్చిన వారికి అన్నారు. ఇప్పుడు మనిషికి 5 కిలోలు అన్నారు. అట్లా కొన్ని తగ్గాయి. మీ దగ్గర ఎంత జనాభా ఉందో తెలుసుకుని దాని ప్రకారం లెక్కకట్టి బియ్యం పంపిస్తాము అన్నారు. కానీ లెక్క తప్పు వేసుకుని బియ్యం కొరవ ఇస్తున్నారు. సిరిసిల్ల సమితి తాలూకా లెక్క చెపితే ఆ విషయం మీకు స్పష్టం అవుతుంది. అక్కడ 30 వేల కార్డులు ఉన్నాయి. ఇక్కడ వాటికి కోసం 7 వేలు క్వింటాళ్లు కావాలి ప్రతి నెలకు కానీ 5 వేలను లెక్క తెచ్చారు. 5,800 కావలసి ఉంటె 4,500 ఇచ్చి సద్దుకోండి అన్నారు.

2 1/2 తరి, 5 మెట్ట ఉన్నవారికి కిలో రెండు రూపాయల బియ్యం మిన హాయించమన్నారు. ఇక్కడ కూర్చుని మెరు ఏమి చేస్తున్నారు, సరిగా లెక్కలు తీసి చెప్తే బాగుంటుంది. ఆ విధంగా కావడానికి మన బియ్యం మనమే కొని ఇవ్వ డానికి అంగీకరించడం లేదు.

1-00 P. M. కేంద్రం మనం ఇచ్చే బియ్యం మనకు ఇవ్వడంలేదు. మనం ఇచ్చిన బియ్యం మనం కొనుక్కోడానికి అంగీకరించడంలేదు. మనకు 6 లక్షల టన్నుల బియ్యం రిలీజ్ చేయడంలేదు. బియ్యం విషయంలోకానీ, ప్రాజెక్టుల విషయంలోకానీ, ఇతర విషయాలలోకాని, జరుగుతున్న అవకతవకలను మనం అర్థం చేసుకుని వాటిని సరి చేయడానికి పూనుకోవాలి. ఈ ప్రభుత్వం మండలాలను ప్రవేశపెట్టింది. దీనిని అవ కాశంగా తీసుకుని ఈ ప్రభుత్వాన్ని ఎట్లా పడగొట్టాలా అని కాంగ్రెస్ వారు ఆలో చిస్తున్నారు. మండలాలను ప్రవేశపెట్టాలనే ఉద్దేశ్యం ఈ ప్రభుత్వానికి కల్గింది. వాటి స్వరూపం ఎలా వుంటుందో, ఆ వివరాలు ఏమిటో ఇంతవరకు చెప్పలేదు.

ఇక, ఆరోగ్యం విషయం చెప్పాలంటే ఈ ప్రభుత్వం 1200 హాస్పిటల్స్ పెడతామని చెప్పారు. ఇది ఎంతవరకు సాధ్యమౌతుందా ఆలోచించాలి. ఇప్పుడున్న 350 హాస్పిటల్స్‌లో 200 హాస్పిటల్స్‌లో డాక్టర్లులేరు. తాలూకా హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్స్‌లో లేడీ డాక్టర్లు లేరని వెంకయ్యనాయుడుగారు చెప్పారు. 1200 హాస్పి టల్స్‌ను ఎందుకు ఏర్పాటు చేయలేము అని అనుకుంటే అది పొరబాటు. ప్రైమరీ

హెల్త్ సెంటర్స్ పెట్టాలంటేనే కష్టం. డాక్టర్లు కావాలి, బిల్డింగులు కావాలి, ఇతర ఎక్విప్‌మెంట్స్ కావాలి. అవన్నీ ఎలా సాధ్యమో ఆలోచించి ప్రకటన చేయ్యాలి. మండలాలు ఎలా ఏర్పాటు చేయదలచుకున్నారో, ప్రజలకు వాటివల్ల ఏవిధంగా మేలు చేయదలచుకున్నారో మాకు వివరంగా చెప్పండి. మాతో సంప్రదించండి. మంచి పనిచేస్తే అందరు అభినందిస్తారు. కాని ప్రజలకు అర్థం అయ్యేటట్లు చెప్పండి. గ్రామాలలో విలేజ్ ఆఫీసర్స్‌ను తీసివేసి విలేజ్ అసిస్టెంట్స్‌ను వేస్తామన్నారు. ఒక్కమనిషి ఎంత పని చేస్తారు? ఒకప్రక్క నిరుద్యోగాన్ని తొలగిస్తామని చెబుతూ, మరోవైపు గ్రామోద్యోగులను తీసివేశారు. కాని దానికి ప్రత్యామ్నాయంగా ఇంకో పద్ధతి ఇప్పటివరకు అమలు చేయలేదు.

గ్రామాలలో స్త్రీలకు మరుగుదొడ్లు లేక చాలా అవస్థలు పడుతున్నారు. 95 శాతం గ్రామాలలో మరుగుదొడ్లు లేకుండా స్త్రీలు చాలా ఇబ్బందులు పడుతున్నారనీ, వారికి మరుగుదొడ్ల సౌకర్యం కలిగించవలసిందనీ అనేకసార్లు మేము చెప్పాము. ఇప్పటికైనా ప్రభుత్వ భూములలో మరుగుదొడ్లు కట్టించాలని మనవి చేస్తున్నాను.

మధ్యాహ్న భోజన పథకం గురించి చెప్పారు. దీన్ని అమలు జరపాలనుకుంటే ఖచ్చితంగా అమలు జరపండి. మంత్రి జానారెడ్డిగారు అక్కరలేదన్నట్లు చెప్పారు. దీనిని అమలు చేయాలని ప్రభుత్వం అనుకుంటే సీరియస్‌గా దీనిపై శ్రద్ధ వహించి అమలు చేయండి. పిల్లవాడికి ఉప్పు, మెరపకాయలకు ఇచ్చే డబ్బు ఇవ్వడంలేదు. మేము ఈ విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుక వచ్చాము. శ్రవణ్ కుమార్‌గారికి తెల్పాము. అప్పుడు ఆగష్టు నెల డబ్బు మాత్రం రిలీజ్ చేశారు. ఆ తరువాత నెలలకు రిలీజ్ చేయలేదు. ఇలా అయితే ఆ స్కీము ఎలా అమలు జరుగుతుంది? కనుక మిగిలిన డబ్బు కూడా వెంటనే రిలీజు చేయవలసిందిగా కోరుచున్నాను.

కరప్షన్‌ను నిర్మూలిస్తాం అని ప్రభుత్వం చెబుతున్నది. గత కాంగ్రెస్ ప్రభుత్వంకూడా ఇవే మాటలు చెప్పింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పొలిటికల్ లెవల్‌లో తగ్గింది కాని అఫిషియల్ లెవల్‌లో తగ్గలేదు. దానిపై కూడ గట్టి చర్యలు తీసుకోవలసి వచ్చింది.

పోలీస్. ఎక్సైజ్ శాఖలకు సంబంధించి ఏమీ మార్పులు రాలేదు. లా అండ్ ఆర్డర్ గురించి వెంకయ్యనాయుడుగారు వివరంగా చెప్పారు. నేరాలు పెరిగాయి. నేరాలు పెరగడం ఒక భాగం అయితే, వాటిని అరికట్టడానికి తీసుకోవలసిన చర్యలేమిటి అనేది రెండవ భాగం. ఐ.జీ పి.ని మార్చారు. డి.జి.పి.ని మార్చారు. [illegible]

మార్చారు. కొంత మార్పు వస్తుందని ఆశించాము కాని అది కన్పించడంలేదు. ఇక్కడ నేరాలు పెరుగుతూనే వున్నాయి. బొంబాయి కంటే ఇక్కడ తక్కువే అని చెప్పుకుంటే సరిపోదు. జరిగిన దోపిడీలో రికవరి చేశామని చెప్పవచ్చు. కాని ప్రతి రోజూ దోపిడీల వార్తలు, మానభంగాల వార్తలూ వస్తూనే వున్నాయి. కట్నం తేలేదని కోడళ్లను అత్తలు తగలబెడుతున్నారు. ఇలాంటి ఘోరాలు చాలా జరుగుతున్నాయి. వీటిని అరికట్టడానికి ఏమి చర్యలు తీసుకోవడంలేదు. లా అండ్ ఆర్డర్ పొజిషన్‌ను అభివృద్ధిపరచి నేరాల సంఖ్యను తగ్గించకపోతే, అరికట్టకపోతే, మా కంటే మీరు బాగా పని చెయలేదని కాంగ్రెస్‌వారు మీపై దెబ్బ కొట్టడానికి కాచుకుని కూర్చున్నారు. వారికంటే మేము బాగా చెస్తున్నామని మీరు రుజువు చేసుకోవాలి. ప్రజలు ఆషామాషిగా మిమ్మల్ని ఎన్నుకున్నారని మీరు అనుకోకూడదు. మీపై నమ్మకంవుంచి అధికారం ఇచ్చారో దానిని నెరవేర్చాలన్న విశ్వాసం వారిలో కల్గించాలనేది మీరు గుర్తుంచుకోవాలి.

మనం మాత్రమే యిక్కడ వున్నాము. మనకు ఏమీ ఢోకా లేదు అనుకొంటే పొరపాటు. కేంద్రంలో వున్న ప్రభుత్వం అవకాశము దొరికితే ఈ ప్రభుత్వాన్ని చిక్కులలో పెట్టాలనే వైపు చూస్తున్నారు. దీనిని చెవులారా విన్నాము. చదివాము. కర్నాటక మాదిరి లక్షలు, లక్షలు ఖర్చుపెట్టి ప్రభుత్వాన్ని దించే ప్రయత్నం యిక్కడ జరగకపోవచ్చు ఇక్కడ సంఖ్యా బలము ఎక్కువ వుంది కనుక. ఇంకొక వైపునుంచి జరిగే అవకాశం వుంది. అటువంటి ప్రమాదం రాకుండా చూడవలసిన బాధ్యత వీరిపైన వుంది. దానికి ఒక్కటే సమాధానము. ప్రజలలో ఇమేజి తగ్గకుండా చూడాలి. ప్రతి విషయములోను ప్రజలను విజ్ఞానవంతులను చేసి ముందుకు తీసుకువెడితే ప్రయోజనకరముగా వుంటుంది. ఎప్పటికపుడు ప్రజలముందుకు పోవాలి. ప్రజలలో భాగము ప్రతిపక్షాలు కూడ. ప్రభుత్వము చేసే విషయాలను ప్రజలముందు పెట్టాలి. పటేలు, పట్వారీలను ఎత్తివేయడం మంచి పనే చేశారు. కాని వీరికి చెడ్డ ఫలితము యిచ్చేవిధంగా అయినది. జనవరిలో శిస్తు వసూళ్లు మొదలు పెట్టారు. ఆ వసూలు అయిన మొత్తాలు పూర్తిగా ప్రభుత్వానికి కట్టకుండానే పటేలు, పట్వారీలను రద్దు చేశారు. వసూలుచేసిన డబ్బు వారివద్దనే వుండిపోయింది. ఒక వైపున ప్లాన్‌ని కట్ చేస్తున్నారు. పూర్తిగా డబ్బు వసూలు అయిన తరువాత జమాబందీ జరిపితే రికార్డు అంతా అప్పగించే వెళ్లేవారు. తరువాత అయితే సులభముగా వుండేది. శిస్తు వసూళ్ల మధ్యలో రద్దు చేయడంవల్ల ఆ డబ్బును వారి జేబులలో పెట్టుకొని వెళ్లారు. ప్రజల డబ్బు పోయింది. ప్రభుత్వానికి వచ్చేది రాకుండా పోయింది. కొత్తవారు వచ్చి లెక్కలు చూసేటప్పటికి కొంత టైము పడుతుంది. వీరు చేసే చర్య మంచి చర్య అయినా ప్రభుత్వానికి నష్టము కలుగకుండా, ప్రజలకు లాభము కలిగేవిధంగా చేయాలి. చేసే పని నలుగురికి తెలియచేయాలి. ప్రభుత్వ

న్యాయ పద్ధతి ఆలోచించుకొని చట్టమును చేయవచ్చు. మంచి పని అయినా చెడుగా అయ్యే విధంగా జరగకూడదు. ప్రభుత్వాధికారులను అదుపులో పెట్టడానికి సభ్యుల సలహాలు తీసుకొని చేయడానికి వీలుగా లెజిస్లేటివ్ కమిటీలు వుంటున్నవి యిది వరకు. వాటిని ఉపయోగించుకొనవలసిన అవసరం వుంది. చెడ్డ అనుభవాలు వస్తాయి. ఇక్కడ ఏది అనుకొన్నా అధికారుల దగ్గరకు పోయేటప్పటికి యింకొక విధంగా చేసే అవకాశం వుంది. లెజిస్లేటివ్ కమిటీలలో మంత్రిగారు, అధికారులు, లెజిస్లేటర్స్ కూర్చొని ఒక విధాన నిర్ణయాన్ని తీసుకొంటే అది మంచిదో, చెడ్డదో అనుభవములోకి రావడానికి అవకాశం వుంటుంది. కాబట్టి లెజిస్లేటివ్ కమిటీలను ఏర్పాటు చేయాలి. ఈ సంవత్సర కాలములో ఏర్పాటు చేయలేదు. చీప్ పాపులర్ చర్యలను కొన్ని ప్రకటించారు. ఆ తరువాత అవి పోతున్నవి. కరప్షన్‌ని తగ్గిస్తా మన్నారు. కాని పెరుగుతున్నది. కౌన్సిల్‌ని రద్దు చేశారు. సంతోషము. కాని అది యింతవరకు రద్దు కాలేదు. దీనిని ప్రజల ముందుకు తీసుకువెళ్ళాలి. కార్పొరేషన్స్‌కి అధ్యక్షులను పెట్టేటప్పటికి మనలను ప్రజలు అనుమానించే పరిస్థితి వస్తున్నది. ఈ ప్రభుత్వం వెనుకకు పోతున్నదా అని అనుమానించే పరిస్థితి వస్తున్నది. కొంత మందికి ఉద్యోగావకాశాలు కల్పించడం ద్వారా వారిని సంతృప్తిపరచవచ్చు. కొంత మందిని దగ్గర పెట్టుకొంటామనుకొంటే సమాధానమవదు. అంజయ్యగారు 60 మంది మంత్రులను వేసుకొంటే ఇంకొక 10 మంది మంత్రిపదవులు కావాలన్నారు. ఆ కారణమువల్లనే వారు పదవినుంచి తొలగే పరిస్థితి ఎర్పడింది. ఒక క్రమపద్ధతిలో వ్యవహరిస్తే కరప్షన్ కంట్రోల్ అవుతుంది. మేము చేసే విమర్శలను స్వీకరించి, మంచి చెడులను పరిశీలించి బాగు చేస్తే నాలుగు నెలలపాటు వుంటారు. లేకపోతే కాంగ్రెస్‌వారు మిమ్ములను తొలగించే దానికి అవకాశం యిచ్చినవారు అవుతారు. అటువంటి పరిస్థితి తీసుకురావద్దు. ఈ విషయంలో ప్రజాస్వామ్యయుతంగా వుండాలి. ప్రజలను వీరితో తీసుకుపోయేవిధంగా వ్యవహరించాలి.

శ్రీ డి. రవీంద్రనాయక్ : అధ్యక్షా, మీరు ఆశ్చర్యపడవచ్చు. నేను తెలుగులో కూడా అనర్గళముగా మాట్లాడగలను. 1977లో రాజ్యానికి వచ్చి ఆ రాజ్యాన్ని పోగొట్టుకొన్నవారు ఇందిరాగాంధి ప్రభుత్వమును తొలగించలేము, మేము చెప్పిన నాయకుల **expunged** దగ్గరనుంచి ఇప్పుడువచ్చిన రామారావుగారివరకే కాదు, మేము కూడ 5,6 గంటలసేపు దీర్ఘముగా మాట్లాడడానికి సిద్ధమే. ఇక్కడ ఎవరిని క్రిటిసైజ్ చేయడం కాదు, ప్రభుత్వాన్ని వ్యతిరేకించేది దూరంగా వుంచి కొన్ని సూచనలు యిస్తాను. ఎర్ర రుమాలును తమ అటెన్షన్‌ని డ్రా చేయడానికి కాదు, మా గిరిజన ప్రతినిధిగా మా సాంప్రదాయానికి అనుగుణంగా మాత్రమే ఈ వేషమును ధరించుట జరిగిందని మనవిచేస్తున్నాను. గవర్నరుగారి ప్రసంగానికి వెళ్లేముందు ఒక విష యాన్ని చెబుతాను. గవర్నరుగారిని సీక్రెట్ ఏజెంటు టు ది సెంటర్, గూఢచారి

అని చిత్రీకరిస్తూ చెప్పడం జరిగింది. ఇది ముఖ్యమంత్రిగా వున్నవారు చెప్పే విషయం కాదు. ఎలక్షన్ టూర్ ప్రారంభించినప్పటినుంచి గత 2 సంవత్సరాలుగా చూస్తున్నాము, ఇందిరాగాంధి ఈ కార్యక్రమాలన్ని చేయలేరు, అది చేయలేరు అని విమర్శ చేయడమే తప్ప మరొకటి లేదు. మా నాయకురాలు ఇందిరాగాంధీగారు గాని, మా యువనాయకుడు రాజీవ్‌గాంధి గాని ఎంతో హుందాతనముతో వ్యవహరిస్తున్నారు కాని పల్లెత్తు మాట కూడ అనలేదని మనవిచేస్తున్నాను. పాలకపక్షమువారు ఎక్కిరింతలు చేస్తారు.

ఇందిరాగాంధి బ్యాంకుల జాతీయకరణ చేశారు. భూసంస్కరణలు చేశారు. వెట్టిచాకిరీని నిర్మూలించారు. ఆ రోజున వాటిని వ్యతిరేకించిన దౌర్జన్య శక్తులే ఇప్పుడేనా వ్యతిరేకిస్తున్నారు. ఇప్పుడు మా గిరిజనులకు కూడ ఎంతో ప్రాతినిధ్యము కల్పించబడింది. ఇక్కడ 16 మంది ఎస్.టి. సభ్యులము రాగలిగాము. అట్లాగే సమితి ప్రెసిడెంట్స్‌గాని, సర్పంచ్‌లుగాని ఎస్.టి. వారు వుండగలుగుతున్నారు. రిజర్వేషన్స్ వుండుటవల్లనే నాలాంటివారు యిక్కడకువచ్చే అవకాశం ఏర్పడింది. ఏమైనా కేంద్ర ప్రభుత్వంనుంచి మనకు రావలసివుంటె మా నాయకులవలె చక్కగా, హుందాతనముతో మాట్లాడుతూ ఈ ప్రభుత్వాన్ని నడిపించాలని మనవిచేస్తున్నాను. ప్రజలు వీరికి అవకాశం యిచ్చారు. ప్రతిపక్షనాయకుడు శ్రీ చరణసింగ్‌గారు మేము నపుంసకులము, ఇందిరాగాంధి ప్రభుత్వాన్ని పడగొట్టడము చేతకాదు అని చెప్పిన పార్టీకి చెందినవారు ఇందిరాగాంధిగారి గురించి మాట్లాడుతారు. అసలు ఇందిరాగాంధి గారి గురించి మాట్లాడే హక్కు వుందా అని అడుగుతున్నాను.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు : పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. చరణసింగ్ గారు కాని. ఇంకొకరుకాని గౌరవసభ్యుల దృష్టితో వారి నాయకురాలు తప్ప మిగిలిన వారు నాయకులు కారు అని వారు అనుకుంటే దానికి మేము ఏమీ చేయలేము. చరణ్‌సింగ్ తాము expunged వారు చెప్పుకున్నారని వీరు చెప్పారు.

The statement of the fact is as far as my memory goes and as far as the records are available, he never compared himself as an impotent man....That word is unparliamentary and it is derogatory and I appeal to the Chairman to take proper action in expunging the matter.

నపుంసకులుగా ఎవరు ఎట్లా వ్యవహరించారో, ఎవరు [illegible] చేస్తున్నారో, ఎవరిని ఎవరు తీసేస్తున్నారో ప్రజలకు తెలుసు. [illegible] నేను చెప్పడం లేదు. [illegible]. విమర్శించడం తప్పు అని నేను అనడంలేదు. కాని లేని విషయాలను ఆపాదించకండి. ఒకసారు ప్రధానమంత్రిగా వున్న వ్యక్తిని గురించి అలా చెప్పడం సరైనదికాదు. expunged అనే మాట [illegible].

మిస్టర్ స్పీకర్ : నేను దానిని ఎక్స్‌పంజ్ చేస్తున్నాను.

శ్రీ డి. రవీంద్రనాయక్ : అన్‌పార్లమెంటరీ అయితే ఎక్స్‌పంజ్ చేయవచ్చు.

Sri Daggubati Chowdary (Parchur) : Sir, the exact phrasing is -because he was speaking in exasperation at certain things that was going on within the Government. He said - "the people may deem their batch as impotent..." that might be the words. The that remarks may be thrown out.

నేను చెప్పింది పొలిటికల్ ఇంపొటెన్సీ గురించి, నేను పేపర్ కట్టింగ్స్ కూడా ఇస్తాను.

సభ్యులు కొందరు మాట్లాడుతూ ఏసియాడ్. చోగమ్ గురించి చెప్పారు. వాటి వల్ల ఇందిరాగాంధిగారికే కాదు, మన దేశానికే ప్రతిష్ఠ పెరిగింది. పెరగడమే గాక ఢిల్లీలో ఏ పార్టీ గుత్తాధిపత్యంగా వుందో అది ఎన్నికలలో ఓడిపోయి కాంగ్రెసుపార్టీ గెలిచింది అని మనవిచేస్తున్నాను.

ఇక, గిరిజనుల గురించి చెప్పాలంటే 10 వేల గ్రామాలలో లంబాడా తండాలలో మంచి నీరు లేక ఇబ్బంది పడుతున్నారు. రోడ్లు లేక ఇబ్బంది పడుతున్నారు. వీటిని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాము. కాని గవర్నరుగారి ప్రసంగంలో హరిజనుల విషయం కాని, గిరిజనుల విషయం కాని ప్రస్తావించబడలేదు. మండల్ కమిటి రిపోర్టుపై ఏమి చర్యలు తీసుకోబోతున్నారో చెప్పాలి. దాని గురించి గవర్నరుగారి ప్రసంగంలో ఏమీ చెప్పలేదు. ఉద్యోగస్థులు పని చేయడం లేదు. కుగ్రామాలలో ఎ.టి.డి.ఎ., కూడా ప్రాజెక్టులలో ఉద్యోగులు పని చేయడం లేదు. విలేజ్ ఆఫీసర్లను తీసివేయడం వల్ల పేదవారికి ఋణాలు తీసుకునే అవకాశం లేకుండా పోయింది. తొందరగా చర్యలు తీసుకుని వారికి మేలు చేకూర్చాలి. మధ్యాహ్న భోజన పథకం గురించి చెప్పారు. ఆ పథకం ఎలా నడుస్తున్నదో అందరకూ తెలుసు. గత ప్రభుత్వం గిరిజన ప్రాంతాలలో నాలుగు న్యూట్రిషన్ సెంటర్స్ ఏర్పాటు చేస్తే ఇప్పుడు అని ఎక్కడా కనపడటంలేదు. గిరిజన ప్రాంతాలలో వైద్య సౌకర్యాలు లేవు. డాక్టర్లు లేరు. గిరిజనులకు అన్ని సౌకర్యాలూ కలుగచేస్తామని, అట్టడుగున వున్న వారి పరిస్థితి బాగు చేస్తామని ఎన్నికల పర్యటనలో రామారావు గారు అనేక వాగ్దానాలు చేశారు. విశాఖపట్టణంలో గిరిజన కార్పొరేషన్ వుంది. దానికి సంవత్సరానికి కోటిన్నర రూపాయలు ఎస్టాబ్లిష్‌మెంట్ చార్జెస్ అవుతున్నాయి. అది కుగ్రామాలకు వెళ్లి గిరిజనుల పనులు చేయడం లేదు. వారిని పట్టించుకోవడంలేదు. గిరిజన ప్రాంతాలలో విద్యుచ్ఛక్తికి, ఇరిగేషన్‌కు 4 పర్సెంటు, 6 పర్సెంటు క్లియర్ కట్‌గా ఖర్చు పెట్టాలని కోరుతున్నాను, స్త్రీలకు ఆస్తిలో హక్కు కల్పిస్తామంటున్నారు.

వాటికి ఉద్యోగాలలో 30 పర్సెంటు ఎజర్వేషన్ ఏర్పాటు చస్తామంటున్నారు, వున్న ఖాళీలనే పూర్తి చేయడం లేదు, ఇక కొత్తవాటికి ఎలా ఇస్తారో అర్థం కావడం లేదు.

ఇక, నా నియోజకవర్గం గురించి ఒక మాట మనవి చేసి నా ప్రసంగాన్ని ముగిస్తాను. మా ప్రాంతంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు వుంది. కాని అక్కడ నీరు లేదు. ప్రధానంగా లిఫ్ట్ ఇరిగేషన్‌కు స్కీములు తయారుగా వున్నాయి కాని వాటిని కేంద్ర ప్రభుత్వానికి పంపలేదు. వాటిని కేంద్రానికి పంపితే ఇవ్వటానికి కేంద్రం సిద్ధంగా వుంది. కనుక ఆ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గిరిజన ప్రాంతాలలో నాలుగు రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టామన్నారు. సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు ద్వారా జిల్లాకు రెండు రెసిడెన్షియల్ స్కూల్స్ ఇచ్చారు. గిరిజన సంక్షేమశాఖ ద్వారా ఎందుకు ఇవ్వలేదని అడుగుతున్నాను. గిరిజనుల విషయంలో వారి అభివృద్ధికి కాంక్రీట్ ప్రోగ్రామ్ ఏమి తీసుకుంటున్నారని అడుగుతున్నాను గిరిజన శాఖను సోషల్ వెల్‌ఫేర్ శాఖలో విలీనం చేసి ఈ శాఖలో విలీనం చేసి అక్కడ పర్మెనెంట్ ఉద్యోగులు లేకుండా డెప్యూటేషన్ మీద పంపిస్తున్నారు, అలాకాక డెప్యూటేషన్ పద్ధతిని తీసివేసి గిరిజన సంక్షేమ శాఖకు పర్మనెంట్ స్టాఫ్‌ను ఇవ్వవలసిందిగా కోరుతున్నాను, అనుభవం, అర్హతలేని వారికి ట్రయినింగ్ ఇవ్వండి. కాన్‌స్టిట్యూషన్ ఆర్టికల్ 275 అయిదవ షెడ్యూల్ ప్రకారం ట్రయినింగ్ ఇవ్వటానికి అవకాశం వుంది. ఆ విధంగా ట్రయినింగ్ ఇచ్చి రెండు నూర పర్సెంటు గిరిజనులచే భర్తీ చేయాలని కోరుతున్నాను. అబ్కారీ విషయంలో తమ స్వంత వాడకానికి తయారు చేసుకోవచ్చునన్న జి.ఓ.ను కూడా ఖాతరు చేయక ఎక్సైజ్ వారు పట్టుకుంటున్నారు, వికారాబాదు ప్రాంతంలోని వెంకటాపురం తాండాలో కడప జిల్లాలో రాయచోటి ప్రాంతంలో ఆడవారిని బట్టలు విప్పి కొట్టారు. ఆ ఫోటోలు మీకు పంపుతున్నాను. సమయం లేదు కనుక గిరిజనుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం ఏవిధంగా కాంక్రీట్ ప్రోగ్రామ్స్ ఏమి తీసుకుంటున్నదో తెలపాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

1-30 P.M.

శ్రీ కె భాస్కరరావు (ఆచంట) : అధ్యక్షా, 9వ తేదీనాడు గవర్నరుగారు చేసిన ప్రసంగం తెలుగు దేశము పార్టీ కార్యక్రమాలను తెలుగు ప్రజలను దృష్టిలో పెట్టుకొని చేపట్టిన కార్యక్రమాలకు అనుకూలంగా లేదని తేలవంగా వుందని చెప్పడానికి సాహసిస్తున్నాను ఈ ప్రభుత్వానికి గత ప్రభుత్వానికి వున్న తేడా ఏమిటి? రాజకీయ శాస్త్రజ్ఞులు నిర్వచించారు-రాజకీయ పార్టీ అంటే-కొన్ని స్పష్టమైనటువంటి సిద్ధాంతాలు కలిగి వుండి ప్రజా క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారాన్ని హస్తగతం చేసుకోడానికి ప్రయత్నించే పార్టీని రాజకీయ పార్టీ అంటారు. అయితే గతములో ఈ ప్రభుత్వాన్ని చేపట్టిన రాజకీయ పార్టీకి, యివ్వాడు ప్రభుత్వాన్ని చేపట్టిన మా రాజకీయ పార్టీకి వున్న తేడా ఒకటే. ప్రజాక్షేమం కోరటం

వచ్చింది కాదు, యిది ప్రజల పార్టీ. ప్రజలలో కూడ రెండు భాగాలు ఉన్నవి, హావ్స్ అండ్ హావ్‌నాట్స్. హావ్‌నాట్స్‌లో కూడ రెండు రకాలు. ఆర్థికంగా వెనుక బడినవారు, సాంఘికంగా వెనుకబడినవారు. సాంఘికంగా వెనుకబడినవారి గురించి రాజ్యాంగములో కొన్ని గ్యారంటీలు యివ్వబడినవి. మీరు అవి చెప్పే చోట గవర్నరుగారు అని నేను విమర్శించడంగా చేయుచున్నాను. మీరు యీ రాష్ట్రములో కాన్‌స్టిట్యూషనల్ హెడ్ అయి వుండి కూడ రాజ్యాంగాన్ని అతిగేషను మీ ప్రసంగ ములో లేకుండా యివ్వలేదు. తెలుగు దేశము మానిఫెస్టోలో చెప్పినమే గానీ నా మా నాయకుడు చెప్పినా ఎడుగు పర్గాలవారి గురించి సాంఘికంగా వెనుకబడిన ప్రజల గురించి చెబుతున్నారు. మేము చేసిన పనులు మీ ప్రసంగములో కనబడవు వివ్వలేదని మనవిచేస్తున్నాను. మేము తెలుగు జాతి యొక్క తరతరాల సంస్కృతిని సంస్కా రాన్ని చెప్పాలని తహతహలాడి ముందుకు వెళ్తుంటే మీరు మీ ప్రసంగములో దానిని ఎక్కడ కనబడనివ్వకుండా ప్రజలను తప్పు త్రోవ పట్టించడానికి చేశారని మనవి చేస్తున్నాను. వరదలు వచ్చినప్పుడు మేము చేసిన సేవలు మీ ప్రసంగములో స్పష్టంగా కనిపించలేదు. ఎప్పుడు కూడ వరదలు వచ్చినప్పుడు ఆ మంత్రిగారు తిని వేశారు, ఆ రాజకీయ నాయకుడు తినివేశారు అనే వార్తలు వచ్చేవి, యీసారి మేము లోయెస్ట్ ఆఫ్ ది లోయెస్ట్‌కు, పూరెస్ట్ ఆఫ్ ది పూరెస్ట్‌కు ఎంత సేవ చేశామనేది వుదాహరణకు చెబుతాను. 15, 25 కిలలో బియ్యం ఎప్పుడైనా వరదలు వచ్చిన ప్పుడు గత ప్రభుత్వం యిచ్చిందా? మా ప్రభుత్వం యిచ్చింది. ఇట్టలు సప్లయి చేయడములో గాని మిగతా విషయాలలో గాని మేము చేసిన దానిని సరిగా మీరు చెప్పలేదు. రైతులను దృష్టిలో పెట్టుకొని, ఎంతో సేవ చేసి రైతులను దోచుకునే మిల్లర్లను ఫోర్స్ చేసి మేము నిర్ణయించిన ధరలకు మార్కెట్లో కొనేట్లు చేశాము. అంత చేసినా రైతులకు అనుకూలంగా చేయలేదని ప్రతిపక్ష నాయకులు విమర్శిం చడం మంచిది కాదు. గౌరవనీయ ప్రతిపక్ష నాయకులకు చెబుతున్నాను.

Democracy is a form of the Government for checks and balances and not for challenges. It is not for criticising. It is for co-operation.

అది గౌరవనీయ ప్రతిపక్ష సభ్యులు గుర్తించాలని మనవి చేస్తున్నాను. కేవలం విమర్శించడమే కాదు. బాధ్యత గలిగిన ప్రజా ప్రతినిధులు ప్రజల విషయా లను రెఫ్లెక్ట్ చేయడానికి కేంద్రీకరిస్తే మంచిదని మనవి చేస్తున్నాను. మా పార్టీ తీసుకున్న కార్యక్రమాలను కూలదోయాలని కొన్ని శక్తులు చాలా ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ ప్రయత్నాలు, కేంద్రములో అధికారము చేపట్టిన పార్టీ యిక్కడ అధికారములో లేదని వేరే పార్టీ కాధికారములోవుందని, యీ రాష్ట్రము యూనియన్ ఆఫ్ స్టేట్సులో భాగం అయినప్పటికీ, కానట్లుగా బీహేవ్ చేసి, యింత నష్టం జరిగితే

669.75 కోట్ల నష్టం జరిగితే. 452.40 కోట్లు కావాలని పంపిస్తే, కేవలం 67 కోట్లు యివ్వడములో తెలుగు ప్రజలు ఎంతవరకు సహించెదరు. అవసరము అయితే

expunged

Sri M. Venkaiah Naidu : On a point of order. A member has got every right to speak according to his conscience and dictates. Here he is warning that. (expunged) That is not only against their own interests, it is against the interest of the country and against the Constitution also.

Mr. Speaker : Let him withdraw his observation.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి : అధ్యక్షా, ఆ భాగాన్ని తొలగించాలి, సభ్యుడు కూడ సవరించుకోవాలి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు అనేక దఫాలు చెప్పారు, ఏ పరిస్థితులలోను మేము భారత దేశములో అంతర్భాగంగా వుంటామని, నేషనల్ యింటిగ్రేషనును కాపాడుతామని చెప్పారు. గౌరవ సభ్యులకు తెలియక అనుభవం లేక పొరపాటుగా అన్న విషయానికి నేను

I apologise on his behalf.
అవసరమైతే దానిని ఎక్స్‌పంజ్ చేయడానికి మాకు అభ్యంతరంలేదు.

Mr. Speerker : Better, let him withdraw.

శ్రీ కె. భాస్కరరావు : కేంద్రం గనుక చిన్న చూపు చూడడం జరిగితే ప్రజలు అంతవరకు పోతారని నేను చెబుతున్నాను. ఈ స్టేటును మాత్రము భారత దేశములో అంతర్భాగంగా వారు చూస్తున్నట్లు కన్పించడంలేదని నాకు తోచింది, అది నేను చెబుతున్నాను. దానిలో తప్పు వుందనుకుంటే ఐ రిగ్రెట్.

Mr. Speaker : Mr. Bhaskara Rao, are you not going to withdraw ?

శ్రీ కె. భాస్కరరావు : చెప్పానుగదండి. మీరు జడ్జిగా అక్కడ వుండి [illegible] మీరు తప్పు వుందనుకుంటే ఐ రిగ్రెట్.

Mr. Speaker : All right. I am going to expunge it

శ్రీ ఎ. మృత్యుంజయం (కరీంనగర్): అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానముపై మనం చర్చించుకుంటున్నాము. తెలుగు దేశము ప్రభుత్వము అధికారములోకి వచ్చిన తరువాత గవర్నరుగారి ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని రెండవ బడ్జెటు సమావేశములో చర్చించుకుంటున్నాము.

ఎంతోమంది రాష్ట్రంలో యింతకుపూర్వము జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను గవర్నరుగారి ప్రసంగములోవున్న విషయాలను కూలంకుషంగా చర్చించడం జరిగింది. అయితే ఒక సంవత్సరకాలములో ఎన్. టి. రామారావు, ముఖ్యమంత్రి గారి నాయకత్వములో వున్న యీ ప్రభుత్వంవారు ప్రకటించిన అన్ని కార్యక్రమాలను సంపూర్ణంగా క్షుణ్ణంగా, 100 పర్సెంటు పూర్తి చేస్తారని ఎవరు భావించవలసిన అవసరంలేదు. ఎందుకంటే తీసుకున్నటువంటి నిర్ణయాలు, ప్రజలముందు వుంచిన విషయాలు అటువంటివి. ఏ ముఖ్యమంత్రి, ఏ ప్రభుత్వం కూడ వాటిని ఒక సంవత్సర కాలములో పూర్తి చేస్తారని ఎవరైనా అనుకుంటే అది పొరపాటు అని భావిస్తున్నాను. ఎందుకంటే నిన్ననే విద్యుచ్ఛక్తి గురించి మాట్లాడుకున్నాము. ఒక సంవత్సర కాలములో ఆంధ్రప్రదేశ్‌ను విద్యుత్మాలగా రూపొందిస్తామని ప్రథమ వార్షిక నివేదికలో చెప్పినా, ఒక సంవత్సర కాలములో యిక్కడి నేలను చీకటి నేలగా చేయడం జరిగింది. కాకపోతే దానికి కారణం తెలుగుదేశము అని అనడంలేదు. అంతకు పూర్వం పరిపాలనచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి బాధ్యతను తీసుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

ఈ సందర్భంగా చేసిన కార్యక్రమాలు యింతకుముందు చేసిన ప్రభుత్వం వారు చెడగొట్టినారు కాబట్టి మేము యేమి చేసినా కాని అంకతంటె మేము యింకా తక్కువ చెడగొట్టినామని అనుకుంటే పొరబాటు అవుతుంది. అదేవిధంగా గవర్నరు గారు యిచ్చిన దాని ప్రకారంగా మంచినీటి సరఫరా 1991 వరకు అన్ని గ్రామాలు సెంట్ పర్సెంటు పూర్తి చేయడానికి మా ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు వారి యెన్నికల ప్రచారం లోపల ఒక సంవత్సరంలో 100 మంది జనాభా ఉన్న చోట ఒక జలాశయము యేర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తామని చెప్పడం విన్నాము. ఇప్పుడు 1991 వరకు అన్ని గ్రామాలకు నీటి సౌకర్యం కల్పిస్తామని యిందులో చెప్పడం జరిగింది. బహుశ వీరికి యీ యెన్నికలుకంటె ముందు ఈ పని చేయలేము అనే విషయం సరియైన అవగాహన లేక యిటువంటి ప్రకటనలు చేయవలసి వచ్చిందని నేను భావిస్తున్నాను. ఇక నీటిపారుదల గురించి చెప్పాలి. తక్కువ నిధులు యీ ప్రథమ వార్షిక నివేదిక లోపల చెప్పడం జరిగిందని యిక్కడ మీకు చెప్పవలసిన అవసరంఉంది. సాధించిన ఘన విజయాలు యీ సంవత్సరంలోపల అని యీ ప్రథమ వార్షిక నివేదికలో చెప్పినారు. నీటి పారుదల గురించి రు. 637 కోట్లతో తెలుగుగంగ ప్రాజక్టు తెలుగు ప్రజలు తమిళ సోదరుల మధ్య సౌహార్దానికి చిహ్నం. రాయలసీమలో దుర్భిక్షం నివారణకు నీటిపారుదల వసతి. రెండవది, నల్గొండ జిల్లాలో 3 లక్షల యకరములకు సాగు వసతి కల్పిస్తూ రు. 314 కోట్లతో శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ [illegible] జిల్లాలో 9.5 లక్షల యకరములకు నీటిపారుదల వసతి కల్పిస్తూ రు. [illegible]

శ్రీరామసాగర్ ప్రాజెక్టు రెండవ దశ, రు. 346 లక్షలతో యిరిగేషన్ పథకం. ఈ సంవత్సరం కాలంలో యీ తెలుగుదేశం ప్రభుత్వం సాధించిన ఘన విజయాలు, శ్రీరామసాగర్ ప్రాజెక్టు రెండవ దశను, ప్రారంభోత్సవం చేసి యేదో రు.2,3 కోట్లు యిన్వెస్టిగేషన్ కోసం, అడ్మినిస్ట్రేషన్ కోసం ఆఫీసర్ల జీతాలకోసం, యీ సంవత్సరం మే, 4వ తేదీన ప్రారంభోత్సవం చేస్తూ యీ వార్షిక నివేదిక అచ్చువేసి యివి సాధించిన ఘన విజయాలని వ్రాస్తుంటే దీనికి యేమి చెప్పాలో అర్థం కావడంలేదు.

ఇక పోతే యిరిగేషను గురించి శ్రీరామసాగర్ ఎడమకాల్వగట్టు పథకం, నల్గొండ జిల్లాలో తరచుగా అనావృష్టికి గురి అవుతున్న, 3 లక్షల ఎకరములకు జీవనాధారం అయిన నీటి వసతిని సమకూర్చగల రూ. 314 కోట్లు ఖర్చుతో శ్రీ రామ సాగర్ ఎడమ ఒడ్డుకాల్వ పథకానికి శంకుస్థాపన జరగడం, యీ సంవత్సరంలో నూతన ప్రభుత్వం సాధించిన మరో విజయంగా అభివర్ణించడం. ఒక శిలా ఫలకాన్ని తయారు చేయించి శంకుస్థాపన చేయించినంతమాత్రాన ఇది తెలుగుదేశం ప్రభుత్వానికి ఘన విజయం అని అంటే యిదెట్లా సమన్వయించుకోవాలి? ఈ ప్రభుత్వం యీ కార్యక్రమాలన్ని పూర్తిచేసినట్లు అవుతుందా? అర్థం కావడం లేదు. శ్రీరామసాగర్ రెండవ దశవల్ల లాభం పొందేది తెలంగాణాలో వెనుకబడిన ప్రాంతాలు వరంగల్లు, కరీంనగర్, ఆదిలాబాదు, నల్గొండ, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాలు, యీ 6 జిల్లాలకు రూ. 303 కోట్లు ఖర్చుతో నిర్మించి యీ ప్రాజెక్టు ఫలితంగా యీ జిల్లాలు తమ వెనుకబడినతనాన్ని దులుపుకోవచ్చును. రూ. 203 కోట్లు ఖర్చుతో, ఖర్చు చేయగల ఒక పథకాన్ని ప్రారంభించి దీనికి రూ. 6 కోట్లు శాంక్షను చేసిన తర్వాత యీ మదింపు కుదింపు పేరుతో రూ. ఒకటిన్నర కోట్లు దీనికి తొలగించి రెండున్నర కోట్లు యిస్తే, మే 4వ తేదీన ప్రారంభోత్సవం జరిగింది. ఈ శ్రీరామసాగర్ రెండవ దశ యే స్థాయిలో వుందనేది బహుశ వారికి, యీ 6 జిల్లాలలో ఉన్నటువంటి ప్రజలకు తెలును. ఈ విధంగా మసిపూసి మారేడుకాయ చేసే పదాన్ని తరచుగా వాడుతూ ఉంటారు. అదేవిధంగా యీ ప్రథమ వార్షిక నివేదికలో దీనికి ఒక రంగు వేసి యిది పూర్తిచేస్తామని, ఘన విజయాలలో యీ ప్రాంతం లోపల ఎన్. టి. రామారావుగారు ఒక శిలా ఫలకాన్ని వేసేనే యీ ప్రజలు తరించిపోయినారు. అర్జునుడు పాశుపతాస్త్రం వేస్తే గంగపైకి వచ్చినట్లు భావిస్తే, యిది దురదృష్టకరమైన విషయం. దీనికోసం నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు చేపట్టి తగిన డబ్బు దీనికి వినియోగించి పూర్తి చేయగల్గుతామా? లేదా అని కార్యక్రమాన్ని చేపడితే బాగుంటుంది. ఏదో మభ్యపెట్టి కారణాలు చెప్పి యేదో పని పూర్తిచేసుకొని పెట్టడం సబబు కాదు. ఇక విద్య గురించి చెప్పడం జరిగింది. ఇన్ని కాలేజీలు పెట్టినామని అన్నారు. ఇప్పుడు ఎడ్యుకేషను మినిష్టరుగారు, ముఖ్యమంత్రిగారు లేరు. శ్రీనివాసులురెడ్డిగారు రిప్ల

జంటు చేస్తున్నారు. వారి దృష్టికి తీసుకొని రావాలి. తెలంగాణా ప్రాంతంలో యిచ్చినటువంటి వేములవాడ కళాశాల దీనికి ఇంకా పేరు ఖరారు కావాలి. దురదృష్టవశాత్తు పాఠశాలలు కాని, ఒక జూనియర్ కళాశాల కాని యెక్కడయినా యివ్వడానికి అక్కడున్నటువంటి ప్రజాప్రతినిధులు కాని, ప్రాంతీయులు కాని ఎవరయినా అడిగితే ప్రభుత్వం కోరినటువంటి యిన్‌ఫ్రాస్ట్రక్చర్ సౌకర్యాలు కలిగించి అక్కడ డబ్బు యిచ్చినప్పుడు దానిని పెట్టడానికి ప్రభుత్వానికి యెటువంటి అభ్యంతరం ఉండదు. ఉండకూడదు. కాకపోతే ఒక కాలేజి పెట్టడానికి నలుగురు యీ సౌకర్యం కలిగించి డబ్బు ఇస్తామన్నప్పుడు అది ఎక్కడ పెట్టాలి? ఎట్లా పెట్టాలనే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందా? ఒక తాలూకాకు యింకొక తాలూకాకు. ఒక గ్రామానికి యింకొక గ్రామానికి ప్రాంతీయ విభేదాలుసృష్టించకూడదని చెప్పుకుంటూనే ప్రాంతీయ విభేదాలు కల్గించే నిర్ణయాలను యీనాడు చెప్పవలసి వస్తున్నది, ముఖ్యమంత్రిగారు కరీంనగరు వచ్చినప్పుడు చెప్పడం జరిగింది. మీరేమైనా నిర్ణయాలు తీసుకుంటే మీకు ఉన్న అధికారం రీత్యా ఒక అధికారిని పంపించి అవి యెక్కడ పెడితే బాగుంటుందనే నిర్ణయం తీసుకోవాలని గ్రామాలకు, తాలూకాలకు మధ్య విభేదాలు రాకుండా నిర్ణయాలు తీసుకోవద్దు అని చెప్పడం జరిగింది. కాని దురదృష్టవశాత్తు చెన్నూరు డిగ్రీ కళాశాలకు శాంక్షన్ చేయడం జరిగింది. మాకు తెలిసినంతవరకు యీ వెనుకబడిన 5 జిల్లాల్లో యీ నివేదికలో చూపిన రెండు కాలేజీలు యింతవరకు ప్రారంభించ లేదు. దీనికి జీ.ఓ.లు రాలేదు. పుస్తకంలో యీ విధంగా వ్రాసుకుంటూ పోతే రాయలసీమలో ఆంధ్రా కోస్టల్ యేరియాలో ఉన్నవారు యెక్కడయినా ఈ 5 వెనుకబడిన జిల్లాల గురించి చదువుకొని ఈ జిల్లాలకు మేలు కల్గుతోందని వారు భావిస్తే భావించవచ్చును. అదేవిధంగా ఒక ముఖ్యమైన విషయం యేమిటంటే ఈ విద్యా విధానంలో ఈ ప్రభుత్వం ద్వంద పద్ధతిని అవలంబిస్తున్నదని చెప్పవలసి వస్తున్నది. మీకు తెలుసు ఈ అసంబ్లీలో కూడా కామారెడ్డి కళాశాల గురించి. దాదాపు 18 మాసాలుగా అక్కడ జరుగుతున్న అందోళన గురించి మేము నోటీసుల్లు యిస్తే మీరు డిజలౌ చేసినారు. అది వేరే విషయం. ఈకాలేజీని అక్కడున్నటువంటి యాజమాన్యం దీనికి రిజైన్ చేసిన తర్వాత, మేము నడిపించము అని అది ప్రభుత్వం తీసుకోవాలని వ్రాసి యిచ్చిన తర్వాత, వారు కలక్టరును స్పెషల్ ఆఫీసరుగా నియమించి కార్యక్రమాలు జరిపిస్తున్నారు. దీనికి సుమారు రూ. 4,5 కోట్లు పైగా ఆదాయం ఉన్న భూమి ఉంది. ప్రయివేటు మేనేజ్‌మెంటు అక్కడున్న కలక్టరుగారు కాని, ప్రిన్సిపాల్ కాని యిక్కడ యేమి చేస్తున్నారంటే దీనిని గవర్నమెంటు అండర్ టేక్ చేసుకోవడానికి వీలులేని విధంగా నివేదికలు పంపించడం, చాలా దురదృష్టకరమైన విషయం అక్కడేదో వ్యక్తిగతమైన నిర్ణయాలు, అభిప్రాయాలు అక్కడుండేటటువంటి కాలేజీ విద్యార్థులపైన అక్కడున్నటువంటి పౌరులపైన రావడం జరుగుతోంది. అక్కడ రూ. 4 కోట్లు విలువ కల్గిన భూములను యేదో విధంగా [illegible]

పై విషయం పై మందు పల్లి వద్ద కట్టించుకొనే ఉద్దేశ్యంతో యిది ప్రయివేటు యాజమాన్యానికి ఉండాలని, యిది ప్రభుత్వం తీసుకోవద్దు అని కొంతమంది వ్యక్తులు ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ సందర్భంగా ప్రస్తుత ముఖ్యమంత్రి అయిన ఎన్.టి.ఆర్. గారు తెలుగు దేశం అధ్యక్షులుగా ఉన్నప్పుడు మేము వారితో పొత్తు పెట్టుకొని మేనకాగాంధీగారితో ఎన్నికల ప్రచారానికి పోయినప్పుడు వారక్కడ చెప్పడం జరిగింది దురదృష్టవశాత్తు యింతవరకు ఎవరూ. ఇది ప్రభుత్వ యజమాన్యం క్రిందకు తీసుకొని రావాలని చేసిన ఆందోళన ఫలితంగా ఫైరింగ్ జరిగి ఒక విద్యార్థికి గాయాలు తగిలిన సందర్భంగా ఈ ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. "ఒక నెలగా ఆందోళన జరుగుతున్నా కాని దీనిని పట్టించుకోకుండా ఉన్న ప్రభుత్వం ఒక ప్రభుత్వమేనా? యువశక్తిపై దౌర్జన్యం చేయటం ప్రజాస్వామ్య విరుద్ధం,—ఎన్.టి.ఆర్." దీనిని తమకు తర్వాత సబ్‌మిట్ చేస్తాను, ఎందుకంటే దీనిని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని రావాలి. తమ ద్వారా ముఖ్యమంత్రిగారికి అందించాలి. ఈ ప్రెస్ కటింగు తర్వాత తమకు యిస్తాను. ఈ విధంగా జరుగుతున్న ఆందోళనలో దారిన వెడుతున్న మంత్రిని ఆపి తమ ఉద్యమాన్ని విన్నవించుకోవడానికి పోతే అక్కడ ఆ మంత్రి వినకుండా పోవడం, పోలీసు కాల్పులు జరగడం యెంతో దురదృష్టకరం.

18 మాసాలుగా ఆందోళన జరుగుచున్నదని ముఖ్యమంత్రి గారికి మనవి చేశాను. గత నెల రెండవ తేదీ నుంచి టెంట్ వేసుకొని హంగర్ స్ట్రయిక్ మొదలు పెట్టారు. నిన్ననే కాలేజి టీచింగ్, నాన్ టీచింగ స్టాఫు విద్యార్థులు అంతా కలిసి ఆమరణ నిరాహారా దీక్ష చేస్తామని ప్రభుత్వానికి నోటీసు కూడా యిచ్చారు. ఈ విధంగా పరస్పర వైరుధ్యమైన ప్రకటనలు చేశారు. ప్రజల ద్వారా ఓట్లు సంపాదించుకొన్న వ్యక్తిగా నేను కూడా కొంత బాధ్యత తీసుకోవలసిన అవసరముంది. మేము మా ఐదు నియోజకవర్గాల నుండి వారికి వెనకనూ, ముందునూ వుండి తిరిగాము, కాబట్టి వారికి గుర్తు చేయవలసిన కనీస బాధ్యత నాపై వున్నదని, తమద్వారా ఈ కటింగ్స్ పంపుతానని మనవి చేస్తున్నాను. దీనిపైన సత్వరమే చర్య గైకొనవలెనని మనవి చేస్తున్నాను. లేకపోతే వైరుధ్యంగల నిర్ణయాలని మనవి చేస్తున్నాను. ఎందుకంటే వనపర్తి కాలేజి ఒక ప్రయివేటు కాలేజి. దానిని తొలగించి, ప్రభుత్వము అండర్ టేక్ చేయటానికి యిచ్చారు. కామారెడ్డి కాలేజికున్న ప్రాపర్టీ వసతులు, వనరులు, విలువగల భూమి ఇతర ఏ ప్రయివేటు కాలేజికి కూడా లేదు, దీనికి ఎటువంటి అభ్యంతరమూ వుండకూడదు. అక్కడి ప్రజల ఆందోళన మీరు ముఖ్యమంత్రి కాకముందే మీ దృష్టికి వచ్చింది. త్వరలో నిర్ణయం తీసుకొంటారని ఆశిస్తున్నాను.

పరిశ్రమల గురించి చెప్పడం జరిగింది. మాకు [illegible]

చేనేత కార్మికుల గురించి, ప్రభుత్వము చేసే కార్యక్రమాల గురించి చెప్పడం జరిగింది. దురదృష్టవశాత్తు ఇపుడున్నటువంటి నూలు మిల్లులే సక్రమంగా చేయడం లేదు. సహకార నూలు మిల్లుల గురించి చెబుతున్నాను. దీని విషయంలో ఇంతకు ముందే ఎస్.ఎస్క్యు. ద్వారా సభ ముందు తెచ్చాను. తమరు దయతో ప్రశ్నను అంగీకరించినందుననే వాళ్లకు 9 నెలల జీతము వచ్చింది. తరువాత వాళ్లకు 6 నెలల నుండి జీతాలు రావడం లేదు. మరల ప్రశ్న వేయవలసిన అవసరము వచ్చింది. మన అవసరాలకు యింకో నూలు మిల్లును స్థాపించడానికి ప్రభుత్వము నిర్ణయించుకొన్నదని అన్నారు. అంతర్గాం నూలు మిల్లు పరిస్థితి గమనిస్తే, అది చెడిపోవడానికి అక్కడి కార్మికులు గాని, మిషిన్స్ గాని కారణం కాదు. సరియైన యాజమాన్యాన్ని నియమించక పోవడంవల్లనే అది చెడిపోయింది. ఇదివరకే దీనిని గురించి మనవి చేశాను. యూనియన్‌ద్వారాకూడా ముఖ్యమంత్రిగారికి మనవి చేయడం జరిగింది. టెక్నికల్ ఆఫీసరును ఒకరిని నియమించడం అవసరము. ఐదు రూపాయలు విలువచేసే పార్ట్ చెడిపోతే ఐదు వారాలు మెషిన్స్‌న్ని ఆపవలసిన పరిస్థితి వస్తున్నది. ఇట్లా చిన్న చిన్న పొరపాట్లకు మొత్తము యంత్రాంగం బందు కాకుండా చూడడానికి డబ్బు ఏర్పాటు చేయవలెనని కోరుతున్నాను. అది అన్న పూర్ణగా పేరొందిన అంధ్రప్రదేశ్‌లో కాందిశీకులకు ఏర్పాటు చేసినటువంటిది ఈ నూలు మిల్లు. 9 నెలల నుండి వాళ్లకు జీతాలు లేవు. వాళ్లు కష్టపడకుండా చూడాలని కోరుతున్నాను. వుంటూ నిలబడిపోతున్న మిల్లులకు కొంత డబ్బు కేటాయింపు చేసి వారిని ఆదుకోవడం మంచిది గాని; కొత్తవి ఎందుకు పెడతారని అడుగుతున్నాను.?

కరీంనగర్‌లో 1-2 ఆదర్శ సహకార స్పిన్నింగ్ మిల్లుల గురించి ముఖ్యమంత్రి గారికి యిచ్చిన దరఖాస్తుపై, నెలలోపల పరిశీలన చేస్తానని అన్నారు. కార్మికులలో ఒకరు ఆదర్శ సహకార నూలు మిల్లులో భోజనములేక చనిపోయాడని కరీంనగర్ శాసన సభ్యునిగా వారి ప్రతినిధులను నేను 18-5-83న తీసుకొని వచ్చి ముఖ్యమంత్రిగారికి దరఖాస్తు యిచ్చాను. దానిపై ముఖ్యమంత్రిగారు 'వ్రాశాము, దానిమీద వెంటనే నిర్ణయం వస్తుంది' అని అన్నారు. తరువాత మోహన్‌ఖన్నాగారిని చూడమని అన్నారు. వారిని చూచి, వీరిని చూచి కాళ్లలో నెత్తురు పోయింది. ఇంతవరకు దాని అతి గతి తెలుసుకోలేక పోతున్నాను. అందువల్ల ఈ కాపీని తమద్వారా వారికి అందజేయాలని కోరుతున్నాను. మనిషూని మారెడికాయ చేసే కార్యక్రమాలు ప్రజలకు సహేతుకము కావని మనవి చేస్తున్నాను.

అధికార భాష గురించి మాట్లాడాను. మాకు వచ్చిన ఉత్తరాలు [illegible] ఇంగ్లీషులో వచ్చాయి. మొన్న ముఖ్యమంత్రిగారు తెలుగులో అనువ[illegible] [illegible]

చెప్పి, ఇక్కడ ఇంగ్లీషులో చదివారు. అనువాదము చేయటానికి ఓపిక లేకనా లేక నిర్లక్ష్యము చేస్తారాయని ప్రశ్నిస్తున్నాను. 'అహం బ్రహ్మాస్మి' రాజు చేసింది తప్పు కాదని పెద్దలు అంటారు. ఇది అటువంటిది కాదాయని అంటున్నాను.

"You do first and tell next."

శాంతి భద్రతల విషయం గురించి చాలా మంది మాట్లాడారు, దానిని గురించి చెప్పదలచుకోలేదు. విద్యుచ్ఛక్తిపై నిన్ననే చాలా సమయం తీసుకొన్నాము. నిన్ననే భాస్కరరావు గారితో చెప్పాము, 'మీరు బాధ్యత నెత్తిన వేసుకోవద్దు 30 సంవత్సరాలలో జరిగినటువంటిది వారిదగ్గరే వుండనివ్వండి, లేకపోతే షాక్ తగులుతుంది, ఆ షాకు మాకు కూడా వస్తుంది' అని చెప్పడం జరిగింది.

మా ప్రాంతమునకు మొన్న డ్రాట్ రిలీఫ్ కమిటీతో ముఖ్యమంత్రిగారు వచ్చినపుడు వారితో 'అఖిలపక్ష కమిటీ ఏర్పాటుచేసి, ఉద్యోగాల నియామకం విషయంలో జరుగుచున్న అవకతవకల గురించి వారితో చెప్పడం జరిగింది.

సిక్స్ పాయింటు ఫార్ములా నిర్లక్ష్యం జరుగుచున్నది. ఇంతవరకు స్వార్థపరులు ఇదివరకు ఏమి చేశారో నాకు తెలియదు. వారి వెంటపోయి కొందరు చచ్చిపోయారు కొందరు చెడిపోయారు. సిక్స్ పాయింట్ ఫార్ములా వమ్ముకావడమే ఆందోళనకు కారణమైంది. అన్ని ప్రాంతాలను సమానంగా చూస్తామని అంటున్నారు. పారిశ్రామిక ప్రాంతమైన సింగరేణి కాలరీస్‌లో నియామకాలు అక్రమంగా అంటే అసమానంగా వున్నట్లు కనబడుతున్నది. క్లార్క్ ఉద్యోగులు మొత్తము 550 వుంటే, 282 తెలంగాణా పర్సన్స్, 280 నాన్ తెలంగాణా పర్సన్స్ వున్నారు. అంటే 48 పర్సెంటు అన్నమాట. టీచర్సు విషయంతో 480 మొత్తం వుండగా, 75 తెలంగాణా, 405 నాన్ తెలంగాణా, సర్వేయర్స్‌తో 35లో ముగ్గురు తెలంగాణా అయితే, 28 నాన్‌తెలంగాణా, అనువర్తిలో 265 మొత్తం వుంటే, 125 తెలంగాణా, 136 నాన్ తెలంగాణా, 54 పర్సెంటు, డాక్టర్ల విషయంలో 35 మొత్తం వుంటే, నలుగురు తెలంగాణా, 31 నాన్ తెలంగాణా అంటే 90 పర్సెంటు నాన్ తెలంగాణా వున్నారు. కెమిస్టులు 58 మొత్తము అయితే 17 తెలంగాణా, 35 నాన్ తెలంగాణా 89 పర్సెంటు, ఎన్.టి.పి.సి.లో మే 83లో 14గురిని రిక్రూట్ చేస్తే 9 నాన్ తెలంగాణా, నవంబరు 82లో 33 గురిని రిక్రూట్ చేస్తే, 17 నాన్ తెలంగాణా వున్నారు. అంటే ఇతర స్టేట్ నుండి వచ్చిన వాళ్లుకూడా వున్నారు. ఈ విధంగా జరుగుచున్న అన్యాయాన్ని మీ దృష్టికి తెచ్చాను. ఈ అవకతవకలపైన సమగ్రమైన న్యాయ విచారణ జరిపించాలని మనవి చేస్తున్నాను. పెద్ద పెద్ద పరిశ్రమలు తెలంగాణాలో ఏర్పడుతున్నాయి, మా ప్రాంతము వాళ్లకు బెనిఫిట్ వుంటుందని అనుకొన్నాము. ఆఫీసర్ల ఉద్యోగాలు ఎక్కువగా బెంగాల్, బీహార్ నుండి వచ్చిన వాళ్లకు ఇవ్వబడ్డాయి.

ముఖ్యమంత్రిగారు స్వచ్ఛమైన పరిపాలన, నీతివంతమైన పరిపాలన యిస్తా 2-00 P.M. రనే విషయంలో మాకు సందేహంలేదు. ఎక్కడయినా పొరపాట్లు జరిగితే జరిగి ఉండవచ్చు. తెలియకపో తెలవకనో, అనుభవంలేకనో, ఎందుకు జరిగేయో జరిగాయి. ముఖ్యంగా యీ పార్టీ మార్పిడి విషయంలో ముఖ్యమంత్రిగారు అన్నది ఏమిటంటే ఒక పార్టీ విడిచి మరొక పార్టీలోకి వెళ్లడం అనేది పడుపు వృత్తికంటే నీచమైనది అన్నారు. మా టిక్కట్టుపై గెలిచారు కాబట్టి మేమంతా వారి పార్టీవార మనే అంటున్నారా? తెలుగుదేశం పార్టీ బలపరచిన అభ్యర్థిగా మేము పోటీచేసాము. మేము సంజయ్ విచార్‌మంచ్ అని పార్టీ పేరు పెట్టుకున్నామని ఎన్నికలు అయిన తరువాత కూడా యిక్కడమేము వేరే పార్టీగా కూర్చున్నామన్న అందరికీ తెలుసు. ఎన్నికలలో ఒక పార్టీతో పొత్తు పెట్టుకున్నంతమాత్రాన మా టిక్కట్టుపై మీరు గెలిచారు కాబట్టి మేము మీ పార్టీ సభ్యులమే అంటున్నారు. కాని పెద్దపల్లిలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఓడిపోయినపుడు అక్కడ విలేఖరులు పెద్దలు అడిగితే ముఖ్యమంత్రిగారు మా అభ్యర్థి ఎవరూ లేరు. సంజయ్ విచార్‌మంచ్ అభ్యర్థి ఉంది ఆయన సరిగా పనిచేయనందువల్ల అక్కడ ఓడిపోయామన్నారు. ఓడిపోతే మేము ఆయన అభ్యర్థులముకాదు. కాని గంగయ్యగారిని తెలుగుదేశం పార్టీలో చేర్చుకోవడానికి ఆయన మీ అభ్యర్థి అయ్యాడు. పార్టీలు మారడం పడుపు వృత్తికంటే హీన మని అన్నారు కాని యిందు పడుపు వృత్తి చేసినది తెలుగుదేశం పార్టీ నాయకులా లేక పార్టీనుంచి వెళ్ళిపోయిన మా శాసన సభ్యుడా అని అడుగుతున్నాను. దీనివి ఈ ప్రభుత్వం క్లారిపై చెయాలి. ఏ పార్టీ అయినా ఎవరి నిర్ణయాలు వారికి ఉంటాయి. ఎవరి మానిఫెస్టోలు వారికి ఉంటాయి. ఎవరి కార్యక్రమాలు వారికి ఉంటాయి. వాటిని అమలు పరచాలని మేము ప్రయత్నము చేస్తాము. తెలుగుదేశం పార్టీలో 200 మంది ఎం.ఎల్.ఏ.లు ఉన్నారనే ధీమాతో మా శాసన సభ్యుని మీ పార్టీలోకి తీసుకున్నారో, ఎందుకు తీసుకున్నారో అక్కడ ప్రజలకు తెలుసు, మీకు తెలుసు, యిక్కడ అందరికీ తెలుసు. విభిన్న దృక్పథాలు కలిగి ఉండే ప్రకటనలు చేసి ప్రజలను మభ్యపెట్టి ఎన్నో రోజులు మోసాలు చేయలేరు. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో ఉద్యోగాలు యివ్వడంలో జరుగుతున్న అన్యాయమును న్యాయవిచారణ జరిపించి దీనిమీద ఒక వైట్ పేపరును ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ నేత యీ రామారావుగారు ఎన్నికలుకంటే ముందు, అయిన తరువాత కూడా ఊరూర తిరుగుతూ గడచిన 36 సంవత్సరాలలో ఏకఛత్రాధిపత్యముగా ఏలిన కాంగ్రెసు పార్టీ ప్రజలకు అది చేయలేదు, యిది చేయలేదు అంటూ పమ్ములను దుమ్మెత్తి పోయడంలో ఏమాత్రమూ వెనుకాడలేదు. చాలా నమర్థవంతముగా ఆ కార్యక్రమం చేశారు.

సంతోషమే. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి 14 నెలలు అయింది. యీ 14 నెలలో 35 సంవత్సరాలలో మేము చేసిన అభివృద్ధి ప్రజలయొక్క యాస్పిరేషన్స్‌కు సరి పడాలేదేమో కాని ప్రజలు ఎంతమటుకు అనుకున్నారో అంతమటుకు అభివృద్ధి చేయ లేకపోయామేమో కాని గత 14 నెలలకాలంలో మీరు చేసిన అభివృద్ధిని వీక్షించమని కోరుతున్నాను. ఆ అభివృద్ధి అనేది ఎక్కడవేసిన గొంగళి అక్కడే ఉన్నా సంతో షించేవాడిని ఆ అభివృద్ధి 20 కి.మీ., 30 కి.మీ. వెనుకకు పోయింది. ఆ అభివృద్ధి 25, 40 సంవత్సరాల వెనుకకు పోయింది. దయచేసి అది గమనించాలని కోరు తున్నాను. ఇపుడు విద్యుచ్ఛక్తి విషయంలో పరిస్థితిని తీసుకుందాము. 1979 సంవత్సరం నుంచి ఎపుడూ కూడా విద్యుచ్ఛక్తి కొరత లేకుండా 3,000 మెగావాట్లు ప్రొడక్షన్ కెపాసిటీని ఏర్పాటుచేస్తే ఈ రాష్ట్రములో ఉన్న కెపాసిటీని కూడా యుటిలైజేషన్ చేసుకోలేని భయంకరమైన పరిస్థితిలో మీరు రాష్ట్రాన్ని నడిపిస్తారని అనుకోలేదు. ఇంతకంటే సిగ్గుమాలిన పరిస్థితి ఇంకొకటి ఉందా? మేము ఎన్నో కష్టాలు పడి ఎల క్ట్రిసిటీ ప్రొడక్షన్ పెంచి మా హయాములో హేమ్‌లెట్స్‌లో అయితే సగం గ్రామాలు పూర్తి చేసాము. వెంకయ్యనాయుడుగారు యిచ్చిన లెక్కల ప్రకారం అయితే మేము రెవెన్యూ విలేజెస్ లెక్కలు ప్రకారం వారిని కాదనడంలేదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : ఇదివరకు బడ్జటు ప్రసంగం లెక్కలు ప్రకారం ఎలక్ట్రిసిటీ గ్రామాలలో రెవెన్యూ లెక్కల ప్రకారం 76 పెర్సెంటు ఉంది. రెవెన్యూ హేమ్లెట్స్ తీసేస్తే 46 శాతం ఉంటుంది. అని రికార్డులో ఉన్న లెక్కలు.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి : హేమ్‌లెట్స్ కూడా కలుపుకొని మేము రాష్ట్రంలో ఉన్న సగం గ్రామాలలో ఎలక్ట్రిఫికేషన్ చేసాము. అట్లా సగం గ్రామా లకు బుడ్లు వెలిగిస్తే వీరు ఆ దీపాలను ఆర్పేశారు. ఇది యీ ప్రభుత్వం సాధించిన ప్రత్యేకమైన అభివృద్ధి. ఇపుడు 25 శాతం పవర్ కట్ హై టెంషన్ వారికి మాత్రమే వస్తుంది అన్నారు. కాని మిగిలిన చిన్న పారిశ్రామికులకు, సామాన్య కుటుంబీకులకు, రైతులకు కూడా కట్ అని చెప్పకుండా పవర్ కట్ విధించడానికి పూనుకున్న ఘనత కూడా యీ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కింది. కాబట్టి ఎప్పుడూ కూడా మేము అనుకోనిది ఏమిటంటే యీ విధంగా గత 4, 5 సంవత్సరాలుగా ఉంటున్న మేము యీ కట్ పెడతారని మన ప్రొడక్షన్ కెపాసిటీలో కనీసం [illegible] శాతం కూడా ఉత్పత్తి చేసుకోలేని పరిస్థితిలోకి ఈ ఎడ్మినిస్ట్రేషన్ దిగజారి పోతుందని కలలో కూడా అనుకోలేదు. అందువల్ల 35 సంవత్సరాలలో మేము చేసిన పరిశ్రమలను, [illegible] ప్రభుత్వం [illegible] తేడా గమనించాలని కోరుతు న్నాను. తరువాత రైతులకు [illegible] [illegible] ఉన్నారు. [illegible] [illegible] [illegible] కాని, [illegible] కాని 1[illegible] [illegible] [illegible] [illegible]

బడ్జటు స్పీచ్ చదివితే ఒకే పదాన్ని బాగా నాలుగుసార్లు 40 సార్లు, 400 సార్లు అంటూంటే గోబెల్ సిద్ధాంతం ప్రాతిపదికగా ఉంటుందని వారి ఉద్దేశ్యం. ఈ రోజు రైస్ మిల్లర్లు అనుకుంటున్నది ఏమిటంటే ఎన్.టి.ఆర్. మాకు దేవుడు అని. ఎందుకంటే చిన్నప్పటినుంచి యిప్పటివరకూ కనీవినీ ఎరుగని లాభాలు గడచిన సంవత్సరంలో మిల్లర్లకు వచ్చాయి, ఆ లాభాలు ఎక్కడనుంచి వచ్చాయండీ? రైతులకు గిట్టుబాటు ధర యివ్వకపోవడంవల్ల తిరిగి కన్జ్యూమర్ దగ్గర ప్రతీ బస్తాకు 100 రూపాయలు రేటు పెంచడంవల్ల కాదా? అటువంటి మిల్లర్లు రామారావుగారి ప్రభుత్వం పదికాలాలపాటు ఉండాలని వంద దేవుళ్లకు మొక్కుకుంటున్నారు. అవసరమైతే వారికి రేపు సహాయపడడానికి ఏమాత్రం వెనుకాడరని మనవిచేస్తున్నాను.

ఈ విధంగా రైతులను ఒక ప్రక్క, కన్స్యూమర్స్‌ను మరొక ప్రక్క బాధ పెడుతున్నారు. మరి ఇంతకు ముందు ఎన్నికల కంటే ముందు రైతులపై వొలక పోసిన ప్రేమంతా ఏమైంది? ఆవిరై పోయిందా? ఎందుకు ఈ అనవసర సత్యదూరమైన మాటలు చెబుతారు? 82-83 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం 8.5 శాతం దిగుబడి గల చెరుకుకు రు. 130 ఫిక్స్ చేస్తే ప్రభుత్వం రు. 185 ప్లస్ 10గా ఫిక్స్ చేసిందని గవర్నర్ ప్రసంగంలో చెప్పుతున్నారు. ఎన్నికల ప్రణాళికలో తెలుగు దేశం ప్రతి టన్ను చెరకు పైనా ప్రభుత్వానికి రు. 600 పైన ఆదాయం వస్తుంటే రైతులకు ఎంతో అన్యాయం జరిగిందని, రేటు ఎంతో తక్కువగా పడుతున్నారని చెప్పింది. మరి ఈ రోజు ఈ ప్రభుత్వం చెప్పిన రు. 185 ప్లస్ 10 అన్న రేటు మేము మా ప్రభుత్వంలో నిర్ణయించిన దానికంటే తక్కువా అని ప్రశ్నిస్తున్నాను. 83-84లో టన్ను చెరకుకు కేంద్రం రు. 138/- ప్రకటిస్తే ఈ ప్రభుత్వం ఇచ్చినట్లు రు. 50, 60 మా ప్రభుత్వంలో మాత్రం ఇవ్వలేదా? ఇంత కంటే ఎక్కువే ఇచ్చాము. చెరకుకు రేటు నిర్ణయించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది కాదని తప్పించుకున్న ముఖ్యమంత్రి, కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన రేటుపై అవసరమైన విధంగా గిట్టుబాటు ధరను పెంచే అనివాయితీ రాష్ట్ర ప్రభుత్వానికి లేదా. ఆ విషయం ఈ ప్రభుత్వానికి తెలియదా అని నేను ప్రశ్నిస్తున్నాను. రైతుల మీద ఒలకబోసే ప్రేమంతా బూటకం అన్న విషయం తేటతెల్లం అవుతోంది. పోగాకు రైతులు గిట్టుబాటు ధర లేదని శాంతియుతంగా ఊరేగింపులు, సత్యాగ్రహాలు చేస్తే, వారి మీద తుపాకి గుండ్ల వర్షం కురిపించిన ఘనత కూడా ఈ ప్రభుత్వానికే దక్కింది. ఎస్.టి.సి. ద్వారా రెండు కోట్ల రూపాయల విలువయిన పొగాకును కొనిపించినట్లు గవర్నర్ ప్రసంగంలోనే చెప్పారు. రైతులకు ఈ ప్రభుత్వం చేసిందేమిటి? కనీసం ఒక కిలో పొగాకైనా కొన్నారా? 1980 సంవత్సరంలో ఇదే పరిస్థితి వచ్చినప్పుడు, అప్పటి మా ప్రభుత్వం ఏమి చేసిందో చూసి, సామాన్య రైతుల మీద

దయ చూపడం మంచిది. ఈ ప్రభుత్వం సన్నకారు రైతుల పట్ల మేలు కాంక్షించే ప్రభుత్వం మాత్రం కాదని మనవి చేస్తున్నాను.

ఇక లాండ్ రెవెన్యూను తీసివేసామన్నారు. ఎవరి మీద తీసేసారు? పెద్ద రైతుల మీద. 5, 10 ఎకరాల లోపు భూమి శిస్తును మా ప్రభుత్వమే రద్దు చేసింది. నిజంగా ఈ ప్రభుత్వానికి చిన్న రైతుల మీద అభిమానం ఉంటే, ఈ రోజు చిన్న రైతులు కడుతున్న నీటి తీరువ, మిగిలిన సెస్‌లను తీసివేయాలి కానీ ఈ విధంగా లాండ్ రెవెన్యూ రద్దు చేసామని సంతోషపడడం కాదు. సబ్సిడీ బియ్యం విషయంలో 108 కుటుంబాలకు ఈ బియ్యం అందచేస్తున్నట్లుగా చెబుతున్నారు. కానీ ఏ ఒక్క గ్రామంలోనైనా, జిల్లాలో అయినా 60 శాతం ప్రజలకు కూడా కనీసం 25 కిలోలు కాదు, 10, 15 కిలోలు కూడా అందడం లేదు.

ఇక మధ్యాహ్న భోజన పథకాన్ని తీసుకుంటే కొంతమంది దీనిని మిధ్యాహ్న భోజన పథకం అన్నారు. ఏమైనా కానీ తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు ఇంత మంది ఉన్నారు. వారి వారి నియోజకవర్గాలలో ఎన్ని చోట్ల ఈ పథకం సక్రమంగా అమలు జరుగుతోందో చెప్పగలరా? 5 నెలలుగా ఒక్కొక్క విద్యార్థికి వచ్చే 10 పైసల చొప్పున రావలసిన డబ్బు కొన్ని కోట్లు సర్పంచుల ద్వారా చేయించారా? అసలు సర్పంచులు ఎట్లా చేస్తారు? కాంగ్రెస్ పార్టీ ఈ పథకాన్ని అమలు చేయడంలో 14 రోజులు ఆలస్యం చేస్తేనే "బడి పిల్లలకు, చిన్న పిల్లలకూ భోజనం కూడా పెట్టలేని ప్రభుత్వం ఒక ప్రభుత్వమా?" అని అన్నగారు అన్నారు. ఇప్పుడు వారు లేరు. ఉంటే బాగుండేది. మా ప్రభుత్వం 60 లక్షల మందికి ఈ సౌకర్యం కల్పిస్తే, ఇప్పుడు 30 లక్షలు చేసి, కనీసం మూడు లక్షల మందికి కూడా ఈ సౌకర్యం సక్రమంగా లభించడం లేదు. ఈ రకంగా ఉంది ఈ మధ్యాహ్న భోజన పథకం. ఈ రోజు మాటలు కోటలు దాటుతున్నాయి, మోకాలు వాకిలి దాటడం లేదు. ప్రతి గ్రామానికీ డ్రయినేజి, వాటర్ ఫెసిలిటిస్ కల్పిస్తామని చెప్పారు. ముఖ్య మంత్రిగారి భాషలో ఉద్దేశం ఏమిటో కానీ, జల నిక్షేపాలను ఏర్పాటు చేస్తామన్నారు. అంటే ఏమిటో నాకు తెలియదు. జల నిక్షేపాలు కాదు కానీ ఎండమావులు మాత్రం సక్రమంగా ఏర్పాటు చేశారు. 1982లో వేసిన బోర్స్ ఎన్ని, 1983లో వేసిన బోర్స్ ఎన్ని అని నేను అడుగుతున్నాను. 1982లో కంటే 1983లో ఎక్కువ వేశామని చెప్పగలరా? చెప్పలేరు. ఎందుకంటే చేయలేదు కనుక చెప్పలేరు.

ఇక హౌసింగ్ ప్రోగ్రాం : "పంచ పాండవులెందరంటే మంచంకోళ్ల వలే అని రెండు చెప్పి ఒక వేలు చూపాడు" వెనకటికి. ఎన్నికలు అయిన తరువాత ముందు ప్రభుత్వం ఇచ్చిన కార్యక్రమం మేరకు ఈ 5 సంవత్సరాల కాలంలో 20 లక్షల ఇండ్లు కట్టిస్తామన్నారు.

అంటే ఒక్కొక్క సంవత్సరానికి 4 లక్షల ఇళ్లు కట్టించాలి. దాని తరువాత మాకు నెల నెల పదిహేను రోజులలోగా ఈ సంవత్సరానికి 10 వేల ఇళ్లు ఒక్కొక్క జిల్లాకు కట్టిస్తామన్నారు. అంటే 23 జిల్లాల్లో రెండు లక్షల, 30 వేల ఇళ్లు కట్టిస్తామన్నారు, వీటిలో 25 శాతం వెంటనే మొదలు పెట్టి 3 నెలల్లో పూర్తి చేస్తామని, మళ్లీ 25 శాతం ఇంకొక 3 నెలలో, ఆ విధంగా కార్యక్రమం అంతా ఒక్కొక్క జిల్లాలో 10 వేల ఇళ్లు అంటే 2,30,000 ఇళ్లు ఈ సంవత్సరానికి పూర్తిచేస్తామని అన్నారు. అయ్యా: తమరు స్వంత స్టేట్‌మెంట్ల ప్రకారంగా, తమ సాంవత్సరీకం నాడు వేసుకున్న ఎక్స్‌పైజ్‌మెంట్ల ప్రకారంగా తమరు పూర్తి చేయబోతున్న—ఇంకా పూర్తి కాలేదు. దాదాపు పూర్తి కాబోతున్న ఇళ్ల సంఖ్య 56 వేల ఇళ్ళు మట్టుకేనని. అంటే చెప్పేదేమో చాలా ఎక్కువగా ఉంటాయి. కానీ పెర్‌ఫార్మెన్సు చూస్తే, నిజంగా చేతలదగ్గరకు వచ్చేసరికి దాదాపు సున్నాఅని మాత్రము నేను మనవి చేయ దలచుకున్నాను.

ఇళ్ల స్థలాల విషయంలో వస్తే ఈ సంవత్సరము లక్ష చిల్లర ఇచ్చామన్నారు. మీకు నిజంగా ఈ ఇళ్ళ స్థలాలు ఇవ్వాలనే ఉద్దేశం ఉందా? నిజామాబాదులోనో, విజయవాడలోనూ, అన్నగారు అడిగిన గంటలోగా ఇళ్ళు స్థలం ఇస్తామనిచెప్పి అన్నారు. మరి హైదరాబాదు వచ్చిన తరువాత మళ్లీ క్లారిఫికేషను ఇచ్చారు, నేను అనలేదు అని చెప్పి. వారికి ఆ ధైర్యం ఉందా? అన్నారని చెప్పి ప్రభుత్వంయొక్క ఇన్ఫర్మేషను డిపార్టుమెంటు వారి టేప్సద్వారా నేను రుజువు చేయగలను. ఈ రోజు వారు అనగలరా ఆ విధంగా ఇస్తాను అని చెప్పి అనలేదని. చెప్పగలరా? ఎందుకండీ లేని పోని ఆశలు కలుగజేసేది ఇళ్ళస్థలాలు ఇస్తామని అంటూ. ఒక్కొక్క జిల్లాలో 10 వేలు ఇళ్ళు ఇస్తామని అంటే మీ అన్నగారు ఇందిమట్టూ కొన్ని వందల మంది, వేలమంది ఆడపడచులు వస్తే ఇళ్ళ స్థలాలు కావాలని చెప్పి, వారి మీద లాఠీ చార్జ్ చేయించిన ఘనత వీరికే దక్కింది. రాత్రి 8 గంటలనుంచి ప్రొద్దున 8 వరకు తమ దర్శనంకోసం వేచి వుంటే, తెల్లారి కనీసం బాత్ రూమ్‌లకు పోవాలన్నా స్థలం లేక బాధలు పడుతుంటే వారి మీద కాళ్లు విరిగే లాగ లాఠీ చార్జ్ చేయించిన ది వాస్తవం కాదా? ఎందుకు పెద్దమాటలు చెప్పాలి? వారియొక్క ఆసలు దీర్చుకోవడం కోసం, అసలు మీరు చెబితేనే ఇళ్ళు వస్తాయని చెప్పి, వస్తే అది చేయలేక లాఠీ చార్జ్ చేయడం ఎందుకని అడుగుతున్నాను.

మరి యువకుల పరిస్థితి వస్తే, యువకులను బాగా ఎక్కువగా ఎన్నికలకంటే ముందే ఉత్తేజపరచిన ఘనత వారికే దక్కింది. ప్రతి యొక్క నిరుద్యోగి కూడా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మాకు ఉద్యోగం వస్తుందని అను కున్నారు తప్పకుండా ఏదో ఒక ఉద్యోగం చేస్తాను అని అనుకున్నారు. మరి ఈ

రోజున నేను అడుగుతున్నాను. 1982 వ సంవత్సరములో ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజీల ద్వారా తీసుకున్న ఫిగర్స్ ప్రకారం, ఈ రోజు 1983 వ సంవత్సరంలో తీసుకున్న ఫిగర్స్‌లో కేవలం 50 శాతం మించకుండా ఉద్యోగాలు ఇవ్వలేకపోయారు. కనీసం మేము ఇచ్చినన్ని ఉద్యోగాలు కూడా వీరు ఇవ్వలేకపోయారు. మేము చేసిన మేరకు పనులు చేయలేకపోతే మా కంటే గొప్పలు చెప్పి ఆశలు కల్పించవలసిన అవసరం ఏముంది? వచ్చిన 2,3 నెలలకు మంగళగిరి టైర్ల ఫాక్టరీ తెలుగు జాతికి అంకితము అన్నారు. అది ఎక్కడ ఆకాశంలో ఉందేమో మాకు అయితే కనపడటం లేదు. అల్లావుద్దీన్ అద్భుత దీపంలా తెస్తాడేమో ఒక ఫాక్టరీ. గోదావరి ఎరువుల కర్మాగారం, నాగార్జున ఎరువుల కర్మాగారం గురించి ఏమిటి? తమరు చేయలేదు అన్నారు, మరి మీరు వచ్చి 18 నెలలు అయింది, 5 సంవత్సరాల టెన్యూర్‌లో 1 సంవత్సరం అయిపోయింది. ఉన్న సమయం తక్కువ. అన్నగారు ఇక్కడ లేరు. ఉంటే బాగానే ఉండేది. ఈ సభ ద్వారా వారికి నేను మనవి చేసేది ఏమంటే ఇకనైనా కళ్ళు తెరచుకోమని చెప్పి మీ అన్న గారికి, తెలుగుదేశ ప్రభుత్వానికి కూడా మనవి చేస్తున్నాను.

యువశక్తి, విముక్తి, దీప అనే మూడు కార్యక్రమాలు చేపట్టారు. ఎక్కడ ఈ దీప? సినిమానటి దీపనా? ఎవరికి విముక్తి? పైరవీ కారలకు విముక్తా? ఇది నిజంగా మాకయితే అర్థం కాలేదు. వీటివల్ల ఎంతమంది మేలు పొందారు? గ్రామోదయ పథకం కేంద్ర ప్రభుత్వ పథకం అయితే, శ్రీమతి ఇందిరాగాంధీ పథకం అయితే, ఈ రాష్ట్రంలో కనీసము ఈ సంవత్సరం 30 వేల మంది నిరుద్యోగులైన యువకులకు రూ. 25,000 మించని విధంగా రుణాలు ఇస్తే, ఆ రుణాలలో 4వ భాగం అంటే రూ. 6,250 లు సబ్సిడీ ఇచ్చే విధంగా ఏర్పాటుచేస్తే బ్యాంకులద్వారా తమరు ఏ విధంగా ఈ స్కీముకు వాడుకున్నారు? సిగ్గులేక, వాడుకోలేక ఈ స్కీము విముక్తి పేరులతో ఈ స్కీము అంతా మా స్కీము అని అనౌన్సు చేసుకొని, ఈ గ్రామోదయ పథకం మీదా లేక కేంద్ర ప్రభుత్వానిదా అని అడిగితే, కేంద్ర ప్రభుత్వం ఫైనాన్స్ చేస్తున్న పథకమని తెలిసింది.

We are not bothered about whether it is Central Government or State Government scheme. I should benefit the people.

ఎవరికండి మీరు చేస్తున్నది? ప్రతి జిల్లాలలోనూ మీ పార్టీకి సంబంధించిన ఇద్దరు ఎమ్.ఎల్.ఏలను తీసుకుని ఒక కమిటీ వేసుకున్నారా? ఈ ఎమ్. ఎల్. ఏ నా అండి ప్రతి గ్రామంలో ఎవరు డిజర్వింగు, ఎవరు కాదు అని తేల్చేది. నా స్వంత నియోజక వర్గంలో జరిగిన ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ తుఫాను ఈ గాలిలో నా పైన 14 వేల వోట్లతో ఓడి పోయినతను ఓడిపోయిన శాసన సభ్యుడు అతను

ఇచ్చిన లిస్ట్ యాజ్ టీజ్‌గా యాక్సెప్ట్ చేసారు. ఇద్దరు గల ఎమ్. ఎల్. ఏలు ఉన్న కమిటీ అయితే అక్కడే ఓడిపోయిన ఎమ్. ఎల్. ఏ పంపించిన ఈ స్కీమ్ ఇవ్వవలసి వస్తే నిజంగా ఎవరికి ఇది ఉద్దేశించబడిందో, వారికి మేలు కలగకపోతే ఈ స్కీము పెట్టవలసిన అవసరం లేదు దీని వల్ల లాభం లేదు. తెలుగు దేశ కార్యకర్తలు ఇంకొక వ్యాపారం ఉంటే ఆ వ్యాపారం అభివృద్ధి చేసుకోవడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. నలుగురు ఉద్యోగంలో ఉంటే 5వ వాడికి ఈ రు. 25,000 లు స్కీము వాడుకునే ప్రకటనలు జరుగుతున్నాయి. ఈ విధంగా కేవలం దీనిని మీ అబ్బ ముల్లె అనా, లేక మీ తాత సొమ్ము అనా బోలా బోలీగా డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. సొమ్ము ఎవరిది? సొమ్ము కేంద్ర ప్రభుత్వానిది. సోకు ఎవడిది? రాష్ట్ర ప్రభుత్వానిది. సొమ్ము ఒకడిది. సోకు ఇంకొకడిది. ఈ రోజు ఎవరైనా మీరు చెప్పగలుగుతారా మీకు నిజంగా సిగ్గు ఉంటే ఈ దేశంలోని మొత్తం నిరుద్యోగుల సమస్యలను దృష్టిలో వుంచుకుని ఇచ్చిన స్కీము అని చెప్పి ఎక్కడైనా, ఒక్కసారైనా మీరు అనుకోగలరా? ఒక్కరైనా ప్రజల ముందు ఒప్పుకోగలారా? నిజంగా ఎవరికైతే సంఘంలో, సమాజంలో ఎవరికైతే రావలసివుందో వారికి రావడంలేదని అంటున్నాను.

శ్రీ ఎమ్. కిషన్‌రావు : గవర్నరుగారి అడ్రసు గురించి ప్రసంగం చేస్తూ, ఎవరినుద్దేశించి చెప్పాలి? అధ్యక్షా : మీ వైపు చూసా లేక సభ్యులనుద్దేశించా? తరువాత అబ్బగాడి ముల్లె, తాతగాడి సొమ్ము, సిగ్గు లాంటి పదాలు, సభ్యులను దెబ్బ గొట్టే విధంగా ఉన్నాయి. ఇది పార్లమెంటరీ మాటలేనా? అది మీరు గమనించాలి.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి : అబ్బగాడి ముల్లె, తాతగాడి సొమ్ము అనే మాటలు ముఖ్యంగా దయచేసి రామారావుగారే ముందుగా ఈ సభలో ప్రవేశపెట్టారని. ఇవి పార్లమెంటరీ వర్డ్సని గుర్తుంచుకోవాలని చెప్పి మనవిచేస్తున్నాను, అధ్యక్షా తెలుగు గంగ విషయంలో ఈ రోజున ఇక్కడి పరిస్థితి ప్రకారం చూస్తే నిజంగా సిగ్గు పడవలసిన అవసరం వుంది. ఈ పరిస్థితులలో మనం ప్రజా ప్రతినిధులుగా ఒక ప్రాంతంలో వారికి కావలసిన మినిమమ్ నెసిసిటీస్ లైట్, వాటర్ మరియు ఎంప్లాయిమెంట్ చేయవలసినంతగా ప్రొవైడ్ చేయడం లేదని మనవిచేస్తున్నాను. ఈ రోజున అక్కడ పోలీసు కాల్పులకు గురై అమాయకులైన ఇద్దరు బాలురు మరణించితే సిగ్గు పడవలసింది మనందరం. దాదాపు రెండు, రెండున్నర సంవత్సరాల క్రితం అంజయ్యగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఆల్ పార్టీ అగ్రిమెంట్ జరిగింది. దాని ప్రకారం తు.చ. తప్పకుండా కార్యక్రమాలు తీసుకుని వుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఎక్కడైతే నీటి యొక్క అవసరం ఎక్కువగా వుందో, (రాయలసీమ కానీ, తెలంగాణా కానీ) అక్కడ ఇవ్వాలని ఆల్ పార్టీ అగ్రిమెంట్

పెదరింది. దాని ప్రకారం ప్రణాళిక రూపొందించుకుని వుంటే, నిన్నటి రోజున ఈ ఇద్దరు బాలురు మరణించి వుండే వారు కారు. ఈ రోజు సాయంత్రం ముఖ్యమంత్రి గారు అపోజిషన్ లీడర్స్ అందరిని పిలిచారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు వుంది మన పని. ఇదే ఇంతకు ముందు ఎందుకు చేయలేదు? వారి యొక్క అవసరం వుందని చెప్పి మొత్తుకున్నా కూడా ఎందుకు ఖాతరు చేయలేదు? మాటి మాటికి వాయిదా వేసి, కడపలో జిల్లా పరిషత్ మీటింగ్‌లో ఈ విషయం అడిగితే ఇక్కడ కాదు ఫోరమ్ ఉన్నారు. మరెక్కడండి ఫోరమ్? హైద్రాబాద్‌లో అడిగితే ఆయనకు తీరికే వుండదు. ఈ రోజున ఆ ఇద్దరు బాలుర ప్రాణాలు పోవడం వల్ల ఆ పాపము, పూర్తిగా ముఖ్యమంత్రి భరించవలసిందే.

మరి ఆడపడుచుల విషయంకు వస్తే విధవలకు పెన్షన్ ఇస్తామన్నారు. పెన్షన్ ఇస్తారని విధవలంతా తాలూకాఫీసుల చుట్టు తిరిగారు. మళ్లీ ఒక ఆర్డరు పోయింది. కేవలం ఒక్కో తాలూకాకు రెండువందల మంది విధవలకే పెన్షన్ అని చెప్పారు. వేల కొద్ది విధవలు మొగుళ్లు లేక వారు ఏడుస్తూ వుంటే, ఈ రోజు తిరిగి 200 మందిని లిమిట్ చేసి, ఆ పరిస్థితులలో ఈ రోజు వారినందరిని తాలూకా ఆఫీసుల చుట్టు తిరిగే పరిస్థితి ఎందుకు తెస్తున్నారని మీద్వారా ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. ఈ మధ్య కొత్తగా ఒక రియలైజేషన్ శ్రీ రామారావుగారికి వచ్చింది. 1983 జనవరి ఎన్నికల్లో వచ్చిన వోట్లు ప్రజల యొక్క తీర్పు. మనకు ఒక కాడర్ అనేది లేదు. ఏదో గాలిపైన వచ్చేసాము, ఆ గాలినే కన్సాలిడేట్ చేసుకోవాలి. కొన్నికొన్ని గ్రామాలలో కొద్దిమంది ముఖ్యమైన వాళ్లకు ఆశ చూపించి, పదవులు ఇచ్చి, వాళ్లను దగ్గర పెట్టుకొని అనుకూలంగా వుండే విధంగా మలచుకోవాలని ప్రభుత్వం చూస్తున్నది. మండలాలు అనేది క్రియేట్ చేయాలంటున్నారు. ఈ మండల్ అని పెట్టి ఆయన ఒక మహా మండలేశ్వరుడు కావాలనుకుంటున్నారు. వీళ్లంతా సామంత రాజులు, దుర్యోధన సార్వభౌముడు.

ఈ విధమైన మండలాలు పెట్టుకోవాలని అశోక్ మెహతా కమిటీ రిపోర్టును చూపించారు. ముఖ్యమంత్రిగారికి అశోక్ మెహతా కమిటీ రిపోర్టును చదివే ఓపిక ఎప్పుడైనా వుందా? చదివి అర్థము చేసుకున్నారా? అశోక్ మెహతా కమిటీ రిపోర్టు ప్రకారం పంచాయతీ రాజ్ సెటప్ అయింది. ఆయన సబ్‌మిట్ చేసిన రిపోర్టు ప్రకారం ఇది ఒక టు టైర్ సిస్టమ్. ఆయన సబ్‌మిషన్ ప్రకారం పూర్తిగా రెండు అంచెల పథకం ఇది. మీ లెక్క ప్రకారం పంచాయతీ రాజ్‌లో. సమితులు, జిల్లా పరిషత్‌లు వుంటాయి. ఇవన్నీ గాక డిస్ట్రిక్ట్ ప్లానింగ్ కమీషన్ కూడ వుంటుంది. ఈ అయిదు అంచెల పథకం చేయాలనే వుద్దేశ్యం మీకు వుంది. అశోక్ మెహతా కమిటీ రిపోర్టు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పుడూ కూడా ఈ పంచాయతీ రాజ్ బాడీని సస్పెండ్ చేయడానికి ముందుకు రాకూడదని కూడా ఒకటి వుంది.

మరి పాటిల్ కమిటీ వ్యవస్థను ఏట్టి పరిస్థితులలోను ఈ పంచాయితీ వ్యవస్థకు అప్పజెప్పకూడదని దానిలో వుంది. ఈ అశోక్ మెహతా కమిటీ రిపోర్టు, మొరార్జీ దేశాయ్ దగ్గరనుంచి కూడా ఏ ఒక్క స్టేట్ గవర్నమెంట్ కూడా ఒప్పుకోలేదు.

హరిజనులకు, గిరిజనులకు రిజర్వేషన్లు ఇచ్చే కార్యక్రమాన్ని పూర్తి ఏమైనా చేయాలని అనుకుంటున్నారా. మీరు ఈ మండలాలు ఏర్పాటు చేయలేరు అని ఖచ్చితంగా చెబుతున్నాను. మీకు చేయాలనే వుద్దేశ్యం లేదు. కాని వున్న వ్యవస్థను ప్రత్యేకంగా నిర్వీర్యం చేసి, సమితి ఏరియాలోని 10 మందికో 20 మందికో కొన్ని ఆశలు కలుగజేసి వారందరికీ కూడ మీ యొక్క పార్టీ కార్యకర్తలుగా తయారు చేసుకోవాలని, ఈ కార్యక్రమం తీసుకున్నారు. కానీ, న్యాయపరంగా మీరు ఈ వ్యవస్థను తీసి వేసే దానికి అవకాశం లేదు.

ఇంతకుముందు చెప్పినట్లుగా కొంతమంది అయినా గ్రామాలలో తమ పార్టీ ప్రపచ పలచుకోవాలనుకొంటున్నారు. ఇప్పుడున్న పెయిర్ ప్రైస్ షాప్ డీలర్స్‌ని పూర్తిగా తీసివేయదలచుకొన్నారు. వారిని పూర్తిగా తీసివేసి సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారా రిక్రూట్‌మెంట్ జరిపి ప్రతి గ్రామములోనో, ప్రతి తాలూకాలోనో వీరికి సంబంధించినవారిని పెయిర్ ప్రైస్ షాప్ డీలర్స్‌గా వేసుకొనడానికి ప్రయత్నం చేస్తున్నారు. గ్రామాధికారుల విషయంలో మానవతా దృక్పథము లేదా? గ్రామాధికారుల వ్యవస్థ బూజుపట్టిన బ్రిటిష్‌కాలపు వ్యవస్థ కాబట్టి తీసివేస్తున్నామన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థలో ౪ అంచెల వ్యవస్థగా తయారు చేస్తున్నారు. అనుకొన్న చోట రేక్ష టేఫిజంగా తయారైనా కూడా బూజు పట్టిన వ్యవస్థ కాదు. ఇప్పుడు అధికారములో వున్నవారు, ఉద్యోగాలలో వున్నవారు ఎప్పుడో ఒక చోట కాంగ్రెసు వారికి అనుకూలముగా వుంటారు కాబట్టి వారందరిని తీసివేయాలనే ఉద్దేశ్యముతో చేస్తున్నారు కాని గ్రామాధికారుల వ్యవస్థను బాగుచేయాలనే ఉద్దేశ్యమే వారికి వుంటే ప్రతిపక్షమువారిని, గ్రామాధికారుల ప్రతినిధులను పిలిచి మాట్లాడి మార్పు చేసే అవకాశం వుండేది, 30 40 వేల మంది గ్రామాధికారులలో గత నెల రోజులనుంచి సగము మంది అయిన 2 పూటలా భోజనము చేయడములేదని చెప్పడం అతిశయోక్తి కాదేమో. బేసిక్ క్వాలిఫికేషన్స్ వున్నవారిని అయినా కనీసము ఆల్టర్‌నేటివ్ వ్యవస్థలో తీసుకొనేదానికి ప్రయత్నంచేసే దానికి వారి ప్రతినిధులతోను, ప్రతిపక్షాలవారితోను మాట్లాడివుంటే బాగుండేది. తెలుగుదేశంపార్టీ ఈ రాష్ట్రములో అధికారములో వుంది అంటే పట్టణాలలో వుండే 20 శాతం ప్రజలలో మాత్రమే అని చెబుతున్నాను. గ్రామాలలో వుండే 80 శాతం ప్రజలలో లేదు. అక్కడ తెలుగుదేశంపార్టీ అధికారములో లేదు. గ్రామస్థుల ఆస్తులు ప్రొటెక్ట్ చేయడానికి ఎవ్వరూ లేరు. ప్రభుత్వ చెట్లను ఎవరైనా గ్రామ ప్రాంతాలలో కొట్టివేస్తూవుంటే కరణము,

మునసబు వారికి కొట్టకుండా ఆపేవారు. కాని ఈనాడు ప్రత్యామ్నాయ వ్యవస్థను క్రియేట్ చేయలేదు. ఇప్పుడు వున్నవారిని అందరిని తీసివేసి వారిపార్టీ మనుష్యులను ఏర్పాటు చేసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. ఫ్యూడల్ వ్యవస్థను ఈ రాష్ట్రములో తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నారు, ఎట్లా కావాలనుకుంటే ఆవిధంగా రూల్స్ మారుతాయి. అధికారంలోకి రావడానికి విశ్వాసరాహిత్య తీర్మానము మూవ్ చేసినపుడు 3/5 మెజారిటీ వుండనక్కర్లేదు. ఒక్క ఓటు మెజారిటీ అయినా చాలు కాని కృష్ణాజిల్లా పరిషత్తు వీరి చేతినుంచి జారిపోతుందనుకొన్నపుడు ఎలక్ట్ అయిన 6 నెలల్లోపలనో కాన్ఫిడెన్స్ మోషన్ మూవ్ చేయడానికి వీలులేదు, కనీసము ఒక సంవత్సరమైనా కావాలని మార్పు చేశారు. ఇంతకంటె రాజకీయ పదుపు వృత్తికి ఎగ్జాంపుల్ వేరే అవసరం లేదు. ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎప్పుడైనా ఎక్కడైనా కాంగ్రెస్‌వారు వాడుకొంటే వారి అబ్బ సొత్తా అనుకొన్న వీరు ఏమి పబ్లిసిటీ, వార్షికోత్సవానికి ఏమి ఖర్చు. ఇంతకుముందు ఎప్పుడైనా కూడ, ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా కూడఅడ్వర్‌టైజ్‌మెంటుకు ఖర్చుపెట్టినదా? ఈ అడ్వర్టయిజ్‌మెంట్‌తో వీరు పరిపాలన సాగించలేరు. జిల్లా పరిషత్తులు 4 ఎక్కువ వున్నంతమాత్రాన పెర్మనెంటుగా అధికారములో వుండాలంటే సాధ్యము కాదు. 1983 లో రాష్ట్రములో 23 జిల్లా పరిషత్తులు మా పార్టీవి. అన్ని వుండి కూడ మమ్ములను రక్షించలేకపోయాయి. ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్స్ వారి పార్టీవారువుంటే పెర్మనెంటుగా అధికారముతో వుంటామనుకొంటే నిజముగా పొరపాటు పడుతున్నారని మనవిచేయకతప్పదు. ఎన్.టి. రామారావుగారిపైన జరిగిన హత్యాప్రయత్నాన్ని మేమంతా ఖండించడం జరిగింది. మానవతా దృక్పధము వున్నవారు ఎవరైనా కూడ ఇటువంటి పరిస్థితిని పూర్తిగా ఖండించవలసిన అవసరం వుంది. కాని ఒక్కటి అబ్జెక్షన్ చెప్పదలచుకొన్నాను. వారు ఎవరో గుంటూరు జిల్లాకు చెందినవారట. కొంత మెంటల్ కేసు అని తరువాత, తరువాత వింటున్నాం. మెంటల్ స్టెబిలిటీ లేని యువకుడు. అంతకు ముందు ఎన్నికలలో పూర్తిగా తెలుగుదేశం పార్టీకి పనిచేసినవారు. ఉద్యోగము కావాలని రెండు సార్లో, నాలుగు సార్లో వారికి రిప్రజెంటేషన్స్ యిచ్చి ఎన్.టి. రామారావుగారి నుంచి సరియైన జవాబు లేక వారిపైన కోపము వచ్చి ఈ విధంగా చేసి వుంటారు, హత్యా ప్రయత్నం చేయాలనుకొంటే ఈ విధంగా చేసి వుండరు ఒక కత్తి కొనుక్కొని వచ్చి వెనుక కూర్చొని ఏదో సమయములో మీద పడి పొడిస్తే వెంటనే ప్రక్కనవున్న ఉపేంద్రగారు 'జై ఇందిరాగాంధి' అని అరిచాడు అన్నారు. ధైర్యము వుంటే ఎంక్వయిరీ పెట్టండి. ఇందిరాగాంధిగారి పేరు వారు వాడారు అని ఋజువు చేయగలిగితే మేము దేనికైనా సిద్ధమే. కేవలం చీప్ పాప్యులారిటీ కోసము చెప్పకూడదు. తరువాత రామారావుగారు టెలివిజన్‌లో మాట్లాడుతున్నపుడు, థంబ్స్ అప్ అడ్వర్టయిజ్‌మెంటు బాగా చేస్తున్నారే అని చాలమంది అనడం జరిగింది. దాని తరువాత కలకత్తా అపోజిషన్ లీడర్స్ కాన్‌క్లేవ్‌కి వెళ్లారు. టెలివిజన్‌లో కొంత

వరకే చూపెంచాడు. తరువాత చేతికి బాండేజి. ఎవరిని మోసం చేయడానికి ఈ గిమ్మిక్స్ అన్ని. ముఖ్యమంత్రిగా వున్నవారు ఇదంతా ప్రైవేటు లైఫ్ అనుకొంటే లాభములేదు. రాష్ట్రం మొత్తంమీద రిఫ్లెక్ట్ చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఈవిధమైన చీప్ గిమ్మిక్స్‌లో ఇన్‌వాల్వ్ అవుతున్నారుఅని సామాన్య పౌరునిగా నా బాధ, యిబ్బంది చెప్పుకోనివ్వండి. ఆత్మగౌరవము వారికొక్కరికే కాదు. మాకు కూడ వుంది. జిల్లాలకు పర్యటనకు పోయినప్పుడు పేదవారి యింటికిపోయి భోజనము చేయడము. ఇది ఏమిటో మాకు అర్థము కాదు. మాటిమాటికి కౌన్సిల్ రద్దు గురించి చాలమంది చెప్పారు. మీరు చెపితే కౌన్సిల్‌ని రద్దు చేయవలసిదేనా? వెస్ట్ బెంగాలు అసెంబ్లీ తీర్మానము పాస్ చేసినది. ఆరోజున ఒప్పుకొన్నది కేంద్ర ప్రభుత్వం. కౌన్సిల్‌న్ని రద్దు చేయాలని పంజాబు ప్రభుత్వం నుంచి డిమాండ్ పోతే దానిని ఒప్పుకొన్నారు. కాబట్టి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తీర్మానమును ఎందుకు ఒప్పుకోవ అంటున్నారు. పంజాబు కౌన్సిల్‌ని ఎప్పుడు రద్దు చేశారు?

The Punjab Council was dissolved when the State of Punjab was divided into Punjab and Haryana-when these two States became smaller States. In their due judgment the Central Government and the Parliament felt that there is no more need for a Council of Upper House there.

ఆ రోజున వున్న పరిస్థితులనుబట్టి వెస్ట్ బెంగాలులో ఆ రోజున చేయడం జరిగింది. బీహారులోనో, యు.పి.లోనో యునానిమస్‌గా డిసాల్వ్ చేయాలన్నప్పటికి చేయలేదు. కౌన్సిల్‌ని రద్దు చేయకపోతే 6 కోట్ల ఆంధ్రుల ఆత్మాభిమానము దెబ్బ తింటుంది అంటున్నారు. 6 కోట్ల ఆంధ్రుల ఆత్మాభిమానమని రామారావుగారు చెబుతున్నారు. శ్రీమతి ఇందిరాగాంధిగారు దేశములోని 70 కోట్ల ప్రజల ప్రతినిధి అని ఎన్నడూ చెప్పుకోలేదే. వీరు అధికారములో ఎంత కాలమునుంచి వున్నారు? ఆమె అధికారములో ఎంత కాలమునుంచి వున్నారు? 47 పర్సెంటు ఓట్లు వారికి వచ్చి వుండవచ్చును. మాకు కూడ 33 శాతము ఓట్లు వచ్చాయి. మాకు కూడ రిప్రజెంటేటివ్ కారెక్టర్ ఈ రాష్ట్రములో వుంది. ప్రధాన ప్రతిపక్షముగా వున్నాము అనేది గుర్తుంచుకొని మాటిమాటికి 6 కోట్ల ఆత్మాభిమానానికి వారొక్కరే బాడీ గార్డ్ అనుకొంటే పొరపాటు అని మనవిచేస్తున్నాను. శాంతిభద్రతల విషయం. హరిజనులు, గిరిజనులు, మైనారిటీ వర్గాల ప్రజల పైన గడిచిన ఒక సంవత్సరం రెండు నెలల కాలములో జరిగినన్ని అత్యాచారాలు అంతకుముందెప్పుడూ జరగలేదని మనవి చేస్తున్నాను. పదిరికుప్పం నుంచి మొదలుపెట్టి చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు ప్రతి చోట కూడ ఎట్రాసిటీస్ పెచ్రేగిపోతున్నాయి. హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలు ప్రజలు తెలుగుదేశం పార్టీకి శత్రువులనుకొని కొట్టడం, కేసులు బనా

యించడం జరుగుతున్నది. దోపిడీలు, దొంగతనాలు, ఆడపడుచులు అర్ధరాత్రిపూట ఒంటరిగా ఏడు వారాల నగలు వేసుకొని బజారులో నడిచి వెళ్లే రోజు రావాలి. ఆ రోజుకోసము నేను ప్రభుత్వములోకి వస్తున్నాను అన్నారు. ప్రజా వెల్లువతో వచ్చి నాను అని చెప్పిన రామారావుగారి పరిస్థితి ఏమిటి? ఒకసారి కళ్లు తెరిచి చూడండి. ఈ కొన్నేళ్ళలో వారి పుణ్యకాలము గడిచిపోయింది. పుణ్యకాలము అట్టే లేదు. వారు ప్రతిపక్షములో వున్నట్లు, మేము రూలింగ్ పార్టీలో వున్నట్లు ఇంకా వారు ఊహిస్తున్నారు. వారు రూలింగ్ పార్టీగా వచ్చినట్లుగా గుర్తించినట్లు లేదు. ఆ గుర్తింపు వచ్చేలోపల పోతారు. మహానాడు, హిమాయత్‌నగర్, మాటూరు బైఎలక్షన్స్‌కి కలెక్ట్ చేసిన చందాలమీద ఎంక్వయిరీ చేయడానికి వారు సిద్ధపడతారా? విజయవాడలో జరిగిన మా పార్టీ సమావేశానికి 60 లక్షలు కలెక్ట్ చేశామన్నారు. మాకు ఎవరు యిస్తారు? యిచ్చే వారిని చూపించండి. అధికారములో వుంటే డబ్బు వచ్చే దానికి అవకాశం వుంటుంది. మహానాడుకు మా తమ్మునికి సంబంధించిన థియేటర్స్ నుంచి కూడ చందాలు వసూలు చేసేరు. ఆర్.డి.ఓ లను, జాయింట్ కలెక్టర్స్‌ని పంపించి వసూలు చేసేది బాగుంటుంది. మేము ఏదో కష్టపడి మాపార్టీకి సంబంధించినవారినుంచి, నాలాంటి వారం చందాలు వేసుకొని కాన్ఫరెన్స్ జరుపుకొంటే 60 లక్షలు వసూలు చేశామన్నారు. దీనిపైన ఎంక్వయిరీ చేయించడానికి సిద్ధముగా వున్నారా? మార్టూరు బై ఎలక్షన్‌కి ఎంత డబ్బు వసూలు చేశారు? ఎంత ఖర్చు పెట్టారు. మిగతా డబ్బు ఎవరి జేబులోకి పోయింది? మేము ఋజువు చేయటానికి సిద్ధముగా వున్నాము. వారి చుట్టూ వున్న సంబంధీకులే చేశారు. నేను ఏమాత్రము కరప్షన్‌లోకి దిగలేదు అన్నారు ముఖ్యమంత్రిగారు. "నేను సొంతముగా ముట్టేది కదా కరప్షన్ అన్నారు. ఆయన కొడుకులు, అల్లుళ్ల డబ్బు తీసుకొని వారు పనులు చేయిస్తుంటే అది కరప్షన్ కాదని ఏ బైబిల్‌లోనో భారతములోనో వ్రాసినట్లు ఒక గ్రంథాన్ని వ్రాసేసేరు. కడప జిల్లా జిప్ ఆపరేటర్స్‌కి సంబంధించిన ఆరోపణల మీద విచారణకు హౌస్ కమిటీని వేయడానికి ముందు ఒప్పుకొన్నారు. తరువాత వేయకుండా వెనుకకు పోవలసిన అవసరం ఏమి వచ్చింది?

**Mr. Speaker :** On that day, I told everything to the House Because you said 50 : 50, I said no. That is not the way.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి : ఆ రోజున మీరు ఒప్పుకొని తరువాత ముఖ్యమంత్రిగారితో మాట్లాడినతరువాత ఎందుకు వెనక్కు పోవలసివచ్చింది? ముఖ్యమంత్రిగారికి పూర్తిగా ఈ ఎలిగేషన్స్ గురించి తెలుసు. ఏదో కుంటి సాకు చెప్పి వెనక్కు పోయారు కాని వేరే ఏదీ కారణము కాదని మరొకసారి చాలెంజి చేస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి : అధ్యక్షా, మాజీ పరిపాలకులకు కాస్త ఈర్ష్య, అసూయ ద్వేషమే గాకుండా యింత కాలం 30 సంవత్సరాలు రాజ్యం చేసిన తరువాత ఒక్క సంవత్సరం చేయలేకపోతే యింత బాధ యింత వ్యధ కల్గుతున్నది. 3-00 P M.

డాక్టరు వై. ఎస్. రాజశేఖరరెడ్డి : అందులో తమరు కూడ వున్నారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి : నన్ను ఆరునెలలు మీరు వుంచారా? నాబోటి వారికి దానిలో స్థానమే లేదుగదా. నేను ఢిల్లీకి పరుగెత్తలేకపోతిని, విమానాలు ఎక్కలేకపోతిని, అక్కడ ముడుపులు చెల్లించలేకపోతిని, అందువల్ల 6 నెలల్లో హస్తవాసి బాగా లేదని యింటికి పంపించి వేశారు.

డాక్టరు వై. ఎస్. రాజశేఖరరెడ్డి : ఇప్పుడు మాత్రము హస్తవాసి బాగానే వుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి : ఇప్పుడు యీ ప్రభుత్వానికి హస్తవాసి బాగానే వుంది, 5 ఏండ్లు వుంటారు, ఎలా చేద్దాము, ఏ విధంగా తోస్తామా, మరి జనంలో ఏమో దినదినం రామారావు గారి పేరు పెరిగిపోతున్నది, ఆయన తారా స్థాయిని అందుకుంటున్నారు, బై ఎలక్షన్సు అన్నిందిలోను ఒకటి తప్ప రామారావు గారి పార్టీకి లేక తెలుగు దేశం పార్టీకి వచ్చినవి, రేపు పార్లమెంటు ఎలక్షన్సులో ప్రజలందరు కూడ రామారావు గారి వైపు మ్రొగ్గేటట్లు వున్నారని, ఎట్లా చేద్దామా అని ఆలోచిస్తున్నారు.

శ్రీ ఎ. మదన్‌మోహన్ : శ్రీనివాసులురెడ్డి గారి విషయములో అందరికి గౌరవం వుంది. అందరి మనస్సుల్లో వున్న గౌరవాన్ని దిగజారుస్తున్నారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి : పార్లమెంటు ఎన్నికల్లో వారికి మెజారిటీ రాకపోతే వుండేవి రెండు మార్గాలు. ఒకటి, రామారావు పార్టీ అధికారములో వున్న యీ శాసనసభను రద్దు చేయాలనే కోరిక, అది వీలు కాకపోతే ఏదో విధంగా త్రోసి వేసి, ఆందోళన చేసి అన్ని సెషన్సును రెచ్చగొట్టి త్రోసివేయడం లేకపోతే హత్యకైనా పాల్పడడం వరకు పరిస్థితి వచ్చిందంటే ఘోరమైనటువంటి విషయము. నిజంగా ఒక వ్యక్తి ఆయనను హత్య చేయడానికి పూనుకున్నాడంటే దీని వెనుకాల ఏ ఏ వ్యక్తుల హస్తం వుంది, ఏ ఏ రాజకీయవాదుల హస్తం వుంది? ఆయన పార్టీకి చెందినవారే ఆయనను హత్య చేయడానికి ప్రయత్నించారని రాజశేఖరరెడ్డిగారు అన్నదానితో నేను ఏకీభవించలేను. ఎవరి ప్రోత్సాహం లేకుండా యింత పచ్చిగా వచ్చి, చేయి అడ్డం పెట్టకపోతే పొట్టలో దిగి వుండేది, ఆయన హత్య గావింపబడి

వుండేవాము. ఆయన హత్య జరిగితే యీ ప్రభుత్వం వుండదు. ఆ వ్యక్తి మీదనే ఆధారపడి వుంది గాబట్టి ఆ వ్యక్తి పోవాలని కోరుకోవడం న్యాయం కాదు. అది ఎవరు చేసినా క్షమార్హం కాదు. ప్రతి పార్టీ ఖండించి తీరాలి. ఆయన చేతికి కావలసినన్ని కట్లు పడినవి.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి : వెరీ సారీ ఫర్ యింటరప్షన్. అది మాకు తెలియదు గాబట్టి తెలియజేయడానికి న్యాయ విచారణ చేయించుమని కోరుతున్నాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి : ఏ పరిస్థితులలోను కూడా రామారావుగారిని కాపాడుకోవలసిన బాధ్యత అన్ని పార్టీల మీద వుంది రాక రాక ఒక్కసారి ప్రతిపక్షము అధికారములోకి వచ్చినందువల్ల సహించక కుట్ర పన్ని హత్య చేయడానికి ప్రయత్నం చేస్తే ప్రజానీకం హర్షించలేదు, ఆనందించలేదు, ఏ పరిస్థితులలోను అందరం కలసికట్టుగా మన ముఖ్యమంత్రిని కాపాడుకోవాలనేది మరిచిపోకూడదు. ఇందాక నుండి మాట్లాడిన కొంత మంది వ్యక్తులు మీ ముఖ్యమంత్రి అంటున్నారు. కనీసం మన ముఖ్యమంత్రిగారు అనడాన్ని హర్షించలేకపోతున్నారు, ఆ భాషను వారు వాడడానికి ఒప్పుకోవడం లేదు.

డాక్టరు వై. ఎస్. రాజశేఖరరెడ్డి : ఛీ ఛీ.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి : రాజశేఖరరెడ్డిగారు ఛీ ఛీ అంటున్నారు. వారు కేవలం మాకే కాదు మనందరికి కూడ ముఖ్యమంత్రి అనే విషయం మరిచిపోకూడదు. అలా అనుకుంటే ప్రజాస్వామ్యమే లేదు. కేవలం ఒక పార్టీకి ముఖ్యమంత్రి కాదు. అన్ని పార్టీలకు ఆయన ముఖ్యమంత్రి. రాజశేఖరరెడ్డిగారు లెజిస్లేటివ్ కౌన్సిల్ విషయం చెప్పారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ అనేది వుండాలా లేదా అనేది

It is the prerogative of the Legislative Assembly to create Council or abolish Council.

మన నెత్తిన ఒక కౌన్సిల్ వుండదమా లేదా అనేది నిర్ణయించవలసింది శాసనసభ.

**Sri A. Madan Mohan : I would only correct the Minister to say that it is the prerogative of the Legislative Assembly either to create or abolish. It is not correct in as much as it should have the approval of the Parliament.**

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి : నేను కాదన లేదు. కాని ఆ రోజు నీలం సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు కౌన్సిల్ కావాలని ఈ శాసనసభ కోరితే పార్లమెంట్ ఆమోదించింది, ఈనాడు ఎందుకు అమోదించలేకపోతున్నదని అడుగు

తున్నాను. ఆరు కోట్ల ప్రజానీకము నేరుగా ఎన్నుకున్న శాసనసభ తీర్మానం చేస్తే దానిని పార్లమెంటు వరకు కూడ తీసుకురాకుండా, ప్రవేశపెట్టకుండా కేవలం లా మినిస్ట్రీ నుండి ఒక జాబుతో ఎగ్జిక్యూటివ్ ఆర్డరు కూడా కాదు-ముఖ్యమంత్రి గారికి తెలియజేశారు, యీ కౌన్సిల్‌ను రద్దు చేయడానికి వీలు లేదన్నారు, ఎవరు యిచ్చారు యీ అధికారము? రాజశేఖరరెడ్డిగారి లాగా ఎవడబ్బ సొమ్ము అని నేను అనదలచు కోలేదు, ఆ భాష నాకు చేతకాదు. ఇది అధికార దుర్వినియోగం కాదా అని అడుగు తున్నాను. ప్రజాస్వామ్య బద్ధంగా 6 కోట్ల మంది ఎన్నుకున్న శాసనసభ మాకు వద్దు బాబోయ్, యీ కౌన్సిల్ వుండడానికి వీలు లేదంటే మీరు వుంచుకోవలసిందే అని నిర్ణయం చేసి ఒక జాబు రూపములో తెలపడం అంటే ఎంతవరకు ప్రజాస్వామ్య బద్ధంగా వుంది? ప్రెసిడెంటు వుందిగదా, బెంగాల్‌లో రద్దు చేశారు, ఎందుకు ఆ ప్రెసిడెంటు కాదన్నారు? ఇది న్యాయమైన విషయం కాదని మనవి చేస్తున్నాను. భారత దేశములో ఏ రాష్ట్రములో లేనటువంటిది రెండు రూపాయలకు కిలో బియ్యం అమ్ముతున్నాము-108 కోట్లు ఖర్చు అయినా - అందులో నాన్ ప్లాను నుండి, చిన్న విషయం కాదు. దానిని హర్షించకపోగా ఎక్కడో ఒకటి రెండు చోట్ల చిన్న అవక తవకలు జరిగినంతమాత్రానా యీ పథకము విఫలం అయిందంటే న్యాయం కాదు. ఈ పథకం బ్రహ్మాండంగా జరుగుతున్నది. పేదలు యింకా ఆకర్షించబడినారు. కే.జి. రెండు రూపాయలకు అమ్మించిన తరువాత తెలుగు దేశము పార్టీ వైపు అన్ని సెక్షన్సువారు బలహీనవర్గాలవారు ఆకర్షింపబడుతున్నారని మనవిచేస్తున్నాను.

ఇక మధ్యాహ్న భోజన పథకము. ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిదని చెబుతున్నారు. రామారావు గారు నేను అధికారములోకి వస్తే మధ్యాహ్న భోజనం పెడుతానని నినాదం యిచ్చిన తరువాత వారు భయపడి పెట్టక తప్పలేదు అనాడు. పెట్టింది నెల రోజులు, ఎన్నికలు రెండు నెలల్లో రాబోతున్నా యనుకున్నప్పుడు ప్రారంభించారు. ఆ రెండు నెలలు కాంగ్రెస్ భరించింది. తరువాత తెలుగు దేశము ప్రభుత్వం భరిస్తూ వుంది యీనాడు, కొనసాగిస్తూ వుంది. ఎక్కడైనా ఒకటి రెండు చోట్ల అవకతవకలు వుంటే బ్రహ్మాండంగా చిత్రించడం న్యాయం కాదు. ఇంత విస్తృతమైనటువంటి పథకం అమలు జరుగుతున్నప్పుడు కొన్ని లోపాలు వుండకపోవడానికి ఆస్కారం లేదు. ఏ పార్టీ అధికారములో వున్నా యిన్ని గ్రామాల్లో ఒక్కసారి భోజనం పెడుతున్నప్పుడు కొన్ని చోట్ల అవకతవకలు జరగడం సహజమైనటువంటి విషయము. మొత్తం మీద స్కీం బాగా జరుగుతున్నది ఇక టీచర్సు పోస్టులు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత యిన్ని వేల పోస్టులు ఒక్క సంవత్సరములో మంజూరు చేసినటువంటి సంఘటన ఎప్పుడూ లేదు. విద్యాభివృద్ధికి ముఖ్యంగా ప్రాథమిక విద్యాభివృద్ధికి యిన్ని వేల పోస్టులను లాంగ్వేజి పండిట్సును మంజూరు చేయడం చిన్న విషయం కాదు. అదే విధంగా కాలేజీలను బోలెడు

మంజూరీ చేయడం జరిగింది. రెసిడెన్షియల్ స్కూల్స్‌ను జిల్లాకు రెండు, రెండు. నాలుగు, మంజూరు చేయడం జరిగింది. అది చిన్న విషయం కాదు. 89 బ్యాకు వర్డ్ క్లాస్ హాస్టల్సు ఒక్క సంవత్సరములో మంజూరీ చేయడం జరిగింది.

ఇక హౌసింగు ప్రోగ్రాం బ్రహ్మాండంగా జరుగుతున్నది, నేను స్వయంగా వెళ్లి అనేక జిల్లాల్లో యిండ్ల నిర్మాణ కార్యక్రమమును చూశాను. బ్రహ్మాండంగా జరుగుతున్నది. అయితే మొదట అనుకున్నట్లు యీ సంవత్సరము పది వేల యిండ్లు ఒక్క జిల్లాలో కట్టడం అనేది యథార్థమైనటువంటి విషయం కాదు. ఎందు కంటే ఫైనాన్షియల్ యినిస్టిట్యూషన్సు ముందుకు రావాలి, మనమే పూర్తిగా పెట్టడం లేదు, వారు కూడ వుండాలి. వారు ముందుకు రానందున 22 లక్షల యిండ్లు తయారు చేయవలసి వుంటే లక్షా 40 వేల యిండ్లు తయారు చేయగలుగుతున్నాము. ఏ పరిస్థితులలోను మార్చి ఆఖరులోగా పూర్తి చేయడం జరుగుతుంది యీ సంవత్సరము యిచ్చినటువంటిది. మళ్లీ ఏప్రిల్‌లో యివ్వడానికి 40 కోట్లు ప్రొవైడ్ చేయడం జరిగింది. పై సంవత్సరం యింకా బాగా అమలు జరువడానికి సిద్ధముగా వున్నాము. ఎక్కడికి పోయినా కూడ గృహనిర్మాణ పథకం బ్రహ్మాండంగా జరుగుతున్నదని చెబుతున్నారు. హౌస్‌సైట్స్ విస్తృతంగా యివ్వడం జరుగుతున్నది. ఎక్కువగా కేటాయించడం జరిగింది. రాజశేఖరరెడ్డిగారు రాయలసీమకు యీ ప్రభుత్వం ద్రోహం చేసిందని చెప్పారు. 35 సంవత్సరాలు రాయలసీమకు న్యాయం చేయలేకపోయారని చెబుతున్నాను. మాజీ పాలకులు రాయలసీమను నిర్లక్ష్యం చేశారని మనవి చేస్తున్నాను. నిన్న జరిగిన సంఘటన దాని ప్రతిఫలమే అని మనవి చేస్తున్నాను.

ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాయలసీమకు తెలుగుగంగను యిచ్చింది కదా. ఒరిజినల్ అగ్రిమెంటులో మూడు రాష్ట్రాలు ప్రధానికి సంబంధించి సంతకాలు పెట్టిన సందర్భంలో, ఒరిజినల్ అగ్రిమెంటులో తెలుగుగంగ పథకంలో అండర్ మద్రాసు వాటర్ సప్లయి స్కీములో వారి కంబైండ్ కెనాల్ లేదని మనవిచేస్తున్నాను. ఒకసారి ఆ అగ్రిమెంటు చదవమని కోరుతున్నాను. కంబైండ్ కెనాల్ లేకుండా మద్రాసుకు మాత్రం ఓపెన్ లైన్డ్ కెనాల్‌లో కర్నూలు, కడప జిల్లాల కాల్వలో మద్రాసుకు నీరు తీసుకొనిపోయే యేర్పాటు ఉంది. కాని దీనిని తెలుగు గంగకు మలుచుకొని మద్రాసు వారితో అగ్రిమెంటు చేసుకొన్నప్పుడు ఆఫ్‌టేక్ పాయింటుగా తీసుకొని బ్రహ్మంగారి మఠం దగ్గర చినముక్కపల్లి దగ్గర పెట్టి కడప, కర్నూలు జిల్లాలకు 2 లక్షల 75 వేల యకరములకు నీరు యివ్వడం జరుగుతోంది, చిత్తూరు జిల్లాకు 46,000 యకరములకు నీరు యివ్వడం జరుగుతోంది. మొత్తం 3 లక్షల చిల్లర యకరములకు రాయలసీమకు నీరు యివ్వడం జరుగుతోంది. ఇది క్రొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత, తెలుగు గంగను మలుచుకున్నా,

తర్వాత జరిగింది యీ యేర్పాటు అని మనవి చేస్తున్నాను, అంజయ్యగారు ఆనాడు ప్రతిపక్షాలలో చేసిన అగ్రిమెంటుతో భిన్నంగా పోలేదని మనవిచేస్తున్నాను. ఆనాడు అంజయ్యగారు చెప్పింది లిఫ్ట్ బేంకు కెనాల్ కు, 30 టి.ఎం.సి; రైట్ కెనాల్ కు రాయల సీమకు యిచ్చేదానికి 27.5 టి.ఎం.సి. ఈనాడు 27.5 టి.ఎం.సి. కాదు 297 టి.ఎం.సి. దాకా పోవాలనే ప్రయత్నం జరుగుతోంది ; కడప, కర్నూలు జిల్లాకు అని మనవి చేస్తున్నాను. వెనక్కు పోయినటువంటి ప్రశ్నేలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే తెలుగుగంగ ధైర్యంగా, సాహసంగా తమిళనాడు ప్రభుత్వాన్ని ఒప్పించుకొని అగ్రి మెంటు చేసుకొని కొనసాగుతోందని మనవిచేస్తున్నాను. ఇక శ్రీశైలం రైట్ బేంక్ కెనాల్ ఉంది. దీనిని ఆనాడు కడప జిల్లా దాకా ఆనాటి ప్రభుత్వం యెందుకు పొడిగించ లేకపోయిందని అడుగుతున్నాను ఎందుకు కర్నూలు జిల్లా వరకే పరి మితం చేసింది? ఆ విధంగా కడప జిల్లాకు వాటర్ కమీషన్ యెందుకు పొడిగించ లేకపోయిందని అడుగుతున్నాను. వారు యీనాడు కడప జిల్లాకు అన్యాయం జరిగిం దని అంటున్నారు. ఈ జరిగిన అన్యాయం తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత కాదు. ఆనాడు ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వం కర్నూలు జిల్లా వరకే పరిమితం చేసి, కడప జిల్లాకు పోనీయకుండా యేర్పాటు చేసుకొని 19 టి.ఎం.సి. నీరుతో రూ. 220 లక్షలు ఖర్చుతో మరో 1 లక్ష 90 వేలు దాదాపు 2 లక్షల యకరముల ఆయకట్టుతో ఆ పధకాన్ని తయారు చెసినారు. కడప జిల్లాకు సెంట్రల్ వాటర్ కమీషన్ కాని కేంద్ర ప్రభుత్వం కాని యెందుకు పొడిగించలేదు. ఇప్పుడున్నటువంటి కేంద్ర ప్రభుత్వమే ఆనాడు ఉంది. ఆనాడు మచ్చుకు ఉదాహరణగా మనవిచేస్తు న్నాను. కర్నూలు జిల్లాలో వరదరాజస్వామి ప్రాజెక్టు. ఆ ప్రాజెక్టుకు ఫారెస్ట్ క్లియరెన్స్ కావాలి. కర్నూలు జిల్లా నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారు. ఫారెస్ట్ క్లియరెన్స్ కు ముఖ్యమంత్రిగారిచేత డి.వో. లెటర్స్ ప్రధానికి వ్రాయించడం జరిగింది. మేము కేంద్రప్రభుత్వాన్ని ముకుళిత హస్తాలతో అర్ధిస్తున్నాము. కాని కేంద్ర ప్రభుత్వం వరదరాజస్వామి ప్రాజెక్టుకు యెందుకు ఫారెస్టు క్లియరెన్స్ యివ్వ లేకపోతున్నారు? కేంద్రప్రభుత్వం రాయలసీమకు యెందుకు నిర్లక్ష్యం చేస్తోందని అడుగుతున్నాను. కనుక వరదరాజస్వామి ప్రాజెక్టుకు మీరు ఫారెస్టు క్లియరెన్స్ యిప్పించగల్గితే బాగుంటుందని నేను కాంగ్రెసు వాదులను అర్థిస్తూ ఉన్నాను. 35 సంవత్సరములలో నిర్లక్ష్యం చేయబడింది, ఒక సంవత్సరంలో తల్లక్రిందులు చేయ లేకపోయింది యీ నాటి తెలుగుదేశం ప్రభుత్వం, ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఉద్యో గుల ఏప్రాంతానికి యెంతమంది ఉన్నారని వారికి న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతోనే లెక్కలు తీయమన్నారు. ఆ లెక్కలు తీసిన తర్వాత ప్రతిపక్ష నాయకులతో సంప్ర దిస్తానని నిన్న కౌన్సిల్ లో వారు చెప్పడం జరిగింది. ఇందాక యీ లెఫ్ట్ బ్యాంకు కెనాల్ యిదేదో నినాదం మాత్రమే అన్నారు. ప్రతిపక్ష నాయకులతో సంప్రదించిన మీదట లిఫ్ట్ యిరిగేషను వద్దు అది గ్రేవిటీ ఫ్లోతోనే జరగాలని నిర్ణయం జరిగింది.

అందుపల్లి సెంట్రల్ వాటర్ కమీషన్‌కు గ్రేవిటీ ఫ్లో స్కీమును పంపించాలని నిర్ణయించినాము. హెడ్ రెగ్యులేటరు పెట్టాలని నిర్ణయించినాము. అదేవిధంగా కామన్ కెనాల్ ప్రత్యేకం కావాలని, టెండర్సు కూడా పిలవడం జరిగింది. ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్-2 విషయం వ్యాఖ్యానించినారు. ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్-2 కాకతీయ కెనాల్ 234 కిలోమీటర్సు నుంచి 284 కిలోమీటర్స్‌కు ఒక వస్తు స్టేజ్ ట్రేగాన్ చేయడం జరిగింది. 271 కిలోమీటర్ల వరకు పని ప్రారంభించడం జరిగింది. 271 కిలోమీటర్ల నుంచి 284 కిలోమీటర్ల వరకు టెండర్లు పిలవడం జరిగింది. ఈ నెలలోనే టెండర్లు నిర్ణయం చేయడం జరుగుతోంది. ఇక పోలవరం కూడా సెంట్రల్ వాటర్ కమీషన్‌కు రూ.284 కోట్లతో పంపించినాము. వారు 10 కామెంట్స్ పంపించినారు. 5 కామెంట్స్‌కు రిప్లయి యివ్వడం జరిగింది. ఇంక 5 కామెంట్స్‌కు రిప్లయి కూడా ఒక రెండు నెలల లోపల యిక్కడ నుంచి వెడుతుంది. సెంట్రల్ వాటర్ కమీషన్‌ను మన సెక్రటరీ పోయి వారిని ఒప్పించడానికి ప్రయత్నం జరుగుతుంది. మన అనంతపురం జిల్లాకు సంబంధించి 25,000 ఓపెన్ యిరిగేషన్ వెల్స్ మంజూరు చేయడానికి ఒక స్కీము రాష్ట్ర ప్రభుత్వం పరిశీలనలో ఉంది. ఇక పవర్ యిరిగేషన్‌కు సంబంధించి యే పరిస్థితిలో కూడా 1984-85 దీనికి ప్రాముఖ్యం యివ్వడం జరుగుతుంది. పవర్. యిరిగేషన్ ఉత్పత్తికి సంబంధం అయిన కార్యక్రమాలు కాబట్టి, దేశ ఆర్థికాభ్యున్నతికి అవసరమయిన కార్యక్రమాలు కాబట్టి యిరిగేషన్ అండ్ పవర్‌కు టాప్ ప్రయారిటీ యివ్వాలని నిర్ణయించడం జరిగింది. ఇక మండలాల విషయం చెబుతాను. ఈ మండలాలు

కేవలం పార్టీ శ్రేయస్సు కొరకే లేదు. మా పార్టీ యొక్క మంచి కొరకు భవిష్యత్తు కొరకు పెట్టినటువంటి కార్యక్రమం కాదు. ఇందులో సమితిలు ఉంటాయని రాజశేఖరరెడ్డిగారు అన్నారు. ఇది 4 టైర్, 5 టైర్ పద్ధతి అని వారు అంటున్నారు. యిది 3 టైర్ పద్ధతి. పంచాయతీలు, మండలాలు, జిల్లా పరిషత్తులు ఉంటాయి. జిల్లా ప్లానింగ్ బోర్డు అనేది వేరుగా ఉంటుంది. కాని యీ 3 టైర్ట్ పద్ధతి దీనిని ఎటాచ్ చేయడానికి వీలులేదు. అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉండేటప్పుడు ఈ జిల్లా ప్లానింగ్ బోర్డును యేర్పాటు చేయడానికి పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులు యాక్టులోనే యిన్‌కార్పొరేట్ చేయడం జరిగింది: ఈనాడు కొత్తగా జిల్లా ప్లానింగ్ బోర్డును మేము సృష్టించింది కాదు. పంచాయితీలు పోతాయని దుష్ప్రచారం చేస్తున్నారు; సర్‌పంచ్‌లను రెచ్చగొడుతున్నారు. సర్పంచ్‌లు యెక్కడికీ పోరు, వారి టరమ్ అయిపోయేవరకు ఉంటారని హామీ యిస్తున్నాను, ఇక సమితులు విషయం చెబుతాను. మండల్స్ యేర్పడి మండలాల యెన్నికలు అయ్యేవరకు సమితి అధ్యక్షులు యెక్కడికీ పోరు. రెవెన్యూ మండలాలు యేర్పడుతూ ఉన్నాయి. ఈ మండలాలపై ప్రపోజల్స్ కలెక్టరు దగ్గరనుంచి కాల్‌ఫర్ చేయడం జరిగింది. ఏ

శాసన సభ్యుడయినా కలక్టరు దగ్గరకు పోయి వారి అభిప్రాయాలు వెలిబుచ్చే అవకాశం ఉంది. మీకు తెలియకుండా యిక్కడ చెసేదేమీలేదు. కలక్టర్స్ దగ్గర నుంచి ప్రపోజల్స్ వచ్చిన తర్వాత అవి సక్రమంగా ఉన్నాయా లేదా అనేది రాష్ట్ర ప్రభుత్వం తర్వాత నిర్ణయిస్తుంది. కలక్టరు వారి అభిప్రాయం తీసుకొని తీరాలి. తర్వాత రెవెన్యూ విషయంలో అది పంచాయితీ మండలాలకు అప్పగిస్తారేమోనని భయం వెలిబుచ్చినారు. రెవెన్యూ పంచాయతీ మండలాలకు అప్పగించడం ఉండదు, రెవెన్యూ పంచాయతీ మండలం నుంచి వేరుగా ఉంటుంది, పంచాయతీ రాజ్ మండలి నుంచి వేరుగా ఉంటుంది. పోలీసు స్టేషను వేరుగా ఉంటుంది. అందువల్లే మీ రెవరూ కూడా భయపడవలసిన అవసరం లేదు. రెవెన్యూ, పోలీసు యీ రెండూ కూడా పంచాయతీ మండలి పరిధిలోకి తీసుకువస్తారేమోనని భయపడవలసిన అవసరం లేదు, ఇక స్త్రీలకు సంబంధించి వర్కింగ్ వుమెన్ హాస్టల్స్ యివ్వడం జరిగింది. ఇదే కాదు స్త్రీలకు ప్రాపర్టీ రైట్ కొరకు శాసన సభలో బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. అంతేకాదు మహిళలకు మహిళా యూనివర్శిటీ ప్రారంభించడం జరిగింది. తర్వాత విడోస్‌కు, ఎవరి ఆధారం లేనటువంటి వారికి రూ. 50 లు యివ్వడం చాలా మంచి స్కీమ్. కాని రాజశేఖరెడ్డిగారు యేమన్నారంటె విడోస్‌కు రూ. 50 లు యిచ్చేది తాలూకాకు 200 మందికి యిస్తున్నారన్నారు. తాలూకాకు 200 మందికి యివ్వడం అనేది యిది చిన్న విషయమా అని అడుగుతున్నాను, ఒక సంవత్సరంలోనే అందరికీ ఆ విధంగా మంజూరు చేయాలంటే మన ఆర్థిక పరిస్థితిని కూడా అవగాహన చేసుకోవాలి. అందులో యిప్పుడు యిచ్చింది తృప్తిపడాలి- బహుశ యీ స్కీము యితర రాష్ట్రాలలో ఉందో లేదో చెప్పలేని పరిస్థితి ఉంది. అంతేకాదు స్త్రీలకు 30 పర్సెంటు రిజర్వేషను పద్ధతి యివ్వడం జరిగింది. రేపు మండలాల్లో కూడా స్త్రీలకు ఆ రిజర్వేషను పద్ధతి ఉంటే బాగుంటుందని కూడా పరిశీలనలో ఉంది. మండలాలకు సంబంధించి రిజర్వేషన్స్ ఎస్.సి. ఎస్.టి. లకు ఉంటాయి. బి.సి.కి, కోఆపరేటివ్ మెంబర్స్ మైనారిటీస్‌కు కూడా ఉంటాయి. ఇవన్నీ పరిశీలనలో ఉన్నాయి. స్వయం ఉపాధి పథకాలు అనేకం ప్రారంభించి బాగా జరుగుతోంది. ఉత్సాహకరంగా ఉంది. ఎంటర్‌ప్రెన్యూర్స్ కూడా ముందుకు వస్తున్నారు. నిరుద్యోగులయిన విద్యావంతులు ముందుకు వస్తున్నారు. ఈ స్కీములు సక్రమంగా జరుగుతాయనే నమ్మకం ఉంది. ఇంతకు ముందు చెప్పినాను రైతుకు గిట్టుబాటు ధర ఉండని. కిలో బియ్యం రూ. 2 లకు అమ్మివేస్తే రైతుకు గిట్టుబాటు ధర రాదేమోనని కొంతమంది సందేహం వెలిబుచ్చినా యీ నాడు రైతుకు గిట్టుబాటు ధర ఉంది. మైనారిటీస్‌కు సంబంధించి ఫైనాన్స్ కార్పొరేషనును పెట్టడం జరిగింది. లేండ్ రెవెన్యూ విషయం వాఖ్యానించినారు, ఇది పెద్దవారికే కదా, యిది పేదవారికి కాదు కదా అన్నారు. పెద్ద రైతు యెక్కడ ఉన్నాడు? భూ

సంస్కరణలు వచ్చిన తర్వాత యెవరిని పెద్ద రైతుగా మిగిలించినారు. మధ్య తరగతి రైతులే ఉన్నారు. మధ్య తరగతిరైతాంగానికి లేండ్ రెవన్యూ తీసివేసి నంత మాత్రాన పెద్ద భూస్వాములకు సహాయం చేశారనడం సబబు కాదు. లేండ్ సీలింగ్ యాక్టు వచ్చినప్పుడు పెద్దవారు అందరూ వెళ్ళిపోయారు. మిగిలిన రైతాంగానికి తోడ్పడం తప్పలేదు. రెవెన్యూ తీసివేయడం అంటే రాజశేఖరరెడ్డిగారు ఆర్థికంగా బాగా ఉన్నటువంటివారికి యిది ఒక లెక్కలోని విషయంకాదు. కాని మధ్య తరగతి రైతాంగానికి యిది బ్రహ్మాండమైన వరప్రసాదం. ఇక విలేజ్ ఆఫీసర్స్‌ను తీసివేసినారన్నారు. వీరిని తీసివేసిన తర్వాత సబ్‌స్టిట్యూట్‌ను యెవరిని వేసినారు? అక్కడ జగరవలసిన పని యెట్లా జరగాలని అంటున్నారు. దీనికి ఇంటరింఎరేంజ్‌మెంటు ఒకటి చేయడం జరిగింది. జూనియర్ అసిస్టెంట్స్‌ను సెలెక్ట్ చేసి ఆర్.డి.ఓ., తాలూకా ఆఫీసు నుంచి 5,170 మందిని జూనియర్ అసిస్టెంట్స్‌ను తీసికొని విలేజ్ అసిస్టెంట్స్‌గా పెట్టడం జరుగుతోంది.. ఇది టెంపరరీ ఎరేంజ్‌మెంటు. పర్మనెంటు ఎరేంజ్‌మెంటు జరిగేదాకా యీ టెంపరరీ యేర్పాటు ఉంటుంది. కేపిటేషను ఫీజు రద్దు చేసిన విషయంలో రాజశేఖరరెడ్డిగారు సంతోషపడతారు అనుకుంటున్నాను. 12 సంవత్సరములు వయస్సులోపు విద్యార్థులను ఆర్.టి.సి. బస్సులలో తీసికొని పోవడం బ్రహ్మాండమైన సంతోషం బాలబాలికలలో కల్గించదని మనవిచేస్తున్నాను. టొబాకో గ్రోయర్స్‌కు రు 2 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అదేవిధంగా సుగర్‌కెన్ గ్రోయర్స్‌కు కొన్ని కోట్ల రూపాయలు సహాయం చేయడం జరిగింది. రు. 135 లు కేంద్రం కాని అగ్రికల్చర్ ప్రైస్ కమీషన్ కాని ధర నిర్ణయిస్తే మిగిలినది మీరెందుకు యివ్వకూడదని అడిగితే మాజీ పరిపాలకులు ఒక సంవత్సరం యెన్నికల ముందు మాత్రమే మిగిలినది యిచ్చినారు. రు. 135 లు పోను మిగిలినది ఫ్యాక్టరీల చేత కట్టించినారు. ఇప్పుడు యీ ప్రభుత్వం కట్టడం జరిగింది. నేను ఒకటే ప్రశ్న అడుగుతున్నాను. రు. 135 అగ్రికల్చర్ ప్రైస్ కమీషను నిర్ణయించకపోతే రు. 200 లు తర్వాత నిర్ణయించ కూడదని అడుగుతున్నాను.

కేంద్ర ప్రభుత్వం రు. 135 లు నిర్ణయించి, రు. 60, 70 లు రాష్ట్ర ప్రభుత్వాల నెత్తిన రుద్ది వారిని కట్టుకోమంటే యెంతకాలం కట్టగలరు? ఎంతకాలం యీ రాష్ట్రాలు ఆర్థికంగా సౌష్ఠవంగా ఉంటాయి ఒకసారి ఆలోచించాలి. మనందరం అగ్రికల్చర్ ప్రైస్ కమీషను, కేంద్రంమీద ఒత్తిడి చేసి రు. 185, 200, 225 యెంతయినా వారే నిర్ణయిస్తే యీ సమస్య పరిష్కారం అవుతుంది. రాష్ట్రాలన్నిటినీ యీవిధంగా యెందుకు చిత్రహింస పెట్టాలని అడుగుతున్నాను. 58 సంవత్సరముల నుంచి 55 సంవత్సరముల ఉద్యోగస్థుల రిటైర్‌మెంటు వయస్సు కుదించబడింది. ఎందుచేతనంటే నిరుద్యోగ సమస్యను నివారించడానికి కొత్తవారికి ఉద్యోగ

అవకాశం యివ్వడానికి యిది చేయబడింది కాని ఉన్నవారిని యిబ్బంది పెట్టాలని ఉద్దేశ్యంకాదు. వారికి రావలసినటువంటి సౌకర్యాలు వచ్చేటటువంటి యేర్పాటు జరుగుతోంది. అభివృద్ధి కార్యక్రమాలు జరగడంలేదని అంటున్నారు. 1982-1983 లో అంటే పోయిన ప్రభుత్వం అదికారంలో ఉన్నప్పుడు ప్లాన్ ప్రొవిజన్ రు. 605 కోట్లు. 1983-84 యిప్పుడు జరుగుతున్నటువంటి సంవత్సరానికి ప్లాన్ ప్రొవిజను రు. 874 కోట్లు. రాబోయే సంవత్సరం 1984-85 లో రు. 978.31 లు ప్లాన్ ప్రొవిజను, పెంచుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలు నిరాఘాటంగా సాగిపోవ డానికి అవకాశాన్ని కల్పించడం జరుగుతూ ఉంది. తర్వాత విద్యుచ్ఛక్తి కోత అన్నారు. ఇప్పటికీ విద్యుత్ కోత లేదు. 35 సంవత్సరాల కాలములో చూస్తే, ఎన్ని కోతలు అనుభవించామో ఎవరికి తెలియనిదికాదు. నేనుకూడా అనుభవించాను. తాతారావుగారిని పిలిపించాము. ఏ పరిస్థితిలోనూ రైతులు సఫర్ అవడానికి వీలు లేదు. 25 పర్సెంటు ఇండస్ట్రీస్‌కు కట్ చేసి అయినా రైతాంగానికి అన్ఇంటరప్టెడ్‌గా సప్లయి చేయాలని వారికి చెప్పడం జరిగింది. తాతారావుగారు ఆ ... తీసుకొంటామని వాగ్దానము చేశారు. తప్పకుండా కొద్ది కాలంలోనే దానికి వస్తుందని ఆశిస్తున్నాను. త్రాగు నీటి విషయంలో ఈ ప్రభుత్వము ఏమీ చేయలేదని అన్నారు. ఎప్పుడూ ఏ సంవత్సరములోనూ యివ్వనంత కేటాయింపును 30 కోట్ల వరకు మంచి నీటికి కేటాయించడం జరిగింది. ప్రతి జిల్లాకు కోటి రూపాయలు యిచ్చాము. ఎన్.ఆర్.ఇ.పి. నిధులను ఖర్చు చేయడం లేదని అనటం నిరాధారమని మనవి చేస్తు న్నాను. నేను విన్న జిల్లా పరిషత్తు మీటింగులో రివ్యూ చేశాను. కేంద్ర ప్రభుత్వపు నిధులను జిల్లా స్థాయిలోనూ, సమితి స్థాయిలోను పోటీపడుతూ, ఖర్చు చేస్తున్నాయి. ఎంతో ముందంజ వేస్తున్నాయి.

లా అండ్ ఆర్డరు విషయంచూస్తే డకాయిటీస్ కొంత పెరగడం యథార్థమే. కాని ఎక్కువ భాగము డిటెక్టు చేశారు. కొన్ని తగ్గినవికూడా వున్నాయి. 1982 లో 116 క్లాషెస్, 32 మర్డర్స్ జరిగితే 83లో 101 క్లాషెస్ 28 మర్డర్స్ జరిగాయి. రయటింగ్స్ 82 లో 3582 జరిగితే, 83 లో 3113 మాత్రమే జరిగాయి. కొన్నింటిలో తగ్గాయి, కొన్నిచోట్ల పెరిగి వుండవచ్చు. కాదని అనటంలేదు. కమ్యూనల్ రైట్స్ విషయంలో ఐదు పోలీసు స్టేషన్లను పాత బస్తీలో ఏర్పాటు చేశాము. పాత బస్తీ అభివృద్ధి విషయమై కులీబ్ కుతూబ్ షా డెవలెప్‌మెంట్ అథారిటీస్ ఆ ప్రాంతములో ఏర్పాటు చేశాము. 75 లక్షలు ఇటీవల వారికి యివ్వడం జరిగింది. రజబ్ అలీగారు చల్లపల్లి జమీందారుగారి విషయం గురించి చెప్పారు. ఆ విషయంలో అందరికీ సానుభూతివుంది. కోర్టులో ఆ విషయం సబ్ జూడీస్ కాబట్టి, అందువల్ల దానిని గురించి ఇక్కడ చెప్పడం అంతరాయంగా వుంటుంది.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి : ? అయిపోయింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి : స్టే పోతే వర్దర్ చర్య తీసుకొంటాము. ఇకపోతే, సంజయ విచార్ మంచ్ మిత్రుడు మృత్యుంజయంగారు డిఫెక్షన్ గురించి చెప్పారు. అందరం కలిసి పోటీ చేశాము. అందరం కలిసి పని చేశాము. ఒక రాకరికి తేడా లేకుండా సైకిల్ గుర్తునే పెట్టుకొన్నాం. అందువల్ల అది పెద్ద డిఫెక్షన్ అనుకోను. మిత్రుడు ఉత్సాహంగా చేశాడు. అభినందించాలి. చాలా మంది సభ్యులు ఉత్సాహంగా డిబేట్‌లో పాల్గొన్నారు. సభ్యులు వారి వారి సలహాలిచ్చారు. కన్‌స్ట్రక్టివ్ క్రిటిసిజంతో వారి వారి అమూల్యమైన సలహాలిచ్చారు. వీటి నన్నిటిని ప్రభుత్వము దృష్టిలో పెట్టుకొని ఎంత చేయాలో అంతవరకు చేయగలుగుతుందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Sri A. Madan Mohan : During the debate on the electricity, we have asked the Government to appoint a High level Committee to probe into the whole deficiencies and inefficiency of the Electricity Board functioning and to reconstruct it so that it can cater to the farmers and other consumers.

I have also suggested to take over the entire public distribution system and avoid the middlemen and you can get the benefit of Rs. 128 crores. If the Government is prepared to take our suggestions, we will be able to inform the details.

Mr. Kishen Rao while speaking compared his leader to that of Mussolini. Am I to accept it ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాలుల్‌రెడ్డి : ఎలక్ట్రిసిటీ డెఫిషియన్సీ విషయం తెలియనిది కాదు. తెలిసినదే. తాతారావుగారు, చీఫ్ ఇంజనీర్సు దానిని రెక్టిఫై చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక 2 రూపాయలు కె.జి. బియ్యం పథకం విషయంలో మదన్‌మోహన్‌గారు సూచనలు చేస్తే వాటిని తీసుకుంటాము.

శ్రీ ఏ. మదన్‌మోహన్ : ముఖ్యమంత్రిగారిని ముసోలనీతో కంపేర్ చేయడం జరిగింది. మీరు కూడా మీ నాయకుడు ముసోలని అని ఒప్పుకుంటారా?

శ్రీ ఎం. కిషన్‌రావు : నేను ముసోలిన్‌గాని, స్టాలిన్‌గాని, మహాత్మాగాంధిగాని అంత తక్కువ ఎలక్షన్స్ సమయంలో మా నాయకులు కలుసుకున్నంత మందిని ఆ నాయకులు కలుసుకోలేదని మాత్రమే కంపేర్ చేసాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి : మధ్యాహ్న భోజన పథకానికి డబ్బు రిలీజ్ చేస్తారా అని అడుగుతున్నాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి : రిలీజ్ చేస్తాము.

Mr. Speaker ;- Now, I request the Members to move their amendments to the Motion on address by the Governor.

Sri N. Raghava Reddy : Sir, I beg to move :

Add the following at the end :

' But regrets that no steps have been mentioned for creating a machinery for effective implementation of minimum wages payment to the Agricultural workers in the State."

Add the following at the end ;

"But regrets that no proposals have been mentioned in the Governor's Address to amend the land ceiling Act to authorise the District Collectors to reopen the benami transactions."

Add the following at the end ·

"But regrets that no steps have been mentioned for extending the subsidised rice supply scheme to all the people in the State."

Add the following at the end :

"But regrets that no steps have been mentioned for the Government takeover of the wholesale trade of foodgrains in the Governors Address for effective supply of foodgrains through the Civil Supplies Department."

Add the following at the end :

"But regrets that the Governor's Address does not make any mention about the release of the Second instalment of Houses (Pucca) after September, 1983 under the Weaker Section Housing Programme."

Add the following at the end :

"But regrets that the Governor's Address does not mention anything about the recent power crises in the State and neither the reasons for it."

Add the following at the end :

"But regrets that the Governor's Address does not mention about the reduction of contingency grant to the Panchayati Raj Bodies from 10% to 6% for Education and increasing the salary of contingency staff from Rs. 75/- to Rs. 150/- per month without increasing the grants in this regard."

Add the following at the end :

"But regrets that the Governor's Address does not mention about the Government policy of handing over the Public Sector units to the private capitalists in the name of their losses without taking any steps for making them economically viable."

Add the following at the end :

"But regrets that no steps have been mentioned in the Governor's Address to curb dacoity in the State and to end the partisan attitude of some of the police in the State."

Mr. Speaker : The amendments moved.

Sri M. Omkar : Sir. I beg to move :

"But regrets to state that the Governor's Address has failed to mention the following :–

(1) A great crisis in the Administration and a sort of non-cooperation between the officers and the Ministers are prevailing;

(2) The great deadlock and stagnation in the execution of developmental works and impediment of State growth:

(3) Law and order is fast deteriorating:

(4) Except for paddy and sugar cane no remunerative price is available fcr any other agricultural produce and their prices are steeply falling down.

(5) The prices for all essential commodities arc hiking up;

(6) No steps for effective implementation of land reforms;

(7) Corruption at lower level is rampant;

(8) Actue scarcity of power is causing irreparable loss to agriculture and industry:

(9) And consequent to all the said factors, a great discontentment is prevailing among all sections of people".

Mr. Speaker : The amendments moved.

Mr. Speaker : Now I will put the amendments to vote :

The question is :

Add the following at the end end :

"But regrets that no steps have been mentioned for creating a machinery for effective implementation of minimum wages payment to the Agricultural Workers in the State."

Add the following at the end :

"But regrets that no proposals have been mentioned in the Governor's Address to amend the land ceiling Act to authorise the District Collectors to reopen the benami transactions."

Add the following at the end :

"But regrets that no steps have been mentioned for extending the subsidised rice supply scheme to all the people in the State."

Add the following at the end :

"But regrets that no steps have been mentioned for the Government takeover of the wholesale trade of foodgrains in the Governors Address for effective supply of foodgrains through the Civil Supplies Department."

Add the following at the end :

"But regrets that the Governor's Address does not make any mention about the release of the second instalment of Houses (Pucca) after September, 1983 under the weaker Section Housing Programme."

Add the following at the end :

"But regrets that the Governor's Address does not mention anything about the recent power crises in the State and neither the reasons for it."

Add the following at the end :

"But regrets that the Governor's Address doe s not mention about the reduction of contingency grant to the Panchayati Raj Bodies from 10% to 6% for Education and increasing the salary of contingency staff from Rs. 75/- to Rs. 150/- per month without increasing the grants in this regard."

Add the following at the end :

"But regrets that the Governor's Address does not mention about the Government policy of handing over the Public Sector units to the private capitalists in the name of their losses without taking any steps for making them economically viable."

Add the following at the end :

"But regrets that no steps have been mentioned in the Governor's Address to curb dacoity in the State and to end the partisan attitude of some of the police in the State."

Add the following at the end :

"But regrets to state that the Governor's Address has failed to mention the following :-

(1) A great crisis in the Administration and a sort of non-cooperation between the officers and the Ministers are prevailing;

(2) The great deadlock and stagnation in the execution of developmental works and impediment of state growth;

(3) Law and order is fast deteriorating·

(4) Except for paddy and sugar cane no remunerative price is available for any other agricultural produce and their prices are steeply falling down;

(5) The prices for all essential commodities are hiking up;

(6) No steps for effective implementation of land reforms;

(7) Corruption at lower level is rampant;

(8) Acute scarcity of power is causing irreparable loss to agri culture and industry:

(9) And consequent to all the said factors. a great discontentment is prevailing among all sections of people.

(Pause)

The amendments were negatived.

Mr. Speaker : Now I will put the motion to vote.

The Question is :

"That the members of the Andhra Pradesh Legislative Assembly assembled in this session are deeply grateful to the Governor for the address which he has been pleased to deliver to both the Houses of Legislatures on 9-2-1984."

(Pause)

The motion was adopted.

3-33 P.M. Mr. Speaker : Now the House stands adjourned till 8-30 a.m. to-morrow.

(The House then adjourned to meet again at 8.30 a.m. on Thursday the 16th February, 1984.)